మా గ్రంథమండలిలో చందాదారులుగా చేరి మా గ్రంథ మండలి అభివృద్ధికి ప్రోత్సాహమివ్వ గ్రంథాలయాధికారులను మునిసిపల్, జిల్లాబోర్డు, పంచాయితీబోర్డు అధ్యక్షులను, ఆంధ్రుల నందరిని కోరుచున్నాను.

ఇట్లు

వ్యవస్థాపకుడు

ప్రచురణ ౩

పింగ్రేలియా సుందరి

మొదటి భాగము

గ్రంథకర్త:

మంత్రిప్రగడ సూర్యనారాయణగారు



వాణీ గ్రంథమండలి

రాజమహేంద్రవరము

వెల 1-8-0

ప్రథమముద్రణము
1000 ప్రతులు

బాక్స్ ప్రెస్
రాజమండ్రి.
1950

అభిమానులు



	౹బాద్
శ్రీ రాజా వెంకటమురళి మనోహరరావుగారు	ఎ.
,, కొత్త పుల్లయ్యలింగం అండ్ బ్రదర్సువారు	
,, పెండ్యాల చిన్నయ్యగారు	గాడ
,, జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు	పెనుగొం.
,, నూలి లక్ష్మీనారాయణజమీందార్ వారు	,,
,, నాగుబండి చినకృష్ణయ్యగారు	వరంగల్
,, దేవిడీ జమీందారిణిగారు	దేవిడి
,, తడవర్తి పున్నయ్య అండ్ బ్రదర్సువారు	రాజమండ్రి
,, జూపూడి వెంకటేశ్వరరావుగారు	,,
,, కారుమూరి సర్వేశలింగంగారు	,,
,, శీమకుర్తి సుబ్బారావుగారు	,,
,, వెత్సా వెంకటరత్నంగారు	,,
,, అన్నం వెంకటరాజుగారు	,,
,, ఆలమూరి సీతారామస్వామిగారు	,,
,, పచ్చిగోళ్ళ వెంకటభోగేశ్వరరావుగారు	,,
,, దూడ వీరాస్వామిరెడ్డిగారు	,,
,, జి. వరదరావుగారు	,,
,, జిల్లా సుబ్బారావుగారు	,,
,, కోరుకొండ బుచ్చిరాజుగారు	,,
,, నూలు నాగేశ్వరరావుగారు	,,
,, యడవల్లి రామారావుగారు	,,
,, కోరంగి వీర్రాజుగారు	,,
,, గోకవరపు వెంకటసోమరాజుగారు	,,
,, బాలనాగు రామమోహన్‌రావు అండ్ బ్రదర్సువారు	,,

కూరాల వెంకటరత్నం అండ్ బ్రదర్సువారు రాజమండ్రి
శత్రు నారాయణమూర్తిగారు ,,
భద్ర వెంకట్రాజుగారు ,,
డిశెట్టి సాంబయ్యగారు కంభంమెట్టు
గుడిమెట్ల లింగయ్య అండ్ వందనం మల్లయ్యగార్లు ,,
,, శిరం నర్సింహాంగారు ,,
,, సుగ్గుల లక్ష్మయ్యలింగం గుప్తగారు ,,
,, సుగ్గుల తిరుమలరావుగారు ,,
,, గెల్లా కేశవరావుగారు ,,
,, రాయపూడి రాములుగారు ,,
,, కుంచెపర్తి లక్ష్మీనారాయణగారు ,,
,, పసుమర్తి వెంకటలక్ష్మయ్యగారు ,,
,, పసుమర్తి వీరభద్రస్వామిగారు విజయనగరం
,, నారాయణ వెంకటచలమాజీగారు ,,
,, వెత్సా శ్రీరామమూర్తిగారు ,,
,, వుసిరికల సోమసత్యనారాయణగారు ,,
,, కొండా శంకరయ్యగారు సికింద్రాబాద్
,, బెల్లు జగదీశ్వరయ్యగారు ,,
,, అల్లాడి వీరయ్యగారు ,,
,, తేలుగుంట్ల బాలకృష్ణయ్య అండ్ బ్రదర్సువారు ,,
,, తేలుగుంట్ల నాగయ్యగారు ,,
,, దండు పెంటయ్యగారు ,,
,, దండు ఆగయ్యగారు ,,
,, వి. వి. రామన్‌గారు ,,
,, ఉప్పల రాజవీరయ్య, శంకరయ్య అండ్ కంపెనీవారు,,
,, కైలాసం శరభయ్యగారు ,,

శ్రీ దుండిగల్లు జగదీశ్వరయ్యగారు	సికింద్రాబాద్
,, ములుగు రాజయ్యగారు	,,
,, యిందూరి ఈశ్వరయ్యగారు	,,
,, పైండా వెంకటనారాయణగారు	కాకినాడ
,, పైడా సుబ్బరామయ్య శ్రేష్ఠిగారు	నెల్లూరు
,, బచ్చు శ్రీరామ గోపాలకృష్ణమూర్తిగారు	పడ్డిగూడెం
,, కర్రి అప్పారెడ్డిగారు	గొల్లలమామిడాడ
,, గోనుగుంట్ల అంకారావుగారు	వినుకొండ
,, రాజా పెద్దసుబ్బారాయుడు శ్రేష్ఠిగారు	నంద్యాల
,, ఉప్పల సత్యనారాయణమూర్తిగారు	అనకాపల్లి
,, ఉప్పల శ్రీరామమూర్తిగారు	,,
,, అన్నవరపు సుబ్బారావుగుప్తగారు	విజయవాడ
,, ఆలపాటి కుటుంబరావుగారు	,,
,, కాకరపర్తి భావన్నారాయణగారు	,,
,, డాక్టర్. ఉరటి సూర్యనారాయణగారు	,,
,, చుండూరి శ్రీరాములుగారు	ఏలూరు
,, మోతే నారాయణరావుగారు	,,
,, శీర్ల బ్రహ్మయ్యగారు	,,
,, యాదా నరసయ్యగారి జగన్నాథంగారు	పెదపల్లి
,, పసుపర్తి రాఘవులుగారు	,,
,, జవ్వాది సత్యనారాయణగారు	,,
,, గుర్రం రామన్నగారు	,,
,, యాదా వైకుంఠంగారు	వరంగల్
,, చీదర రాజశేఖరంగారు	,,
,, భూపతి కృష్ణమూర్తిగారు	,,
,, మొరుకుల పాపయ్యగారి కృష్ణయ్యగారు	,,

శ్రీ మద్దూరి శంకరలింగంగారు	వరంగల
,, తోట సోమయ్యగారి శివలింగంగారు	,,
,, బచ్చు వెంకటేశ్వర్లుగారు	విజయవాడ
,, పచ్చిపులుసు వెంకటసుబ్బారావుగారు	,,
,, తడవర్తి నాగపోతరావుగారు	బందరు
,, దారా విశ్వేశ్వరరావుగారు	,,
,, పుప్పటూరి పున్నారావుగారు	గుంటూరు
,, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు	పిప్పర
,, పులవర్తి వెంకటసుబ్బారావుగారు	ఆకివీడు
,, యిన్నమూరి చెంచయ్యగారు	రాజమండ్రి
,, పెమ్మాడ రామారావుగారు	,,
,, అద్దేపల్లి అప్పలరాజుగారు	,,
,, బచ్చు సత్యానందంగారు	,,
,, కురిచేటి జనార్దనంగారు	భద్రాచలం
,, దూబగుంట శ్రీరామమూర్తిగారు	కొత్తగూడెం
,, పరశురాం లక్ష్మీజీగారు	,,
,, మహమ్మద్ దావూద్‌ఖాన్ గారు	రాజమండ్రి
,, గుండు వెంకటేశ్వరరావుగారు	,,



[illegible]

మొదటి ప్రకరణము

బాటసారి

మనకథాకాలము (1853) సం॥ రొక యువకుడు ఒక తెల్లని గుఱ్ఱము నధిరోహించి, జార్జియా దేశభాగములగుండ పయనించుచు పోవుచుండెను. అతనివయస్సు పదునెనిమిదేండ్లు. చక్కనివాడు. ముఖము పూర్ణచంద్రబింబమువలె, శరీరము భయంకరముగా నుండెను. అతనినయనములు కాకపోయినను స్త్రీలనయనములవలె నున్నవి.

ఆయువకుని శరీరసౌందర్యము స్త్రీలకు వలెయుండెను, గాని బలమయిన మనస్సామర్థ్యముగలవాడు. గడ్డము కనుపడుట లేదు. నూనూగుమీసములుగలవాడు. కేశములు పొడవయి వంకరలు దిరిగి యాతని ముఖసౌందర్యమును మఱింతవృద్ధిచేయుచున్నవి. తలపై నొకచక్కని టోపియుగలదు. నడుముచుట్టు నొకపటకాయు నందొకకత్తియు నమరుపఁబడియుండెను. ఆయువకుని పాదములకు పిలుగుజోళ్ళుగలవు. ఈపైవర్ణింపఁబడిన వానినసురించిచూడ నాయువకుఁడొక గొప్పవంశీయుఁడో లేనియెడల నొకధనవంతుని సేవకుఁడో యని స్ఫురించును.

అతని నేత్రద్వయము మాకన్నంత విశాలమైననిర్మలమైయుండెను. పరిశోధించుచో వానినైర్మల్యమును గాంచి యందేమియుదోషములేదని చెప్పకతప్పదు. అతని ఫాలభాగమాకార్య నిష్పాపములను జన్మ

నొక పట్టుగుడ్డకము వడ్డకుగొనిపోయి వాడు బయట నిలచి, లోని కేగుమని చెప్పెను. ఆగుహారముముందొక గొరిల్లా నెగడుపై యజమాని నైరుద్యములగు ఆత్యములవందు నుండెను.

ఆగుహారమునందొక మనుజుడు విశాలమగు తివాసిపై కూర్చొనియుండెను. ఆతని వయసిరువదినాలుగేండ్లకు మించి యుండును. ఆతనిముఖమూతఁడు తనసహచరులను పాలింపఁబుట్టెనని చెప్పుచున్నది. ఆతఁడు పొడవుగను సన్నముగనుండెను. అయిన నాతని దేహమునగల బలిష్ఠములగు కండరములాతఁడు వ్యాయామము చేసినవాఁడని తెలియఁజేయుచున్నవి. ఆతని కేశములు నల్లగ నొత్తుగనుండెను. చిన్నమీసములు, గడ్డమీసములు గలిగి యుండెను. ఆపురుషుఁడుధరించినవస్త్రములాతని యనుచరులవానికంటె విలువయినవి. ఆతనిఖడ్గఁపుపిడి వెండితో చేయఁబడెను. మంచి చేదు పాకులు రెండాతని మొలకుచుట్టియున్న పటకాయందమర్పఁబడి యున్నవి. ఆగుహారమునందొక గాజుపాత్రమునందొక దీపము దేదీప్యమానముగ బ్రకాశించుచు చాతనివర్ణించుట కనుకూలముగ నుండెను. ధైర్యవంతులలో నాతనినే మొదట లెక్కించవలయును. అందువలననే యాతఁడు బలిష్ఠులగువారిని తనయనుచరులుగ నుంచుకొనగలిగెను. ఒకవేళ తనచేతిలోనివారలలో నెవఁడయినదురుకఁబడెనా సాధారణముగ విడచుటకల్ల.

మనయువకునకా గొరిల్లానాయకుఁడు క్రొత్తవాఁడు కాఁడు. అందువలన గుహారములోనికి ప్రవేశించినంతనే సగౌరవముగ సలాముగావింప నాతఁడు స్నేహితునితోవలె మనయువకునితో నీక్రిందివిధముగ సంభాషింపమొదలిడెను.

"ట్యూనాక్ ! రమ్ము. ఏమిసంగతులు"

"అంతయుబాగు—"

"అట్లయిన శైలాబ్ద్వియాద్దీనుల కలిసికొంటివా?"

"కలిసికొని మీరిప్పుడుంటి శైలాను, కాశ్మీరం డల్లా యద్దీనును ప్రయాణముగా పంపించితిని."

"అట్లయిన యా బహుమూనహా నా కెట్లు సిద్ధించును?"

"ఆ బహుమానము గులిస్తానులోయయందు దాగియున్నది. దానినే గులాబీపుష్పలోయ (Vale of Roses) యనివింటిని."

"అద్భుతము!— కాకసనుపర్వతములు నేజూడనివి లేవు. అందు నీవనిన లోయ నెచ్చటను గానవచ్చుటలేదు అంగా! అట్టిలోయ యొకటిగలదా!"

"యోధాగ్రేసరా! కలదు. కొందమనుష్యులు దానినిగూర్చి చెప్పుకొనుట విని యుంటిని."

"ఆ— జ్ఞాపకమువచ్చెను. నేబాలుండనై యున్నపుడు నాతల్లి దండ్రులా లోయను స్వర్గముతో బోల్చి చెప్పుచుండెడివారు."

"అట్లయిన నేదానిని వర్ణింపననవసరము."

"వలదు. దానిసంగతి మామాతాపితలు చెప్పిరి. ఆలోయ యందు పూదోటలు, లతాకుడుంగములు, రమ్యములగు ఫలవృక్షములు మొదలగునవియు, బంగారు, వెండి మొదలగులోహపుగనులు, వజ్రపుగనులు, నిర్మలవారిపూరములగు సెలయేళ్ళతోడను నిండి యుండును."

"అంతయు నెరిగి మరచి నన్నడిగితివిగాబోలు"

"నేమరువలేను. నీమాట లెంతవరకు నిజమో తెలిసికొన వలయునని నాయుద్దేశము."

"అట్లయిన నేఖచితముగ చెప్పిన నమ్మకుండుటకు కారణ మేమి?"

"నావద్దకు వచ్చినవారెంత నిజస్థులో తెలిసికొనుట కట్లు ప్రశ్నింతును. నిన్నిదివరకు చూచినప్పటినుండి నావద్ద నీకుగలభయమును పరీక్షించుచున్నాను. ఒకవేళ నీవువారిపై దిఱుగబడిన—"

"నీపై దిరుగఁబడినవారు నశించుట దప్పించుకొనుగలదా?"

"చాలు!—భోజనము సిద్ధమయినది. నాతో నీరాత్రిభుజించి, యుదయమున లేచి టిఫ్లిస్ బొమ్ము."

రెండవ ప్రకరణము

పోట్లాట

సూర్యోదయ మగుచుండెను. ఆర్గురు మనుష్యులు హాగూరూఢులై కార్సునుండి టిఫ్లిస్‌నకు బోవుమార్గమధ్యమున నిలచిరి. ఆస్థలము టిఫ్లిస్‌నకు నలుబది మైళ్ళ దూరమున జార్జియాపాలిమేరల యందుండెను. నాటియుదయము బహురమ్యముగ నుండెను. ఖగసంతానము భూమీరుహములపై గూయుచుండెను. సెలయేళ్ళ యందు రాయంచలు విహరించుచున్నవి. అప్పుడే వికసించిన పుష్పముల సువాసన లాప్రదేశమంతయు వ్యాపించెను. బాలభానుని యరుణకిరణములు పండియుండిన ద్రాక్షగుత్తులపైని, సేలయేటిపైనిఁ బడి రంగురంగులతో ప్రకాశించుచుండెను.

ఈయార్గురు మనుష్యులును మేము తొలిప్రకరణమున చెప్పిన గొరిల్లాలలోనివారు. వారాయుధపాణులయి బయలుదేరిరి. వారి నాయకుఁడు "ఇదియేస్థలము" రందు. మనహాయములను నీచిట్టడవిం

గల పచ్చికబయలున మేయవిడచి మనకార్యమును నెరవేర్చుద” మనెను.

“ఖాజీ! నీవాజ్ఞాపించినటులేనా?” అని యొకఁడాతనితో ననెను.

ఖాజీ–మననాయకుని యాజ్ఞ లతిసంగ్రహములు.

ఒకఁడు–సంగ్రహములేగాక సందిగ్ధములు గూడను.

ఖాజీ–అవును. సందిగ్ధమయినవె. ఆభయంకరుఁడగు శైరికరమనుఁడు తనయూహలన్నియును దెలియఁజేసి మనల నిట్లంపుట యాయువకుఁడగు ట్యూనారుని వర్తమానమువలన నయియుండును.

ఒకఁడు–ఆట్యూనారుఁ డెవఁడు? ఆతఁడు మూఁడునాల్గుపర్యాయములు మననాయకుని కడకువచ్చెను.

ఖాజీ–ఆతఁడు టిఫ్లిస్ నందుగల ధనవంతునకు చెందినవాఁడనిదప్ప నాకేమియుఁ దెలియదు. ఈయనవసరపు ప్రసంగముకంటె శైరికరమనుని యాజ్ఞలు చెప్పెదను వినుఁడు. మనమార్గరమును నొక తురుష్క యువకునితోడను, వానియనుచరు లిరువురితోడను దలపడవలెను. వారాయుధములు ధరించియే యుందురు. అట్లని వారిని చంపకుండ బంధించి మననాయకునివద్దకు గొంపోవలయును.

ఒకఁడు–అట్లయిన నొకసమయమున వారుమనపై తుపాకులు ప్రేల్చినయెడల నేమిచేయవలయును? చచ్చుటయేనా?

ఖాజీ–మననాయకుఁడు చెప్పినప్రకారము నేర్పుగ వారిని బంధించవలెను. ఒకవేళ వారు తుపాకులుప్రేల్చి మనలఁజంప మొదలిడిన మీయాయుధము లుపయోగింప వచ్చుననియా?

ఒకఁడు–ఏమి! బలవంతులమగు మనము ముగ్గురోస్మానుల బంధింపఁజాలమా?

ఖాజీ చాటయంతయు సుభ్రముగ బరిశీలించి, తానుకోరిన
వారువచ్చిన బట్టుకొని బంధింప ననుచరుల దారిప్రక్క పొదల
చాటున గాపుంచెను.

అట్లువారు గాపుండి మూడుగంటలు గడచెను. తరువాత
నల్లంతదూరమునుండి ముగ్గురు ప్రయాణీకు లశ్వారూఢులై వచ్చు
చుండినట్లు చెట్లచాటుననున్న గొరిల్లాలు గుర్తించిరి. ఆప్రయాణికుల
యెఱ్ఱటోపీలను, విలువయగు దుస్తులను గాంచి గొరిల్లాలు వారినే
తాము బట్టుకొన నియోగింపబడిరని యెఱిగిరి. ఆవచ్చుచున్నవారి
లో నొకఁడు ముందుతన యశ్వమును బరుగెత్తించుకొనుచు వచ్చు
చుండెను. అతఁడు ధరించిన పట్టువస్త్రములు సూర్యకాంతియందు
దివ్యముగఁ బ్రకాశించుచు చూపఱకన్నులకు చాలశోభించెను. అతఁ
డందమయినవాఁడు. వానిదుస్తులను యాకృతిని బరిశీలించి చూడ
నొకధనవంతుఁడగు యోహాన్నను యువకుఁడని తెలియుచున్నది. అతఁ
డొకకార్యముపై హయారూఢుఁడై యనుచరులతో కస్సనుండి
టిఫ్లిస్ నకు బోవుచున్నాఁడు.

అట్లాయువకుఁడు గొరిల్లాలు దాగియుండిన స్థలమును సమీ
పించుట ఖాజీగాంచి దాగియున్నవారి నశ్వారూఢులగండని సౌంజ్ఞ
గావించెను. వెంటనే వారట్లుచేసి ప్రయాణీకులపై, యజమాని
యాజ్ఞయయినంతనే, బడిబంధింపనుండిరి. ఆప్రయాణీకులు తావు
సమీపించిన వెంటనే యజమానియాజ్ఞపై— పట్లతో నిండిన పొద
లను పటాలునఁ ద్రెంచికొనుచు నిరువురు గొరిల్లాలు బోయి ముందు
నడచుచున్న యోహాన్నాయువకుఁడగు నల్లాయుద్దనుపై బడిరి. మిగి
లినవా రావెనుకవచ్చుచున్న యిరువురిపైఁ బడిరి.

గొరిల్లాలనుకొనినట్లు వారితో బోట్లాట దప్పినదిగాదు. ఏల
నన వారు తటాలున ప్రయాణీకులపై బడినంతనే, వారు కత్తుల
దూసిరి.

ఖాజీయును మరియొక కొండమనుష్యుడును, నల్లాయుద్దనుపై బడినతనే, యాతఁడొకచేతికత్తి ద్రిప్పుచు నాకొండవానిని దగ్గరకు రాకుండఁజేసి, రెండవచేతితోఁ దుపాకిఁ జేసి ఖాజీపైఁ బ్రయోగించెను. ఖాజీయాతుపాకినుండి తప్పించుకొని ఖడ్గమును ద్రిప్పుచు నల్లాయుద్దనుతోఁ దలపడెను. అల్లాయుద్దనుకూడ నాయుధవిద్యానిపుణుఁడగుటంజేసి వానితోఁ బోరాటమునకు గడంగెను.

అట్లిరువురు కొంతవరకు బోట్లాడిరి. అంతలో ఖాజకుగాయమయ్యెను. అల్లాయుద్దనువానికొరకై వెనుకప్రయత్నించిన లాభము లేదని యనుచరులకు సహాయమేగెను.

ఖాజీ యెటకును బారిపోలేదు. కొండవారలు యుద్ధము చేసి చేసి యోడిపోవునను సమయమున గుఱ్ఱపుడుపునకు కోతి పిల్లవలె పట్టియుండిన, శత్రుఁడు, తనతో యుద్ధముచేయువానిని హయముపైగానక వానిని వెనుక క్రిందకు దిగుసమయమున చమత్కారముగ మరల జీనుపైకిబోయి, తనకంటె నధికబలముగు శత్రునిపట్టి యీడ్చుకొనిపోవును. అట్లే యల్లాయుద్దను ధాటికోర్వజాలక ఖాజీగుఱ్ఱపుకడుపును గౌగలించుకొని దాఁగొనెను.

మరికొంత సేపయినవెను కల్లాయుద్దను ఖాజీకృత్రిమమును గుర్తించి, యాతనితలకు సూటిగ తుపాకిఁబేల్చెను. ఆతుపాకిశబ్దముతో మరికొన్ని తుపాకులు ప్రేలి "ఖాజీ కాచికొనుము" ని గొరిల్లాలు కేకలిడిరి.

అల్లాయుద్దను ప్రేల్చిన తుపాకిగుండు ఖాజీచెవిప్రక్కనుండి పోయెను. తక్షణమే ఖాజీ మెరపుదీగెవలె హయముపై నూరుగజముల దూరము పారిపోయి యటనుండి యల్లాయుద్దనుని హతుజేయనెంచి తుపాకినిదీసెను. అల్లాయుద్దనాతని యుద్యమము నెరిఁగి

ప్రాణరక్షణార్థమై ప్రక్కనున్న ద్రాక్షపొదలలో దూరెను. ఖాజీ తనప్రయత్నమంతయు వ్యర్థమగుటచే గుఱ్ఱమును మరల్చి పారి పోయెను.

మిగిలిన గొరిల్లాలల్లాయుద్దీ ననుచరులతో పోరాడుచుండిరి. మొత్తమారుగురు గొరిల్లాలు వచ్చిరిగదా! వారిలో నల్లాయుద్దీనుతో తలపడినవారిలో నొకడు మరణించెను. రెండవవాఁడు ఖాజీ కాళ్ళకు బుద్ధిచెప్పెను. మిగిలిన నలుగురు నల్లాయుద్దీననుచరులతో పోట్లాడి యిరువురు చనిపోయిరి. మిగిలినవారు వికలాంగులై ఖాజీవలెనె పలా యనులైరి.

పిదప నల్లాయుద్దీననుచరులఁగలసికొని వారిధైర్యసాహసములు ప్రశంసించుచు "వారు మనలను గాంచిన తనే తుపాకులఁ బేల్చిన యెడల నీపాటికి మడిసియేయుందుము. వారు యుద్ధనిపుణులు. ఆయుధముల నుపయోగింపకుండవచ్చిపడుట కేదియోకారణ ముండును" అనెను.

"అవును. వారు మనలను బంధించి గొనిపోయి యొకనినుండి బహుమానము స్వీకరింపవచ్చినవారలని నాకుఁ బొడగట్టుచున్నది" అని అల్లాయుద్దీననుచరులలో పెద్దవాఁడనెను.

అల్లాయుద్దీను—ఇబ్రహీమ్! సూర్యోదయమగుటవలన మనమదృష్టవంతులమయితిమి. లేనిసమయమున నింతత్వరగ పోట్లాట యంతమగుట దుర్లభము.

హాఫీజు—మనుజశ్రేష్ఠా! మనమా బలిష్ఠులగు గొరిల్లాలతో పోరుసమయమున జాగరూకతగ నాగుఱ్ఱము వారిగుండ్లకు చిక్క కుండగాపాడెను. కానిచో మరణించియేయుందును.

ఇబ్రహీము—నేగూడ నొకగుండుదెబ్బతగిలి మరణించియే యుందును. అల్లాకృపవలన నదివారుదగులక బ్రతికితిని?

అట్లు వారుముగ్వురు మాటలాడుకొనుచు బోసాగిరి.

ఇబ్రహీము—అల్లాయుద్దీన్! మనలనెదుర్కొనిన యాదుర్మార్గుడును, దుష్టుండును, గజదొంగయును, రష్యా దేశీయులపత్రికలలో బల్లెమువంటివాఁడనునగు, కైరికరమనునియాజ్ఞాబద్ధులయి వచ్చిరని నాయూహ.

అల్లాయుద్దీన్—నేనాతనిగూర్చి యనేకపర్యాయములు విని యుంటిని గాని యెంతమాత్రము నమ్మజాలను. కైరికరమనుఁడను వాఁడు కథలయందుండినవాఁడుదప్ప—.

ఇబ్రహీము—మనమిప్పుడెదుర్కొనిన వారిసంగతి తెలిసి యుంటిమిగనుక కైరికరమనునిసంగతి నెఱుఁగగలము.

అల్లాయుద్దీన్—జార్జియనుయువకుఁడొకఁడు నాకాతనిసంగతి విపులముగ నెరింగించెనుగాని నేనమ్మలేదు. ఆయువకుఁడే నాకొక యుత్తరముఁగొనివచ్చుటచే నిట్లుప్రయాణమై రాఁదటస్థించినది. ఆయుత్తరంపు సంగతులిపుడేల—అల్లదె యొకపల్లెగానవచ్చుచున్నది. మనము త్వరగ నటకేగి దారిలో జరిగినసంగతి నాపల్లెయజమాని కెరింగించి, యచ్చట చచ్చిపడియుండినవారి కళేబరములు త్వరగ దీసివేయింప చెప్పుదము. రండు.

త్వరగ వారాపల్లెఁజేరి, యజమానికాసంగతి నెరింగించిరి. భయంకరుఁడగు కైరికరమనుని యనుచరులజయించి వీరువచ్చుట కష్టమయినపనియని యాయూరివారందరు నాదుష్టులశవములఁజూచు వరకల్లాయుద్దీనుమాటల నమ్మకుండిరి.

పిదప నాశవముల నాయూరియజమానియాజ్ఞపై దీసిపార వేయించి అల్లాయుద్దీననుచరులతో గొన్నిగంటలునిలచి తనదారిని బోసాగెను. చదువరులారా! అల్లాయుద్దీను వెనుకబోవుచున్న వారాతని సేవకులుగారు. వారు నాతని సమానులే. అల్లాయుద్దీను "బెగ్"లను ప్రభుపదవిని సూచించు బిరుదుగలవాఁడు.

అట్లువారు పోవుచుండ మా చదువరుల కల్లాయుద్దీనును గొంత వర్ణించి చెప్పవలసియున్నది. ఇదివరకు మే మాతఁ డందముగలవాఁడని చెప్పియుంటిమి, నిడుదమై నల్లగనుండిన కేశపాశములు, ఆకర్ణాంత విశాలలోచనములు, చక్కని ముద్దుగొల్కు నాసికయు, సుందరములగు పెదవులును గల్గి యాతఁడొప్పును. ఆతనిశరీరము బలిష్ఠమై యుండెను, నిర్భయుఁడు చిన్ననాటినుండియు నాతఁడు వేఁటయందును సాహసకృత్యములందును మెలఁగినవాఁడు భయమను మాట యాతని హృదయనిఘంటువునందు లేనేలేదు. బీదసాదలును, తోఁడివారలును గష్టపడుచుండ నాతఁడు చూడఁజాలఁడు. మరణమనిన నాతఁడు నవ్వును.

ఆతనివయసిరువది సంవత్సరములుండును. ఇక నాతనిదుస్తు లాధునిక తురుష్కులవానివలె నుండును. ఆతఁ డొక యోధునివలె నుండిపోవునప్పుడు జూడవచ్చిన పల్లెటూరిపడుచుల కన్నుల కానందదాయకుఁడై యుండెను. ఆతఁ డనుచరులతో బోవునపుడు స్త్రీలేగాక యాబాలగోపాలము రెప్ప వేయక జూచుచుండిరి.

అల్లాయుద్దీననుచరులతో బయలుదేరి చాలాదూరము పోఁగా నట నొక ముసలిమనుష్యుడు బండరాతిపై దారియందు గూర్చొనియుండెను. ఆతని యాకార మాతఁడొక బీదవాఁడనియు, బాటసారులవద్ద బిచ్చమెత్తుకొన గూర్చొనెననియు దెలియజేయుచున్నది. వాఁడల్లాయుద్దీనును గాంచి జార్జియా ముఖ్యపట్టణమునకు దారిని జూపెను. తక్షణమే యల్లాయుద్దీను గుఱ్ఱముపైనుండా తని కొక నాణెము నొసఁగెను. దాని నాతఁ డశ్రద్ధగ నందికొని లేచిపోయి యొక గుడిసెను సమీపించి యట నా నాణెమును నేలఁ బారవైచి "హా! నన్నోడించినవానివద్ద నాణెము పుచ్చికొంటి నేల?" యనుకొనుచుండెను.

అపుడు గుడిసెలోనుండి నడివయస్కుఁ డొండువచ్చి యానాణెము నందికొనుచు "నేలయిట్లు చింతిల్లుచున్నవాఁడవు?" అనెను.

"ఏమియును లేదు! నీవు నాకీ మారు వేషము వేసికొననిచ్చిన యీ దుస్తులు జేకొని నా కుస్తులనిటిమ్ము. నీక్కుగొనివచ్చిన యెడల నీకం గును కడిగి వేసుకొందును. ఈ వేషమునందు నన్నా ఖుసల్మాను యువకుఁ డొక పేదవాడుగ చూహించి నాకామురొండు నాపై జార నై చిపోయెను"

"స్నేహితుఁడా! నీయుద్యోగము సెరవేర లేదా?" యనియా గుడిసె యజమాని యడిగెను.

"లేదు. పోనిమ్ము. త్వరగా నీబ్లొసగి, నాకుస్తులు, ఆయుధము లను, గుఱ్ఱము నాయుత్తపరవుము. వేగముగ నావాసస్థానమున కేగవలయును"

అంతనా గుడిశయధికారియగు నానడివయస్కుఁ డాతనికి దుస్తులను నీరముకొసంగెను. త్వరగ మారు వేషధారి మామూలు రూపమును ధరించి హయారూఢుఁడై తనదారి నేగసాగెను. మా చదువరులాతడెవఁడో యనుకొందురుగాని వాఁడు మనచిరపరిచితుఁ డగు ఖాజి.

చదువర మహాశయులారా! ఖాజీనట్లంపిమనమల్లాయుద్దీ నును జూడఁ బోవుదముగ దు! అల్లాయుద్దీను నాతని యనుచరులును దారిమధ్య మారు వేషవాని జూపిన మార్గము నెంతమూర వేగినను తాము చేరవలసిన స్థలము నెరుగఁజాలకుండిరి. అప్పుడిబ్రహీం మల్లాయుద్దీనుతో "మహాశయా! మనలనీదారిని బొమ్మనిన వాఁడు శతృకోటలోనివాఁడని తెలియవచ్చెడిని. అతఁడు నీతో మాట లాడునంత సేపును ముఖము వంచుకొనియే యుండెను. వానిలక్ష ణములజట్టిచూడ తప్పక మనశత్రుఁ డనియే నా యూహ. మరియు నాతఁడు మనల మోసగింప వేరొకమార్గమును జూపినట్లున్నది" అనెను.

"ఆపేదకాపునన్ను చూడకమాటలాడినంత మాత్రమున వాఁడొక శత్రుఁడని యేనా నీయభిప్రాయము. వాఁడు జూపినదారి నిజమే" యని యల్లాయుద్దీను చిఱునగవుతో ననియెను.

"అట్లయిన నీదారి పోయినకొలఁది సన్నమయి పోవుచున్నది. నిక్కముగనిది టిప్లిసుచేరదు" అని యిబ్రహీమనెను.

ఇప్పుడు వారు పోవుచుండినమార్గ మతిసన్నముగనుండి, యిరుప్రక్కలను పెద్దచెట్లతోఁగూడి యుండెను. ఆవృక్షములకు ద్రాక్ష దీవ లెగఁబ్రాకి యద్భుతముగ బండ్లగుత్తులతో నిండియుండెను. ప్రకృతికాంత తనయలంకారములగు పుష్పసముదాయమునుమోయ జాల కట విడచిపోయెనోయన నిఱుకెలంకుల బుష్పచయము పొదలపైఁబూచి కన్నులబండు వొనరించుచుండెను.

"ఈమార్గము టిఫ్లిస్ చేరునని నాదృఢాభిప్రాయము, మనమిట్లుపోనఁబోవ విశాలమగు బాటచేరగలము. లేనియెడల దారిమధ్య మరియొకని నడుగవచ్చును. నాకతిదాహము వేయుచున్నది. అల్లదె. యొకసెలయేఱు పాఱుచున్నట్లున్నది. చూడుడు! ఆసెలయేటి యలలధ్వని నాచెవులకు గానమువలె వినవచ్చెడిని. ఆయేటి నిర్మలమగునీరు గ్రుక్కెఁడు గ్రోలినయెడ నీద్రాక్షఫలము లేల! రండు! త్వరగా నాయేటిని చేరికొంద" మని యల్లాయుద్దీను తనయనుచరులతోఁబలికి గుఱ్ఱమును పరుగెత్తించి యొకమైదానము చేరెను. ఆతని యనుచరు లాతని వెంటనే బోవుచుండ నల్లాయుద్దీను" అదె యొకగుడార మాచెట్లమధ్య గానవచ్చుచున్నది. తరువాత మనమటకేగి టిఫ్లిస్ మార్గమడుగవచ్చును" అని సెలయేఱు సమీపింప దానియొద్దున నొకయతిలోక సుందరి యాలోచనా నిమగ్నురాలయి కూర్చొనియుండెను.

మూడవ ప్రకరణము

నిర్మలవారిలోయు

అల్లాయుద్దీను గుఱ్ఱమునాపి రెప్పవేయక జూచుచాసుందరి యందమున కచ్చెరువందుచుండెను. ఆమె పరధ్యానముగ నుండియు అల్లాయుద్దీనును జూడలేదు. పాదముల నీటియందుంచి యాసుందరియు నాలోచనా నిమగ్నురాలయి యుండెను. పాదరక్ష లటకించుక దూరముననుండెను. ఆసుందరి సమీపముననే యొకవీణెగలదు. ఆమె యాలోచనా సాగరమున మునిగియుండి ప్రపంచమునే మరచినది. ఆమెతలపై నొకసుందరమగు ముఖమలు కుళ్లాయిగలదు. ఆకుళ్లాయి క్రింద నుండామె నిడుదపెన్నెరులు సూర్యరశ్మియందందముగ మెరయుచుండెను. ఆకుళ్లాయిపైనున్న పలుచని మేలిముసుగు వింత గొల్పుచుండెను. బిససదృశంబులగు నామెలనాగకరద్వయమున బంగారు కడియములు గలవు. ఆయువతి కొంచెము పొడవైనది. మృదుశరీర. ఆమె చెక్కిళ్లు లందముగనుండెను. అట్టియందకత్తెయగు నామెనల్లాయుద్దీను రెప్పవాల్చక జూచుచుండ, నామె మెల్లగ కనురెప్పలెత్తి యాతని నొక్క పర్యాయము దిలకించెను. ఆచూపున నాతఁడు బంధితుఁడాయెను. ఆమె యమూల్య వస్త్రభూషితయయి యున్నది. మొలకొక బంగరు యొడ్డాణము వజ్రములతో నతుకబడి యుండెను. దానిని బట్టిచూడ నామోహనాంగి యొకధనవంతుని ముద్దులబిడ్డయని తెలియును.

ఆమెయాతని నొకపర్యాయము కండ్లెత్తిచూచి లజ్జనొందకుండుటకుగారణమేమి? ఆలోచనానిమగ్న యయియుండుటచే కన్నుల కల్లాయుద్దీను గోచరించలేదా? లేక తాకదలిపోయినయెడల నాతఁడు

తనయందమును దిలకించుటకు భంగముగల్గునని యామె యుభ
ప్రాయము? అరఁగతి మన మెఱుఁగఁజాలము. మరల నామె కన్నెత్తి
యెదుటనున్న యువతిని దిలకించి లజ్జనొంది మేలిముసుగు ముఖ
మంతటను గప్పుకొని యాబట్టనుండి యాలసి గాంచసాగెను.

అంత నల్లాయుద్దీ నామెకు సలాముచేసెను. మేలిముసుగు నం
దామెయు, నామెను జూచు చాతఁడును గొంతవరకల్లున్న సమయ
ము నల్లాయుద్దీనునుచకులలో చిన్నవాఁడగు హాఫిజు "ఆ— ఈమె
యెంత యందముగనున్న!" దని యాశ్చర్యముతో నదసా నారీమణి
ముఖము వాల్చుకొనియెను.

"నిజము సుందరి! భూలోకసుందరి! గంధర్వకన్నెలను మించి
యున్న" దని యల్లాయుద్దీను సంతోషముగఁ గట్టిగననెను.

ఇబ్రహీమున కల్లాయుద్దీనాయించయానయందముపకు వశ్యుఁ
డగుట, యిష్టములేదుగాని యాతఁడు తనయజమానియగుట వలన
నడ్డగింపలేదు.

అల్లాయుద్దీను మెల్లగ గుఱ్ఱమును నడపించుకొని యామెను
సమీపించి మరియొక సలాముగావించి "సుందరీ! ఈమార్గము టిఫ్లి
లిస్ చేరునో చేరదో, యని నిన్నడుగ వచ్చునా యనియెను.

ఆతని ప్రశ్నమున కాగజగమన వీణానాదము ననుసరించు
కంఠము నెత్తి "ఈదారి టిఫ్లిస్ చేర" దని యుత్తరువొసగెను.

"అట్లయిన నేననినమాట నిజమే. మనకీదారిజూపిన యా
ముదుసలి శత్రుఁడని యిపుడయిన నొప్పుకొందురా!" యని యిబ్ర
హీము హాఫీజుతోననెను.

"ఇదిగో, యీత్రోవననుసరించి పోయితిరా టిఫ్లిసు చేర
గలరు. ఇట్లు మీరెంతకాలము తిరిగినను టిఫ్లిసు చేరలేరు. నేగూడ
టిఫ్లిసుపోవుదు"నని యామున్నులమిన్న యల్లాయుద్దీనుతోననియెను.

"సుందరీ! నీకడ నెవరును సేవకులు లేనట్లున్నది గాన నేనును నా యనుచరులను నిన్ను టిఫలిసు దిగపెట్టగలము" అని యల్లాయుద్దీ ననెను.

మరల నేమియో యాలోచనయందు బడి యించుక సేపూరకొని పిదప కోకిలకంఠస్వరమున నా నారీరత్నము "అంతకంటె నుపకార మేమున్నది? ప్రస్తుతము వచ్చి నాతో గూడి యించుకాహారము గుడిచిన వెనుక బయలు దేరుదము" నెను.

అల్లాయుద్దీను గుఱ్ఱమునుండి నేలకురికి కళ్లెమును హాఫిజున కందించెను. ఇబ్రహీము మాత్రము భోజనమున కేగవలదని వారింపనెంచెను గాని మరల నేమియో యాలోచించి యూరకొనియెను. అచ్చటకు సమీపమునగల గుడారమువద్ద నిరువురు పరిచారికలు కలరు. మూడు గుఱ్ఱములు చుట్టునుగల పచ్చిక మేయుచున్నవి. అచ్చటను హాఫిజల్లాయుద్దీను గుఱ్ఱమును గైకొని, యిబ్రహీముతో గూడిపోయి యా పరిచారికలతో మాటలాడుచుండిరి.

పాఠకులారా! హాఫిజిబ్రహీములు గుడారమును చేరబోయిన వెనుకా సుందరి తనప్రక్కను బాల్కొనుచున్న యల్లాయుద్దీనునకు సౌంజ్ఞ చేసెను. దూరమునుండియే యామెనుగాంచి యాశ్చర్యమునొందిన యల్లాయుద్దీనిపుడు పరవశుండాయెను. ఆయువతివయసిరువదిసంవత్సరములు, నయనసరోజములు విశాలములై చూడ వేడుకగల్గించుచున్నవి. పెదవులు పండినదొండపండువలెనుండి నవ్వినపుడు వేరై మెడలోని ముత్యాలహారమువంటి పలువరుసను జూపుచుండెను. అట్టి యామెనుచేరి "ఒకతోటకాపువాని మాటలవిని దారిదప్పి యిటువచ్చి నినుగాంచుభాగ్యము లభించె" ననియెను.

"నన్ను టిఫలిసు దిగబెట్టెదనని యింతవరకు నెందరువచ్చి మోసగించిపోవుటచే నీదర్శనము నాకు చేకూరె" నని యాతని వక్రచూపులజూచుచు బలికెను.

"ఈజాక్ష్ యూదేశపువారలు భాటవాయల కనుకూలము లయినవిగావు" అని యల్లాయుద్దీ ననెను.

"ఏమి ! నీవునేనెవరివలన నిటువంటి యాపదసంభవించునేమోయని యనుకొనుచుంటినో యట్టివారిచే నీకేమయిన [illegible]" యని యాసుందరి యడిగెను.

"ఈప్రాంతివాసులకు భయంకరుడై యున్న క్రైరికరమనుని వలన నాపదసంభవించునని యూ నీవుభయపడుచున్నావు. అతడు మహాభయంకరుడు అతనిగూర్చి వినియుంటివి" అని యల్లాయుద్దీ ననెను.

ఆమాటలకాజవ్వని భయకంపితగాత్రయై "ఆకొంగపరివారము నిన్నుడీకొనెనా యేమి?" అని యడిగెను.

"ఈదినముదయమున నే క్రైరికరమనుని పరివారముతో బోరాటము తటస్థించెను. దైవకృపవలన జయమునొంది యిటువచ్చితి" నని యల్లాయుద్దీ నాపోట్లాటకు కారణము మొదలగునన్నియు బూసగ్రుచ్చినట్లామెకెరింగించెను. పిదప నా నారీమణి తననామధేయము మీరాయనియు దనవాసస్థానము టిఫిలిసనియు, గొప్పవర్తకుడగు తనతండ్రి మరణమువలన నామె మరియొకపట్టణము బోవలసివచ్చిన దనియు, నచ్చటపనిముగిసినపిదప నివాసస్థలమునకు బోవుచుంటె ననియు చెప్పెను.

"ఇపుడిచటగల నాస్నేహితులు మిక్కిలి యుపకారముచేసిరి. వీరుగాక మరికొందరు నన్నుజాగ్రత్తగ టిఫిలిసు దిగబెట్టెదమని యాపట్టణమునుండి బయలు దేరి నావెంటవచ్చెదమనిరి. బాలభానుని యరుణకిరణములందు హాయిగనేను నిప్పుడు నాతోనున్నవారును గలసి యిటకుబయనమై, మమ్ముదిగబెట్టెదమను వారిరాకకై యెదురు జూచుచుంటిమిగాని వారువచ్చుటలేదు. వారురాక

స్నానము చేయుటకై టిఫ్లిసు చేరినపుడు మొద్దయని యాంగోడ గాస్త రమున మునిగి యానిర్మలవారిలో మునుగుచుండ మీరుగానవచ్చిరి" యని యాసుందరి పలికెను.

"మీరా! నీకేమియు భయములేదు. నిన్ను జాగ్రత్తగ టిఫ్లిసు దిగబెట్టుదును" యని యల్లాయుద్దీను పలికెను.

మీరా యూరకొనియెను. అల్లాయుద్దీను తననామధేయ మామె కెఱింగించెను.

తరువాత నాయందకత్తె చప్పట్లుచరచి పరిచారికల బిలచెను. తక్షణమే వారామె యాజ్ఞప్రకారము పళ్ళెరములతో నాహారపానీయములును, ద్రాక్షపండ్లగుత్తులను గొనివచ్చి యట నుంచిరి. అల్లాయుద్దీను మీరాలాహారము గొంచెముగొంచెము భుజించి, షర్బత్తుల గ్రోలి, యాపరిసర ప్రకృతిరామణీయతను గొంత వరకును, ఒకరినొకరు పొగడికొనుచు గొంతవరకును గడపి హయముల నధిరోహించి టిఫ్లిసునకు పరివారముతో బయలుదేరిరి. అల్లాయుద్దీను మీరాహయముతో సమానముగ తనగుఱ్ఱమును నడిపించు చుండెను. ఆతని యనుచరులామె పరిచారికలతో సమానముగ తమ హయముల నడిపించుకొని పోవుచుండిరి. ఇబ్రహీముమాత్రమా స్త్రీలతో మాటలాడక మౌనవ్రతమునూని పోవుచుండెను. మీరా అల్లాయుద్దీనులు వారికిముందిరువదిగజముల దూరమున బోవుచుండిరి.

మీరా తనవృత్తాంతమంతయు నల్లాయుద్దీనుకు దెలియచేయు చుండెను. ఎట్లన తాను చాలధనవంతురాలనియు, తనపై యజమాను లెవరును లేక స్వతంత్రురాలననియు, తనహృదయ మెట్లు నడపిన నట్లు చేయుదుననియు జెప్పెను. అల్లాయుద్దీనామె మాటల నతి సంతోషముగ వినుచు బోవుచుండెను.

కార్యాస్తమయమాయెను. మీరా మెల్లగ మాటలాడుచుండెను. ఆమె వాక్యములు సార్థకములయినట్లల్లాయుద్దీను గుర్తించెను. ఆమె మెల్లగ సోహా వాక్యములాడ మొదలిడెను. మోహమునిన నేమో తనకు దెలియదని యామె యనుటచే నల్లాయుద్దీను దానికి వివాహమింకను గాలేదని యూహించెను. పిదప మీరా తనకుతగిన వరుడు దొరుకలేదనియెను.

“ఏలనన—నాదేశపు యద్భుతకథలయందలి నాయకురాండ్రవలె నావరుని నేనే స్వయముగ జూచుకొనవలయునని యూహ. నాహృదయదర్పణమునందొక యువకుని యాకారముగా వచ్చుచున్నది—వానిని దప్ప యితరులవివాహమాడను—అతడీప్రపంచమున నొక్కడె!!” యని మీరాయనియెను.

అల్లాయుద్దీను తనలో “నీకాంతయందమేని విబుధుని జేయదు” ననుకొనియెను.

మీరా—నాహృదయదర్పణమున గోచరించుచున్న వాని నెవరయిన గొనివచ్చిన సంతసింతును.

అల్లా—నీవుభావించిన వరుండు మిక్కిలి సురద్రూపుడయి యుండును. ఆతడు నిన్ను త్వరలో చేరగలడు.

మీరాహృదయము నాతనిచేరువకై నడపి “ఆతడు దొరకెను” అనెను.

అల్లా—“దొరకియుడవచ్చును—అదిగో యచ్చట నొక గోపురము దీపపుకాంతులతో గానవచ్చెడిని. మనమీరాత్రి యచట విశ్రమించి యుదయముననే లేచిపోవుదమా” యని మీరాయాతనినపాంగావలోకనము చేయుచు” అది నేచేరవలసిన స్థలముగాదు. ఆస్థలము జేరుటకొక గంటపట్టును. ఆదీపములొక చిన్నపల్లెలోనివి. నాకీస్థలమంతయు బాగుగ దెలియును” అనెను.

"పోనమ్మా పల్లెయుండే యీరాత్రి విశ్రాంతిగొని యుద యమున బోరాదా?" యని యల్లాయుద్దీనడిగెను.

"అల్లాయుద్దీన్! అట్లేచేయుదము. నీమాటకెదురాడ నాకిష్ట ములేదు" అని మీరాంబాయాతని గుఱ్ఱపు ప్రక్కనే తనగుఱ్ఱమును నడపించసాగెను. మీరా పరిచారికలను, అల్లాయుద్దీను అనుచరు లును వెనుకబోవుచుండిరి.

నాల్గవ ప్రకరణము

గోపురము

త్వరలో మనప్రయాణికు లాగానవచ్చు పల్లెఁజేరి యట నొక సత్రమువద్ద హయములనుండి డిగిరి. హాఫీ జల్లాయుద్దీనునకు ప్రియసేవకునివంటి వాఁడగుటవలన నాతనివెనుక సత్రమును ప్రవే శించెను. మీరాంబా నామెపరిచారికలు లోనికేగిరి. ఇబ్రహీంమీ వలనుండి యా యాఁడుగుఱ్ఱముల కాహారాదులఁ జూచుచుండెను.

ఆసత్రపు యజమాని జిత్తులమారియు ధనార్జననిపుణుఁడు నగు నొకముసలి. ఆతఁడొక కాగడా పట్టుకొనివచ్చి, యశ్వశాస్త్ర జ్ఞునివలె మనప్రయాణికుల హయములన్నిటిని పరీక్షింపసాగెను. అట్లు పరీక్షించి యాశ్చర్యముగా నేమియో యని యిబ్రహీము మాట లకు గడఁగెను. వారేమి మాటలాడుకొనిరో మనకు తెలియదు గాని యిబ్రహీము "ఈసంగతుల నొకప్రాణికయిన దెలియనీయ కుము. ఇదిగో యీనాణెమునందుకొని మంచిసారాయమును దెచ్చి కొని త్రాగుము" అని యొకనాణెము నాతనిచేతనిడెను.

ఆనాణెము వాఁడు గౌరవముగ నందుకొనియెను. ఇబ్రహీం మటనుండి హయములకు తగువిధముగ సదుపాయమును జూచి యా ముదుసలిపై నొకకన్ను వేసి యుంచెను. ఒక యరగంట యయిన వెనుక మరల హయారూఢులై మనప్రయాణీకులు పయనమైరి. ఇబ్రహీము తన ప్రయాణసమయము నందాసత్రపు యజమానిని మిక్కిలి గాఢార్థముగల చూపుజూచెను.

ప్రయాణమధ్యమున నిబ్రహీమల్లాయుద్దీ నేమియో యల్లా యుద్దీనుతో రహస్యముగ మాటలాడ నెంచెనుగాని తరుణము లభించలేదు. అల్లాయుద్దీను మొదట తామేగ నెంచిన గోపురమును చేరువరకు మీరాతో మాటలాడుచుండుటచే నిబ్రహీమున కదను చిక్కినదికాదు.

ఆగోపురము చతురముగ రాతితో గట్టబడి చిన్నకిటికీలు గలిగియుండెను. దానియాకారము జార్జియను ప్రభువులు నివసించు దానివలె నుండెను. మీరా, యాగోపురపు యజమాని గొప్పభూ స్వామియనియు, నాతఁడు తన తండ్రికి ప్రియస్నేహితుఁ డనియు, భార్యావియోగియనియు, సంతానము లేనివాఁడనియు నల్లాయుద్దీను నకు జెప్పెను. ఆగోపుర గవాక్షమువద్ద గల చిన్నదీపములను బట్టి మీరా, దానియజమాని అటలేడనియు, నయినను తమగౌరవము నకు లోటుండదని కూడఁజెప్పెను.

దానిని చేరగనే మీరా చెప్పినవన్నియు నిజమాయెను. ఒకనౌకరువచ్చి బహిర్ద్వారపు తలుపులు దెరచి మీరాను బోల్చి సలాము చేసి యజమానియింట లేఁడనియు, నయిననతిథుల కేమియు లోటులేదని బలికి వారిని లోనికిరమ్మనెను.

వారు ముందరివాకిలి లోనికి బ్రవేశించినంతనే యొకసేవ కుఁడువచ్చి గుఱ్ఱముల గొనిపోయెను. ఆగోపుర యజమానివద్ద నిరు

వురు మగసేవకులు నిరువురు స్త్రీ సేవకులును గలరు. ఒక స్త్రీ సేవకు రాలు తరువాతవచ్చి యల్లాయుద్దీను మీరాలకొక గదిజూపెను. రెండవస్త్రీ వచ్చి మీరాపరిచారికలకును, యిబ్రహీమ్, హాఫిజు లకును వేరొకగది జూపిరి.

అట్లల్లాయుద్దీను మీరాలను లోనికిగొంపోయి, యాస్త్రీవారి యెదుట బల్లెరములతో వంటకముల నుంచెను. ఆవంటకముల పల్లెరమున నొక ప్రక్క మత్తుగలుగజేయు నాహారమొదలగు నవియు, రెండవప్రక్క పరబత్తులనుంచి, మరియొక గిన్నెతో తేనె నుంచెను. మీరా తినచెంగట నతిమర్యాదగ గూర్చొనుటచే నల్లాయుద్దీనాపె యెడ నేవిధమగుఅనుమానమును బొందలేదు. మీరాతిన పాత్రిమును ద్రాక్షరసముతో నింపికొని, యల్లా యుద్దీను ద్రాక్షరసపాత్రయందు చమత్కారముగ మత్తుమందు బడ వైచి, యాతనిపై మోహదృక్కుల బరపుచు ద్రాక్షరసమును త్రాగి, ముత్యములవంటి పల్వరుస బర్వడునట్లు నగుచు ద్రాక్షరస మారగింపుమని యాతనిగోరెను. ఆసుందరి సరసోక్తులకుఁ జిక్కి యల్లాయుద్దీను దరహసితవదనుఁడై మత్తుపదార్థము గలుపంబడిన ద్రాక్షరసమును త్రాగివేసెను. వెంటనే తలగిఱ్ఱు మనితిరి గెను. ఆతని నయనయుగళమునకు మీరా మోహనాకారము వేయి రూపులతోగాన వచ్చుచుండెను.

పిదపమీరా "యీగోపుర యజమానికి బనులుగనిను నే గౌరవించెదనని" యటబల్లపై పల్లెరముతో నుంచబడిన రుచ్యము లగు భక్షములదినునట్లుచేసి, యల్లాయుద్దీనుచే నటనుంచబడిన తేనె ద్రావించెను. ఆయడవి తేనె నామె త్రాగించినది మొదలు మీరా సుందర విగ్రహము వేయిరెట్లధిక సౌందర్యముగ నాతనకి గానవచ్చి నది. అదంతయునెరిగి యాకోకిలవాణి "యల్లాయుద్దీన్! నీవేనా హృదయదర్పణమునగానవచ్చినవాడవు,నిన్నుప్రేమించితి!" నని యెను

అల్లాయుద్దీనామె కేమి జవాబిచ్చెనో యాతనికి తెలి
యదు. తలగిర్రుమని తిరుగుచునే యుండెను. కన్నెత్తి యేవంకఁ జూచి
నను మీరా మోహనాకారమే గానవచ్చుచుండెను. అప్పుడు
మీరా యొకపర్యాయము "ప్రియా! యీ ద్రాక్షరసమును ద్రాగుము.
తాగి నీప్రియురాలి మాట చెల్లించు" మని వాక్యములు దక్క
మ రేమియు నాతనికి జ్ఞాపకము లేదు.

తరువాత నామె యచ్చట బల్లచుట్టును దిరిగి యాతని జిరు
చూపుల జూచుచు సౌభాగ్యముగ సమీపించి— యాతని గాజు
పాత్రను మరల తేనెతో నింపి— వంగి యాతని మొలనున్న ఖడ్గము
పై జేయినిడి— యాతని ముఖమువద్ద ముఖముంచి— "అల్లా
యుద్దీన్! నీవీ ఖడ్గముతో యుద్ధమునకేగినపుడు నీక్షేమమునకై యా
దేవదేవుని బ్రార్థించుచుందును— నీవు జయమందినా గౌరవింపునది
యునగు నీప్రియురాలే ఖడ్గమును ముద్దాడగోరుచున్నది!" యనియెను.

అట్లనుచునామె దాసితో చిన్నపిల్ల మాటలాడువిధమున నాడు
కొనునట్లాడి తేని, "ప్రియా! ఈ ద్రాక్షరసమును నీప్రియురాలియందుఁ
గల ప్రేమనుగ్గడింపుచు ద్రాగుము" అనెను.

ఆయౌవనయువకుఁడు మత్తుపానముయొక్కయు, ప్రేమ
పిశాచముయొక్కయు, చేతిజిక్కుటచే నవయవముల స్వాధీనత లేక
"నేత్రాగ" ననలేక పోయెను. మహాభయంకరుఁడగు రక్కసుని
చేతియందజ్ఞానుఁడగు పిల్లవానివలె నాతఁడు మత్తుపదార్థస్వాధీనుఁ
డై, మీరాయెట్లాడించుచుండిన నట్లాడుచుండెను. ఇక నాతని రక్షిం
చినభక్షించిన మీరాయేగతి. మీరాయాతని చమత్కారముగఁ జూచుచు
ద్రాక్షరసమును ద్రాగుమని బలవంతము చేయుచుండెను. అల్లా
యుద్దీనామె చేతినుండా పాత్రము నందికొనియెను. అప్పుడే గది
తలుపు తెరువబడెను. వెంటనే మీరా దూరముగా నిలచెను. ఆమె

దూరమేగినంతనే యల్లాయుద్దీను ద్రాక్షరసపు పాత్రను బల్లపై నుంచెను—అప్పుడాతని యనుచరులలో నొకఁడగు నిబ్రహీమటకు వచ్చెను.

అల్లాయుద్దీను వెంటనే తన యాసనమునుండి లేచెను—యేయుద్దేశముతో లేచెనో యాతఁడెఱుఁగడు—తాను ప్రియురాలును సరససల్లాపము లాడుకొనుచుండ నాతఁడేల రావలయునని శిక్షింపలేచెనో, లేక యాహ్వానింపలేచెనో దెలియదు. తరువాత మరల గూర్చుండఁబోయెను. తక్షణమే యిబ్రహీము పట్టుకొననియెడ లల్లాయుద్దీను నేలఁబడిపోయియుండును. అల్లాయుద్దీను స్మృతి దప్పెను. ఆతని కాప్రదేశమంతయు శూన్యమువలెఁ గనఁబడెను — ఆతనికి తెలివివచ్చునంత కిబ్రహీము మరియొకగదిలోనికి గొంపోయి యొక మంచముపై పడవేసెను.

ఆగదియం దొకదీపము మినుకుమినుకుమని వెలుఁగుచుండెను. అక్కడొక డాతనిపై జేయువైచి "అల్లాయుద్దీన్! లెమ్ము! తెలివి దెచ్చుకొను" మనెను.

అల్లాయుద్దీనుకు తెలివివచ్చి లేవఁబ్రయత్నించి కూలఁబడి తనయెదుటనున్న వ్యక్తి యెవరో పోల్చుకొనఁజూచెనుగాని లాభము లేకపోయెను. "అల్లాయుద్దీన్! లెమ్ము! మనము దుర్మార్గుల మాయలలోఁబడితి" మని యాతని కస్పష్టముగ వినవచ్చెను.

అసలే యల్లాయుద్దీను మత్తుపదార్థములతో గలతఁజెందియుండ నీవాక్యములు మరింత గలతచేయుటచే "ఏమి!—ఇబ్రహీమ్!" అనెను.

"ఊఁ—యిదిగో విను" అని యిబ్రహీ మొక తడిగుడ్డ నాతని తలపైనుంచి, యొకగళాసుతో నుంచినీరు నోటఁబోసెను. అల్లా

కొంతవర కిబ్రహీమాతనికి శీతలోపచారముల చేయ మఱ్ఱపద్యా ప్తు నిషావికిగి, యల్లాయుద్దీను తనచుట్టు నాశ్చర్యముగ జూడనాగెను.

"అల్లాయుద్దీన్! మనము త్వరలో నీ తావుపగి పోవగవలయును. లేదా యాపదవాటిల్లును, శత్రుహస్తముల జిక్కితి" మని యిబ్రహీ మనెను.

అల్లాయుద్దీనునకు బాగుగ దెబ్బవచ్చి "శత్రువశమగుదుమా. అట్లేయయియుండు"నని ధైర్యచేతస్కుడై ఖడ్గము నొరనుండి తీయయత్నించెను.

హా! ఏమి యద్భుతము. ఒరనుండి ఖడ్గముపైకి రాకుండెను. తనశక్తినంతయు నుపయోగించి చూచెను. లాభము లేకపోయెను. ఒరయు కత్తియు నొకదానికొకటంటుకొని యున్నట్లుండెను! దీనికి గారణమేమయియుండును?—ఒక యినపతీగతో ఖడ్గము నొరతో గట్టబడినట్లాతఁడెరిగెను.

ఇ—అల్లాడ్డీన్! ఆగుమాతీవ నే విప్పెదను. మనమిటనుండి బోవునపు డాయుధముల ధరించియుండవలయును.

అల్లా—హాఫీజేడీ? (అని మాతడడుగుచుండ హాఫీజాగదిలోని కరిగిరి.)

ఇబ్ర—(హాఫీజుతో) ఆమెను బట్టితివా?

హా—ఆఁ—ఆదుష్టస్త్రీని, యీయింటి పరిచారికనుబట్టిబంధించి పడవైచితిని. సేవకులతోనిక మనము కలియుబడవలెనేమో!

ఇ—మనము చిరకాలములో నిటనుండి పోనియ్యుడల కైగికర మనుని యనుచరులు వచ్చిపడుదురు.

అల్లా—కైరికరమునుడా—? నిజమే?— ఆ కాంత—ఆయుంద కన్నైమారా—

[illegible]
విపుడు బయటకు నేయపిలకును. అల్లానీకు కత్తిబట్టుబలమొసంగు
గాక! తెమ్ము.

అల్లా—ఆం. నాబలము చేకూరెను. చైతన్యము వచ్చెను.

పిదప వారుమువ్వురు నీవలకువచ్చిరి. అల్లాయుద్దీ నాప్రక్కగది
లోనికి దృష్టి సారించెను. దీపములందు కాంతిసూతముగ ప్రకాశించు
చున్నవి. ఆగదిలో మీరా కాలుసేతులు గట్టబడియుండెను. ఆమె
యల్లాయుద్దీనునుగాంచి "ప్రియా! నీప్రియురాలిట్లు కట్టబడుట
నీవెట్లుచూడగల్గితివి. రమ్ము! నన్నీబంధములనుండి రక్షింపు" మని
దీనముగ బలికెను.

ఇబ్ర—అల్లాయుద్దీన్! రమ్ము! ఆదుర్మార్గురాలియెడ
దయజూపకుము. ఆలసింపవలదు.

అల్లాయుద్దీననుచరులతో నీవలకువచ్చెను. అచ్చటగుఱ్ఱములు
సిద్ధముగనుండెను. వారు గోపురమును చేరినపుడు హాయములజూడ
గానిపోయినవాడు హాయిగనిద్రించుచుండెను. హాఫీజు బహిర్ద్వారము
నొకతాళముతో తెరచెను. మరియొకనిమిషములో నామువ్వురును
గోపురమునువిడిచిపోయిరి. దారిలో యిబ్రహీము "మనమాలో
చించక యీకాంతతో వచ్చుటతప్పు" అనెను.

అల్లాయుద్దీను హాస్యమును పరిగెత్తించుచునేయుండెను
గాని యాలోచనలాతని చీకాకుచేయుచుండెను. మీరాయందము
నామెతనకత్తితో గట్టివేయునప్పుడు చూపినటక్కులాతనికి
మరపురాకుండెను.

ఆరాత్రి మిక్కిలిసుందరమయినది. ఆకాశభాగము నక్షత్రము
లతో నిండియుండెను. చంద్రుడామధ్య వెండిబిళ్ళవలె ప్రకాశించు
చుండెను. ఆతని కాంతి పట్టపగలువలెనుండి మనప్రయాణీకులకు

సోహాయకారి యగుచుయున్నది. మనముప్పుడు ప్రయాణీకులుచు గొన్ని యిండ్లు గానవచ్చువరకు హం సములు వాయువేగమున బోనిచ్చిరి. అట్లుపోవుచ్చి యచ్చటనున్నతమునుచేరి పత్రమంతయు గాధనిద్ర యందుండెను గాని మనశాలసాధులుసించనగనే కొందరుమనుష్యులు లేచి గుఱ్ఱములను మేతకూ, హాతుపంచులోనుటకను తెచ్చిసరి.

ఆగ్రామునవిడిసిరి యల్లాయుద్దీను గోపురమువద్దజరిగినసంగతుల ననుచరుల ప్రశ్నించసాగెను. చాల దూరమునుండి వాయువేగముగ వచ్చుటవలనను, రాత్రిగాలి సోకను, అంతకుముందే మత్తుపదార్థముచే మతిదప్పినవాడునగుటవలన అల్లాయుద్దీ నొకతలనొప్పికిలోనై నిద్ర రాక యనేక పరిశ్నల ననుచరులనడిగెను. వారాతని ప్రశ్నలకు సముత్తరములనొసగి తన్ను మీరా గదిలోనికిబోయిన వెనుక నేమి చేసెనో యడిగి తెలిసికొనిరి.

ఇబ్ర—అల్లాయుద్దీన్! మనము తప్పుదారినామునలివాడు చూపినపుడే యనుమానపడితిని. తరువాత మనమాయువతిని సమీపించ, నామె మనల తన్ను టిఫిలిసు దిగబెట్టమన్నసంగతివిని మరింతయనుమానపడితిని. మరియు నాజారిణి చూపులలోనే హృదయమునెరిగి నేనామెను సమీపించనయినలేదు.

అల్లా—చెప్పుము తరువాత. ఇక మీద నీ మాట లేనిదే యేపనియు స్వతంత్రించి చేయను.

ఇ—మనమాగోపురమును చేరకపూర్వమొక పల్లెటూరి సత్రమున దిగితిమిగదా, ఆ సత్రపు యజమానియగు ముసలివాడు జిత్తులమారి. వానికి యశ్వశాస్త్రము బాగుగాదెలియును. వాడు దీపము గొనివచ్చి గుఱ్ఱములన్నియు పరీక్షించి మీరా గుఱ్ఱపు పిఱుదుపై గల మచ్చ చూచి యాశ్చర్యముగ నేమియోయనెను. అపుడాతని ననేకప్రశ్నలువేసి జబాబులు గొంటిని. తరువాత

నాతనితోనే నాయము తోఁత్సాత్రుని గావించి యొక సంగతి వింటిని. అది యేమందువా! మీరా యుద్ధికోపించిన హాయము బందిపోటు దొంగయగు వైరికరి మనుపడటు.

అల్లా—ఆఁ—అలాగునా? అప్పుడు నా సుందరి యెవతె?

ఇ—ఏమో!—భార్యయో చెల్లెలో యయియుండును. ఆ ముసలివాఁడు తిటాలు వసాహాయమును బోల్పుటచే కరమను దాసత్రీ మానసు వచ్చుచుబోవుచుండునని గుర్తించితిని.

అల్లా—అట్లయిన నీ సంగతి యపుడే చెప్పిన నింతవరకు వచ్చునా?

ఇ—నీవా కాంతను మోహించియుండనియెడల జెప్పియే యుందును. నీవా మె ప్రక్కనే హాయమును నడపుచు సంతోషముగ నుంటచే సంతోషభంగము చేయ నిచ్ఛగించ లేదు.

అల్లా—అయ్యో! ఎంతపని చేసితివి? మొదట నేనామెను జూచి మోహపరవశుఁడనైతిని? తరువాత కొంచెమనుమానము గల్గెను గాని—

ఇ—అది నే గుర్తించలేను — పిదప నిన్నామెగదిలోనికి గొంపోయి, తనవలలో వేసికొని బొమ్మవలె నాడించినది.

అల్లా—అవును. మొదట నాకు కొంత పానీయమొసగి తానింతవుచ్చుకొనెను. పిదపకొంత నేనే త్రాగితిని. దానితో మతి తప్పుచు తల గిఱ్ఱున దిరుగసాగెను.

ఇ—కాకసియను పర్వతప్రాంతారణ్యములందలి తేనె యించుక మత్తు గలుగజేయును. అందామె మరికొంత మత్తుమందు గలిపి యుండును.

అల్లా—అట్లే యయియుండును—తరువాత,

ఇ—తరువాత నీతో ననేకసంగతులు మాటలాడ నెంచితిని గాని సమయముచిక్కలేదు. అంతియేగాక కరమునునిగూర్చి చెప్పితినా నీవు వికటహాసమున దృణీకరింతువనుకొంటిని. అయినను నేమాత్ర మజాగ్రత్తగ నుండక జరుగబోవునది తయు గమనించుచునే యుంటిని. తరువాత మనమాగోపురము చేరినంతనే యొక దాసివచ్చి మమ్ములను మీరాంపరిచారికల నొకగదిలో ప్రవేశింపజేసి యాహారపదార్థముల నుంచెను. అచ్చటగూడ గిన్నెలతో తేనె యుంచబడెను. నేను హాఫీజునకు కాఫీని రుచియయిన జూడవలదని రహస్యముగ జెప్పితిని. మాకు వడ్డించుచుండిన కాంతలు మరల తేనె తేగానే మాకు వద్దంటిమి. అంత వారొకరిముఖములొకరు చూచికొనుచు పోయిరి. పిదప మేము పండుకొనుసమయమున "హాఫీజు జాగ్రత్తగనుండు" మని యొక పర్యాయము కిటికీనుండి వాకలిలోనికి దృష్టి సారించితిని. అచ్చట గుఱ్ఱపుసాలవద్ద ఖాజీయను వాడొకడు కైరికరమునుని సమూహము నంపెదనని గుఱ్ఱముల జూచువానితో చెప్పుచుండుట నా చెవులబడెను. తక్షణమే హాఫీజతో నీవున్న గదిదగ్గరకువచ్చితిని. అప్పుడు నీ సంగతి యెట్లుండెనో నీకే దెలియును. పిదప తెల్విదప్పి నన్నొకగదిలోనికి గొనిపోయి యందు మంచముపై బడవైచిన నే దగ్గర శీతలోపచారములు చేయు నుండి హాఫీజున కొకకార్యము నియోగించితిని. తక్షణమే యాతడేగి యొక పరిచారకుని పట్టి బంధించి బహిర్ద్వారపు తాళమును గ్రహించెను. తరువాత నీకు తెల్వివచ్చి మనము మువ్వురము గదినుండి పోవుచుండ నిన్ను మత్తుమందుచే తెలివిదప్పునట్లు చేసిన కాంత హాఫీజుచే గట్టబడి రెండవగదిలో పడియుండ నిన్ను రక్షింపమని వేడెనుగదా! యిదియే సంగతి.

అని యాతఁడల్లాయుద్దీను ప్రశ్నలన్నింటికిని యుత్తరము లిచ్చుచుండ నిద్రించెను. నిద్రియందుకూడ మిరాసుందరమూర్తి యాతనికింకను గోచరించుచునే యుండెను.

అయిదవ ప్రకరణము

క్లైరికరమనుఁడు

ఒకనాటి మధ్యాహ్నమున నిరువురు వ్యక్తులొక పచ్చికబయలున జెట్లనీడను విశ్రమించియుండిరి. వారిరువురు నొకరికొకరు దూరముగనుండి గొర్రెల్లాదుస్తులు ధరించియుండిరి. అందొకని దుస్తులు రెండవవానిదుస్తులకంటె విలువయినవి. వాటినిబట్టియు నవిధరించినవాని ముఖకాంతినిబట్టియు నాతఁడు రెండవవానిపై యధికారి యని తెలియుచున్నది. ఇక మాపాఠకుల కావ్యక్తులను పరిచితులుగ జేయవలయును. అవిలువయగు దుస్తులధరించిన వాఁడే క్లైరికరమనుఁడు. రెండవవాఁడాతని యనుచరులలో పెద్దయు నాతనిప్రియసేవకుఁడునునగు ఖాజీ. ఆక్లైరికరమనుఁడెవఁడాయని మాపాఠకులాలోచించక, కాకసియను పర్వతప్రాంతమధ్యమున గుడారమునందు ట్యూనారుఁడు కలసికొనిన కరమనుఁడే యనియెరుఁగనగును.

ఆగుడారమునకు గనుచూపుమేరనున్న పచ్చికమైదానమున కరమనుఁడును ఖాజీయునిపుడు విశ్రమించి యున్నారు. వారిప్రక్కదుపాకులుగలవు. ఆప్రక్కనే వారి యశ్వములు మేయుచున్నవి.

ధైర్యవంతుఁడును, సుందరుఁడును నగు క్లైరికరమనుని ముఖమునందీనాడు విచారము గానవచ్చుచున్నది. తాడ చిన కార్యము విఘ్నమందినట్లు కరమనుని ముఖము సూచించుచుండెను. తనయుజ

మా నీ యాజ్ఞలో వర్తించలేకపోయినను ఖాను ముఖలక్షణములు దెలియఁజేయుచుండెను. అప్పుడు కరిమనుఁడు "ఖాజీ! అయిదుగురు మనుష్యులవెంట నిడికొనిపోయి మ్రుగ్గఁకోడిపోతివా? యని విచారించుచున్నా" ననియెను.

ఖా—తుపాకులు పేల్చవలదనిగదా యాజ్ఞ?

క—వారు దొరకనియెడలఁగూడ తుపాకుల నుపయోగింపవలదంటినా? నీకేమని చెప్పితినో యెఱుగుదువా? అల్లాయుద్దీనుని వాని శవమునో గొనిరమ్మంటినిగదా. సాధ్యమయినంతవరకు ప్రాణహాని చేయక పట్టిగొనిరమ్మంటిని. అట్లు వీలుగానియెడల జంపిగొనిరమ్మంటిని, ఆతఁడు నాకేమియు హానిగావించలేదు. అంతియేగాక నాకడ్డ మెదుట బడనయినలేదు. నేనెంత దుష్టుఁడనయిన నాకొరకయిగ జంపి గొనిరమ్మనక సాధ్యమయినంతవరకు ప్రాణములతో బట్టికొని రమ్మంటిని. ఈరెండు విధములుగ జేయఁజాలక నూరకు వానివలె వచ్చితివి. పోనీ చంపితీసుకొని రాలేకపోతివా?

ఖా—నాయకా! నాతోవచ్చినవారు తుపాకుల పేల్చిరిగాని యాలస్యమగుటవలన కొందరు మడిసి మిగిలినవారు పాఱిపోయిరి. పాఱిపోయినవారిప్పుడా కొండగుహాయందు సంరక్షింపబడుచున్నారు. దూరమునుండొక గుండు అల్లాయుద్దీనుపై విడచితినిగాని యదిగురి దప్పెను. వేయేల? యింతయనుభవముగల నాకే వానినుండి ప్రాణములతో వచ్చుటగష్టమాయెను. ఇదియే నాతప్పగుటవలన క్షమింప వేడుచున్నాను.

కైరికరమనుఁడు మాటలాడక యూరకొనియెను.

ఖా—నాయకా! యిదే ప్రమాణము చేయుచున్నాను. ఈ పర్యాయ మెట్టికష్టములకయిననోర్చి యల్లాయుద్దీనును బంధించి గొనివత్తును. లేనియెడల జంపి యాతని రక్తముతో నాకళంకమును దుడిచికొందును. ఈవాక్యములు దేవునియెదుట బల్కుచున్నాను.

కై—పోనిమ్ము. మీరా రాజపుత్రికా కార్యము నెరవేర్చియుందురు.

ఖా—మీరా రాజపుత్రిని పన్నుగడ యెంత చమత్కారమయినదిగాని యల్లాయుద్దీను పాదుశాకి యొప్పునది కాదు యనుకొందును.

కై—వానిని మాయోపాయమున బంధించుటయే సులభము.

ఖా—నేనాయల్లాయుద్దీనును బట్టుటకు జనినప్పు చూచివచ్చితి.

కై—ఎట్లు?

ఖా—ఎట్లయిన వారచేనోడింపబడి యబ్బలు తనిసివారినొక కొండ గుహయందు దాగియుంచి, మీరా గోపురమునకు పరుగునఁబోవుచుండుట విని త్వరలో నా మెనుగలిపికొని దారిలో నొకయువకుఁడను వారలతో వచ్చుచుంటిని, నాతని మాయోపాయమున గొనిపోయి మీరా రాత్రి యచటనుంచుమని చెప్పి నీకడకు వచ్చి కొందరినిపంపి యాతనిని బంధింపనెంచితిని.

కై—ఆతఁడు పట్టుపడెనా?—

ఖా—వినుము. అంతయు మీరాతో జెప్పితినిగాని యాతడా దారిని వచ్చుచున్నాఁడో లేదో యని యనుమానపోయి బాటప్రక్క గల నొకగుడిసెలోనికేగి నారూపమును మార్చికొని దారినొద్దున గూర్చుని వారిరాకకై యెదురుచూచుచుంటిని. ఇంతలో వారువచ్చి టిఫ్లిస్‌నకు మార్గమునుగ మీరా పోవుచున్న దారిజూపి మరల నారూపుగొంది. యిప్పటపట్ల నీవున్న స్థలమునకొక మనుష్యుని నీ వృత్తాంత మెరిగించి కొందరి సహాయమంపగ బురంపితిని.

కై—ఆ సమయమున మింగ్రెలియా సుదతియగు శైలా కాప్పనుడు టిఫ్లిస్ పోవుచున్నదని కొందరావలెనని. వారు విఫలులై దిగవచ్చిన పిదప కొందరిని సేనకు గోపురము కంపితిని.

ఖా:—నాయకా! ఈపాటికల్లాయుద్ద ననుచరులతో బట్టుబడియే యుండవచ్చును. మింగ్రేలియాసుందరివిషయమై నే నేమయిన జేయవలెనా? దారిలోగాచి యుందునా?

కై— వలదు. నేనొకని గాపుంచితిని అనియనుచుండ నొకఁడు రివ్వున హయముపై నటకు వచ్చెను.

కై:—(వానినిజూచి) మసూద్! ఏమాయె!

మ—ఒకవిధముగ లాభకారి—.

కై—చెప్పుము.

మ—నాయకా! నీవువర్ణించిన స్త్రీ దొరకవలసినదే. ఆమె హయారూఢయై వెంటనిరువురు కాంతలతో రాబోవుచున్నది. తటాలున నాలోచించకబోయి పట్టుటకంటె మెల్లగబోయి బాధించుట యుక్తమనుకొనుచుండ, రివ్వునయశ్వముల నడపుకొనిబోయిరి.

కై—శాపము! వారు పల్లెనుచేరుటకుబదులు పట్నమున సత్రిమునందు విడియుదురు. అట్లయినవారు దొరకగలరు. ధనాశాపరుఁడగు నాసత్రపుయజమాని వారినుదయమువరకుంచి కరమునుం గూర్చిచెప్పి వారికిభయముగొల్పును.

అని కరమనుటునటులేచి పచారుచేయుచుండ మసూద్, ఖాజీలాతని జూచుచుండిరి.

అట్లుకొంతవర కిటునటాలోచనానిమగ్నుఁడై కైరికగమనుఁడ పచారుచేసి "నాప్రయత్నములన్నియు పాడగుచున్నవి. హా! నాకొక యాలోచనగల్గుచున్నది. ఆసుందరిని బట్టలేనియెడల నాతాఘుత్తు కాదు. తాళపుచెవినయిన సంగ్రహించవలెను దానివలెనే యామెను ధనపుకొఠారుల కవాటములు దెరువబడనున్నవి" యని మసూదుతో "నేమారువేషము వేసుకొనుటకు వలసిన వస్తువులగొని తెమ్ము" యాజ్ఞాపించెను.

మనాము యువయూని మూర్ఛనిర్వ్యాజ [illegible] యమునను [illegible]
యనువతై తమారయి యాయుధముల మస్తులోనుంచికొని నాయా మాంధుడై "[illegible]పురమునకుబోయినవాడు వచ్చుచున్నాడు" యని బాజీ కాష్ఠాపించిపోయెను.

సూర్యాస్తమయమగు సమయమునకు, కరమనుఁడు మింగ్రేలియాసుందరి చేరిన పట్టణ సత్రమును సమీపించి గుఱ్ఱపుసాలలోని కేగి యచటనున్న మూడుసాయకయుతు [illegible] మింగ్రేలియాసుందరియు నామెపరిచారికలు వనియు నెరిగెను.

తరువాత నాసత్రపుయజమానునడిగి తనకు వేఱుగనొక గది పుచ్చుకొనియెను. పిదప సత్రపుసేవకుఁడు భోజనమును సిద్ధముచేయు సమయమున మాటలోబెట్టి మింగ్రేలియాసుందరి యనుచరులతో సత్రమునదిగినట్లు తెలిసికొనెను. అంతియేగాక మింగ్రేలియాసుందరి యున్నగదినిగూడ నాతనిసహాయమున గాంచెను.

కొన్నిగంటలు గడచినవి. అర్ధరాత్రము గావచ్చుచున్నది. సత్రమంతయు నిద్రాదేవతయొడిలోనుండెను. అట్టిసమయమున కరమనుఁడు గామటశమాత్రము మేలుకనుండి తన్నెవరు పోల్చుకొన కుండునట్లు ముఖమునకు గుడ్డగట్టికొని మింగ్రేలియాసుందరియు నామెపరిచారికయును బండుకొనియున్నగదిని సమీపించెను. ఆగదియం దొకదీపము వెలుఁగుచుండెను. పండుకొనిన వారియుచ్ఛ్వాస నిశ్వాసములుదప్ప మరేయలుకుడు లేకున్నను కరమనుఁడు ఛురికను సహాయార్థముబట్టికొని, గదిలోనొకకాలిడి మెల్లగలోనికిఁ జూచు చుండెను. ఆగదియందొక దోమతెరమంచముపై లైలాయు నామె కిరువంకల బరిచారికలు వేర్వేరుతావుల బండికొనినట్లుగాంచెను.

ఆరవ ప్రకరణము

మింగ్రేలియహా సుందరి

మింగ్రేలియహాసుందరి సత్రిబునందు గదులన్నిటిలో నందమగునదియుంగా పంచాకులకో బందుకొనియెను. అగది మధ్యభాగమున నొకమెత్తని పరుపుగలిగి యొకమంచముగలదు. రెండుముఖమలు తలగడాలాపరుపులపైనున్నవి. ఆమంచముపైనే మనకథానాయకురాలగు మింగ్రేలియహాసుందరి గాఢనిద్రావశయయియున్నది. ఆమెకు "డిజిలా" యను బిరుదుకూడగలదు. ఆమెమాతృభాషయందు డిజిలాయనిన నక్షత్రమని యర్థము.

శైలామృదులములును, విలువయినవియునగు దుస్తులధరించియుండెను. ఆగదియందొకదీపము ప్రకాశించు చామెయందమునుమరింత వృద్ధిచేయుచుండెను. ఆమెవయసు పదునారుసంవత్సరములు. ఆమె శిరోజములు బంగారుఛాయను బరిహసించుచు ముఖముంతలగడపై నుగ్గులుగబడి, దీపపుకాంతియందు తళతళ మెరయుచున్నవి. ఆమెవదన చంద్రమండలమున నల్లనికనుబొమలు బాణములవలెవంగియుండెను. కన్నులు కలువరేకులు. చెక్కులు గులాబీరేకులే. ఫాలభాగము పళొలమైన దర్పణమువలెనున్నది. కోరముద్దులమూటగట్టుచుండునను యతిశయోక్తిగాదరకు. పెదవులు పండినదొండపండ్లు. వేయివిధములుగ నామెను వర్ణింపనేల! యామెయన్నులమిన్న సర్వాంగసుందరి. ఆరాంతారత్నమున కిరువంకల బండుకొనిన యామెపరిచారికలుగూడ గంధర్వకన్యలవలెనుండిరి.

శైరికరమనాగదిలో యడుగిడి లోపలకిదృష్టిసారించినంతనే యామె వ్యారుసుందరులాతనికంటబడిరి. శైలాను కిరమనుడు జూచుటిదియే మొదటిపర్యాయము. నూరుసంతినే యామెపై మింగ్రేలియా

సంపదయును నామధేయము సార్థకము చేసెను. ఆమెను గాంచి నంతనే కఠినహృదయుడైనను మాయొక్క కాంతపైనున్నను, శా సిమితము మోహింపడమ్మురు. ఆ తరుణమున నాతడామెను స్వర్గలోకమునగల యప్సరసలలో నొకతె యని యనుకొనియెను.

ఈ మనుజుడు లోనకి ప్రవేశించిన తక్షణ శైలా కలాభూయిష్ఠ మగు నిద్రయందుండెను. ఆ గదిలో ప్రవేశించినట్లూహించెను గాని కనులవిప్పజాలకుండెను. మెల్లగ నామె కన్ను సగము తెరచినంతనే కైరికరమనుజాగ్రహ మామె కంటఁబడి యేమియా పద సంభవించునోయని భయమందెను.

తక్షణమే యామె పూర్తిగ కన్నులు తెరచి యొకముసుగు మనిషి తనకు హానిచేయ వచ్చెనని భయమందసాగెను. శైలా సహజముగ ధైర్యవంతురాలే గాని యాసమయమున భయచేతస్కురాలై, కన్నులు మూసికొని మెల్లగ నూపిరితీయుచుండెను. భయమధికమగుచుండెను. గట్టిగ కేక వేసిన సత్రమునందలి మనుష్యులు లేచివచ్చి తన్నాపత్తునుండి గాపాడి రక్షింతురేమో యనుకొనగా నట్లుచేసిన నాటనే యాదుర్మార్గుండు తన్నుచంపితీరునని యనుకొనియెను. అందువలన నేమియునన లేక మాటలాడకుండుటయే మంచిదని యూహించెను. శైలా యాతఁడు లోనికి వచ్చుచుండుట బట్టి యాతఁడు ధనమపహరింప వచ్చినవాఁడు దప్ప ప్రాణహాని చేయ వచ్చినవాఁడు గాడని తెలిసికొనియెను. కైరికరమనుఁడు శైలా నిద్రావస్థయందుండెనని మెల్లగ మంచమును సమీపించుచుండెను. అతఁడట్లు తనమంచమును సమీపింపకొలది శైలాహృదయము దడదడ కొట్టుకొనుచుండెను. అప్పుడామె ప్రాణరక్షణార్థమై గట్టిగ నఱవ నెంచెను గాని యాతని చేతియందలి ఛురికతను హృదయము భేదించునేమోయని భయమామెను ముప్పిరిగొనెను. అప్పుడు చేయవలసిన దేమి? ధైర్యమువహించి యుండుటయే!

కైరికరమను డామెపండుకొని యున్నమంచమును సమీపించి దోమతెర దొలగించి లైలాముఖమును పరికింపసాగెను. ఆతని యూపిరులు లైలా చెక్కిలకు దాకుచున్నప్పుడామె మరింత భయము నొందెను, ధైర్యమును దెచ్చుకొని నిద్రనభినయించి యుండెను. హా! దైవమా! భూలోకసుందరియగు లైలా ప్రాణములదీయ నాదుర్మార్గుఁడువచ్చెనా?- లైలాసుందరిహస్తమొకటిమంచపుగుండెపై నుండెను. ఆచేతివేలునొక వజ్రపుటుంగర మేమియో యక్షరములు చెక్క బడియుండెను. మనముసుగుమనిషి మెల్లగనాయుంగరమును లైలా చేతినుండి దీయప్రయత్నించుచుండెను.

లైలా మెడయం దమూల్యమగు ముత్యాలసరమున్నది, అచ్చటనొక బల్లపై విలువయింతయని చెప్పుటకలవిగాని మణులు, వజ్రములు మొదలగునవిగలవు. అవన్నియువదలి ముసుగు మనిషి లైలా చేతియుంగరమునకై యాసపడనేల?- లైలా కాయుంగర మొకటాయెత్తు వంటిది. తనచేతి యుంగరము నామూర్ఖుడు సంధించు చుండిన సమయమున లైలా గట్టిగ కేకవేయవలయునని నిశ్చ యించుకొనియెను గాని పెదవులు కుట్టబడినట్లయి యస్వాధీనము లాయెను.

కైరికరమనుఁ డుంగరము దీసికొని వెనుదిరిగి పోవుచుండ లైలా కన్నులువిప్పిజూచెను. ఆతఁడు వెళ్ళిపోయెను. లైలా భయము పోయెను. ఆందోళననే నోరు కదపలేకయుండెను. మరల నిద్ర నొందెను.

లైలా యుదయముననే లేచెను. మొదట లైలా రాత్రి జరిగినదంతయు గలయని యూహించి, చేయిచూచుకొనిన వెనుక నిజమనుకొనెను. మరల నాందోళన మామెను వశముచేసికొనెను. వెంటనే లైలా పరిచారికలకు ఉంగరము పోయినసంగతి నంతయు

నెరింగిం చెను. ఆసంగతివిని యా మెపరిచారికలగు నమీనా, జైదాలు విచారించి తామెతువంటి యీయుంగురము వలన శైలా కేమి యాపద సంభవించునో యనుకొనిరి.

జైదా—అమ్మా! శైలా! నీవాదుర్మార్గుని బోల్చగలవా?

శైలా—వాని ముఖమును నే జూడలేదుగాని యాతఁడు సన్నముగ బొడవయియుండెను.

అమీనా—అతని దుస్తు లెట్లున్నవి?

శైలా—నే వర్ణింపజాలను — అతఁడు జార్జియవాసివలె నుండెను.

జైదా—అతఁ డెవఁడయియుండునో?—ఉంగర మొకటిగూడ దీసికొనెను?

అమీనా—సాధారణముగు దొంగవాడయిన నమూల్యము లగు నీ నగలు మొదలయినవన్నియు గొనక యుంగరమే దొంగి లించునా? వాఁడేదో యుద్దేశముగలిగి వచ్చెనని నా యూహ.

శైలా—అట్లేయయియుండును. ఆ యుంగరము—

జైదా—ఇంక నాదొంగ సత్రపు ఆవరణయందే యుండు నేమో కేకలు వేయుదమా.

అమీనా—అట్లే చేయుదము. రక్షకభటుల కీసంగతి నెరిగిం చిన మంచిది.

శైలా—(తలగడక్రింద గడియారముదీసి చూచి) తొందర పడకుడు. ఎనిమిదిగంటలకాలమాయెను. ఇక లాభము లేదు. అతఁ డీపాటికి దూరముగబోయియుండును.

జైదా—అట్లయిన యుంగరముగూర్చి ప్రశ్నింపవలదా?

అమీనా—ఆ దుర్మార్గుని శిక్షితు జేయవలయును.

శైలా—(మంచముపై లేచి కూర్చొని) ఆ యుంగరము నా దొంగ వేరొకయుద్దేశముతో దొంగిలించెను. వాఁడు జార్జియను

నలె మారువేషము వేసికొని వచ్చును. వాని శిరస్త్రాణము బోల్చు
కొనకుండ ముసుగు వేసికొనెను.

అమీనా శైదా లాశ్చర్యముగ నాలోచించుచుండిరి.

శైలా—అంతియేగాక మగసహాయము లేనిదే ప్రయాణము
చేయుట-

శైదా—నిజము.

అమీనా—అందు మార్గప్రయాణము—

శైలా—మార్గమున సహాయము వచ్చినను పోవుసమయమున
పోకమానను.

శైదా—అమ్మా! ఈసంగతి సత్రపుయజమానికి [illegible]?

శైలా—అట్లు చేసిన మంచిదే. అతడును జనాయులమిత్రుడు
విషయమై రక్షకభటుల కెఱిగించగలడుగాని రక్షకభటులు వచ్చి
యేలమీరిటకువచ్చిరి మొదలయిన ప్రశ్నల నడుగుదురు. అందువలన
నూరకొనుటయే మంచిదని నా యూహ.

శైదా—అట్లగాదు. నష్టమనుభవించుట కష్టముగాదా.

అమీనా—నష్టముగాదా.

శైలా—కష్టమయినను నష్టమయినను అనుభవింపక తీరదుగా.
ఇట్లు నా యుంగరము పోయినట్లు మీకు తెలిసినా మీరెవరితో నన
వలదని యాజ్ఞాపించుచున్నాను. ఇక మనము టిప్లిసు బోదము—
అయ్యో! ఈపుంగరముపోయినది. శేషార వ్యాసంగమును చేయుట
గూడ విఫలమగునేమో!—ఆయుంగరము నాకంపినవాని కేమి
చెప్పుదును? నా దురదృష్టము జెప్పకతప్పదు.

అని శైలా వస్త్రాభరణాలంకృతయై, యుదయాహారము
నారగించి, పరిచారికలతో గుఱ్ఱముల సిద్ధముగనుంచిచి టిప్లిసు
బోవుచుండ సత్రపు యజమాని శైలాకెదురై యేమియో మాట
లాడ నెంచెను.

స. య—అమ్మా! అడుపంచాకులలో సంగిసహాయము లేకపోవుట మంచిదిగాదు. దారియందేమయిన నాపద సంభవించును.

శైలా—ఎందువలన?

స. య—గొడ్లకాపరియగు శునకుడు, బందిపోటుదొంగయగు నగుహానిగూర్చి వింటివా? అతడు భయంకరుడు.

శైలా—కైరకమనుడా?

స. య—ఇంకేమి. వాడు వాని యనుచరులీప్రాంతములందు మర్గ్గస్థులై యున్నారు. గాని—

శైలా—(నెల్లబోయి) అలాగునా. వారీప్రాంతమున దిరుగుచున్నారా.

స. య—అవును—నిజము.

శైలా—ఒకడు సహాయము లేకపోవచ్చుననియు భయముతోడనియు చెప్పుటచే నట్లనచ్చితిని. వాడు నమ్మకముయినయువకుడు. వాడు టిస్టలిస్ నుండి నావద్దకు వచ్చెను. వాడు కరవలనుడు. తానున్న తావునకు చుట్టుపట్టుననున్న ప్రాంతములు దప్ప మూరదేశీయులవారల నెరుంగడని నమ్మకముగ జెప్పెను.

స. య—నిజమే. కైరికరమనుడు కాకసియను పర్వతప్రాంతములందు గ్రద్దవలెనుండి దగ్గరప్రదేశములవోచి యాహారము జూచు కొనుచున్నాడు. ఒకొక సమయములందు కాకసియను గ్రద్దమాదిరి మొగిరివచ్చి యరూతుకపు గొఱ్ఱెపిల్లలగూడ నెత్తుకొని పోవుచుండును. అమ్మా! మిమ్ములనుచున్నానని భయపడవలదు—ఆపద గడచెను!— ఇంకేమి—కైరికరమనుడు—కైరికరమనుడు గడచిన రాత్రమున సీనత్రమున విడిసెను!—

శైలా స్థైర్యమునొందియే యుండెనుగాని, తినగదియందు ప్రవేశించి యుంగరమును దొంగలించుకొని పోయినవాడు శైగకర మనా? యనియామె భయమందుచున్నది.

స.య—అమ్మా! భయపడవలదు. నీకు ధైర్యము గరపుచున్నానుగాని రాత్రి యాదుర్మార్గుఁడిట నున్నంతకాలము నేభయపడుచునే యుంటిని.

శైలా—వాని యాకృతి వర్ణించి చెప్పుము.

స.య—వానిని నేగూడ బాగుగ జూడలేదుగాని—వాఁడు పాపము చేయుటయందు పెద్దవాఁడేగాని వయసున జిన్నవాఁడు. సన్నముగ బొడవయిన వాఁడు—నల్లనిజుట్టు—సుందరతరనయనములు—చక్కనిమీసములు గలవాఁడు.

శైలా—సన్నముగ— పొడవుగా— ఆ—రాత్రి వాఁడిటకు వచ్చినపుడెట్లుండెనో చెప్పగలవా.

స.య—కాంతా! ఆతఁడు నానావిధములగు వేషములతో పట్టణమును ప్రవేశించును. అన్నిటికినిసరిపోవును. కొండలయందుండునపుడు గొల్లవానివలె నుండును. పట్టణములు ప్రవేశించునపుడు సాధారణముగ జార్జియనువలెనో— తురుష్కునివలెనో— అమెరికా దేశీయునివలెనో మారువేషము నొందును. నిన్నరాత్రి తాతని నంతగ జూడలేదు. వాఁడనుకొనినతావు ద్వారలో జేరుటకు గ్రద్ద, జిత్తుల మారితనమునందు నక్క.

శైలా—అట్లయిన రాత్రి యిటకాతఁడు రాగారణమేమయి యుండునో.

స.య—ఎవరికెరుక. ఇచ్చటి బాటసారులసొత్తు నపహరించుటకో లేక బాటసారు లేసందావుల బోనున్నారో తెలిసికొనుటకో, వాఁడు సత్రమును చేరినంతనే కరమనుఁడు వచ్చెనని తెలిసిన ధనము లాగినాఁడుండును—గాని వాఁడుపోయిన వెనుక తెలసినది.

శైలా—తరువాత కరమనుఁడు వచ్చెనని నీకెట్లు తెలిసెను.

స. య.—అర్ధరాత్రమున నీవు పండియుండి గది దగ్గరగనున్న గదినుండి బయటకువచ్చి, గుఱ్ఱపుసాలవద్దకుపోయి, దాని కాపరిని లేపి, గుఱ్ఱమును జీనుతో నలంకరించిపోయెనట. తరువాత, తావిడిసిన గదియందు బల్లపై నాకు దగినధనము విడిచిపోయెను. శైరికరమనుఁడు హయముపై నెక్కుచుండ, నొకయుమ్మారీషియా వర్తకుడు (రాత్రియిటపాటసారి) వానిని కాగడా వెలుగున జూచి గడగడవడకెనట. కరమనుఁడు పోయినపిదప నావర్తకుఁడు "కరమను" అని యరచెనట!

శైలా—అలాగునా, అర్ధరాత్రమప్పుడే పోయెనా?

స. య.—ఉదయమున యీసంగతి సౌఖరులు నాకెఱింగించిరి. ఆతఁడేమయిన దొంగలించెనో మోయని వాడు విడిసినగదిలోనికి పోయినాడ నొకబంగారుకడ్డీ బల్లనునిచిపోయెను.

ఆమాటలవిని శైలా తనయుంగరమును దొంగలించినవాఁడు కరమనుడేయనియెరిగి వానికండ్లకు గురియయితినని భయమందెను. ఆమె కరమనుఁ డుంగరము నపహరించెనని సత్రాధికారితో నన లేదు, ఆతనితో నా సంగతి చెప్పినచో దానిని మరల తనకొసంగునట్లు చేయువర కటనుండుమనునను కొనెను.

స. య.—ఆకారణముచే—అమ్మా!— మగసహాయములేని దీ ప్రయాణము గావించుట యుచితముగాదు. వలదనిన నడ్డుపెట్టువాడ గాను. దారియందు శైరికరమనుఁడు నీకడ్డువచ్చునను కొనవనుగాని—

శైలా కరికరమనుఁడు తనయెడ వేరుయుద్దేశముగలిగి యుండును లేనియెడల గతరాత్రమన్ని వస్తువులుండ చేతియుంగరమునే గొనిపోనేల? యని శైలా సత్రాధికారిమాట వినకతప్పినదిగాదు, ఆతఁడు బంపెదననిన సహాయమున కొప్పుకొనియెను. తనఘోటు

గాంక్షించు సత్రాధికారిమాటల కడ్డుచెప్పక "సహాయమిమ్ము పోమెద" మనెను. సత్రాధికారి యావలకేగివచ్చి "అయ్యా! మీము పరిశుభ్ర్శవర కాయుధపాణులై వచ్చిపిగబెట్టుమరు" అని కొందరిమనుష్యులతో జెప్పెను.

తక్షణమే శైలాయును, పరిచారికలును హయారూఢులై పందొమ్మిదుగురు బలిష్టులాయుధ పాణులై సాయముగా టిఫ్లిస్ పకు బయనమైరి.

ఏడవ ప్రకరణము

రక్షణ

శైలాయు నామె పరిచారికలు నధివసించిన హయములతి చక్కనివి. పొడవుగ సుందరముగానున్నవై నాయముపై నతిరీవిగ గూర్చొనియుండెను. ఆమె పరిశోగాణవుదుస్తులు ధరించియున్నది. ఆమెధరించిన (Waist-coat on Tunic) బంగారపు నగిషీచేయ బడి యుదముగ నుండెను. ఆనగిషీ శైలాతీరుబడిగనున్నప్పాను చేసెను. దానిలో దొడగికొనినవుస్తులు బిగువుగ మెడవరకుండి కుండ్రని పాలిండ్లజాడ జూపుచుండెను. ఆమెధరించిన పలుచనిదియు గల్లాయయినదియునగు లాల్చి, పాలరంగునొప్పారు చేతులగనం జేయుచున్నది. ఆమెతలపై చక్కనిపాగాయుండి పైమేలిముసుగు గుజ్జము పరుగెత్తునవుడుగాని తాకుచునం దతిరమ్యముగ గొట్టుకొను చుండెను.

శైలా పరిచారిచారికలిరువురు వారికిష్టమయిన దుస్తులు ధరించి సుందరముగనుండిరి. చదువరులు, వీరుకిరిషియను మతను

లయినను [illegible] స్థానదీయు రాజ్యభాగముల ప్రయాణముచేయు
చుండుటవలన [illegible] ననుసరించి ముఖ్యరును మును
గలచేసి [illegible] తెలియు గడు.

మైలా, [illegible] మీనా లాయుధపాణులు వెనుకసహాయార్థ
ముగాంగా [illegible] యటనొకతావున శ్రమ
దీర్చుకొనిరి. మైలామొ [illegible] సహాయముగ వచ్చినవారు
మరలిపోవుచుండిరి. అపుడు మైలామరిసహాయమక్కరలేకుండ
బోవచ్చుననుకొని [illegible] యటనొకసంగతివిని మరలమనము ద్రిప్పు
కొని వెంటసహాయము లేనిదే కూడదని నిశ్చయించుకొనియెను. ఆ
సంగతియేమి? భయంకరుడగు [illegible] రికరమను [illegible] ప్రాంతములందు
దిరుగుచున్నాడని, [illegible] యొక బెబ్బులికూడ నాప్రాంతమున
దిరుగుచున్నదని కూడ దెలిసి మైడాయమీనాలు భయమందుటచే
మైలా చివరకు [illegible] వుగయిన నాయుధపాణులు వెంటనుండనిచో ప్రయా
ణముసంభవించునని మధ్యాహ్నము మూడుగంటలు వేయుసమయ
మున మైడాయమీనాలతో వెంటనిరువురు బలవంతులగు జార్జియనా
యుధపాణులనిడుకొని టిప్లిసునకు బయనమాయెను. ఆపురుషులు
కవచధారులై పులి [illegible] ప్రాంతమునందు దిరుగుచున్నదనివినినవారగు
టచే సప్రయత్నులై చేతుపాతలపై చేతులుంచుకొనియేయుండిరి.
ఇపుడువారు పోవుచుండిన మార్గమతి రామణీయకముగనుండెను.
ఇరువంకలను ఫలవృక్షములు, పండ్లతోవంగియుండిన ద్రాక్షతీగలు
పెరిగి దారిపైభాగమున బాటసారులకు సూర్యరశ్మితగులకుండ
నల్లిబిల్లిగనుండెను. ఇంకను ముందుమార్గమున కిరువంకల రెల్లు
దుబ్బులు ఖర్జూజాపండ్ల తీగలుగలవు.

మైలాయందరకంటె ముందుబోవుచు నొకగంటయయిన పిదప
భయంకరమగు నరపువివి కళ్లెము నుబిగియలాగి గుఱ్ఱమునాపెను.

ఇంతలో వెనుకవచ్చుచున్నవారామెను గలిసికొనిరి. సైదాయమీనా నాలుగుకాడ నాయార్పువిని భయకంపితగాత్రులైరి. వారిభయమును గాంచి దిగబెట్టవచ్చిన జార్జియనులు ధైర్యమునుగరపుచు నాముఖ్య రలకు నిలువుబంగుట్టములు నడిపించుచు, పులిగానవచ్చినా దానితల బ్రేల్చివేయుటకు సిద్ధముగా తుపాకులబట్టియుండిరి.

క్షణిముషముల్లాప్రాంతమంతయు నిశ్శబ్దమయి యుండెను. మరల మొదటికంటెనెక్కువ భయంకరముగ జుట్టుపట్ల ప్రదేశ మంతయు మారుమ్రోగునట్లార్పు వినబడెను. అనినదముగల్గిన యొక నిమిషమునకే చెట్లమధ్యనుండొకపులివచ్చి యొకజార్జియను పురు షునిపై బడెను. తక్షణమే రెండుతుపాకులు పేలెను. వాటిశబ్దము లతో సైలా, జైదా, యమీనాలయార్తరవములు నింగిముట్టెను. వారధిరోహించిన హయములాకౄరసత్వమునుగాంచి భయమంది యడుగుదీసి యడుగునిడక నిలచెను. ఆవ్యాఘ్రరాజము జార్జియను పురుషుని నేలబడవేయ రెండవవాడు దానినంతమొందింప గురిజూచి తుపాకిప్రేల్చెను. అంతనాసత్వము మొదటివానినివదలి రెండవ శత్రునిపై బడియెను.

అది కడుభయంకరదృశ్యము. హటాత్తుగ నట్టితరిరెండు తుపాకిగుండ్లెటనుండియోవచ్చి యాపులికితగిలినగాని యదిమరణిం పక రెండవజార్జియను పురుషునశ్వమునుండి నేలకీడ్చెను. అపుడా పురుషులగుఱ్ఱములు వెనుదిరిగి జూడకయం దేబారిపోయెను. ఆ గుఱ్ఱములజూచి సైలా, జైదా, యమీనాలమోసికొని వారిగుఱ్ఱ ములుగూడ ప్రధావించెను. మరల రెండు తుపాకిగుండ్లువచ్చి జార్జి యనులపైబడి బాధించుచున్నపులిని మరణింపజేసెను. మరియొక నిమిషమునకు మరియొకగుండువచ్చి యామెకప్రుదల బగులగొట్టెను ఆతుపాకిల ప్రేలినవంకనుండి ముప్పురశ్వారూఢులువచ్చి, పారిపోవు చున్న గుఱ్ఱములపైనున్నవారిని చప్పటులుచరచి పిలుచుచుండిరి,

ఆపిలుపువిని శైలా, దారి తెన్నుగానక పారిపోవుచున్న హయము నతిశ్రమముపై నాపి, వెనుదిరిగి జూచి పులిభయము దప్పి నశ్లెరిగెను. ఆమీాఁద, పైదాలధిరోహించిన తురంగములు వారిని లక్ష్యము జేయక మప్పులమూసికొనుచు పారిపోవుచుండ వారి వస్త్రములు చినిగిపోయినవి. ఎట్టకేలకు వారు నతికష్టముపై గళ్లెముల బిగియలాగి హయగతి తగ్గించి శైలాను, సమీపించిరి.

క్రూరసత్వమగు నాబెబ్బులిన సంహరించి ముగ్గురు హయారూఢులలో నెడమాని, తనయిరువు రనుచరుల నా పడియున్న జార్జి యనుల కుపచారము జేయనాజ్ఞాపించి, తారివ్వన నాస్త్రీలకడకు గుఱ్ఱమును బరుగెత్తించుకొనుచు బోయెను. మాచదువరులీయశ్వారూఢు నల్లాయుద్దీను ననుచరులని యెఱుగనగును.

అల్లాయుద్దీ నాస్త్రీలను సమీపించి సలాముజేసెను. శైలా, పులినెవరు చంపిరో తానెఱుగకున్నను, అల్లాయుద్దీను తాజంపితి ననుటచే నతనిపరాక్రమమును బొగడి, తమ్మదిగబెట్టవచ్చిన జార్జి యనులగతి కెంతయో విచారింపసాగెను.

అల్లా— అమ్మాయీ! ఆపురుషులు మరణించలేదు. ఆబెబ్బులిచే గాఢము లగు గాయముల దినినవారగుటచే తెలివిని గోలుపోయిరి. వారినిగూర్చి విచారించకుము. వారిశరీరముల గాయముల నుండి రక్తప్రవాహములు బారుచున్నవి. వార కుపచారముజేయ నాయనుచరుల నటనుంచి వచ్చితి. త్వరలో వారికి జైతన్యము గలుగును.

శైలా—ఆర్యా! వారికి త్వరలోసహాయముచేయ బోదుమా? నీయనుచరులకంటె మాకు, గాయములను కట్టు కట్టుట బాగుగ దెలియును. అంతియేగాక మా వెంటవచ్చిన వార పక్షంప సహాయము జేయుటకు మేముభాద్యులము.

అహా—తల్లీ! [illegible] కాలఁగిన
వారు గాన విరామములేనివారు గాయము [illegible] నెక్కుడుగ
[illegible] చెప్పవలయునా? [illegible] మాటిటుపలిచి
[illegible] వాయువేగము చేసి [illegible] దిఙ్మండలము [illegible] తెలియ
జేయుచున్న, రక్తపాతములు, గాయములు [illegible] వారిని కూడ
వీక్షింపవలదు.

అని యల్లాయుద్దీను వారలను సలాము గావించి, గుఱ్ఱమును
దిప్పి తన యనుచరులు, గాయములు [illegible] వారలుగా
పోవుచున్న తావుజేరెను. ఆతఁడు పోయిన వెనుక శైలా, పరిచారి
కలఁజూచి "ఈ వనమా గాయములతో దీన [illegible] కుపచార
ములు జరుగుచున్నవని, యిప్పుడు పోయిన యువకుని [illegible] మెఱుంగ
వరకిట పచ్చిక బయలను, యస్త్రముల వదలి విశ్రమింతము."
అనెను. తత్క్షణమే వారు వృద్ధుని [illegible] శైలాయొక్క
యెత్తుపరిదేశమున కూర్చుండి పరిచారికలదగ్గరకు బిలచి "ఆపులి
మనలను దిగబెట్టి వచ్చిన [illegible] బడినప్పు డీయువకుం [illegible]
డనుచరులతో వచ్చుటవలన మన మెంతయు గృతజ్ఞవంతులము"
అనెను.

హైదా—ఆయువకుఁడెంతసుందరుఁడయినవాఁడు!

అమీనా—ఆతఁడు యవ్వనమందుండి మిక్కిలియందముగ
నున్నాఁడు. వానిచూపులయందే వీరత్వము గానవచ్చుచున్నది!

శైలా—చాలు! ఆతని యందచందమును వర్ణింపనేల: ఆతఁడు
గావించిన యుపకారమునకు మన మెంతయు బద్ధులము.

అని అట్టిసమయమున దమకు సహాయుఁగ వాయువశనంపిన
సృష్టికర్తను మనమునందు ప్రార్థించుచుండెను. హైదా యమీ
నాలుగూడ నట్లే చేయుచుండ నల్లాయుద్దీను వారినిసమీపించి శైలాతో

"సమ్మాయీ! ఆ[illegible]జయనులు గాయములుదిని పడియున్న స్థలము నకు సమీపమునందొక పల్లెటూరుగలదు. అటకు వారిని గొనిపోయి గాయములు మాన్పనప్పగించితిని. వారికి తగినవిధముగ గాయముల మాన్పనల్ల నేనుండి జూతును" అనెను.

శైలా—ఆర్యా! నీవువారియెడ జూపిన దయకు వందనశతంబు లర్పించుచున్నాను. అచ్చటివారికి మందులఖర్చుల నిమిత్తమయి యీనాణెములనందికొందువా? (అని శైలాదరహాసితవదనయై కొన్ని నాణెములనీసెను.)

ఆనాణెములనందికొనుట కాతడు మొదట నిచ్చగించకపోయెను, ఆమెయిచ్చునవి మందికొని "బాలికా! ఈనాణెములు లేకున్నను వారి కేవిధమయిన లోటుండదు. అయిన నీధనము వారికి మరింత యుపయోగ మయి యుండును లెమ్ము" అని హాస్యాయూథుడై బోనించి [illegible] మి[illegible]గ వ్యాఘ్రానము జేసి సహాయములేకను లేరు గాంబోలు నరుచరులతో వచ్చి దిగబెట్టుదురా? మేము టిఫ్లిస్ బోవుదుము. మీరుగూడ నటకేయని యాగాయములనొందిన వార నిరి" అనెను.

శైలా—(పరిచారికలవంకజూచి) ఆర్యా! నాపరిచారిక లీభయంకర మృగమును జూచి నప్పటినుండియు భయాంతరంగు లయియున్నారు గాన మీరుసహాయులుగ వత్తురునిన వలదందుమా?

అల్లా—బాలామణీ! నే త్వరగ నేగి యాక్షతగాత్రుల దగిన విధముగ జూడ బల్లెటూరివాసులతో జెప్పి యీధనమిచ్చి వచ్చెదను. ఆలస్యము జేతునని భయపడవలదు.

అని యాతడు పోయెను. శైలా యా సుందరుని సాంగత్యము గొంతదూరమయిన నుండునని వానిరాక కెదురు సూచుచుండెను.

లోకములో సాధారణముగ సుందరీసుందరులు గలయుట స్వభావము. అట్టి కలియిక సమకూరినపుడు వారి యానందమును వర్ణింప నేతరము?

ఒకగంట యయినది. అల్లాయుద్దీను గుసగుసలతో వచ్చి శైలాను చేరెను. అల్లాయుద్దీను "మనము స్త్రీలతో ప్రయాణము చేయవలయు"నని హాజను సంతసించెను గాని యిబ్రహీమున కిష్టములేదు. ఏలనన, దనయజమాని క్రిందటిపర్యాయమువలెనే యెక్కడ లేడి మాయలం బడునేమో యని వానియనుమానము. అయినను యజమాని నడ్డగించుట వానికిష్టములేదు. అతిసాహసికుడగు గోడీ వాడు నాడువారునగువారలు. సాహసము గొనివచ్చిన వాడు ఏకారి సత్వముచే గాయము గొందుటచే సమ్మతించెను

ఇబ్రహీమ్ శైలాముఖమును బాగుగ బరిశీలించి ప్రశంసించెను. ఆమె ముఖమునందమాయకమును, సౌమ్యమును, శాంతమును దయయు గానవచ్చెను. అతడామె యామె ప్రక్క నూరా యున్నట్లూహించి యిరువురిని బరీక్షించెను. నూరాముఖమున కుటిలత్వము, నయనములయందు క్రూరత్వము, హృదయమున మాయయు గానవచ్చెను. శైలా యత్యంతముగ పవిత్రదేవతగ నెంచి, యామెను తన యజమాని దిగబెట్టినయెడ నాపద గలుగునని యెఱిగెను.

అల్లాయుద్దీను శైలాసుందరి హయము ప్రక్కనే దన తురంగమును నడపుచుండెను. ఇబ్రహీము సైదాప్రక్కను, అమీనా ప్రక్క హాజను హయముల నడపుచు బోవుచుండిరి.

శైలా, యల్లాయుద్దీనుతో ననేకవిషయముల ముచ్చటలాడుచు బోవుచు "ఆర్యా! ఈ ప్రాంతములందు పులులకంటె నధికభయము మరిదొంగలవలనఁ గలదని" అనెను.

[illegible]

శైలా—[illegible]కరివ నుండను బదిపోటుదొంగ భయము.
అల్లా—[illegible]వ్వవచ్చును, అటువంటి దేనిగూర్చ వినలేదు, కాని భయమంద లేదు.

శైలా—కనకమునుని సంగతి పంటిదిగాని నమ్మలేదు. ఇప్పుడు [illegible] [illegible]నుకొనిన [illegible] పరిచారికలు భయమందుదురు.

అల్లా—అప్పుడు చేరకొనుము. భయపడిన భయము లేకున్న [illegible]యను లేదు, రేప్రమునము టిప్లిసు చేరగలము—అప్పుడేభయమును లేదు

అల్లాయుద్దీను శైలా లనేకసంగతులు మాటలాడికొనిరిగాని వారేకార్యముపై, యెటకేగుచుండిరో యొకరితోనొకరు చెప్పుకొనలేదు. వారొకరిపేరునొకరు చెప్పుకొని యూరకొనిరి. అల్లాయుద్దీను తనకు "బెగ్"అను బిరుదు గలదనలేదు, శైలా తనకు "డిజిూ"యను బిరుదు గలదనలేదు. వారిరువురును రహస్యకార్యముపై బోవుచుండుటచే నొకరినిగూర్చి యొకరు విపులముగా చెప్పుకొనలేదు.

సాయంకాల మేఘగంటలు వేయుసమయమునకు మనప్రయాణీకులొక పల్లెను సమీపించుచుండిరి. ఆపల్లెకింకను టిఫ్లిస్ యిరువదియయిదు మైళ్ళదూరమున్నది. అల్లాయుద్దీను శైలాలు తమ గుఱ్ఱములకంటె ముందుబోవుచు దారియొడ్డున చింకిగోనెలు గట్టికొని గూర్చొనియుండిన ముసలి మిథునమును గాంచిరి. ఆముసలి దంపతు లల్లాయుద్దీనుశైలాలగాంచి ముందునకు వడకుచువచ్చి బిచ్చమడిగిరి. వెంటనే మననాయకీ నాయకులు కరుణంగలంగి సంచుల దీసి, శైలానొక వెండినాణెము స్త్రీచేతియందును, అల్లాయుద్దీనొక నాణెము ముసలివానిచేతియందు నుంచిరి. అపుడల్లాయుద్దీను సంచి

నుండి నా[illegible]ములు గలగలమనుచుండెను. ఆ నామముల [illegible] వచ్చు
వారెవరో యక్ష్మీ ప్రభువు కిన్నెరపుర భోగనగరి[illegible] యింగితము
శైలాకంపించెను. అప్పుడు శైలా [illegible] ముదలుంచెను.
ఒకదినము రాత్రి మరల [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] ధనమునుండ [illegible] ముక్తాహారములు [illegible] ధనము
నాకిచ్చి "అమ్మా! రమ్ము! అలసించక ఈ మాత్రము చేయుము" మనియెను.
శైలా కాలిపై వేలుగాలను [illegible] చెను. కైంకర్యమును
జే దన్ను మోసగించ నిటువచ్చెనని యూహించి ముఖమును పరీక్షింపు
చుండెను.

అల్లాయుద్దీనామెకు తనయెడల నట్టిఅనుమానము గలదని యెఱుంగక "పద" యని గుఱ్ఱమును నడిపించెను.

మరికొన్ని నిమిషములలో మనప్రయాణీకులాపట్టణము జేరిరి. అంతనొక వానపడెను సత్రము, ఆరోగ్యశాల [illegible] పూలతోట, అచ్చటకు దగ్గరిగ నొకమంచి పెంకుటిల్లును గలదు. ఆపెంకుటింటి కొక ధనవంతుడగు నామెరికను వర్తకునిచే వాడబడుచున్నది. అతడచ్చటకు సమీపము నందుగల గాలియంత్రపు టధికారి. ఆసత్రమును సమీపించి యట నుండాయమెరికను గృహమువంక జూచి మన కథానాయకురాలా యింటదనకును బరిచారికలకు బసనొసంగునురేమో యనుగనెంచెను. ఆసమయమున నాయింటి యజమానియగు నమెరికను సత్రము వద్ద నిలచియుండెను. అతనిగాంచి శైలా "అయ్యా! మాగానవచ్చు యింటియజమాని మాకీరాత్రి బసనొసగగలుగరా?" యని ప్రశ్నించెను. ఆ యమెరికను లోభియగుటవలన సమాధానమీయ జాలకుండ నల్లాయుద్దీనాతని చెవియందు "అయ్యా! సంకోచించకుము. నీవీకాంతకును బరిచారికలకు నీరాత్రి బసనిచ్చితివా యామె తగిన విధముగ నెక్కువధనముతో సంతోషపెట్టగలదు. తరువాత నీ యిష్టము" అనెను.

[illegible] యమేరికను దగ్గరబడినంతనే బొంగి [illegible] పొ [illegible] నెను. తక్షణమే [illegible] యమేరిక [illegible] మున్ముందుగ, శైలా, పరిచారికల [illegible] గాపించి, యమేరికను వెనుకఁబోవు [illegible] ప్రతిముఖంబు విడిచెను.

[illegible] యమేరికను గృహము సమీ పించ శైలా "[illegible]!— అడయము[illegible]!—ప్రాణములపై నాస యుండిన [illegible]" అని యుచ్చరించుచు గుఱ్ఱమును బరు గెత్తించికొని పోవసాగెను. అమె వెంటనే కారణమేమని యడుగక యే పరిచారిక [illegible].

వచ్చినట్లువచ్చి వీరిట్లు పాఱిపోవుటకు గారణమేమని యా యమేరికను కన్నులు, నోరు దెరచి, నిశ్చేష్టునివలె వారు దృష్టిపథ మునుండి తప్పువరకు నిలచియుండెను.

ఎనిమిదవ ప్రకరణము

జార్జియును వితంతు

శైలా ముందును, పరిచారికలు వెనుకను హయములపై దూసికలవలె బోవుచుండిరి. శైలాయట్లొక్కమారు పరుగె త్తిపయన మగుటకేమి కారణమో పరిచారిక లూహింపలేకుండిరిగాని యేది యో యాపద రానున్నదేమోయనుకొనుచు హయములపై బోవు చుండిరి. ఆ మువ్వురి గుఱ్ఱములు పందెపుగుఱ్ఱములవలె బోవుచున్నవి. అట్లు చాలదూరముపోయిన వెనుక శైలామార్గముననుండినశత్రువు లువచ్చినపుడు సులభముగ మరియొక దారిని హయమును బోనిచ్చి

దుంచెను, పరిచారిక లామెపనుకి నే జోప్పుచుండెను. స్వపులుని
చొంగలు గావ్చుకొనుటగాంచి శైలా కళ్ళను మూసికొనిలాగి మెల్లగ
నడపుచుండెను. పరిచారికలుకూడ నట్లేచేయ, శైలా వారితో
"బాలికలారా! నే బ్లగ్జాస్తుగ గుఱ్ఱమును పరుగెత్తించుకొని వచ్చు
టకు కారణమేమని మీరాలోచించుచుందురు. మన కాసత్రిము
వరకనుచరులతో సహాయముగవచ్చిన సుందరపురుషుండూ ఎవని
యందమును మీరు ప్రశంసించిరో—ఎవని నడచడి మీరామోదించి
రో—ఆయువకుడు—తుదుష్కృనివలె నలంకరించుకొని మనలమోస
గింపవచ్చిన భయంకర బందిపోటుదొంగ యగు కరమనుఁడు"
అనెను.

శైలాపరిచారిక లాశ్చర్యముగ వినుచుండిరి.

శైలా—అతఁడే పూరాత్రి ముసుగుమునిషివలెవచ్చి నా
యుంగరము దొంగిలించెను.

శైదా—అమ్మా! నీవాతని నెట్లు బోల్చితివి?

శైలా—అతండు దారియొద్దను బిచ్చమెత్తుకొనుచుండిన
ముసలివానికొక నాణెము నిచ్చుచుండాతని సంచినున్న నాణెము
లుంగరముతోగూడ నేలబడెను. అప్పుడు నేనాయుంగరము నాదని,
బిచ్చగాడు నేలబడిన నాణెములుంగరముతో వాతని కిచ్చునపుడు
బోల్చికొంటిని. అప్పుడు భయాశ్చర్యము లొక్కపర్యాయము నన్ను
లము కొనియెను. అప్పుడుమాత్రము తన్ను నే బోల్చుకొననట్లు
నటించితిని. ఆతఁడుగూడ నే తన్నుబోల్చుకొనలేదని యనుకొనెను.

శైదా—ఆచక్కని యువకుఁడట్టి యపరాధియా!

అమీనా—జ్ఞానశూన్యులమై వానినెంట నిడుకొనివచ్చుట
వలన మనమపరాధులము.

శైలా—అంతియేగాక నే నాతనితో సమానముగ గుఱ్ఱమును నడపుచున్నపుడు కరమునికూర్చి యెఱుగ నాతఁడు, నే దన్ను బోల్చుకొనుచున్నానేమోయని "భయపడకు" మని సంభాషణ మరల్చి వేసెను. అతఁడు మనకు కరమునివలన భయమేమియు లేకుండ ఈపాలిసు ఒగబెట్టెదమని యింతవరకు గొనివచ్చి తమ వలలో ద్రోయఁగోరివచ్చినట్లున్నది. ఎంతకాల మాతని రహస్యము దాగును?— మఱియు నాకరమునుండి యనేకమాఱుహూపముల దిరిగి బాటసారులను మోసగించునని నాఁడు, మనము దిగిన సత్రపు కుడయాని నాతో జెప్పుట మీ రెఱుఁగరా? అతనిమాటలఁ బట్టియు, దారియందు నా వద్దెప్పుడును గొఱ మాటాడవలెనని రుచియుంచుకొనుటను జూచియు నాతఁడు కరమునుఁడని తెలిసికొంటిని.

శైదా—అమ్మా! ఎంతపని చేసితివి. అప్పుడే యీ సంగతి యమెరికనుల కెఱింగించినచో, నా దుష్టుని బంధించునట్లు చేయునే.

శైలా—అయ్యో! శైదా! నీవెంత యజ్ఞానురాలివి. వాడ మెరికనుకొనుచున్నావా యేమి? ముమ్మాటికిని గాఁడు. వాఁడుగూడ కరమునుని యనుచరులలో వాఁడే. అట్లు కానియెడల నే మొదట దినయిటు బరువియుము యెఱుగ సంకోచించి, మాయవకుండు రహస్యముగ నేదియో జెప్పుకొన్నను గదా! దానిని బట్టిజూడ వారందరును గూడి యేదియో కుట్రనెంచి యుండవచ్చును.

శైదా—నిజము.

అమీనా—అవును.

శైలా—మావితిరా! యీ ప్రపంచ వులింతలు, మనమార్గమున మనము బోవుచుండ మర్మజ్ఞులు మనపై నెంతేసి కుట్రలు బన్నుచున్నారో! ఆ గొరిల్లా నాయకునకు మనపై నెట్టి దురాలోచనము గలుగుటకు కారణమేమై యుండునోగదా! పోనిమ్ము. వాని

నుండి త్వరలో దప్పించుకొంటిమిగాని యీ రాత్రిమునందల నటదాచి కొందుము!

చీకటు లావరంచుమున్నది. వాడు పోవుచున్నదాలు నిర్మాను ష్యము యున్నది. గుఱ్ఱము లికనుముందు నీపి నడుగిక పేన త యలసి పోయినవి. వారును బడలిక చే ... మ్మనస్సి పోవుచు సేనెంచుము తిరి హాయము ... విశ్రాలకును కాల పేరి ... బియొసు. ... నుండే ప్రక్కనుండిపోయిన టిఫిలియ జెంగలకు నా దెయంగ దిక్కు పోయిన నా రాత్రి గడపుట కెద్దియుయిన బల్లె ... చేరి.

అట్లు పోవుచుండ దూరమున ... దీప ... నవచ్చెను. క్రమముగ వారా దీపము ... పోనవది యొక కళ్ళము. అట లైలా హాయము డిగ్గి తనను ద ... చారికలకా రాత్రి బస నీయుమని దానియజమానుని ... ప్రార్థించెను. ఆ యింటి యజ మానురాలగు నొక వడిచయస్కురాలాగునుని సన్మతించును వారు నా యామె యొక సేవకుల బిచ్చి, ... కట్టించి, వారిని లోపలికొని పోయి ... సంతరపాన్యము ... డెను.

లైలా తమకు బసయు నాహారము నొసగిన యామె యొక వితంతువనియు, నిరుపుడ చక్కని ... గాను నా మె ... యజమానునియు నెరిగెను. ... నా మె భర్త గొన్ని సంవత్సరముల క్రిత మొక క్రూరమృగముచే బొలమునందు గరుచబడి మరణించెననియు, నాటినుండి పిల్లల దానే కష్టపడి బెంచుచున్నట్లు నెరిగెను.

పిమ్మట తన సంగతి నా మె కెరింగించెను గాని తాను దొంగల నాయ కుని వారినుండి తప్పివచ్చెనని వాకొనలేదు. కలనన నా మె యీ సం గతి జెప్పినచో వేగమే పొమ్మను నేమోయని నమమానపడెను. ఆసమయమున లైలా యీ కాంత మోమున విచారముగుర్తించి భర్త

మరణించినది గాఁబోలు విచారించుచున్నదనుకొనియెను. అప్పుడా పతితోద్ధారకమూర్తులువచ్చి సైలాను పరామర్శించి బహుకగతి చూచుచుండిరి. అప్పుడామె తండ్రి "అమ్మా! ఈ యుక్తప్రాయమున నా పిల్లలు" అని కంటనీరు నింపుకొనెను.

సైలా—(విచారించుచు) మీ యొక్క కూతురెట్లు మరణించినది?

జా.వి—ఆ కూతురు మరణింపలేదు. ఆమె కథ కడు దుఃఖ జనకము. ఆమె పేరు "అనోషా" ఆమె నా పెద్దకూతురు. వయసు ఉండిన-యిరువదియొక్క సంవత్సరములు. నిన్ను చూచినంతనే యామె జ్ఞాపకము వచ్చినది. అది చక్కని చుక్క. అందమునకు దగిన గుణములు గలది. అందుచే దానిని చూచినవారందరును మోహించుచువచ్చిరి. తుదకామె గౌరవనీయుడును, ధనవంతుడును నగు నొక భూస్వామి కుమారుని మనసార ప్రేమించెను. ఆతని నే వివాహమాడ నిశ్చయించుకొనియెను. పిదప నామగఁడు పరలోకగతుఁడగుటయు నే సంసారమును నడుపుటయు సంభవించెను.

సైలా—అట్లయిన నామె కేమి సంభవించెను?

జా.వి—అమ్మా! చెప్పెద వినుము. రంజాను పండుగలలో ముసల్మానులు సమానముగ నొక నెల యుపవాసముందురని నీకెఱుక లేదా?-

సైలా—ఆఁ—.

జా.వి—ఆ దినములలో బానిస వర్తకులు చక్కని కాంతలను గొంపోయి యుత్సవానంతరమున సుల్తానునకు బహుమానముగ నమ్ముచున్నారు. సుల్తాన్ అబ్దుల్ మజీద్ బానిసవర్తకమును దన రాజ్యమున పెచ్చుటను సేయరాదని శాసించెను గాని బానిసవర్తకులు రహస్యముగ పరుల సుందర బాలికల దొంగతనముగ గొంపోయి యమ్ముచుందురు.

శైలా—అవును సంగతి నాకేమిక. అంతియే గాక ... కిమును ప్రాంతవాసుల బాలికలు తురుష్క మహారాజుల యంతిపురసీమల మెలగవలెనని బానిసవర్తకులకు జిక్కి "కనిస్టాంటు నోపిలు" కొంపో బడి యమ్ముడు బడుచున్నారు. అంతేగాక, కాకసియా, యిమెర్కిషిరా, జార్జియా దేశీయులు సౌందర్యరాసులగు తమకుమార్తెలను బానిసవర్తకులకిచ్చి వారిమూలమున దమకో, వశీయులకో రాజాస్థానముల నుద్యోగములు సంపాదించుచుండిరి.

జా.వి—అదియంతయు నిజము. ఒకొక్కసమయమున నాబాని సవర్తకులు దుష్టులై సంసారిగృహముల నాశనము గావించి వారి బాలికల బలవంతముగ గొనిపోవుచుందురు. అట్లే నా మొదటిపట్టి గూడ—

శైలా—ఏమి? నీకుమార్తియగు నయేషా దొంగ చేదొంగిలింపబడెనా?

జా.వి—అమ్మా! రెండు సంవత్సరములక్రిందట నొకనాడొక గొప్ప బానిసవర్తకుడు పెద్దపరివారముతో నిటవిడిసెను. అతనితో బండ్రెండుగురు చంద్రముఖులు సంతోషముగ గనిస్టాంటు నోపిలు బోవవచ్చిరి. మరియు నావర్తకునికడ గనికరము మెరుగని, ఘోరులు మోటుసేవకులు గలరు. వారాదుష్టునకు పరబాలాపహరణమునందు సహాయులు. ఒకనాడా దుర్మార్గుడగు బానిసవర్తకుని కంట నా కుమార్తె పడెను. వాడు నేనామె తనకిత్తునను కొనెను. ఒకనాడా తడు నా కుమార్తె నొసగినచో రమ్జానుత్సవ సందర్భమున నామెను సుల్తానునకు భార్యగనొసగి నన్ను రాజకుటుంబీకురాలిగ జేయుదునని యాసజూపెను. నేనందుల కియ్యకొనలేను. ఆ కోపము మనసునందుంచుకొని యాదుష్టుడు నా సేవకులుపొలమునయుండున్నప్పు డతడొక్కడుగ సేవకులనంపి, నన్నును నా చిన్నకుమార్తెలను త్రాళ్ళతో

గట్టిపించి కోటగుమ్మలు దిక్కరించి నా కుమార్తె నెత్తుకపోయెను. అని యా వితంతు గోలునసేడ్వ మొదలిడ నామె చేయిబట్టుకొని యోదార్చుచు శైలా "హా! ఎంతపని జరిగె" ననియెను.

జా.వి—తరువాత నామె వివాహమాడ నెంచిన భూస్వామి కుమారుడీ సంగతివిని, సైన్యసమేతుడై బయలుదేరెను గాని యా కానిస వర్తకుడెటను గానకుండుటచే కనిస్టాంటు నోపిలు వెళ్లెను. కాని యేమిలాభము? రమ్జానుత్సవములు గడచెను. నా కుమార్తె సుల్తానునకు భార్యగ నెన్నుకొనబడియెను. ఆసంగతి నాభూస్వామి కుమారుడెరిగి హతాశుడై మగిడివచ్చి, విచారముచే మనసుచెడి వివాహము మానుకొనియెను. ఇపుడు నా కుమార్తె సుల్తానాయయి యుండును. ఆమె మంచిచెడ్డలు నాకెట్లు తెలియును?

శైలా—అప్పటినుండామెసంగతి నీకు తెలియనే లేదా?

జా.వి—అమ్మా! లేదు. ఆమె సుల్తానుభార్య యేనాడాయెనో నాటినుండి యీ ప్రపంచముతో సంబంధము లేదు. అంతఃపురమునుండి తల్లిదండ్రులతోనయిన నుత్తర ప్రత్యుత్తరములు జరుపరాదు- ఆమె జన్మించిన క్రిస్టియను మతముగూడ విడువవలయును. ఇంతయేల? యామెను గన్నవారామె లేదనియే యనుకొనవలయును. అమ్మా! ఆమెకొరకు నే నెంత దుఃఖించుచున్నానో నా ముఖమే చెప్పును. వారి విచారించిన లాభమేమి? గుండె రాయి జేసికొంటిని గాని నిన్ను జూచినంతనే యామె నాకు జ్ఞప్తికి వచ్చెను.

శైలా పలుచాకలతో, నా వితంతుదుఃఖోపశమనమునకై ప్రయత్నించెనుగాని లాభము లేకపోయెను. మరల నా వితంతు "వేలకొ వేలు ప్రజల నేలు సుల్తానిట్లు ప్రజలు దుఃఖించుచుండ నానందాబ్ధి నోలలాడుట కెట్లోర్చెనో! అనేకు లతడు ధర్మాత్ముడనియు, దయార్ద్రహృదయుడనియు గొనియాడుదురు. అట్టివాడు తన ప్రజల

సంసారముల నాశనమొనరించు బానిసవర్తకుల బట్టించి శిక్షింపని
నేను బ్రతుకుదునా? అట్టిశక్తి లేనివాడనా?''

హైలా—అట్టినీకెంత శక్తియున్నదేమి? పరిచారికాగణ సందర్భ
గాలుంచినచేమి రాసినచేమి?

అని ప్రేమ యువకుడు నా వితంతు కుమార్తెలు ప్రేమించిన
పరిచారికలకు నా గదియందు పక్కలవేసి వచ్చుచున్నారు. వారలు
నా వితంతు అమ్మా! ఇక నా ప్రసంగము సమాప్తము. నా కుమా
ర్తెలు వచ్చుచున్నారు. వారియొక్కసంగతేమియు వారెరుగరు. వారల
సినచో దుఃఖింతురు'' అనెను.

అంత నా వితంతు కుమార్తెలు సమీపించి హైలాను, ఆమె
పరిచారికలను బసకగది కంపిరి. ఆగదియందు నిద్రవచ్చువరకు వితం
తు వెరిగించిన కథను జ్ఞాప్తి తనపరిచారికలతో మాటలాడెను.

ఉదయమున హైలా పరిచారికలతో లేచి కాలోచితకృత్యములు
నెరవేర్చికొని, వితంతును కుమార్తెలను గలసి వారి ప్రేమలములయందలి
కాయగూరలవంటి వడ్డింప భుజించి తమకు టిఫ్లిసువరకు కొందరు
మనుష్యుల సహాయము నిమ్మని కోరెను. ఆవితంతు సేవకులందరును
దగ్గర చూరియుండపోక యుత్సవము జూడబోయి ''దన హైలా''
బయలుదేరి త్వరలో దగ్గర పల్లెయో పట్నమో చేరి యటనుండి
టిఫ్లిసునకు సహాయముదీసికొని పోదు''మని యామెయొక్కయు
కుమార్తెల యొక్కయు సెలవుగైకొని బయలుదేరునపుడా వితంతు
తమకు బస నొసగినందుకు బహుమానముగ గొన్నినాణెములదిసెను.
కాని నా వితంతు నిరసించుటచే నయ్యావి యామె కుమార్తెలచేతుల
యందుంచి పరిచారికలతో నశ్వారూఢయై బయలుదేరెను.

అల్లాయుద్దీను, ఇబ్రహీమ్, హాఫీజులు సత్రమున దిగుటయు,
హైలా యుమెనికను వెనుక బయలుదేరి, గ్రామమును సమీపించి

పు చారికలతో పాడుచున్నట్టు మనమూ చదువరులెరిగిన సంగతియే. అల్లాయుద్దీను నగరులలో నా సత్రమున విడిసెనేగాని యాతని మన సంతయు గౌలాపైనే యుండెను. అతనికి గ్లిష్టా తైలా సుందర విగ్రహము కట్టెదుట నుండెను. అతని వీనుల నాకా వీణావాదము ననుకరించు కంఠము వినవచ్చునట్లే యుండెను.

అల్లాయుద్దీను నగరులలో నా సత్రపుం గదియందు విశ్రమించి యుండ గుమాస్తాలు నటు వరిచికొని యమెరికను వర్తకుడు లోన ప్రవేశించి "అల్లాయుద్దీనా! చాలు! మంచి స్త్రీలకు బసనీయుమాటితివి— చాలును లే!— నా పరువుదీసినావు— అర్ధరు బలవంతులగు బల్లెటువారి పురుషుల బిలిపించి, నీవు నాకు గావించిన చిన్నతనమునకు బదులుగ పదిమందిలో మిమ్ము నానమోదించినను పాపములేదు. నీ గుణము నాకు నచ్చలేదు" అని కోపోద్దీపితుండయి యనసాగెను.

"ఓరీ! బుద్ధితక్కువమునసలిముండాకొడుకా! అప్రేలాపనయేమి" అని అల్లాయుద్దీను కోపారుణనేత్రుండై యడిగెను.

అ— ఏమూ! నేపంపినస్త్రీలు నాయింటివరకు వచ్చి పారిపోయిరి.

అల్లా— ఆఁ— పారిపోయిరా?— మతిదప్పి మాటలాడుచుంటివా!

అ— నిజము అంతవరకువచ్చి నన్ను మోసగించి పారిపోయిరి.

అల్లా— పారిపోయిరా?

హాఫీజు, ఇబ్రహీము లాశ్చర్యమును నొందుచుండిరి.

అ— నిజము. అట్లువారు పారిపోవుటకు కారణముండవచ్చును.

అల్లా— అల్లా! వారిని డబ్బడిగితివి కాబోలు.

అ— అల్లా, క్రీస్తులతోడు. నేవారిని ధనమడుగలేదు. అబద్ధమాడి పాపము దెచ్చికొనకుము. జరిగినసంగతి జెప్పుచున్నాను. వినుము మీారిన్నట విడిసినపిదప వారినినావెంట గొనిపోయి గృహమునకు

సమీపించి తలుపు దెరచుచుండ "ప్రాణములపై నాశయుంచినరక్షక
తడయకుడు" అని వారిలోసుందరి యరచి గుఱ్ఱము నెక్కిపర్యా
యము పరుగెత్తించెను. ఆమె వెనుక పరిచారికలును. నేనాశ్చర్యము
నొంది పిలువవలయునని కొంటినిగాని క్షణములో నాదృష్టిపథము
నుండి మాయమైరి.

ఆవాక్యములవిని యల్లాయుద్దీనించుక యాలోచించి కోపము
నణచికొని అమెరికనునుసూక్ష్మనని యోగించి యనేకప్రశ్నలడిగెను.
అతఁడీసంగతినే పదిమారులు చెప్పెను. పిదపయందరునాస్త్రీలట్లుపారి
పోవుటకు కారణమేమని యాలోచించిరిగాని తెలిసికొనలేకపోయిరి.

అల్లాయుద్దీనాశనన్నియు నిరాశలయ్యెను. ఆసుందరితో నుద
యము ప్రయాణముచేయవచ్చునని యాతఁడుపడిన సంతసమంతయు
పోయెను. ప్రియమగు వస్తువుపోయినట్లు నివారించు నాతఁడు నిద్రా
వశుఁడాయెను. అమెరికను గృహముచేరెను. హాఫీజిబ్రహీములు
గూడ నిద్రించిరి.

తొమ్మిదవ ప్రకరణము.

బందిపోటుదొంగభార్య

మనికథానాయకియగు లైలా, యల్లాయుద్దీను కరమనుండను
కొని వానినుండి తప్పించుట మంచిదనిపరిచారికలతో బారిపోయెను.

కరమనుఁడు మింగ్రేలియాసుందరి చేతి వజ్రపు టుంగరము
నపహరించి మసౌదు, ఖాజీలను సమీపించి సంగతులేమి? అని
యడిగెను.

ఖు—చెప్పుటకు సిగ్గగుచున్నది.

కై. క—ఏమి? నేనెన్నిన కార్యము ఫలించెను మనమనుష్యు లెక్కడ తిరిగివచ్చినారా? మీరా సుఖమా?

ఖు—అః సుఖముగనున్నది. ఆగుడారమునందున్నది గాని యా యోగ్యానులు వారక లేదు.

కై. క—పోనిమ్ము. నేబోయిన కార్యము నెరవేరెను.

ఖు—నాయకా! నీప్రయత్నము ఫలించుట కొంతెసయము.

కై. క—నిజము మనమనుష్యులేరీ. వారిని శైలాను బంధింప బంపవలెను?

అపుడు మీరావచ్చి కరమనుని బాహుయుగ్మముల గౌగ లించుకొని "మనోహరా" యనెను.

కైరకరమనామెను గట్టిగ గౌగలించుకొని, తనపన్నుగడ లన్నియు నాక్షణమునమరచి "మనోహారిణీ" యని చుంబన మొసగెను. పిమ్మట మీరా నాథా! ఖుజీని నిందించకుము. ఆతడు నీవు చెప్పిన యవనని బంధింప గొప్పప్రయత్నము సలిపెను గాని దైవము ప్రతికూలమైనపుడాతడేమి చేయగలడు? నేగూడ ననేకవిధముల బ్రయత్నించితినిగాని లాభము లేకపోయెను అనెను.

కైరికరమనుడు మీరాభుజముపై చేయినుంచి గుడారము ప్రవేశించి తివాసీపై గూర్చునియెను. మీరాపరిచారికలు వేరొక గుడారముననుండిరి. అపుడు కరమనుడు ప్రియురాలా! యేమిజరిగెనో చెప్పుము అనియడిగెను.

మీరా సలయేటియొడ్డున గూర్చునినది మొదలల్లాయుద్దీనను చరులచే బంధింపబడువరకు జరిగిన దంతయు బూసగ్రుచ్చిన ట్లాతనికెరింగించెను. ఆతడామె ప్రయత్నమున విఫలమునొందుట

కాలేచెంతియు జింతించెను. పిదపమూరా ప్రాణనాయకా! నీప్రయత్న మేమాయెను? అనియడిగెను.

"ఇదిగో, ఆమె చేతియుంగరమునే వచ్చుట కొన్నాళ్లుగాసనాగి యుండుటయునా? యనుచు కిరమను... దానిని సంగ్రహించెనో తెలియజేయు నామె నాథా! ... నౌకరులచే బోల్చుకొనకుండ ... " అని యడిగెను.

నే నతిచమత్కారముగ నా ... యటనమూల్యములగు వస్తువులున్నను వానినేమియు ... చేతినుండి యీయుంగరమును దీసికొని ... శత్రుమధ్యమున మెలగునాకీయుంగరము ... సంగ్రహించుటకష్టమా! యని ... నెను.

మీరా—నాథా నీవువీరుండవు నీకసాధ్యములేదే?

కై. క—మీరా! ఈయుంగరము ... సగము ప్రయత్నము జయమందినట్లే అయిన నీవుదయము ... ప్రయాణము గావలయుచు. అట్లునీవు పోయినయెడల ... వచ్చి, యల్లాయుద్దీను ... చేరుకొనెనో లేకో చెప్పెను. అతం డల్లాయుద్దీను టిక్‌లిన్ చేరెనని చెప్పెను.— మనప్రయత్నములన్నియు వృథాయయ్యెనని యనుకొని మగిడితిమి. అట్లుగానివాడల్లాయుద్దీను మనకు చిక్కెనని నీవటనుండినయెడల— నేనున్న పట్టణమునకువచ్చి తరువాతచేయవలసిన ప్రయత్నము జే చేయుదును.

మీ—అయిన కైలానుగూర్చి యేమాలోచించితివి?

కై. క—మనయనుచరులు కొద్దికాలములో నామెనుబంధిం మకొని రానియెడల నే ఖాజీ, మసౌదులతోగూడి బయలుదేరుదును. ఆమె యుంగరము బోవుట నెరిగిమరిటిక్‌లిన్‌బోవు నుద్దేశమును మాని మింగోలియా పోవ మరులను. అపుడామెను దారిలోపరచారిక లతోసహబంధింపవచ్చును.

మీరా — నాథా! ఆ మెయునచే జిక్కనైనాము.

రా.క — అప్పుడను. కేమిగాక? నకీ ష్టవనము కప్పాను. ఆ మెవలె యుగానున్నధనము కంపనయను అప్పుడు మనము నానా వేషములతో నేపథ్యము వంకయున నుండవచ్చును. లేదా ఫ్రెక్స్ ర్యమునకైను, సౌఖ్యము గా నా రంపగు గాబలిస్తాను లోయయందే సుఖముండవచ్చును — ఆ గులాబీ పుష్పములతో ను రహస్యము గుటకే గదా పీరని వారని పర్బతోవనింతి కష్టపడుచున్నాము.

మీరా — ఆహా! అప్పుడుగదా మనకు సౌఖ్యము. ఆ గులిస్తాను లోయయందుగల పూలవనంబులదిరుగను, పక్వఫలములనారగించుచు నమృత తుల్యములగు సెలయేళ్ళ నీరుద్రాగుచు, పచ్చికబయళ్ళవిహా రింపుచు — మనయాలవు రుషులగు అదానా ఈవాలంతె నాభూలోక స్వర్గభూముల యందుండ కన్నంగక యుండనప్పుడే మనదన్మ సాఫల్యము.

రా.క — నేనాక్షీ! యుగయోగ్యమయుందే వారయి జేయు నెంచినవో నటులనగు లభించిన ధనములను మనయోగ మేమి?

మీరా — రాధా! ఏమట్లనెదవు? మన కష్టములన్నాళ్ళు ండుండి, పిదప గొంతిధనముతో నేపథ్యము బయనదరిగి యటుండి మరల నాలోయ చేరుచుందుము.

అట్లా భార్యాభర్తలు ముందుగలుగబోవు సుఖముననుగూర్చి తలచికొని సంతసించుచున్నారు. ఆసౌఖ్యమప్పుడు వారికి లభించునో లేదోగాని యిప్పుడు వారట్టి సౌఖ్యము గనుగొనుచును తిరుగుచాడును వృక్షఫల సమృద్ధమగు గులిస్తాను లోయయందు మనముల విహరింపబంపిరి. ఈ పత్రము ముగిన్నాయు తంత్రమనుచములను దప్పక జిక్కించి సిద్ధాంతీకరించును.

మరునాఁడుదయము మీరా యిరువురుపరిచారికల వెంటనిడుకొని టిప్లిసునకు బయనమాయెను. అల్లాయుద్దీను పట్టుకొనఁబంపిన పరివారము రాకుండుటచే కైరికరమనుడుమారూపుదుస్తులు ధరించి ఖాజీ మసౌదుల వెంటనిడుకొని బయలుదేరెను. అప్పుడుబయలుదే యిదివరకు తాను శైలాయుంగరమునపహరించిన పల్లెను సమీపించి తోవయొక్కప తుప్పలయం దనుచరులతో దాఁగి శైలాపరిచారికలా దారియందు బోయిన బంధింపనుండెనుగాని శైలా పరిచారికలను గాచుచు పండ్రెండుగురు బలిష్ఠులగు నాయుధపాణులు వెనుకనుండ నేమియు జేయుటకు వీలుపడినదిగాదు. కృత్రిమ విద్యానిపుణుఁడగు మసౌదు వారిని బంధింపనెంచెనుగాని కరిమనుఁడు వారించెను. శైలా పరిచారికలతో, నాయుధపాణులు వెంటరా సుఖముగ బోవుచుండెను.

ఈప్రయత్న విఫలమై కరిమనుని హృదయము మరింతచీకాకు పెట్టెను. శైలా టిప్లిసు పోయినయెడల మీరాను దొరకుటకష్టమనియు నింకోపున అల్లాయుద్దీను చిక్కఁడని యనుకొనెను. తాను శైలా ఉంగరమపహరించి వచ్చునప్పుడు ఇమ్మోరీషియా వర్తకుఁడు 'కరిమనుఁడు రాత్రి సత్రమునఁ డిగె'నని సత్రాధికారితో చెప్పుటవలన వాడింత సహాయమిచ్చి శైలాను బంపియుండవచ్చునని యూహించెనుగాని శైలా మరికొంతదూరమల్లెగి కొందరినిబంపివేసి యిద్దరినో ముగ్గురినో సహాయము గొనిపోవునని అనుకొనలేదు. ఇకనామెనెట్లుపట్టుకొనుటయని పలువిధములుగ దలపోసి "దారిలో నాయనుచరులకు జిక్కక్కల్లాయుద్దీను శైలావలె నేటిప్లిసుపోయినయెడల నేటిప్లిసు పోయి శైలాయుద్దీనుల నిర్వురను ట్యూర్యాదని సహాయమునపట్టుకొనయెద"వని ఖాజీ మసూదుల జాగ్రత్తనుండుమని జెప్పి టిప్లిసునకు బయనమాయెను.

శైలా పరిచారికలతో ఢిల్లీనగరమునకు [illegible] యము [illegible]
మునకొక కోటవిడిచి దూరాతిరాత్రినట విశ్రమించి మరునాడుదయము
ప్రయాణము సాగించెను. ఆ రాత్రియందే శైలాపరిచారికలతో
[illegible]జ్ఞియను వితంతు కొళ్లను నడిగెను. మరునాడుదయము మీరా
ఢిల్లీనగరమునకు పయనమాయెను. ఈలోపుననే శైలా తనభర్తకు
[illegible] కల్లేర్య [illegible] కదని యనుకొనెను.

మధ్యాహ్నమగునప్పటికి మీరాం పరిచారికలతో [illegible]
[illegible]ను జేరెను. అచ్చటనొక సెలయేరు పారుచుండెను. దానియొడ్డుననే
యిదివర కల్లేర్యుద్దామె మాయలలోబడెను. అచ్చట నాగుద
మనుటచే పరిచారికలు పాకుములడిగ్గి గుడారమును నిర్మించెను.
మీరా యాగుడారమున గూర్చొనక సెలయేటియొడ్డున గూర్చొని
యేమియో యాలోచించుచుండెను. ఆ మెకైరికరమును మోహించి
జార్జియాయుత్తరభాగమునగల తలితండ్రుల వదలివచ్చుట జ్ఞప్తికి
దెచ్చుకొనియెను. తా ప్రేమించినవాడు బాదిపోటువొంగయగు కైరి
కరమనుడని వారెరుగకుగరా యనుకొనెను. పిదప పతిభక్తిపరా
యణయై, తానుభర్తృసాజ్ఞలపరికారము నడచుట, యందలిజయాప
జయములు మొదలగునవన్నియు జ్ఞాపకము దెచ్చుకొని యికలేచి
పోవలయుననుకొనుచుండ నామెకర్ణపుటముల గుఱ్ఱపుడెక్కల టక
టకధ్వనులుపడెను. తక్షణమే యామెయల్లాయుద్దీననుచరులతో వచ్చు
చున్నాడేమోయని తుప్పలలో దాగొనిచూచుచుండెను.

అట్లుదాగియుండిచూచి యావచ్చుచున్నవారు స్త్రీలనిగుర్తించి
దాగొనిస్థలమునుండి బయటకువచ్చెను. మధ్యాహ్నము సూర్యుని
వేడిమి కావచ్చుచుండిన స్త్రీలు మేలిముసుగులు వేసికొనుటచే, మీరా
వారుఫలానవారని పోల్చుకొనజాలకపోయెను. వారుక్రమముగ సమీ
పించుచుండ నందొకతె సుందరమయినదిగానెరిగి "ఈమె శైలా

యగునా? లైలా! నీవు నా భర్తను దప్పించుకొని యెట్లు దాగలిగెను.”
అని విలపించుకొనసాగెను,

లైలా ట్రిప్లీసు మార్గమున వచ్చి చుట్టుదారిని బట్టుటవలన మీరా యక్కడ దారితప్పి ట్రిప్లీసునకు బండి దేంటవలనను నిపుణుడొక తావునఁ గలసికొనవలసి వచ్చెను. లైలా, సుందరియగు మీరాను జూచి తన మేలిముసుఁగును మరలించెను. మీరా వెంటనే యామెను బోల్చి యాత్మగతంబున “హా హా! ప్రయత్నము సఫలమాయె. లైలా నీవెట్లో నా నాథుని దప్పి వచ్చితివి ఇపుడు నా చేజిక్కుదువు” అనుకొని యామెకు స్వాగతమొసంగెను. మీరా ట్రిప్లీసు దారి తప్పుటవలన నీ కాంతసహాయమున ట్రిప్లీసు జేరవచ్చునని, తక్షణమే హయము డిగ్గి మీరా పల్లకీ సెలయేటి యొడ్డున కూర్చొనియెను. ఆమె పరిచారికలు మీరా పరిచారికల వద్ద కూర్చుండిరి. లైలాకిఁ తంతు చెప్పిన మార్గమునను సరించి పోయిన యెడల నీపాటికి ట్రిప్లీసు చేరియేయుందును గాని దారి తప్పుటవలన నీ దుర్మార్గురాలగు మీరాకంటఁబడెను.

హా! లైలా! ఈ సుందరి యెంత అందమైనదో అంత కుటిల ఆమె మనస్తత్వము. అదే యా గడ్డయందు రహస్యముగ చరించుచున్న విషసర్పమువంటిది,

---

పదియవ ప్రకరణము

మీరా లైలాలు

లైలా తన పల్లకీ కూర్చొనియుండ మీరా సంతోషముగ మాటలాడుచునేయుండెను గాని తన మనమునందామె నెట్లయిన బంధించి గొనిపోవలయునని యాలోచించుచుండెను, మీరా సమ

యము నిచ్చితివో నా వదినెయగునీ యనులవంటి శత్రుజూపగల్గిన దేగాని
శైలాయ కవాత్యకర స్పష్టముగ్గాపించుచుండ నామెపై భక్తి
జూపుచు నిత్యము ... ... నామెను పరిచారి
కలతో గూడ గొనిపోవలయు నని యెంచు గాని యది గాడ మంచిది
గాదో స్నేహము చేసి కొంపి ప్రబుద్ధులు వినియమును తెలిపెను.

పిదప మీరా దాసికలబిలిచి శైలాకు నామెపరిచారికల
కును బాలుర నిచ్చి పరిపాలించుమని యంపెను వారలతో
లోకవ్యవహారముల ముచ్చటించసాగెను. అంతవరకు మీరాను
శైలా శత్రువుగని సామెతమాటలను, దుర్వ్యాపారమూపులను
గాంచి యనుమానపడి తనజాగ్రత్తలో నుండెను.

మీరా యిట్లు లోకవ్యవహారములు కొంతవరకు ముచ్చటించి,
తరువాత నిజముగ భార్యాభర్తల సంచరింపవలసిన ధర్మమును జెప్ప
మొదలిడెను. తరువాత తాను శేఖరవర్మని భార్యననియు, నాతని
యెడ దాసియైనను భక్తిగలదని గానబోయి, యాసంగతి చెప్పిన
వారు భయపడిన ... చెప్పుచు ప్రాణాంతరముగ దనకు భర్త
యెడ గౌరవమును (ఆతనిపేరు చెప్పక) పొగడుకొనుచు తమకుగల
ప్రేమబంధమును వర్ణించి చెప్పెను.

పిదప మీరా శైలానందమును జూచి యచ్చెరువుపడి, యట్టి
దానికి తనభర్తను జూచి తెలియజేసి దుఃఖితురాలిని జేయజాలక,
యామె యెడగల కృత్రిమాలోచనలు వీడి సంతోషముగ మాటలను
గడపెను. శైలాకు తానింత చేయదగదనియు, నొకవేళ కరమును
డామెనుగాంచిన దానిసవతిగా చేయునని మీరా యూహించెను.

మీరా శేఖరవర్మని మోహించి యాతని భార్యయయిన
కొన్నినాళ్ళు వానిదొంగతనము పిష్టపడక యుండెడిదిగాని తరువాత
భర్తయే దైవమని మెలగుచున్నది. అట్లా మెపతిభక్తి పరాయణ

యయినవో సెలయేటియొడ్డున నల్లాయుద్దీనునుజూచి మోహించి
నేల యనుకొనరాదు. అది యాతనిపై ప్రేమగాదు. అట్లుమోహించి
నట్లునటించి వానిని తనచూయలలోబడునట్లుచేసి కరమునునివద్దకు
జైదిగాగొనిపోవుటకు చేసినయెత్తు. నిజముగా మీరా పతిభక్తిపరా
యణ. ఆమెపావని ప్రత్యక్షసమానము

మీరా భర్తృసాంగత్యమున కాప్త్యముపక యూనుకొనినను
నంతరంగమున దయార్ద్రహృదయ. శైలానుమోసగించి భర్తవద్దకు
గొనిపోవలయునని యే బయలుదేరెనుగాని శైలాయమాయకముగ
దనవద్దగూర్చొని, కోకిలకంఠమున మాటలాడుచుండ "నిట్టియమా
యకురాలినెట్లు మోసగింతునను" కొనుచుండెను. శైలా తన్ను
కలువలందిరస్కరించు నేత్రములతో జూచి, ముద్దులుమూటగట్టునట్లు
నవ్వునవ్వు డామెయు మోసగించరాదనుకొనుచుండెను. మీరా
శైలాను తనచెల్లెలినివలెభావించి యామెను కష్టములు పాలుచేయ
ననుకొనుచుండెను.

పైవిధముగనామెయనుకొనుచుండెనేగాని పతియాజ్ఞనిర్వర్తింప
కుండుట మంచిదిగాదని శైలాను మోసగించి గొనిపోవలయు
ననియనుకొనియెను.

భోజనానంతరము మీరాశైలాలు సెలయేటియొడ్డునగూర్చొ
నిరి. వారిపరిచారికలు దూరముగ భోజనముచేయుచుండిరి. మీరా,
శైలాయెచ్చటకు బోవుచున్నదోయడిగి తెలిసికొని తాగూడ
టిఫిలిసేపోవుచున్నానని యామెతోననెను. అట్టిసమయముననొక
తురుష్కయువతి చేతనొకపెట్టెనుపట్టికొనిసమీపించుచు అర్మీనియను
భాషయందు "సుందరులారా! నామందులనుగొని యుపకారము
జేయుడు! విషమును విరచుమందులు! గాయములమాన్పుమందులు!
ఇంకననేక యద్భుతములజేయుమందులు! రండు! కొనుడు!
తెల్లాకుమందులుగొని సహాయముజేయుడు" అనెను.

తెక్లా యట్లనుచు వారిని సమీపించినంతనే లైలా చిరునవ్వు నవ్వెను. మీరా, మాటలాడుకొనుచుండ నక్కుగ వచ్చెనని తెక్లాపై గోపమునొందెనుగాని, లైలా నాదరముగ నవ్వులనలన తాగూడ నవ్వెనెను. తెక్లా వారిముఖలక్షణములబట్టి తన్నాహ్వానించు చున్నారని సంతసించి గూర్చొని తన పెట్టెను దెరచి "ఇదిగో యీ సీసాలయందు గులాబిఅత్తరువు గలదు. ఈ పొట్లములయందెట్టి విషమునైనా విరిచివేయు మందులుగలవు. వీటి మహాత్మ్య మెట్టి దన గొకప్పుడు "ఎర్జరూము" (Erzaroum) అధిపతియగు హసానుపాషా బానిసలు కొందరితో విషముకలిపి యొసగిరి. అపుడు నేనేపోయి యీ పొట్లములందలి సంజీవివలన నాతని ప్రాణ ములను గాపాడి బహుమానమును, జగద్విఖ్యాతకీర్తియు నొందితిని. మరియు నింగ్లాండు ప్రభువగు రిచ్చర్డునకొక గొప్ప జబ్బుచేసి ప్రాణాపాయము నొందనుండ సుల్తాను సలాడీ నీసంజీవినే మారు వేషమునబోయి యొసంగి, క్రూసేడుయుద్ధములపుడు మాన్పెను. ఈ యమోఘమగు మందుపయోగించుక్రమమీ ప్రపంచమున నాకు దప్ప మరి యెరికిని దెలియదు. అని తన మందులజాపును వర్ణింప మొదలిడెను.

లైలా—తెక్లా! అది నీకెట్లులభించెను?

తె—అమ్మా! ఆ సంగతిని చెప్పరాదు. ఈ సంజీవి మందు లకు రాజు! ఇది అడవిరావిచెట్టు, మొదలగువానిరసములతో జేయ బడినది. దీనితో బదునెనిమిదినెలలక్రిందట నొక ముసలివాని రోగ మును మాన్పి మెప్పువడసితిని.

మీరా—నిజమయియుండును. సినోట నబద్ధము వచ్చునను కొన్నారా.

తె—దైవసాక్షిగ నిజము.

తెల్లో తియవారి యి గ్రిల కూర్చుండిరి. యూ కథను గొంత వరకు జూచి "అన్నలారా! శోకపర్యాయము [illegible] భక్తులు మనోనిశ్చయమెందుకు [illegible] "శివా" [illegible] నన్నుడు" నెను

"ఆ [illegible] [illegible] [illegible], [illegible] [illegible] బంధించిన వెనుక [illegible] [illegible] లిప్తానుభూయము జ్ఞాపకము దెచ్చుకొనుము

తైలా కాలోయరం తిని వెలిమన [illegible] [illegible] యగ నా తుకుష్కు యువతి గాథను వినుచు వెను. తెల్లా కాలుంచిన స్వర్గ మును గూర్చి మందులమా [illegible] నీ వివరముగ జెప్ప [illegible] నెను.

తెల్లా—నేటికి బహునెలుల క్రిందట తీవ్రముగు చలి కాలమునందు వెనుకెల్లను నగరము [illegible]. అచ్చట నీ మందుల నుపయోగించి యనేకుల బాధల బాపితిని అప్పుడటుగూడ నా కీర్తి వ్యాపించెను. అప్పుడెను [illegible] [illegible] [illegible] సమీ పించి, తన మిత్రుడొకడు జబ్బుచే బాధపడుచుండెననియు, నాతని కౌషధమీయ తన వెంటరమ్మని ప్రార్థింప నేనిచ్చగించితిని. అంత నాతడు రోగివద్దకు కన్నులుకట్టి దీసికొని పోయెదననియు, నట్లిచ్చ గించిన రావచ్చును, లేనియెడల వలదనియు ననియెను. దానికిగూడ నేనొప్పుకొంటిని. ఆ సాయంకాలమే నేను [illegible] [illegible] [illegible] లమై టిప్లిసు వదలి తెల్లవారుసరికి కనిపించు పర్వతపాంతముల నొక గుహాయందు దిగితిమి. అది చలి [illegible] గుటవలన నాతడు మంటవేసి యాహారపదార్థముల నొసగెను. ఆ [illegible] నాతనితో గుడిచినవెనుక మరల ప్రయాణమైతిమి. అప్పుడు నన్ను గొనిపో వలసిన స్థలము సమీపించుటచే [illegible] గుడ్డలుకట్టెను—అన్న లారా! ఈ కథ చాలా పెద్దది.........

త్రిలా, మా రాలు—తెక్కా! చెప్పుము. ఈ కథ విన కుతూ హాలతి గలుగుచున్నది.

తే—పిదప నాస్తాయును, తినగుడ్డయును అతడే నడుపు చుండెను. ఒక్కొక్కప్పుడె త్తయుండు ష్టలములనుండియు, మరియొక ప్పుడు చాల లోతగు నలును లను డిటు పోవు టిపుని నాగుర్రపు నడకనుబట్టి పోల్చుకొంటిని. అట్లు చీకటిపడువరకు బోయి యట నాగితిమి. నాకు ప్లుకు గట్టబడినగుడ్డల విప్పివేయబడెను. ప్రకృతి స పదతోనిండిన యా కానిసియను పర్వతప్రదేశము భయంకరముగ నాకు గోచరించెను. బాలికలారా! మీరే యాలోచింపుడు. అచ్చటి ప్రకృతిసౌందర్యము; పుష్పఫలభరితములగు వృక్షరాజములు, సంతోషజనకముగ బ్రవహించు సెలయేళ్ళు. మేమెక్కి చూచినను కనుచూపుమేర తివాసీ పఱచినట్లున్న పచ్చికబయళ్లు, నలువంకల నాకసము మొరయుచున్న పర్వతరాజములుండెడి నా స్థల మతిరమ్యముగ నుండెను. ఒక వంక నిటారునిలచియున్న గుట్టలు, వాటి యొడ్డున నే పాతాళలోకమునకు దారియో యనునట్లు లోయలును గలవు. పిదప నులల మే మొక గుహయందు విడిసితిమి. మా మామగారు నాపురుషుడు చలిరాచికొన మంటజేసి, యాహారపదార్థముల నొసగెను.

మీనా—ఇకనీవు చెప్పుకథ మరింత మనోహరముగ నుండ నోపును.

తే—అల్లాసాల్సిగ నల్లుచుండును.—అచ్చట మేము రెండు గంటల సేపాగితిమి. చీకటి గాఢాంధకారముగా మాయెను. అచ్చటి కొండలపైనున్న తెల్లటి మంచుతప్ప మరియే కాంతియు లేదు. అప్పుడా పురుషుడు ప్రయాణము సాగింపవలెనని నన్నా గుర్రమెక్కించి

కండ్లకు గంతలుకట్టి, బయలుదేరెను. చలి హృదయభేద్యమై యుం
డెను. ఒకయరగంట ప్రయాణమయిన వెనుక నాతఁడు నన్నొక గుహ
లోనికి గొనిపోయెను. ఇదివరకు మేము విడిచిన గుహలన్నిటికంటె
నదె పెద్దది. అచ్చట నాతఁడు "ఇకమనము భూగర్భము లోనికి
మెట్లవెంబడిదిగవలెను. నా చేయిగట్టిగ పట్టుకొనిరా" మ్మనెను.
అచటనొక తలుపు తెరువబడి నట్లయ్యెను గాని నిజముగా నాకు
తెలియదు. పిదప నా పురుషుని సహాయమున మెట్లపైనుండి భూగ
ర్భములోనికి దిగుట ప్రారంభమాయెను. ఎంతసేపునడచిన నా మె
ట్లంతము నాకుగానరాలేదు. పాదములు నొప్పెత్త మొదలిడెను.
లోనికేగుచున్నకొలది నా స్థలము నగ్నిజ్వాలల సమీపమునందువలె
వేడిగనుండెను. దానితో నాతఁడు నన్నేమియో మోసగింప నిట్లు
గొనిపోవుచున్నాడేమో యనుభయము గలిగెను. ఎవఁడీమనుష్యుఁడు?
నన్నిట్లు మోసగింప గొనిపోవ నేనీతనికేమి యపకారముచేసితినని
నాహృదయమునం దనుకొనసాగితిని.

లైలా—నిజమే! అట్టిసమయమున నట్లేయుండును.

మీరా—చెప్పుము! చెప్పుము!!

క్షేమముగ మేము మెట్లచివర భాగము సమీపించితిమి. అట
నొక తలుపు మరల తెరువబడినట్లయి మేమాదారినుండి పోయిన
వెనుక మూయబడెను. తరువాత మెత్తనిగడ్డి నాపాదముక్రింద
బడుటచే పచ్చికబయలుపై పోవుచుంటిననియు, నిటునటు, నడచు
నపుడు, పండ్లు కాయలు, పుష్పములు చేతులకు దగులుటవలన
నిరువంకలను, ఫలవృక్షములు మొదలుగునవి గలవని యనుకొంటిని.
ఆప్రదేశము వేడిగనుండుటచే నటనప్పుడు వేసవికాలమనుకొంటిని.
అట్లుచాలాదూరముపోయి యాపురుషుఁడు నాకండ్ల గంతలు
విప్పెను.

పంచత్రింశ ప్రకరణము

మీరా—అప్పుడు నీకేమి గోచరించెను! ఏమితోచినది నీకు గ

వచ్చెను! చెప్పుము,

శైలా—ఏకధవళ మనేకలక్ష సుందరశిరములగు తావులు కాకసియను పర్వతపంక్తులయందు గలవని చెప్పిరి గాని నాకునమ్మకము గలుగ లేదు.

తె—నే చెప్పునదినిజము. అప్పుడాకాశమున కళానిధి కళాసిద్ధితో ప్రకాశించుచుండెను. తరువాత నాతండు నన్నొకలోయలోనికిగొనిపోయెను. అచ్చటి ప్రతివస్తువును చంద్రకాంతియందు స్పష్టముగ గోచరించుచుండెను. ఇంక నాలోయలోనికేగ చలివచ్చెను. అచ్చట ద్రాక్షతీగలు పండ్లతో వంగియుండెను. దానికిరుప్రక్కలను వృక్షములు పండ్లతో నేలకువంగియున్నవి. భూమి గులాబీపుష్పములతో చేయబడినట్లయినది.—

మీరా—గులాబీపుష్పములా!— అవును, (అన తనలోనదియే గులాబీ పుష్పముల లోయయనియు, గులిస్తానులోయయనియు ననుకొనెను)

శైలా—ఇదంతయు నద్భుతముగ నున్నదే!

తె—నిజము, మఱిప్రవక్త తోడు! అట్టి నేప్రాంత రామణీయకముకుజూచి యచ్చెరువడియుండ, నన్నుగొనిపోయిన పురుషుడు "నీవీ స్థలమునుగూర్చి యెవరితోనయినా ముచ్చటించితివా యెవ్వరును నమ్మ" రనెను. అదినిజమే.

మీరా నిట్టూర్పు విడచి "ఎవరునమ్మకున్నను నేనమ్ముదును" అని తనలోననుకొనెను.

తె—పిదప యాపురుషుఁడు పక్వఫలముల దెంపి తినుమనినాడు దుట నుప్పవోసెను. అట్టిఫలములు నాజన్మలో మరితిన లేను.—ఆహా ఏమిరుచి!—ఆలోయక్రింద రాళ్ళు వజ్రములవలె ప్రకాశించుచుండెను,

అచ్చటివాయు వింతసువాసనగలది. పిదప నాయొక సూర్య నొకకట్ట
కము లోనికి నన్నొపురుషుడు గొనిపోయి నేబాగుచేయవలసిన
రోగిని జూపెను. అతని పరీక్షించి, నొకవారము దినములట నుండి
యాతని రోగముననూర్పితిని!

మీరా — పూవులు — పండ్లు — చెట్లు — చక్కనిప్రవాహములు
— ఇంకేమి చూచితివి?

తె — ఈప్రపంచమున గనివిని యెఱుగని పక్షిజాతులన్నియు
నందే గలవు. అమూల్యములగు వజ్రవైడూర్యముల గనులు గలవు.
వేయేల! — అదియొక స్వర్గము! — అందుండిన వారము దినములలో నొక
పర్యాయమైన నాకు భయముగలుగజేయు జంతువులుగాని యురుపు
గాని వినబడలేదు. పాములు మచ్చుకైనను లేవు. పిల్లలారా! — ఇంకనా
ప్రదేశమును బాగుగవర్ణించి చెప్పినయెడల నేను నూఱ్లను
బట్టను. ఆప్రదేశమున, నేను, రోగి, నన్నుగొనిపోయిన పురుషుం
డును దక్క మఱియొక మనుష్యుడు లేడు. వారముదినము
లయ్యెను. రోగి యారోగ్యస్నానము గావించెను. పిదప నన్ను
గొనిపోయిన పురుషుడు యిక మముబోవుదమని యొకనాటిరాత్రి
యాయెను. అమరునాడు, రోగివలన బహూకరింపబడి యాలోయ
నన్నుగొనిపోయిన పురుషునితో పోవలసివచ్చెను. వాఁడు నాకు
యథాప్రకారము కండ్లకు గంతలుగట్టి యీవలకు గొనివచ్చి,
విప్పినాస్థానమున వదలిపోయెను. ఆహా! అట్టిస్వర్గము నికనిజన్మమున
గాని, జన్మాంతరమునగాని జూడలేదు! అందెట్టిసౌఖ్యము!! ఆహా!
అదినిజము గని రామే!! —

అని తెక్కాయూరకోన మీరా గట్టిగ నేడువసాగెను.

పదునాఱవ ప్రకరణము

నక్షత్రాణము

ఆ పేటికయందు నాగమేదయి యుండునని తెల్లా తైలాంబు తటాలున తెరచెను. అప్పటికి కొంతదూరమున నున్న పరిచారికలు భయకంపితగాత్రలై దిక్కులేక నటునిటు వచ్చిరి. మీరాబాయి భయమును వహించుచు దన కళ్ళపై కప్పుకొనుచు తొలఁగింప నొకనల్లత్రాచు చుట్టుకొనియెను. మీరా, తైలాలు మొదటనట కూర్చొనినదాదిగ నాపామూ గర్జించుచుండె నరకుచుండెను. దానిని వారు గుర్తించలేదు. తెల్లా చూచిన స్వప్నవృత్తాంతమును వారికెరిగించుచుండ మీరా తానును భర్తయు పికముందు నివసింపనున్నదియు, దానిని జేరుటకే యిట్టి విశ్వప్రయత్నములు చేయుచున్నానినియు, నదియే గులిస్తాను లోయయనియు ననుకొనుచుండ నాపాము ఆమెపాదముల జుట్టుకొని కరచెను. కరచుటయే తడవుగ నామె కెవ్వున కేక వేసి యేడువసాగెను.

తెల్లా కప్ప తక్కినవారందఱు నాపామును గాంచి, మీరాబాయి దా విషమెక్కి ప్రాణమును సంభవించునేమోయని భయముచేఁ కంపించుచుండిరి. తక్షణమే తెల్లా యొక చెట్టుకొమ్మ విరచి యా త్రాచును మోదిచంపివేసెను. అప్పుడు మీరాబాయి మతిపోవుచుండుట గని తెల్లా మందులపెట్టె విప్పి పాముకరచిన స్థలమున నేమియో రాసి, యొకమందును నీటగలిపి యామె నోటిలో బోసెను.

మీరా పరిచారికలలో నొకతె యగు నీగ్రోకన్య యావిషమును విరచివేయు వనమూలికను దేబోయెను. రెండవ పరిచారిక నిశ్చేష్టురాలయి మీరాముఖమును జూచుచు నిలచిపోయెను. అమీ

నామీరాను పట్టుకొని కుర్చొనియెను. లైలా యామె చేయిపట్టుకొని ముఖమును జూచుచుండెను. తెక్లా తనవద్దగల మందులన్నియు, మీరాశరీరమున కెక్కిన విషమును దీసివేయు నుపయోగించుచుండెను. మీరావంటి యతిలోకసుందరి, తను ప్రేమించిన కాంత యచిరకాలములో, తనకండ్ల యెదుట మరణింపనున్నదని విచారించుచు కన్నులనీరు కాల్వలై పార, నొకప్రక్క మోకాళ్ళబడి చూచుచుండెను.

మీరా తెల్విదప్పెను. ఆదుష్టజంతువు విషము మీరా శరీరమున కెక్కెనని లైలా గుర్తించి తెక్లాను సమీపించి గద్గదస్వరమున “నీవీమెను రక్షింపగలవా? — నీమందునీసమయమున బనికివచ్చునా?—నీచేతనయినట్లీ సుందరిని రక్షింప బ్రయత్నింపుము!— అట్లు చేయగల్గితివేని నీకుదగిన బహుమాన మీయగలను,” అనెను.

“నాచేతనయినట్లు ప్రయత్నించెదను. తరువాత నల్లాయే గలడు. కాని యీమె బ్రతుకునో మరణించునో చెప్పజాలను. దైవముపై భారముంచి మందులనిత్తును” అని తెక్లా తనవద్దగల మందుల నన్నిటిను ఉపయోగించుచుండెను.

“హా! దైవమా! ఎట్టి దుర్గతి నాపాదించితివి!— తెక్లా! నీ వాక్యములబట్టిచూడ నాకు నమ్మకము దోచకున్నది” అని లైలా యనెను.

మీరాకపుడు కొంచెము తెల్వివచ్చి, వారాడుకొనుచున్న మాటలవిని “లేదు. నే బ్రతుకుటకల్ల! మరణంపు విషము రక్తనాళముల బ్రవహించుచున్నది. నేను మరణింతును—లైలాసుందరీ!— నావలన నీకనవసరపు దుఃఖము గల్గినది” అనెను.

లైలా, తానుచెప్పనిదే మీరాకు తననామధేయమెట్లు తెలసెనాయని మరల నామెప్రక్క మోకాళ్ళబడి చూడసాగెను,

అపుడు మీరా మరల "శైలా!—నిన్ను నాకు తెలియును!—అయ్యో!—నీతో నెన్నో విషయములు చెప్పవలెను. అవి చెప్పువరకా పరాత్పరుఁడు నా ప్రాణముల నుంచుఁగాక!—గాని మొదట నిదియుంచి కొనుము!" అని యతికష్టముపై జేయినెత్తి తన రవికలోనుండొక వస్తువునుదీసి శైలాకందిచ్చెను. శైలా సంతోషాశ్చర్యములు పొంగి పొరలి రా నరచి దానినందికొనెను. అదియేమి? ఆమె సత్రమునందు పండుకొనియున్నపుడు మారువేషమున శైరికరహానుఁడువచ్చి దొంగిలించిన తన వజ్రపుటుంగరము!

అట్లాయుంగరమిచ్చి మీరా "శైలా!—ఆయుంగరము నీ సొత్తు. దానిని మరల నీకిచ్చివేయుటవలన నాకు బహుతృప్తి" యనియెను.

తనకండ్ల యెదుట మరణింపనున్న యాసుందరికి దనయుంగర మెట్లు వచ్చెనని శైలా యాశ్చర్యము నొందసాగెను.

"శైలా! నీవుతప్ప తక్కినవారు కొన్ని నిమిషములు దూరముగ నున్నయెడల నీకుకొన్ని సంగతులను జెప్పవలెను" అని మీరా యనెను.

ఆసమయమున మీరా నీగ్రోబానిస వనమూలికను గొని వచ్చి పాము కరచినస్థలమున పట్టువేయుచుండ తెక్లా కోపముతో "ఓసీ! నామందుల వమ్ముచేయకుము!—అల్లాకృపగల్గిన నీమె—" అనెను.

"దూరముగ బొమ్ము. నాప్రయత్నమును నేజేయుదును" అని యానీగ్రోబాలిక తెక్లానుకసరి "అమ్మా! యీమందునంటింపనిమ్ము. దైవము నీయెడకరుణించి యీమందుతో నీకారోగ్యమిచ్చుగాక" యని మీరాతో ననియెను.

"అట్లేగానిమ్ము గాని నేబ్రతుకుటసున్న! నేనీయమూల్యకురాలగు శైలాను మోసగింప బన్నిన పన్నుగడలకు దగినశిక్షగ దైవము పామునంపెను" అని మీరా యనెను.

ఆమాటలు దగ్గరనున్న శైలా యాలకించెను. నీగ్రోపరిచారిక మంచమునంటి చికట్టుగట్టి "అమ్మా! ఓహో నీబాధ పోవచ్చును" అనెను.

"చాలు!— నేను బ్రతుకజాలను. నాసఖులు!— నీవు నాయెడల జూపిన యభిమానమునకు బద్ధురాలను!— నెల్లా!— వేయి జన్మములెత్తినను నీఋణముదీర్చుకొనజాలను! గాని దయయుంచి మీరందరును గొన్నినిమిషములు దూరముగ నున్నయెడల శైలాకు కొన్నిసంగతుల చెప్పవలయు" నని మీరా విపరీతబాధచే మెల్లగ బలికెను.

తక్షణమే యందరును దూరముగ బోయిరి— శైలాయొక్కతెయే యామెవద్ద గూర్చొని యుండెను. మీరా "సుందరీ! శైలా! నీవు నాయెడదయజూపితివి— నే చెప్పబోవునది వినవా నాదింపుచుంటిని. నీయందము, సుగుణములు, అమాయకత్వమును జూచి నాహృదయము కరిగెను.

నామాటల కాశ్చర్యము నొందకుము— నీకొకసంగతిని చెప్పెదను— అదివిని భయమంది నాబాధను వృద్ధిచేయవలదు— భయపడకుము— నేను గోరిల్లానాంగయగు శైరికేరమునసి భార్యను" అనెను.

శైలా భయాశ్చర్యపూరితయై కన్నీరు చెక్కుటద్దములపై జార "నీభర్త నాకపకారము గావింప నీవుపకారము చేసితివి!— అతడు నాయుంగరము నెత్తుకొనిపోయెను, దానిని మరల నాకప్పగించితివి. అతడే నాయుంగరము దొంగిలించెనని నేనెఱుగుదును" అనియెను.

మీ—నీయుంగరము నాభర్త దొంగిలించెనని యెఱుగుదువా?

శై—ఎఱుగుదును. ఉంగరమును దొంగిలింప నాగదియందు ప్రవేశించునపుడు చూచితిని— అతడు నాగదిలో ప్రవేశించినపుడు

మీ ప్రక్కనే యుంటిని గాని వారు పతి జాగరూకతయి యుండవలసిన భయము
ముందు నిద్రించుచున్నట్లు నటించితిని.

మీ—నీవు నా భర్తను జూచితివా? ఆసంగతి చెప్పుము.

శై—చూచితిని. అతఁడు నన్ను బంధనమునుండి విడుచుటకు కారణమేమి?

మీ—అయ్యో! శైలా! ఆసంగతి నాకు తెలియును. ఇప్పుడు నీకిచ్చివేసిన యుంగరము తాయెత్తు వంటిది. దానివలన నెంతలాభమున్నదో నీవు తెలియుదువు—అయ్యో! ఈబాధ భరింపజాలను—మరణమాసన్నమగుచుండెను!

ఆమెబాధను జూచి యోర్వజాలక శైలా మీరాతలను తన తొడపై పడిగొని, మృదుహస్తములబట్టుకొని "అయ్యో! నేనేవిధమున నీబాధమాన్పగలను?" అని దుఃఖించుచు బలికెను.

మీ—శైలా! నీకేమి చేయగలవు? దైవము కొన్నినిముసములు నాప్రాణము నిల్పిన జాలును. శైలా నేనెంతభ్రష్టురాయనైతినో నీవెఱుఁగవు. ఇట్టి ప్రాణావసరకాలమునందయిన నాహృదయము పాతివ్రత్యమునందు బోవుచున్నది. శాంతిని గోరుచున్నాను.

శై—మీ యుపకారమునకు దాసీయగుదును. ఎప్పటికయిన నీభర్త నాయెడఁజూపిన దౌర్జన్యమునకు పగదీర్చుకొందును.

మీ—శైలా! వలదు!—నాపైదయయుంచి నాభర్తను కాపద నాపాదింపకుము! నాముఖముజూచుచు—వానితప్పుల క్షమించుము.

శై—అట్లే!—హానిచేయను నాకుహానిగావించినచో న్యాయస్థానమునకు తెలిపింతును.

మీరా—శైలా, ఇకముందు నాయకుడు నీకు హానిగలుగ చేయడు. వానికేవిధముగ హానిచేయనని ప్రమాణముచేయుచును. ఆతండు మారువేషమున నీకంటబడిన బయల్పరుపకుము.

శై—బయల్పరుపను గాని ఆతండు నాకుహానిదలంచిన యెడల—,

మీరా—శైలా! నీకొకసంగతి చెప్పవలెను. —హా!— నాకన్నులు గానరావేమి? మరిపోవుచున్నది—నాధునితో స్వర్గమునదుకుగు భాగ్యములేక,—శై—లా!—ఎక్కడ— నామాట వినుము—జాగ్రత్త.

శై—నీభర్తకడకు పోవలెననే భయపడనవసరములేదు.

మీరా—హా! శైలా! యుక్తవయసున సుందరవనమధ్యమున పీనుల వింధ్యోనద్భుము పత్సరంతానము పాటలపాడుచు డగ్గర్నాని తావులనీను పుష్పవనసమీపమున—దేదీప్యమానముగ వెలుగొందు చున్న సూర్యకాంతిలోనిది — నాకు — మరణమో — లేకగాఢమగు నిద్రయో!!— హా! శైలా!—ఎచ్చటనుంటివి?

శై—ఇచ్చట నేయున్నాను—నీశిరము బట్టియున్నాను.

మీరా—సుందరీ! వీణానాదము ననుకరించు నీకంఠధ్వని మత్కర్ణ యుగళమున కాదేవదూతలమాటవలెనున్నది!— నేనిటప్రాణములు వీడినవెంటనే జాగుసేయక టిఫిలిసుబొమ్ము!.........జాగ్రత్త —జా,...గ్ర,...త్త.........

అనియూరకొనియెను, మీరాకు తెల్వితప్పెను, శైలాయామె మరణించెనని చూచుచుండ మగల "శై—లా! సుందరీ—జాగ్రత్త" యేమియోగొణగెను, ఆగొణుగు "ట్యూనాదుండ"ని యామెపోల్చి నమ్మజాలకూరకొనియెను. మీరాకు పూర్తిగ తెల్వితప్పెను. శైలా "ప్రాణములవీడె" ననియెను,

శైల మరణించినది వలెను ... మూర్ఛ...
"ఇదిగో యిదిక సంభవించెను. ఈమె యెంత భయంకరముగ బ్రతి
కెనో యట్లే ప్రాణము లపోయెను. ఎండతగిలిన గమలిపోవునట్టి యీ
సుందరగాత్రి కష్టజీవుడగు తెక్క లికాని వివాహమాడి వానివలెనే
భయంకరకృత్యముల గాలముగడపినది!– అయ్యో!– ఈసుమగాత్రి
నేవిధమైన బ్రతికి చగల సమస్థలులేరా!– ఈమృతకళేబరము–"
అని శైలాపరిచారికలను సమీపించెను. మీరా మరణించెనని
శైలాముఖలక్షణములబట్టి తెలిసికొని మీరాపరిచరికలు గోలున
దిక్కులదరున నేడువసాగిరి.

"అల్లా యాజ్ఞ వేరువిధముగనుండ నా సంజీవి యెట్లు పని
చేయును. ఎట్లు జరుగనున్నదట్లు కాకతప్పునా? అల్లా యామె జీవ
నమునకు శాంతి నొసంగుగాత!" అని తెక్లా యనెను.

శైలా మొదట తెక్లామందులయందేదో మహాత్మ్య ముండె
ననుకొనియెను గాని యిపుడట్టిదిలేక తనమందులు పనికిరాక
పోవుటచే నిట్లు భగవంతుని యాజ్ఞయనుచున్నదని, మీరా పరిచా
రకలను సమీపించి వారల నోదార్చి యికమీద చేయవలసిన
కార్యముల నెరవేర్చుడని యంపెను. మీరా జాగుచేయక టిఫ్లిసు
పయనమై పోగుమనెను గనుక శైలా యమీరాచేత నొక నాణె
మును తెక్లా కంపెను. మీరా మృతకళేబరము వద్దనున్న తెక్లా
దానినందుకొని శైలాను దీవించెను.

పిదప నట బచ్చికబయలున మేయుచున్న హయము లధిరో
హించి శైలా పరిచారికలతో టిఫ్లిసు పయనమాయెను. దారిలో
మీరా తనకు చెప్పినసంగతులన్నియు శైలా పరిచారికల కెరింగించి
వారల నాశ్చర్యభరితులుగ జేసెను. మరియు నామె భర్తకు హాని

చేయునని యామె యొద్ద నా ప్రమాణము గైకొనియున్నదని చెప్పి యొక బాటసారి వలన టిఫ్లిసు దారి దెలిసికొని పోవుచుండెను.

అట్లు పోవుచు కొంతసేపును, మీరా మరణించినందులకు విచారమున, [illegible] కలుగుచుండెను. అంతియేగాక సుందరుడను స్త్రీ ముద్దునే [illegible] మనుజుడని యామె యనుకొనుచుండెను.

పండ్రెండవ ప్రకరణము

టిఫ్లిసు

మధ్యాహ్నము నాలుగుగంటలు వేయు సమయమాయెనది. అక్కడికి జార్జియను ముఖ్యపట్టణ మిరువదినైదుమైళ్ళదూరమున గలదు. మీరా మరణించిన స్థలమున జామువరకు నాగి సేద దీర్చుకొని కడుపార బచ్చిక మేయుటవలనను, యిప్పుడు రైలా పరిచారికులతో పయనమయిన దారి బాగుండుటవలన నశ్వములు కడురయమున బోవుచున్నవి. అట్లు రైలా పరిచారికులతో కొంతదూరముపోయి యొకపట్టణమును జేరి యటనుండి కొందరాయుధపాణులను సహాయార్థము టిఫ్లిసువరకు గొనిపోయి యట వారికీయవలసిన ధన మొసగి పంపివేసెను.

సాయంకాలము గాడున్నగ, ఎనిమిదిగంటలసమయమున, రైలా పరిచారికలతో టిఫ్లిసు పట్టణమును చేరి, పురవాసులు తన్ను బోల్చికొనకుండ మేలిముసుగును దగ్గరగ లాగికొని యొకపౌరుని "మన్సూరుని భవనమెచ్చట?" యని యడుగ నాతడు పట్టణమున గలదని యుత్తరమొసంగెను.

శైలా మరల పట్టణహృదయమున ప్రవేశించి విశాలమగు వీధి యందు పోయుచుండెను. అనేక శతవర్షముల నాగరికతను తెలుపుచున్నవో [illegible] (౧౧) [illegible] అందే దిమాన్యాకని [illegible] తెలిసికొనవలయునని [illegible] "ట్యూనార్" [illegible] పిలిచెను.

ఈ దినమున ఆతఁడు మొదటి ప్రకరణమున మనముగాంచిన బాటసారి. అప్పుడాతడు ప్రయాణపు దుస్తులతో నుండెను. ఇప్పుడు పలుచనవియు, విలువైనవియునగు దుస్తుల ధరించెను. ఇప్పుడు తల్పాయిలేక కేశవితతి విశాలఫాలభాగమున గ్రమ్మియుండెను. ఆతని మోమునందొక క్రొత్త మెరయందము తుదపబడియున్నది. ఆట్లాతడు ఇంగ్లీషు సుందరిని జూచి యాశ్చర్యమునొందెను.

అది వేసవికాలమగుటచే నింకను వెలుతురుండుటవలన శైలాను మేలిముసుగు నున్నను బోల్చికొనియెను. కాని యామెను గాంచి వాఁడాశ్చర్యమును బొందనేల? తనపన్నుగడల దప్పించుకొని యింగ్లీషు సుందరి టిక్లిసు రాజాలదనుకొనెనా ?- లేక తానెవరికొఱకో వేచియుండె వారికి బదులుగ యింగ్లీషు సుందరినిగాంచి యాశ్చర్యమునొందెనా ? . ఆప్రశ్నల కుత్తరములు కథాభాగమునందే తెలియగలవు. ట్యూనారుఁడాశ్చర్యమునొందియు దక్షణమే యామె మెతెనయెడ ననుమానించునేమోయని—ముఖలక్షణములమార్చుకొనియెను. శైలాట్యూనారుని జూచినంతనే యనుమానపడెను!—ఎందువలన?—నిన్న "శైలా—జాగ్రత్త—జాగ్రత్త—ట్యూనార్" అన్నవాక్యమామె కపుడు జ్ఞాపకమునకు వచ్చెను. ఇపుడు ట్యూనారు తనపై నేమయిన దుర్మార్గము నాలోచించినయెడ మాన్యాకుని కెరిగించి శిక్షింపవచ్చునని శైలా, ట్యూనారుఁడు తనహృదయము

నందలి యనుమానమును బోల్చికొనకుండ "ట్యూనార్ ! నేజేర వలసిన స్థలము సుఖముగ జేరితిని సుమీ !" యనెను.

"అమ్మా ! అట్లనుచున్నా వేమి?" యని యేమియో యాలోచించి, యామె గుఱ్ఱమునుండి క్రిందకు దిగుటకు శనకరముననూతగ నీయబోయెను.

"దారియందు నే గొన్ని చిక్కులకు లోనయితిని—అయినను యవియన్నియు దాటివచ్చితి"నని మేలిముసుగును సవరించుకొనుచు, ట్యూనారుని తీవ్రముగ నొకపర్యాయముజూచి హయముడిగ్గెను. పరిచారికలుగూడదిగిరి. ట్యూనారుడాచూపునందలి యర్థమును గ్రహించి దూరముగనిలచెను. అప్పుడే యొకముసలిస్త్రీ యాప్రక్క భవనమునుండివచ్చి "అమ్మా ! స్వాగతము ! మాయజమాని గృహమును ప్రవేశింపుడు!" అని యామె శైలాను పరిచారికలతోనొక మేడమీదికి గొంపోయి "అమ్మా! ఈగదులు మీకొరకుంచబడెను. మా యజమాని మన్సూరుడు తొందరపనిమీద యొకచోటికేగి రెండుదినములయినది. అతఁడు పోవునపుడు ఫలానివారువచ్చిన నేవచ్చువరకీగదులయందుంచి సదుపాయములు చేయుమని" నని కొన్నిగదులను జూపుచు బలికెను.

"నేవచ్చునరికి మన్సూరు డింటలేనందులకుజింతించుచున్నాను. అయినను నీవాతనియాజ్ఞలప్రకారము మమ్ము గౌరవించినందుల కెంతయు సంతసించుచున్నాము" అని శైలాయనెను.

"సంతోషము. ఏమియాజ్ఞ. నీపరిచారికలుగాకింకెందరయిన బరిచారికలు వలయునా?" యని ముదుసలియడిగెను.

శైలా—"నీయజమాని వచ్చువరకేపరిచారికలును వలదు. నా పరిచారికలేచాలును"

ము—అట్లైగానిమ్ము. ఇపుడు మీరీమేడమీదికి వచ్చినవెట్లనూడిదిగినయెడల పట్నముజేరుదురు. ఈగది వెనుకభాగమున గొన్ని

మెట్లుగలవు. అవి పూదోటలోనికి గొంపోవును. మీకుతోఁచినపుడా తోటయందు విహరింపవచ్చును. ఆతోటనుండి కూడ బట్టణములోని కేగుటకు ద్వారముగలదు. ఆద్వారమును దెరచుటకు తాళము మీకొసంగనగదియుంచేయున్నది. ఈసంగతులన్నియు నేల చెప్పితి నన నొరుల నడుగకుండ స్వేచ్ఛగమీరింటతిరుగుటకు.

అని యాముసలి మరలిపోయెను.

పిదప యాపరిచారిక చూపినగదుల నొకపర్యాయము పరిశీలించి యందొకటి భోజనపుగది, రెండుపడకగదులు, మరియొకటి స్నానపుగదియు ననియెరిగెను. ఆగదులన్నియు శుభ్రముగను, అందముగనునుండి పనిచేయువారికి గావలయువానితో నిండియున్నవి. పిదప శైలాస్నానముగావించి పరిచారికలతో భోజనపుగదిలోనికి వచ్చినంతనే రుచ్యములగు పదార్థములట బల్లలపై సిద్ధముచేయబడి యుండెను. అచ్చటనొక వెండిగంట యేమయిన గావలసిన యెడల బరిచారికల బిలువనమరుపబడియుండెను. ఆహారపదార్థములుంచ బడిన పాత్రములతిశుభ్రముగనున్నవి. వాటిప్రక్క దినవాతృప్తిగలుగ జేయు ఫలములు వరుసగ బేర్పబడియున్నవి. ఆప్రక్కనే మిఠాపదార్థ ములు, పానకములును పాత్రములతో నమరుపబడియుండెను. శైలా పరిచారికలతో బల్లవద్దగూర్చొని భోజనముగావించెను. శైలా యాపదలన్నియునుదాటి టిఫలిసుచేరుటకును, పోయినయుంగరము దొరకినందులకెంతయో సంతసించెను గాని మన్మారుఁ డూరలే నందులకు జింతింపనాగెను. ఆతఁడేలరమ్మనెనో యాసంగతి నెరుగ నామెకుతూహలురాలై యుండెను. మరియు మీరారామరణించినందు లకును, జగన్మోహనాకారుఁడగు నల్లాయుద్దీను భయంకరముగు దొంగకానేలయని యామెవిచారించుచుండెను.

శైలా పరిచారికలతో భోజనముముగించినపిదప ముదుసలి వచ్చి, "పదార్థము లెట్లున్నవ"ని యడిగి "బాగున్న"వని విని

మానందించుచుండెను, పిదప శైలా [illegible] ఒడికగదుల లోనికేగెను.

ఉదయమున [illegible] పరిచారికలు [illegible] కృత్యములు నిర్వర్తి [illegible] మన్నారుబు పరిచారిక [illegible] శృంగారపదార్థముల [illegible] ఆ నూతనయును గడిచి శైలా పూర్వప్రకారము [illegible] [illegible] పూలమొక్కలు [illegible] పాద రింజ్లతోడను కూడియున్నది [illegible] ద్వారమును [illegible] పట్టణపు [illegible] పిదప శైలా తనగదిలోనికి ప్రవేశించునంతలో [illegible] పదార్థము చేయబడి, [illegible] ముసలిస్త్రీ గానవచ్చెను. ఆమెనుజూచి శైలా "[illegible] వచ్చె?" యనిప్రశ్నింప "లేదు, ఉదయమున వస్త్ర [illegible]" అనెను. శైలా మన్నారుడు [illegible] సాగినది.

సాయంకాలము శైలా పరిచారికలు [illegible] పూర్వోదయం [illegible] మదిగంటలు వేయువరకు [illegible] గదిలోనికేగ మన్నారు చని ముసలిసేవకురాలు మారల బ్రిత్యడుచు "అమ్మా! పిదప నాథమె యొక కాంతి వేచియున్నదనియెను.

శై—ఎవరు— నేనీపట్టణమున నెవరినెరుంగనే!

ము—ఆమె పేరు "లెక్లా" యట.

శై—ఆ ——లోనికంపుము.

తక్షణమే యామెయువ్వల కరిగి లెక్లాను శైలా యొద్దకు కంపె. ఇపుడు లెక్లామందులపెట్టినని రాక విచారపూరితాననయై యున్నది. ఆమెనుగాంచి శైలా, యామెమీరామరణవిషయమై

తినతో మాటలాడవచ్చెననుకొని యెను. తెక్లా శైలాను సమీపించి సలాముచేసి " సుందరీ నేనింతత్వరగ నీవద్దకేలవచ్చితినని నీవను మానపడుచుండవచ్చు" — నెను

శైలా—అవును. ఏమిపని. నేనిట్లుంటినని నీకెట్లు తెలియును?

తె—అమ్మా! నేనొక పవిత్రమగు నగరియు. విచారకరమగు సదియునగు కార్యమును నీకెరింగింప వచ్చితి. నేనోస్త్రెనయ్యా. జ్ఞయనులమతి వ్యవహారములయందు నమ్మికలేకున్నను నీసహాయమున నాకుకవిష్టముగున దూతగ నిటకువచ్చితిని.

శై—తెక్లా! నీమాటలకర్థమేమి? నాకాశ్చర్యము గలుగుచున్నది. ఎవరివద్దనుంచి దూతగవచ్చితివి?

తె— మరణించినవారివద్దనుండి దూతగవచ్చితిని.

శైలా—(ఆశ్చర్యముతో) నీమాటలు నాకర్థముగా లేదు. మరణించిన వారివద్దనుండి దూతగవచ్చితివా!! —

తె—మరణించిన వారితరపున వచ్చితిని గాన నట్లే భావించుచున్నాను!—అమ్మా!— చనిపోయినమీరా—కైరికరమునిభార్య —నీమెడల మహాద్రోహము గల్గినదే యను. డెనుగాని తుదకు నీచేతులలోనే ప్రాణములవిడచెను. ఆ మొపరిచారికలవలన ననేక సంగతుల వింటిని—

శై—పుబ్బలోపుట్టి మఘలోమాడిపోయె ననునట్లు పాపము! మీరా యధిన్యాత్తిగా తాగుబోతుపడి యుక్తవయసున నాచేతులలో మరణించెను. మరిద్రుష్టవతులు. ఆమె దుర్మార్గమును లెక్కసేయను.

తె—నీవామెను క్షమించినట్లపుడే తెలిసికొంటిని. మనుష్యుల దూరముగ బొమ్మని మీరా మరణవేదననొందుచు నీకొనే మిమ్మా

చెప్పెను. అప్పుడు నీముఖభావములు బట్టి యామె తప్పులనిప్పు డీము-
చినట్లు గుర్తించితిని. కాని మీరాపోరులనుండు మరణించు మహా
ముందు వారినిక్షమించినట్లు మాటవకుసకన్న, మరణించిన వెనుక
కళేబరము గద్ద ప్రమాణము చేయుట యాచారము —

త్రైలా—అవును.

తె—త్రైలా! మీరా శవము నామె పరిచారకలు టిఫిలిస్‌నకు గొనివచ్చిరి. ఇపుడు నీవు వచ్చి యామె దోషములన్నియు క్షమించినట్లు మీరా కళేబరమువద్ద ప్రమాణము చేయవలయును. అట్లు చేయని యెడ నామె ప్రాణమునకు పరలోకమునందు శాంతికలుగదు. గాన యీమె పరిచారిక యూస్తునిన్ను గొనిరా బంపెను. కాబట్టి దయయుంచి నీవు వచ్చి ప్రమాణముం జేసి పరలోకమునందామె జీవములకు శాంతినిమ్ము. త్రైలా యాలోచనమున మునిగెను. ఆమె ముఖమున భయవిస్మయములు గానవచ్చుచున్నవి. అట్లు కొంతవర కాలోచించి త్రైలా "మీరా శవమెక్కడనున్నది?" అని ప్రశ్న వడిగెను.

తె— ఇచ్చటికి నాలుగుమైళ్ళు దాటిన వెనుక కయిదవమైలు యందొక యింటగలదు.

త్రై—(ఆలోచించి) తెక్లా! అట్లే వచ్చెదను గాని యిదియంత యు నన్ను మాయచేసి బంధించికొని పోవుచ్చగింప ప్రయత్నములు సల్పుచున్నట్లు గోచరించెడిని. ఇట్లుంటినని నన్ను నిందింపకుము—నీవీ కార్యము నాచే జేయింప మీరాయొక్క వారివలన బంపబడితివి గాన—

తె—అమ్మా! అమాయకురాలవగు నిన్ను మోసగించిన లాభ మేమి? అల్లాతోడు. నాకుగాని యితరులకుగాని నీయెడ నెట్టిదురా లోచనలున్నను నీసముఖమున తేవని శపథము జెప్పగలను. నీకు తల

[illegible]
చెప్పి నన్ను నోరడించితివి. మీరాకు పాముకుట్టినపుడు నామందుల
వలన ప్రయోజనము లేకపోయినను బహుమానమిచ్చితివి. అంతే
గాక నీకు హానిచేయదలచుటయున దేవమాతలతో యుద్ధమునకు
గడంగినట్లే.

శై—(ఆగ్రహముతో నాగకన్యాలోచించి) అట్లయిన నెనుక
వచ్చెద!

దా—అమ్మా! ఆసింహపు గృహ ప్రవేశింపవలదు?

అమీ—అమ్మా! నీవేగవలదు—మోసము!—

అని వారిరువురును శైలాపాదములబడ "లెండు! లెండు!!
మీకు నాయెడగల యభిమాన మతీతము! నేవెళ్ళుటకు నిశ్చయించి
తిని. వాగ్దత్తము జేసినవెనుక మానను—ఆ! (అని యేదియోతలచి)

శైల్లా—అటనెవరున్నారు?

శై—అమ్మా! నామాట వినుము—భయమువీడుము. ఎవరున్న
నేమి. నేను దప్ప యితరులట నీతో మాటాడరు! నేచెప్పునదినిజము!
నీకెరవంతయయినను నాపదగలుగనీయనని మరల నల్లాసాక్షిగ జెప్పు
చున్నాను.

లై—అట్లయిన వచ్చెదను—(పరిచారికలఁజూచి) మీరు రా
వలదు.

శై—అమ్మా! నీవెంటనే వచ్చెదము. మాకేమిభయము.

అ—దేవుడు రక్షించుగాత! అట నీకేమయిన నాపదవాటిల్లిన
మేముగూడ ననుభవించెదము,

శై—అమ్మా! వారినిగూడ రానిమ్ము.

లై—జైదా! నీవు నావెంటరమ్ము! అమీనా! మేము వచ్చు
నకొకట నీవుండి మనల నీకోటలోనికి గొనివచ్చిన ముసలిస్త్రీవచ్చి

నేనెచ్చటనని యడిగిన, గదిలో బంకులోనున్నదని చెప్పుము. జైదా! సిద్ధమేనా? తెక్లా! నేనును సిద్ధము.

అమీనా యజమానురాలియొక్క ననురాగమున గనుల నీరు గారఁ జేయి ముద్దాడెను. వలదు. వెళ్ళవలదనిమాత్ర మనజాలక పోయెను.

లైలా, యమీనాకు ధైర్యముజెప్పి తెక్లాతో గదిదాటెను. జైదాయమీనా మఖముతాకింప నుండెను.

తరువాత లైలా తెక్లాను పడకగదిముంగుంచి, స్నానపుగది లోనికేగి యాభరణము లన్నియుదీసి యొకబీరువాయందుంచి, మూన్నాళుండంపిన తాళమునుగూడ నొకచోటదాచి—భద్రముగ తాళము వేసి దానినొకచో బరిచాక కాతాళము తానువచ్చుట యాలస్యమయిన దొరకునట్లొకచోట నుంచెను. ఇంతలో నమీనా విచారమునుమాన్పి జైదా తెక్లావద్ద నిలచెను. పిదప లైలా తోట లోని ద్వారపు తాళమును బట్టుకొని జైదా తెక్లా ను సమీపించెను. తరువాత మువ్వురును మేలిముసుగుల సవరించుకొని మేడ దిగి తోటలోని ద్వారమును సమీపించిరి. లైలా తలుపు తెరచెను. తెక్లామార్గదర్శియై ముందునడచుచు వారిని గొనిపోవు చుండెను.

పదుమూడవ ప్రకరణము.

పవిత్రకార్యము

లైలా తెలివయినది, విద్యావతి, దేశాభిమాని, ఆమె కాకసీయను ప్రాంతముల వ్యాపించియుండిన క్రిస్టియను మతమునందు నమ్మకముగలది. ఇపుడామె చేయబోవుచుండిన కార్య మత్యంతము

నకు చెందినది. అంతామెకు నమ్మకములేదుగాని మా దేశాచారము
గనుక నమ్మక తప్పినదిగాదు.

మీరా మా మకాలమరణమునకు లైలాగుంటుచున్నది. తన్ను
మోసగింప నామె యెట్టిప్రయత్నములు గావించినను, మరణకాల
మున జూపిన యభిమానమునకు లైలా కరుణించి యామెతప్పుల
మన్నించెను. ఆమెయెడంగల దయచే గలిగినయీగుటచేతనే, యా
మతాచారములయందు నమ్మికలేకున్నను — మీరాప్రాణమునకు
బరలోకమున శాంతిగలుగునట్లు ప్రార్థింపబోవుచున్నది. అక్కడి
దేశయాచారమేమన, మరణించినవారివలన నాపదనొందినవారు
వారిని క్షమింతురేని, వారికళేబరములవద్ద ప్రమాణపూర్వకముగ
క్షమించితిమనియెడల పరలోకమున వారికి శాంతిగలుగదని,
కాకసియను జిల్లాలయందు సంసారిక విరోధములు వారసత్వమువలె,
వారిపిల్లలు మనుమలవరకు నుండును. ఒకప్పు డొకశత్రునితప్పుల,
రెండవవాడాతడు జీవించియున్నపు డజ్ఞానియై క్షమింపనెంచిన
యెడల వాడు మరణించినచో నాతనికళేబరమువద్ద ప్రమాణము
జేసినయెడ పగదీర్చినట్లును, క్షమించినట్లు నాచారము.

పైవిధముగ మీరా మృతకళేబరము వద్ద నామె తన్ను
మోసగింపనెంచి పన్నుగడలకు క్షమించితినని ప్రమాణము చేయ
బోవుచున్నది. గాని యామె కాయాచారమునందుగల మంచి
చెడ్డల నాలోచించ సమయములేదు. తెక్లా యేమిమోసము
జేయునెంచెనో యనుకొనుచుండెడిది. తరువాత నల్లాసాక్షిగ నీకే
మియు హానిచేయనని యామెమాటలు జ్ఞాపకమునకు దెచ్చుకొను
చుండెను.

తెక్లా టిఫ్లిసు విధులనుండి లైలాను పరిచారికలతో గొని
పోవుచుండ నొక మెరపుమెరసి వారికన్నులు చీకట్లుగ్రమ్మెను.

మెరపు మెరవగనే శైలాకంటి కొకపురుషుడు పోవుచున్నట్లు గాన వచ్చి యేమియో యాలోచించి నిలచిపోయెను ఆమెకు గోచరించిన పురుషుఁడెవఁడు? నైటికరముఁడని యామె భావించియున్న యట్లా యుండెను.

తెక్లా గబగబపోవుచుండుటవలన శైలా యాగినట్లెరుగ లేదు. సైదా "అమ్మా? ఏమి యాగితివి"వని శైలా నడిగెను.

"సైదా!—ఏమియును లేదు. ఏమియును లేదు!"అని శైలా తడబడుచు జవాబొసంగెను.

"ఆ మెరపతి ఘోరమయినది. కండ్లు మిరుమిట్లుగొల్పెను!" అని సైదా యనెను.

ఇంతలో చాలదూరము పోయి వెనుదిరిగిచూచి తెక్లా శైలా సైదాలను సమీపించి "అమ్మా! ఆగిపోయితిరేల మెరపువలన గన్నులు చీకట్లుగ్రమ్మెనా?" యని యడిగెను.

"చీకట్లు గ్రమ్ముటయేగాదు సర్వమును గానవచ్చునట్లు చేసెను, తెక్లా నాకనుమానము గోచుచున్నది." అని శైలా అనెను.

తె—అనుమానములన్నియు విడువుము. నీకేమియు భయము లేదు.(కత్తి నొకదానినితీసి) అల్లాసాక్షిగ నీకుహానిగలుగదు. ఒకవేళ నేగొనిపోయిన వెనుక హానిచేయ నెంచుచున్నట్లనుమానముగల్గిన యెడ నీకత్తితో నా హృదయముజీల్చుము.

శై—(కత్తినందుకొని) అట్లే చేయుదును—గాని—తెక్లా! యిప్పుడు నా ప్రశ్నలకు జవాబీయుము. ఇపుడు మమ్ము గొనిపోవుచున్న స్థలమున మీరాశవమునకు నాను పరిచారిక లేగా యింకెవరయిన నుందురా?

తె—మరియొక పురుషుడుండును. వాఁడు నీకేమియు హాని చేయజాలడని దైవసాక్షిగ జెప్పెదను!—పల్లెత్తుమాటయిన ననజాలడు—నమ్మితివా? ఇంకేమనుమానము గలదు?

శైలా—సరే, నడుపుము.

శైల యుపమానములన్నియు విడచెను. ఆమెయే మోస
గించ గొనిపోవుచున్నయెడ నిన్ని పర్యాయములు ప్రమాణము
చేయదని యూహించెను, గాని యామెను మనస్ఫూర్తిగ నమ్మ
లేదు. వారుబోయి మీరా కళేబరమువద్ద ప్రమాణము చేయు
నపు డెవరును హానిజేయనియెడ హెల్లాను నమ్మదును. అట్లు కానిచో
నామె హృదయమును ఛేదించుటకు నిశ్చయించుకొని మనమునందు
"అట కైరికరము నున్న నాకేమిభయము" అనుకొనెను.

కొన్నినిముసలయిన వెనుక హెల్లాయొక్క మేడసమీపించి తలుపు
దెరచి శైలా జైదాలను లోనికిదీసుకొనిపోయెను. రెండవ ద్వారము
వద్ద దీపము పట్టుకొని మీరా పరిచారికలలో నొకతెయగు నీగ్రో
బాలిక శైలాకు సలాముగావించి వారినందరిని మేడమీదికి గొం
పోయెను. అదియొక పూర్వపుమాదిరి మేడ. శైలా యామేడజూచు
చుండగనే నీగ్రోబాలిక దీపమటనుంచి యొకగదితలుపు తెరచి,
యడ్డముగనున్న తెరను ప్రక్కకు దీసెను. ఆగదియందొక దీపము
మినుకుమినుకుమని వెలుగుచుండెను. అంత హెల్లా శైలాజైదాలతో
ప్రవేశించెను.

వారు ప్రవేశించినగది విశాలమైనదేగాని యందలి కొవ్వొ
త్తులు మినుకుమినుకు మని వెలుగుచుండుటవలన జాలభాగము
చీకటిగనే యుండెను. అచ్చటికి గొంతదూరమున నొక మంచము
గలదు. దానిచుట్టును ముఖమలుగుడ్డ తెరవలెనున్నది. ఆ మంచము
మీదనే మీరా శవమున్నది. ముఖముపై గుడ్డ కప్పబడియుండెను.

ఆ మీరా శవమున్న మంచమువద్ద నొకఁడు నిలచియుండెను.
అతని శైలా జైదాలు పోల్చుకొనిరి. ఆ పురుషుఁడు హృదయమున
జేతులుంచికొని విచారముతో మీరా మృతకళేబరమును జూచు
చుండెను. అతఁడల్లాయుద్దీను.

శైలా మాతనిగాంచి హైదా! వంకరదిగ మాటలాడకుము— భయమునంది యరవకుము—తనభార్య శవముకడ నుండిన యాపురుషుండు మనకు హానిచేయుండు!" అనెను. హైదా కూడ మాతనిసేహై రికరమును డనుకొనియెను. మీరా మంచమున కావలివంక, నామె పరిచారికయగు జార్జియాను కిన్య మోకాళ్ళపై గూర్చునెను.

పిదప తెల్లా, శైలా హైదాను మీరామంచముకడకు గొనిపోయెను. మీరామృతకళేబరమును గనుంపించి శైలాహైదాలు సగౌరవముగ మేలిముసుగులను దొలగించిరి. అల్లాయుద్దీనపుడు వారినిబోల్చికొని యేమియో యాశ్చర్యముగ నటుపోయెనుగాని తెల్లాచేయి నెత్తి "నోరెత్తకుము. నీవు మీరాశవమువద్దనుంటివని యెరుంగుము" అనెను.

తక్షణమే యల్లాయుద్దీను చూపుల మీరా మృతకళేబరముపై ద్రిప్పెను.

శైలాహైదాలు మీరామృతకళేబరమువద్ద మోకాళ్ళనుబడిరి. అల్లాయుద్దీను నిలచియేయుండెను.

తరువాత తెల్లా శవముముఖముపై గుడ్డనుదొలగించు శైలాతో "ఆముఖమెంత శాంతముగనున్నదో చూడుము. అల్లీబీరామెజీవము గూడ బరలోకమున శాంతముగనుండవలయునని ప్రార్థించవలెను" అని గుడ్డతో మరల ముఖమును మూసివైచెను. కొంతవరకదరును విచారపూరితాననులై నిశ్శబ్దముగనుండిరి. పిమ్మట శైలా "మీరా!— నీవుబ్రతికియుండినపుడు నాయెడ గావించిన యపకృతులకు క్షమింతునంటిని. యిపుడు మరల—నీమృతకళేబరమువద్ద మనస్ఫూర్తిగ బ్రమాణముజేయుచుంటిని.—మీరా! నీమరణము శాంతిమంతమగు నొకనక్షత్రమాకసమునుండి రాలినట్లున్నది. నాయెడ నీవుగావించిన తప్పులన్నియు క్షమించితిని—దైవము పరలోకమున

నేకు శాంతిగ నుండుగాక !'' యని తనహృదయమున దలతులు నాను
కొని మనియెను. ఇంకేమియు నా యనవలయు ననుకొనియెను. గాని
విచారముచే నవజాల కపెను. అప్పుడచటనున్నవారందరు నన్ను
లవిచుగాచ్చిరి. తెక్లమాత్రము విచారించలేదు.

తెక్లా శైలానుసమీపించి "శైలా ! లెమ్ము," అని చేయి
బట్టికొని లేవనెత్తి సమయమున నల్లయున్నను శైలాతో మాటలాడ
నుంకించుచుండ, దిక్లా వలదని వారించెను.

శైలా మాత మకైకరక్షకుడు కన్నుమూసియుండ జూడ
లేదు—అల్లాయుద్ధి గాను మేల యిచ్చట్ల ననుమానముకల్గియుండెనని
యాలోచింపసాగెను. తెక్లా పిమ్మట శైలాకైవాల నాగదినుం
డీవలకగొనివచ్చెను. తెరమాయమూలుగ లాగివేయబడెను.

"శైలా ! నేమరణమిమ్ము నున్నానుపూకోటలోని ద్వారము
వరకు దిగబెట్టెదను'' అని తెక్లా నిల్లోకొంచె మటనుంచిన దీపము
నందికొని వారితో మేడక్రిందకువచ్చి దీపము బహిర్ద్వారమువద్ద
నిమున నొకస్త్రీవచ్చి దానినందికొని తలుపువేసెను. పిదప శైలా,
శైదా, తెక్లాలు మేలిముసుగులు దగ్గరగలాగికొని మాన్యాయుని
పూకోటలోని ద్వారమునుజేరిరి. అప్పుడు శైలా "తెక్లా ! నీయెడ
నాకుగల యనుమానములన్నియుబోయెను. ఇదిగో కత్తి'' అని మొల
నుండి కత్తిదీసి తెక్లాకిచ్చెను.

ఆకత్తినందికొని తెక్లా "శైలా !- ఇకమీదట మరల గలసి
కొందము. నాపై నమ్మకముకుదిరెగా !- శెలవు'' అనెను.

శై - తెక్లా ! నీవు చాలసంగతుల నెరిగినదానివలెనున్నావు
గాన, మీరాజాయజ ద్రోహమెంచుటకు గారణమేమయియుండును ?

తెక్లా—ఆసంగతి నాకు తెలియదు.

అని చెప్పి పోయెను.

తరువాత జైదా "అమ్మా! మనము క్షేమముగ మన యావాసమునకు వచ్చినందులకు దేవునికి వందనములు" అనెను. శైలాకూడ నల్లాభగవంతునకు నమస్కరించి స్నానము చేసి పూదోటసంబామెతో తనగదిలోనికేగెను.

మరునాడుదయమున భోజనానంతరము పరిచారికలు వేర్వేరు పనులయందుండుటవలన శైలాయొక్కతె యాబూదోటలో దిరుగుచు నాలోచనలో మునిగెను. ఇప్పుడామె యల్లంతదూరమున నగల నొక కట్టడము సమీపించి తోటయందలి సిమెంటుకట్టపై నాలోచించుచు పచారుచేయుచుండ గోడకు చెక్కబడిన నల్ల శిల్పమై యావంక జూడ నల్లాయుద్దీను సుందరగ్రామందు గనవచ్చెను.

తక్షణమే శైలా భయకంపితాంగియై గట్టిగ కేకవేయ నెంచెను గాని నోరాడదాయెను. అప్పుడామె చెవులకేవియో మాటలు వినవచ్చెను. ఆమాట లల్లాయుద్దీనుపల్కినవే. వెంటనే యామె దిగులుపట్టిపడ లేనిధైర్యము దెచ్చుకొని యటనుండి తప్పుకొని తనగది లోనికిబోవుచుండ జైదా యెదురై "అమ్మా! మన్సూరుడు వచ్చెనని నీకెరింగింప ముసలిస్త్రీ చావడియందు వేచియున్న" దని చెప్పెను.

శైలా సంతోషమునొంది "మన్సూరుడువచ్చెనా!" యని త్వరగ స్నానంపుగదిలోనికరగి యాభరణభూషితయై యుంగరము నిడికొని చావిడియందున్న ముసలిస్త్రీని సమీపించెను.

అంతనాకాంత శైలానొకవిశాలమగు గదియందు సోఫాపై గూర్చొనియుండిన తనయజమానియగు మన్సూరునికడకంపెను. మన్సూరుడు సోఫాపై గూర్చొని యుండెను. అతనిప్రక్క నుచితాసనమున, శైలా కరమనుడని భయమందుచున్న యల్లాయుద్దీను గూర్చొనియుండెను.

పదునాల్గవ ప్రకరణము

మనస్సారుఁడు

శాస్త్రియను వస్త్రకాగ్రిణియగు మనస్సారునెదుట శైలా యల్లాయుద్దీను లోకరీతిని గాంచెను, అల్లాయుద్దీను శైలా సుందర వదనారవిందమును గాంచి సంతోషమున నుండెను. శైలా యాతఁడు శృంగారవిముఖుఁడని భయమందియు, మీరావద్ద శైరికరమనునకు హాసిచేయనను మనుటవలన నాతని నామముచ్చరింప కూడకొని యెను— అల్లాయుద్దీనాతెను సంతోష మోహాపూరిత దృక్కుల జూచుచుండెను గాని శైలా యాతఁడు తప్పక శైరికరమునుఁ జే యుచు, వానిఁ జూడక మనస్సారుని జూచుచుండెను.

మనస్సారుఁడు చాలాగొప్పవాఁడు, గౌరవనీయుఁడు. అతని వయసిరువదిరెండేండ్లపైగా యుండును. వెండివలె జిగజిగ మెరయు గడ్డముగలిగియుండెను. అతని కండ్లకు గుండ్రనిపెద్ద యద్దములు గల సులోచనములున్నవి. తలపై నల్లనిముఖమలు టోపీపాగావలె నుండెను. ఆతఁడు విలువయగు దుస్తులధరించెను, చేతనొకపొగ పీల్చు గొట్టమున్నది. అతని ముఖమందొక వింతభావముగలదు. ఆతఁడు దయార్ద్ర హృదయుఁడు.

ఆతఁడిప్పుడు కూర్చొనిన గది యతిసుందరముగ పాశ్చాత్యయాచా రములతోనుండెను. దానికిటికీలకు తెరలుగట్టబడియున్నవి. చక్కగ జిలుగులు చెక్కబడియున్న యాగదిపై కప్పును గాపాడుచు చలువ స్తంభములు గలవు. ఆగదిగోడలపై చిత్రరచనా నిపుణులచే వ్రాయఁ బడిన చిత్రములున్నవి. ఆతఁడు కూర్చొనియున్న సోఫాముఖమలు తివాసీతో గప్పపడియుండెను. అచ్చటనొక మేజాబల్లపై రసా యనములతో నింపబడిన గాజుపాత్రములుగలవు. ఆపక్కనే

సొంకతిస్నపైనొక గిన్నెలో మంచుముక్కలును, పక్వఫలములును గలవు. ఆగది సువాసనలతో నిండియున్నది.

అల్లాయుద్దీను మొకట మూసావదు తేనస్తుంటోను దగ జూచిరో వాటిలోనే యుండెను. లైలా పాలుమీగారముల వట్రి దుస్తులధరించి సర్వాభరణ భూషితయై యున్నది.

లైలా, యల్లాదీనుల దూరముగ నతివినయముతో జూచి యనువర్తకుడగు, మన్సూరుని కడనిలచియుండెరి. ఆసుందరీ సుందరులిరువురును తనవద్దజూపిన గౌరవమునకు సంతసించి మన్సూరుడు "స్నేహితులారా!—మిమ్ము స్నేహితులవలె భావించుచున్నాను —మీరు నావయసునకు దగిన గౌరవము జూపిరి. మీరు నాసమ్ముఖమున నిలచియున్నారు;—పెద్దవాడనని గౌరవము జూపుటకేగ నా- పరీక్షించిచూడ నన్నిటియందును నేమీకు తక్కువ" అని లైలా వంకజూచి "మహారాజ్ఞి! కూర్చొనుము—ఆర్యా! కూర్చొనుము" అనియల్లాడీనుతోను బలికెను.

మన్సూరుడు లైలాను "మహారాజ్ఞి" యనిపిలచుటచే నామెయొక గొప్ప రాకుమారియని యల్లాయుద్దీను తెలిసికొని యాశ్చర్యమునొందెను. లైలా మన్సూరుదల్లాయుద్దీనులను గూడ గౌరముగా పిలచి కూర్చొనమని కోరిల్లా దొంగమారురూపమున మన్సూరుని మోసగింప నచ్చెనేమో యనుకొనెను.

లైలా యల్లాయుద్దీను లామునలివర్తకున కిరువంకల నుచితాసనముల గూర్చుండిరి. అపుడువాడు "నేను—స్నేహితులారా!- మీముఖములయందాశ్చర్యమును గుర్తించితిని. దానిబట్టిచూడ యిదివరకు మీరొకరిసంగతి నొకరెరుగరని నాకు తెలియుచున్నది. ఇపుడు మీవృత్తాంతముల జెప్పవలయునని యున్నది—గాని, అమ్మాయీ! నేను నాప్రియసేవకుడగు టూర్యానాకుచే నిన్ను

రమ్మని నొసఁగియుంగరము వ్రాసితిని. నా యెడ గౌరవముంచి వచ్చితివి, కాని నీవు మింగ్రేలియాసుల్తాను వంశమునఁగాదో తెలిసి కొనుటకై నాచే నంపిన యుంగరము చూపితివా?'' అని శైలా మన్సూరునకుఁ దానంపిన యుంగరమును దీసి చూపెను. ''ఇదిగో నీవు నాకంపినయుంగరము'' అని యల్లాయుద్దీను జేబునుండి యుంగరమును దీసి చూపెను.

మన్సూరుడు దానిఁ జేతికిఁ దీసికొని పరిశీలించసాగెను. శైలా తన యుంగరము నల్లాయుద్దీని యుంగరము నొకేవిధముగనుండుట కాశ్చర్యమునొంది మొగిలించెను.

తరువాత మన్సూరుఁడు అల్లాయుద్దీనుతో ''ఈమె మింగ్రేలియా మహారాజ్ఞి! ఈమె యందమునుబట్టి ''డిజలా''యను బిరుదు వచ్చెను. ఆ బిరుదమునకీమె దగు''ననియెను. పిమ్మట శైలాతో కుమారీ! ఈ యువకుఁడు కాన్సాసా పెద్దకుమారుఁడగు నల్లాయుద్దీను ఈతనికి ''బెగ్''అను గౌరవ బిరుదము గలదు అనెను.

శైలా—మన్సూరుమహాశయా! ఈ యువకుని నొకపర్యాయము జూచితిని—అతనియెడ నాకు జనించిన యనుమానమునకు నన్ను క్షమింపవలయును.

మ—(ఆశ్చర్యముగ) ఇదివరకు మీరొకరినొకరు చూచిరా? మీమీపేరులు కూడ నెఱుఁగుదురుఁ గాబోలు—

శై—(సిగ్గున తలవంచి) ఎఱుఁగుదును—కాని యల్లాయుద్దీను బెగ్గును నేననుమానించినందులకు క్షమింపవేఁడవలయును. ఆ సంగతి చెప్పుచున్నాను వినుము. నేఁటిరేయి వచ్చుచు దారియందొక సత్రమున విడిసితిని. అక్కడ నారాత్రి నినంపిన నా యుంగరము పోయినది. ఆ పొరుగువాడీయువకునితో స్నేహముగలిగెను. అప్పుడీతడు నన్ను పరిచారికతోఁ గలిపి క్షేమముగ దిగబెట్టెదనని యనుచుండ

లతో బయలు దేరెను. అట్లు మేము బయలుదేరి వచ్చుచుండి దారి మధ్యమున నిరువురు బీదదంపతులుగానవచ్చిరి. అప్పుడీతడు తన సంచినుండి యొకనాణెమును నాముసలివానికిచ్చునప్పుడు నీ యుంగరము కొన్నినాణెములతో నేలబడెను. అదిజూచి పోయిన నాయుంగరమని యనుమానించితిని. అట్లనుమానించి యాతనితో ప్రయాణమగుటవలన హాని సంభవించునని, చెప్పకుండ టిప్లిసునకు బయలుదేరి వచ్చుచుండ దారిలోనొక వ్యక్తి మరణసమయమున పోయిన నాయుంగరమునొసగెను. నాయుంగరమూ మెట్లు వచ్చెనని యనుమానపడితిని. ఉంగరము దొరకెనేగాని యల్లాయుద్దీనుపై గల యనుమానము పోలేదు.

అల్లా—పోనిమ్మా! నీయుంగరమును నేనొంగిలించితిననుకొని యుందువు! అందుకే క్షమాపణ గోరవలయునా? ఆఁ ఏవేల చెప్పకుండ బారిపోతివన్న యనుమానము నేడు నాకు పోయెను.

శైలాసిగ్గున దలవంచి యాలోచింపసాగెను. ఆమెకింకను అల్లాయుద్దీనుపై ననుమానము బోలేదు. "ఈతఁడు కైరికరమనుఁడుగానిచో మీరాంమృతకళేబరమువద్ద నుండనేల? ఈతఁడు తురుష్కునివలె నిటకువచ్చె" ననుకొనుచుండెను.

అంత జార్జియను వర్తకుఁడగు మన్సూరుఁడు శైలాయల్లాయుద్దీనుల ముఖములుగాంచి "ఓహో! మీరిదివరకు గలసికొంటిరా? అమ్మా! ఈతనియెడ దురభిప్రాయము నొంది తగిన విధముగ గౌరవింపలేకపోయితివి. అల్లాయుద్దీన్! ఆమెనీయెడ ననుమానించి చెప్పకుండపోయినందుకు విచారించితివి గాబోలు" ననియెను.

శైలా తలవాల్చికొని యూరకొనెను.

మ—అమ్మా! శైలా! మరేమియు ననుకొనకుము! నామాటలయందుగూఢార్థముగలదు. అదియేమన—మీరిరువురు నొకరిచేతుల నొకరు పట్టుకొనుడు! మీరు దాయాదులు.

వారలాయల్లాయుద్దీను లాశ్చర్యమునొంది యొకండొకరు నొకరు పట్టుకొని స్నేహముగా కౌగిలించుకొనిరి.

మా—నిజము. మీరు ఇంగ్రేలియా రాజగు దానియలు మనుమలు.

మన్సూరుడు లేచి వారిరువురిపై చేతులుంచి "మిమ్ము దేవుడు రక్షించుగాక! అజగ్రదక్షకుడు మిమ్ము గాపాడుగాక! ఓ! అల్లాయుద్దీను! నీవా పవిత్రమతి రాజమగు క్రీస్తుయనుమతమును జేకొందువుగాక!" యని దీవించెను.

ఆవాక్యములందలి పవిత్రభావము నెఱిగి ముసల్మాను యువకుడును, క్రిస్టియను యువతియు నోకాళ్ళంబడి, మన్సూరుని హస్తముల ముద్దాడిరి. మన్సూరుడు తనమతము మార్చమనినంతనే యల్లాయుద్దీనున కొకింత విశ్వాసమామతమున గలిగెను.

మన్సూరుడు "లెండు! స్నేహితులారా! లెండు. లేచి మీమీ యాసనములం దధివసించి మద్వచనక్రమంబు నెఱుంగుడు" అని తక్షణమే వారిరువురు లేచి, యాతనికిరుప్రక్కలనుగూర్చుండిరి.

మ—రాజకుమారీ! నీ తాతయగు దానియలు వృత్తాంతము నెఱిగించెద నాలింపుము. అల్లాయుద్దీన్! నీవుగూడ నాలింపుము. రాకుమారీ! దానియలు ధర్మాత్ముడును. న్యాయాన్యాయ విచారణా వివేకియు, నయి ఇంగ్రేలియా రాజ్యస్వతంత్రనాథుడై ప్రజల బిడ్డల వోలె రాజ్యముచేయుచుండెను. అతడెల్లప్పుడును క్వెటాయిసునం దొక చక్కని భవనమున నుండెడివాడు. రమారమి యిరువది యయిదు సంవత్సరములకు బూర్వము—అప్పటికి మీరిరువురును జన్మించలేదు—ఒక యోగిపుంగవుడు దానియలు ప్రభుభవన ద్వారమును సమీపించి యాతనిదర్శనమునకై వేచియుండెను. అట్లాతడు ద్వారమువద్ద నిలచియున్నట్లొక సేవకుడు లోనికేగి దానియలు

ప్రభున కెరిగించెను. దానియందు ప్రభువు క్రైస్తవమతమునందు గాఢనమ్మకము గలవాఁడనుయు [illegible] నమ్మువారిని గౌరవించువాఁడనుయు, అటులనే యోగులయందు మిక్కిలి విశ్వాసము గలవాఁడు నగుటవలన నాయోగిపుంగవుని [illegible] సేవకొనఁ గాంక్షించెను. అంతనా యోగి [illegible] ప్రవేశించి "వానియందు! మనము [illegible] ఉపదేశించుకొనవలెను" [illegible]. [illegible] యోగి [illegible] నామోదించి తక్షణమే తనయొద్దనుగల యున్నతోద్యోగులను, సేవకులను గొంత కాలము వఱకు వెలుపలకుఁ బంపించెను. అట్లువారు పోయినపిదప నాయోగిపుంగవుఁ డిట్లు చెప్పుచు నొకకథ నీక్రిందివిధముగ చెప్పనారంభించెను:—

యోగి— నేనొక రహస్యము జెప్పుచున్నాను. ఆరహస్యమీ ప్రపంచమునందిరువురకు దక్క నెవ్వరికిని తెలియదు. కొన్నివారములక్రిందటివరకయ్యది ముగ్గురికి తెలియును గాని యందొకడు మరణించుటవలన నిప్పుడిద్దరికే తెలసియున్నది.

ఆరహస్యమెల్లపుడు ముగ్గురికి తెలిసియుండవలయునని బోధించినారము. మరియు నయ్యది యెవ్వరికి తెలియఁజేయవలెనో వారికే చెప్పవలయును గాని ప్రతిమనుజునికి నెరుకఁ జేయరాదు. అది చెప్పుటకు వయసుతో సంబంధము లేదు గాని యతఁడు క్రైస్తవమతమునందు గాఢమగు విశ్వాసముగలవాఁడయి యుండవలయును. అట్టివానికొఱకై యెన్నియో దినములనుండి వెదకి వెదకి తుదకిప్పుడు క్రైస్తవమతమునందు నమ్మికగలవారనియు, ధర్మాత్ములనియు బలుమార్లు వినియుంటి, మూరహస్యమును తమ కెరిగింప నిటవచ్చితిని. రాజా! ఆరహస్యము మీవంటి మతభక్తులకే చు. మీవంటి మనుజులకుదక్క నితరులకు చెప్పఁబడుటకుఁ గాదు. యనేకతరములనుండి యాచారమై యున్నది.

“అని నాయోగి దాని రహస్యమును దాసియులను తెరింగింప
మొదలిడెను. దాని కులతి నాశ్చర్యముతో విస్మయించెను. మిత్రు
లారా!—అది స్వప్నమే?—ఇది యిప్పుడు నాకు తెలియుచున్నది.
శైలా! నీకా రహస్యము మరుగింపదగదు. యల్లాయుద్దీన్! తన
వాత నీకా సంగతి చెప్పుడు జేయుచున్నాను. ఇప్పుడు నీవు వాని నెరుగం
డగవు” అని మాంత్రికుడు శైలా యల్లాయుద్దీనులతో పలికెను.

ఆమాటలు విని యల్లాయుద్దీను మునసల్మాను మతమును విడచి
క్రీస్తియుడై మా రహస్యము తాను నెరుంగవలయునని నిశ్చ
యించుకొనెను.

మఱి పిదప దాసియ ప్రభువు ఆరహస్యము నెరుగ నాముదితో
నొకరాత్రికి బయలుదేరనని చెప్పెను. రాజ్యమును వదలి యెటకో
వెళ్ళినట్లు తన పరిచారికలందరకు నెరిగించి దేవాలయమునకు చేరెను.
తనకా నమ్మకస్థులైన [illegible] మాటలాడిన [illegible] వృద్ధుడు
[illegible]తని వెంటబోయి మా రహస్యమును గ్రహింపబూనెను తిరిగివచ్చి మా
రహస్యార్థమును దలంచుచు యుండెను. అట్లు రెండు
సంవత్సరములు జరిగిన పిమ్మట యొకనాటి రాత్రి ముసలివాడు సమీపించి,
తనకు రహస్యమెరింగించిన యొక మరణసమయము సమీపించుచున్న
దనియు తన్నానుని విమ్మతమును గ్రాడలియు నెరింగించెను. అట్లు ముని
మరణింపనున్నాడని దాసియు తెలిసి తక్షణమే మా ప్రభువు వెంట
మునిని జూడబోయెను. తా వెళ్ళిన వెనుక ముసలి మరణించెను. పిదప
నా రహస్యము మరియొకని కెరింగించవలసిన యవసరము దాసియులు
ప్రభునకు వచ్చి యంత్రము క్రీస్తీయ మతవ తత్వముల బరీక్షించి తుదకు
నన్నెంచెను. నా స్నేహితులారా! ఆవిధముగ మీ తాతతో స్నేహము
నాకు గలిగెను. ఆయన నన్ననేక విధములుగ క్రీస్తీయ మతనమ్మిక
యందు బరిశీలించి నమ్మి మా రహస్యము నాకెరింగించెను.

అని మన్సూరు డించుకసేపూరకొని “అదియు నుడివెదను. దానియలు ప్రభువున కిద్దరుకుమారులు గలరు. దానియ లాయిరువురికిని మహావైభవముగ వివాహములు గావించెను. మొదటనే దానియ లామునిచే నెరింగిన రహస్యమును కోడండ్రలో నొకతెకో కొమారులందొకనికో జెప్పవలయుననుకొనియెను. దాని యుద్దేశ్యమునకు తెలియ జేసిన నందరికి తెలిసిపోవునని యూరకొనియెను. ఏలనన, కుమారున కెరింగించినచో యాతఁడు తనభార్యతో చెప్పకమానడనియు, కోడలి కెరింగించిన భర్తకు చెప్పకమానదనియు నాలోచించియు నేకిల క్రిష్టియనుల బరిశీలించి తుదకు నన్ను రహస్యవేత్తగ జేసెను. దానియలున కిరువురు కుమారులనియు వారికిని వివాహములు జరిగెనని యిప్పుడేగదా చెప్పితిని అల్లాయుద్దీన్! నీవు వారిలో చిన్నవాని కుమారుడవు—ఇప్పుడు నీ కిరువదియొక్క సంవత్సరములు.

అ—అట్లయిన నా తలిదండ్రులెటనున్నారు? వారు బ్రతికియున్నారా?—లేరు! లేరు!—బ్రతికేయున్నయెడల నన్ను విడచి యెట్లుండగలరు?

మ—స్నేహితుఁడా! ఆ సంగతి నీ వాలోచించవలసిన దే!

అపుడు లైలా నీతలిదండ్రులు మరిలేరని అల్లాయుద్దీనునకు దృష్టులలో నెరింగించెను.

అ—అయ్యో! తలిదండ్రులారా! నేనెంతపాపిష్ఠిని!—(అని దుఃఖించుచు) మన్సూర్! వారెట్లు మరణించిరో నాకెరింగించగలవా?

మ—అల్లాయుద్దీన్! దుఃఖించకుము. నిన్గనిన కొద్దిరోజులకే నీతల్లి యొక విషజ్వరముచే జీవముల గోలుపోయెను. నీ తండ్రి సంగతి కడువిచారము, నీ వట్లు దుఃఖించుచుండిన నే నుడువజాలను.

విచారమునకు మూలము — దానియలు ప్రభువు పెట్రోమూంకునకు ఎల్ల కాలము వరకు సంతానము కలుగలేదు.

శైలా—అయ్యో! తండ్రీ!

మ—అల్లాయుద్దీన్!—శైలా!— యికనే జెప్పుకథ కడుంగను విచారకరము.—అల్లాయుద్దీన్! నీవు బాలుడవై యుండుతరి రష్యనులు మింగ్రేలియాపై దండెత్తివచ్చిరి. అపుడు దానియలుతనకుమారుల వెంటనిడికొని, యెదుర్కొనగవచ్చి పడినరష్యనుల గొంచము సైన్యముతో నెదుర్కొనియెను. రష్యనులు యుద్ధమునందు నూతన పద్ధతులననుసరించి పోరాడుటచే మింగ్రేలియా సైన్యములోగి పలాయనమై క్యూటాయిసునకు బారిపోయెను. ఆపట్టణవాసులు దానియలు ప్రభునెడల భక్తిగలవారగుటచే, ధైర్యముగమూడు మాసములు పట్టణము రష్యనులకు జిక్కకుండ గాపాడిరి. అట్లు మూడు మాసములు గడచినపిదప రష్యనుసేనాని యితరపట్టణములనుండి తినుబడిపదార్థములు రాకుండునట్లు సేనల నుంచుటచే, క్యూటాయిసువాసులు కరువు దేవతవక్త్రగహ్వరమున బడవలసి వచ్చెను. అంతయాహారపదార్థములులేక కృశించుచున్న నాపట్టణవాసులు లొంగకుండుటవలన, రష్యను సేనానాయకుడు వారులొంగకుండుటకు ముఖ్యకారకులు దానియలుప్రభువు నాతనికుమారులేయని, మూడుదినములలో బట్టణవాసులు లొంగని యెడల మరికొన్ని సైన్యములు తెప్పించి యోడించి, దానియలు నాతనికుమారులను యుద్ధఖైదీలుగ బట్టికొని క్యూటాయిసు కోటగురుజులపైనురి దీయించెదనని చాటింపించెను. ఆచాటింపువిని దానియలు ప్రభువు రష్యనులకు లొంగిపోవుటయే మంచిదనెను గాని యాతని కుమారులును పౌరులును, సర్కాసియను సైన్యములుసహాయముగ వత్తుమని వాగ్దానముచేయుట వలన రష్యనులకు వశపడ నిష్టపడలేదు,

తరువాత గొప్ప రష్యను సైన్యము వచ్చి ముట్టడింపబడెను. దానిలో
రష్యను సేనానాయకుడు హంగ్రీహవ తెలియించి, మరియొక పెద్ద
సైన్యమును ఫిరంగులతో బంపెను. ఆ సైన్యము నెదుర్కొనుట
క్యూటాయి సుసైనికులకు బ్రజలకును కష్టమాయెను. క్యూటాయి శత్రు
హస్తగతమాయెను. రష్యనులు కోటను ముట్టడివేసి రాజును, కుమారు
లను బంధితులఁ జేయఁ బ్రయత్నించుచుండిరి. రాజు, మొదలయిన
వారు శత్రువులకు చిక్కక పారిపోవుటకు ప్రయత్నములు చేయఁబ
డెనుగాని—ఇల్లాయుద్దీన్!—నీతండ్రి తిరిమే నిన్ను చేతులఁదుకొని
పారిపోగలిగెను. దానియులు, పెద్దకుమారుడు, కోడలును పారిపోవు
సమయమున రష్యనులకుచూచి పట్టుకొనిరి. అట్లు వారు రష్యనులకు
చిక్కినంతనే క్యూటాయి వాసులందరును మోకాళ్ళబడి వారిని
రక్షించుమని వేడుకొనిరి. రష్యను సేనాని వారిని శిక్షించక దప్ప
దనిపట్టుపట్టియుండెను. కాని కేలకు వేలు ప్రజలా ముప్పుగాప్రాణములు
గాపాడమని మొఱ్ఱపెట్టుటఁజూచి యాతఁడు కనికరమూని, దానియులు
ప్రభువు తక్షణమే పట్టణము వదలిపోవుటకును, మరియెన్నఁడును
పట్టణములోనికి వచ్చుటగాని తనవారితోఁ గాని పౌరులతోఁగాని
సంపర్కము కలుగజేసికొనుటకుగాని వీలు లేదనియు నాజ్ఞాపించెను.
దానియుల ప్రభు వాయాజ్ఞను శిరసావహించుటకంటె మరణమే
యుత్తమమనుకొనెనుగాని తానురష్యనుల ధిక్కరించినచో దనతో
పాటు కుమారుఁడను కోడలును చంపబడుదురని విచారించి
యాతఁడు కోటవిడచి పోక దప్పినదికాదు. ఇల్లాయుద్దీన్!— పిదప
రష్యను నాయకుఁడు నీతండ్రినిపట్టియిచ్చువారికి బహుమతి నిత్తు
మని సాటింపించెను. ఆబహుమానము నొందుటకై దగో నీతండ్రిని
పట్టుకొన బ్రయత్నించిరిగాని నాతఁడెవరికిని చిక్కలేదు. క్యూటాయిను
కూడ చిక్కిన వెనుక రష్యనులు హింగేరియనుల దేశభక్తిరూపు

మాపకమునకు ట్రాకోరి. ఇల్లుమింగ్రేలియా రష్యనుల వశమై యుండి
కొన్నాళ్ళకు ప్రజలు తిరిగి మనసున స్వాతంత్ర్య పోరాటము
దేశమున చిన్నచిన్న యల్లరులు ప్రారంభమాయెను. అప్పుడొక
సభ జరిగెను. మింగ్రేలియా యందు పెద్దవారును, రష్యనులును
సమావేశమాయెను. ఆ సభ దానియలు ప్రభువు పెద్దకుమారుడగు
దానియలును ప్రభువును చేయుటకును, రష్యనుసైన్యములు మింగ్రే
లియాలో నుండి దవ్వుగ పోవుటకును తీర్మానములు జరిగెను.
దానియలు పెద్దకుమారుడగు దానియలు ప్రభువుగ జేయబడెను.
—తల్లీ! నీవా దానియలు ప్రభువుగా చేయబడిన రెండుసంవత్స
రముల కాలమునకే జన్మించితివి. నీవు జన్మించిన కొద్దిదినములకే పట్టాభి
షిక్తుడగు నీతండ్రియగు దానియలును, భార్యయు బహిలోకమున
కొక జ్వరపీడితులై పోయిరి. తరువాత నీవు పెద్దదానవగు వరకు
రష్యనులు రాజ్యమునుజూచి, యిప్పుడువిన్న. మింగ్రేలియా మహా
రాజ్ఞిగనుంచిరి. ఇప్పటికి నీకు పదునేడు సంవత్సరముల వయస్సు—

అ—నాస్టాసు మహాశయా! నాతండ్రి యేమయ్యెనో చెప్ప
తివిగావు.

న—నీతండ్రి పిల్లవానితో గూడ కాకసియను పర్వతప్రాంత
ములయందు మరణించెనని వదంతి పుట్టెను. ఆసంగతిని తరువాత
తెలిసికొందము గాని మొదట మొసలిరాజు దానియలు వృత్తాంత
మరియుదము. దానియలు ప్రభువు రష్యనులయాజ్ఞ బద్ధుడై మింగ్రే
లియావదలి కాకసియను పర్వతములందుగల గహాస్యస్థలమును జేరి
విచారము లేనివాడై యొకగతి సుఖముగ నుండెను. ఆరహస్యస్థల
మునకే యిదివరకు మునివెంట దానియలేగెను. అదియిప్పుడాతని
నివాసస్థానమాయెను.

శైలా యీయద్భుత కథావిధానమున కచ్చెరువడుచుండెను. అల్లాయుద్దీను తనతండ్రి యేమాయెనో మన్సూరు చెప్పలేదని మాత్రముతోనుండెను.

పదునేనవ ప్రకరణము

మన్సూరుఁడు కథముగించెను

కాకసీయను పర్వతభూములయందుగల రహస్యస్థలమున, సౌఖ్యముగ దానియులు నివసించుచుండెనని మన్సూరుఁడు చెప్ప శైలాకు తెల్లా చెప్పినస్థలము జ్ఞప్తికివచ్చెను. అపుడామె తెల్లా తనకును మీరాకును జెప్పినకథయందు గొంతనిజము గలదనుకొనియెను. మరల మన్సూరుఁడు క్రిందివిధముగ జెప్ప మొదలిడెను.

"అట్లు దానియులు ప్రభువు కాకసీయను పర్వతారణ్యములంగల రహస్యస్థలముననుండ నేనవ్వడతని జూడబోవుచుండెడి వాఁడను. అట్లు పోవునపుడొకనాఁడు తనకుమారునకు మింగ్రేలియా ప్రభుపదవి గల్గెననిచెప్ప నాతడెంతయో సంతసించెను. శైలా!—నీ తండ్రియగు దానియులు తనవారెవరితోడను సంపర్కము గలిగించుకొనకుండనుంటయే మంచిదని దానియులు ప్రభువాతని నివాసస్థానమునకు నేబోయినపుడనియెను. దానియులుప్రభువు పోయినరాజ్యమునకు మరల తనపెద్దకుమారుఁడు రాజుగాజేయఁబడినందులకు సంతసించెనుగాని చిన్నకుమారుఁడేమాయెనోయని దుఃఖింపసాగెను. అతనికొరకై కాకసుపర్వతభూములన్నియు వెదకించితినిగాని యాతని జాడయేలేదు. కొన్నాళ్ళుగడచిన పిదప యాతఁడు కుమారునితో

కాకసియను పర్వతప్రదేశములయందే యటనాన్నిశించెనని తెలసి యీ సంగతి దానియేలు ప్రభువున కెరింగించితిని. మరికొంత కాల మయిన పిదప దానియలుప్రభువు జ్వరపీడితుడాయెను, ఆజ్వరబాధ నుండాతని విముక్తునిజేయదగిన వైద్యునికొరకై వెదకుచుండ టిప్లి సనకొక తురుష్కయువతివచ్చి యనేకుల రోగములు కుదుర్చుచుండ విని యామెను గొంపోయి కాకసియను పర్వతభూములగల రహస్య స్థలముననున్న దానియలుప్రభువు జబ్బుభాగుచేయించ నెంచితిని. అట్లెంచి నావైద్యురాలిని గమిపించి, కొన్నినిబంధనలపై నా రహస్యస్థలమున కామెను తీసికొనిపోబయలుదేరితిని. దారిమధ్య మున నామెయెవరెవరికేయేరోగములు కుదుర్చెనో చెప్పినవెనుకఁ గార్సు యధికారియగు మహమ్మదు పాషాయొక కజ్జవానిని బెంచు చుండెనని చెప్పెను. తరువాత మేము దానియలుప్రభువున్న రహస్య స్థలమును జేరితిమి. ఆమెకొద్దిరోజులలో దానియలు జ్వరమును కుదు ర్చెను. దారిమధ్యమున నామె కార్సురాజప్రతినిధి యొకపిల్లవానిని బెంచుచుండెనని చెప్ప నాకనుమానముగలిగి యొకసేవకుని "తాము పెంచుచుండిన పిల్లవాని వృత్తాంతము నాకామూలాగ్రముగ దెలియ జేయవలయును. ఈసంగతి యొకరుల కెరింగింపరాదు" అని యుత్తర మునవ్రాసి మహమ్మదుపాషా కడకంపితిని. అతఁడు వెంటనే సము త్తర మొసంగెను. దానితో నామనోగతమగు ననుమానము దూరీ భూతమాయెను, అతఁడంపిన లేఖార్థమేమన:—అతఁడొక దినమున వేటకరుగుచుండ నొకపురుషుఁడు సుందరమగు పసిబాలునిచేత నిడి కొని దుఃఖించుచుండఁ గనవచ్చెనట. తక్షణమే యాతనిదుఃఖకారణ మెరిగి పాషా యాపురుషుని, బాలునితో తనగృహమునకు గొని పోయెనట—అల్లాయుద్దీన్! ఆదుఃఖించుచున్న పురుషుఁడే సీతంద్రి—నీవేయాతని చేతియందిలి పిల్లవాడవు—.

అల్లాఉద్దీను నిచారించుచు "అయ్యో! ఉన్నట్లుండి ఎంత యా
శ్చర్యముగ నున్నదే!" యనెను.

మరునాడు తరువాత కొన్నాళ్ళకు [illegible]
[illegible]
[illegible] మస్తుందాచియుంచెను. [illegible]
ముద్దుగ పెంచుచుండెనో నేచెప్పనేయగుదు?

ఆ మహమ్మదుపాషా నన్ను చిన్నవాడనిక ఎంతో
ముద్దుగ పెంచుచున్నాడు. కనెపుడు [illegible] చెప్ప
కొన్నమాటలువిని తాతలిదండ్రులెవరనియడుగ "[illegible] చిన్నతనము
ననే మరణించి" రనిమాత్రము చెప్పుచుండెను.

మహిమపు పాషా తనయింట మరణించిన వానవస్త్రముగూడ
సంపదవి దాని ముఖప్రభువు చిన్నకు [illegible] కప్పి
యును పర్వతములంటుగల దానియలుకు జూపెను, అవి [illegible]
గూడవిచి తనరెండవకుమారునివే మసి తెగించి పోయెను. నీతాత
నిన్నొకపర్యాయము జూచి మూర్ఛాడవలయునని యభిలషించుచుండెను
వాడుగాని రష్యనులకు భయబడి యూరకుండెను. అల్లాయుద్దీన్!
నీవు క్రిష్టియనుల బిడ్డవేయయ్యు గాలవశమున యుక్కల్లాయులచే
పెంచబడి మహమ్మదీయుడవైతివి, దానికుక ప్రభువొక నెలదినముల
క్రిందట మరణించెను. అతడు చనిపోవునపుడు నాకు కొన్నిసంగతుల
నెరింగించెను. వాటిననుసరించుట నాకువిధియయి యున్నది. అతడు
బ్రతికియుండునపుడు నీకసంగతి నెరింగించిన నీతాతనిజూడ దస్తర
పడియేయుందువు. అపుడే నిన్నురప్పించి యాతనవద్దకు గొంపోయి
యుందును. కాని రష్యనులవలన నాతని కేమియాపదసంభవించునో
యని యూరకొంటిని. దాని ముఖప్రభువు రష్యనులకోడి దాగి
యుండినరహస్యస్థలము నాకుదక్క నెరులకు తెలియదు. మరియు

నా తండ్రి మరణకాలమున మీ కా రహస్యస్థలము నెఱింగించుమని చెప్పుటవలన మిమ్ముల నిటకు గొనివచ్చితిని. త్రైలా! నీ కారహస్యస్థలమును గూర్చి తెలియజేయుదును. అల్లాయుద్దీన్! నీకు గూడ దాని నెఱుంగవలయునని యున్నయెడల త్వరలో క్రీష్టియనుమతము నవలంబింపుము.

ప్ర—మన్నారుమహారాజా! ఉంగరముల నంపుటయందలి యుద్దేశమేమి?

మ—ఉంగరముల నంపుటయందు రెండుద్దేశములుగలవు—మొదటిది—నా సేవకుడు సూర్యనాయుడు మీ కా యుంగరములను యుత్తరములనిచ్చి వచ్చునప్పుడు దారియందాపదనొంది తిరిగిరానిచో నా యుంగరములతో నాకడకువచ్చినవారే నేనెదురుచూచుచున్న వారని తెలిసికొనుటకు. రెండవది—దానియలు మరణించిన వెనుక రహస్యస్థలము నెఱింగినవాడను నేనే. మీరు వచ్చులోపల నే మరణించినయెడల నా యుంగరములు గొనివచ్చినవారే, యారహస్యస్థలమును జేరుమార్గము వ్రాసి భద్రముగానుంచబడిన కాగితముల పసికొనవచ్చు లని న్యాయాధిపతులకు తెలియుటకు. ఈ రెండుద్దేశములతో నా యుంగరమునంపితిని—త్రైలా! యిప్పుడు నీ వా రహస్యస్థలమునకు మార్గము వ్రాయబడియున్న కాగితముల జదువుము. అల్లాయుద్దీను క్రీష్టియనయిన వెనుక నా సంగతి నెఱుగును.

అ—స్నేహితుడా! చిన్ననాటనుండియు నేటివరకు నే మహమ్మదీయమతస్థులచే పెంచబడి మహమ్మదీయమతస్థుడనగుటవలన తక్షణమే మరియొకమతస్థుడనగుటకష్టము. గాన నీవు క్రీష్టియనుమతము నందుగల గొప్పతనము నెఱింగించినయెడల నాలోచించి నా తాతయగు దానియలు మతస్థుడనయ్యెదను.

మ—మహారాజ్ఞీ! శైలా! నీవు కొన్నినిమిషము లీకనుంచి దూరముగ నరుగవలయును. ఈతనికి గ్రెష్టియనుమతమునుగుఱించి కొంచెము చెప్పవలసియున్నది.

వెంటనే శైలా తనగదిలోనికేగి, పరిచారికలతోటలో విహ రింప నేగుమని, తామన్స్వారుని వలన వినినసంగతులగూర్చి యాలో చించుచు నొక సోఫాపై గూర్చుండియుండెను. మన్స్వారుఁడు చెప్పిన రహస్యస్థలము యిదివరకు తెల్లా చెప్పినదేశమనుకొని, నిజ ముగ నట్టిస్థల ముండియున్నదనుకొనియెను. "నిజము—రాజ్య భ్రష్టుడై యాయద్భుతమగు కానసియను పర్వతాంతర్భాగమున గల రహస్య స్థలములమున నెండకన్నెఱుగక, విచారమెఱుగక, వలయువాటి కించుకంతయు గొఱతపడక యున్న దానియులుప్రభువు లోగమును మూన్న దెల్లాపోయిచూచినది!—అటఁ గొన్నిదినము లుండి యానందము నొందినది! నిజమే! మన్స్వారుఁడు త్వరలో నా రహస్యస్థలమును జూతునాయని యామె యనేకవిధములుగ నాలోచింపసాగెను. తాను గొరిల్లాదొంగయని భయపడిన యల్లా యుద్దీను తనకు దగ్గరబంధువని శైలాయుప్పొంగుచుండెను. అట్టి సమయమున తన గదితలుపు నెవరో గుద్దినట్లు శైలావిని లేచి తలుపు తీయ టుర్యానాదుఁడెదురయ్యెను.

పదునాఱవ ప్రకరణము

శైలాయల్లాయుద్దీనులు

అప్పుడు ట్యూనారుడు శైలాగదియందు ప్రవేశించుటవలన దప్పేమియు లేదు. ఏలనన, ముసల్మానుస్త్రీలవలె కాకసియను జిల్లాల యందలి క్రిష్టియనుస్త్రీలకు ఘోషాలేదు. అతని జూచినంతనే శైలా కించుకనుమానము గలిగెను. మన్సూరుడు తన్ను రమ్మని యాతని నంపెనా? అతడు స్త్రీపరిచారికల పంపక నన్నుబిలువ వీని నేలనంపెను? అని యామె యాలోచింపసాగెను. మరియు ట్యూనారుడు మంచివాడనియు, నమ్మదగినవాడనియు నిదివరకు మన్సూరుడామెతో జెప్పెను. అంతియేగాక యాతడంపిన యుంగరములు నుత్తరములును, నాతడల్లాయుద్దీను శైలాలకొసంగెనుగదా! ఆ కారణమువలన ట్యూనారునెడల గల యనుమానమును శైలా విడచెను.

ట్యూనారుడు శైలాకు సలాముగావించి నిలచియుండ శైలా "ట్యూనార్! యిటేలవచ్చితివి" అని ప్రశ్నించెను.

ట్యూనారుడు "మహారాజ్ఞీ" యని మరియొక సలాముజేసి "మొదటమీకు నాయెడగలదయకు వందనము లర్పించుటకును పిదప గొన్ని ప్రశ్నల నడిగి యుత్తరువుల బడయుటకును" యనియెను.

శై—ఏమిప్రశ్న లడుగవచ్చితివో చెప్పుము.

ట్యూ—నేను నాయజమానియాజ్ఞను శిరసావహించి, యించుకంతయు నాలస్యముచేయక యాతడొసఁగిన యుంగరముల నుత్తరములతోసహా తమకు నల్లాయుద్దీనునకొసగి, తమ్మితరులు బోల్చుకొనకుండ మరియొకమార్గము టిప్లిసునకు జూపివచ్చితిని, ఆసంగతి నా యజమానితో చెప్పితిరా?

లై—ఔను—చెప్పితిని. నీవు నాకొసగిన యుత్తరమునందుఁగూడ నేను మహాత్మ్యుఁడనని నొకులు చెప్పఁబడుచుండుటచే నావలయునని యున్నది.

ట్యూ—ఇట్లు మిక్కిలి నా యజమాని యాజ్ఞల నెరవేర్చితినని సంతసించుచున్నాను.

లై—అట్లనుగాని యిట్లనుటకుఁ గారణమేమి?

ట్యూ—మొదటిది మిముబోంట్ల దయ సంపాదించుటకు, రెండవది చిన్నతనమునుండియు నను బెంచిన మహ్మూదుని యాజ్ఞల నెరవేర్చితినని యాతనికి మీరు చెప్పినచో నాతనికి నాయెడ మరింత ప్రేమ గల్గుననియును, మూడవది మీరు దారిలో గొన్ని చిక్కులకు లోనైరని తెలిసెను. అది యెంతవరకు నిజమో యెఱుఁగుటకును.

లై—తెలిసెను. అచ్చటచ్చట దారియందు చిక్కులు గలిగెను గాని వానినన్నిటిని దాటివచ్చితిని.

ట్యూ—ఆ చిక్కులేలగలిగెనని నేను విచారించుచున్నాను. నే దప్పుదారి జూపలేదే!

అని యాతఁడనుచున్నంతకాలము లైలా తలవంచి, యాతఁడు తాజూపినది తప్పుదారి గాకున్నను మార్గమధ్యమున దటస్థించిన ప్రమాదములకు గారణమేమని చింతించుచుండెనా, లేక మనస్ఫూర్తిగ దప్పుదారిజూపి, తన హృదయమును నితరులు గుర్తింపఁజాలకుండ నటించుచుండెనా యని యాలోచనచేయుచుండెను. నిరాశా మరణించునపుడు ట్యూవారుడు—జాగ్రత్త" యని లైలాతోననెను గదా. ఆమె యేల యట్లనియెనో లైలా గ్రహింపఁజాలకున్నది. ట్యూనారుని మాటలయందుగాని యాకారమునందుగాని యాతఁడు దుర్మార్గుఁడని లైలాకు తెలియలేదు.

త్రై—ట్యూనార్! మహాద్భాగ్యమున నిన్ను పిశాచుల వలన నేమియు నాపకారము పొందలేక నీ స్వామికార్యము నిర్వహించితివి. నిమిషార్ధమైన నెమ్మదిగ నిల్వ నీకు చెప్పితిని. ఇతఃపరమునీవు నమ్మదగిన వాఁడవను నంతకు సేవఁజేయవలయునని చెప్పెను.

ట్యూ—మహాత్మా! వందనములు. నాయజమాని యట్లనుటనే నాకుపదివేలు. నమ్మకమునకు నా ప్రాణములయిన నీకు సిద్ధముచేయుచున్నాను! కప్పనమును సంపాదించుటయే నాముఖ్యోద్దేశము.

త్రైలా—(తనవ్రేలి యుంగరము నూడదీసి) ట్యూనార్! నీవు స్వామి సేవాపరతకు బహుమానముగ దీని స్వీకరింపుము.

ట్యూ—మహాత్మా! క్షమింపుము! ఈయుంగరము బహుమానము నీయవలదు. నీవు నేస్వామికార్యాచరణ నిపుణుడనని యెఱిగిన నదియే చాలును. వేరేబహుమానములు వలదు. నాకు స్వామిభక్తియం దొఱకుసాటిలేని ప్రకల్పములు పలికి బహుమానమునకై వచ్చితినుకొనకుము. నాయజమాని యొక్కయు, నాతని నేబిలువబడినచ్చిన మీయొక్కయు దయయే నాకు వేయి బహుమానముల పాత్రము.

అని మాటలాడుచు నేచి సలాము గావించి మింగ్రేలియాను దరిని విడచిపోయెను. పిదప త్రైలా తనలో "వాతఁడు మర్యాదుడని యనుకొను చుట్టిగాని సుచివానివలె నున్నాఁడు. వానికి సమయము గ పెట్టి త్రుటిఁఖిధముగ బహుమాన మొసంగెదను. మీరా మాటిను సమయమున "జాగ్రత్త—ట్యూనారు"యన్నవాక్యములు మారొకని గూర్చియయి యుండును! మరియొక ట్యూనారుఁడెవఁడు? —ఎవనికి నేభయపడవలయును?—ఇట్టిమాయకుండగు ట్యూనారునకు నేభయపడుట తప్పు!— జల్లాయుద్దీనును గాంచి క్షైరికరమ

నుఁడని భయపడితినిగదా! యికమీఁదట [illegible] పెలియుసవాసిపె
గూర్చి భయపడను" అనుకొనుచుండ షైదా యమీనా [illegible]గది
లోనికివచ్చిరి. వారినిజూచి లైలా "రండు! కొన్నిసంతోష వాక్యముల
మీవీనుల విందొనర్తు" ననియెను. వారామె పాదసన్నిధిఁగల బల్ల
లపై నాసీనులై యామె చెప్పబోవు సంగతుల కెదురు జూచు
చుండిరి.

"మీరపుడు పొగడిన సుందరపురుషుని భయంకరుఁడగు
వైరికరమనుఁడని నేభయమందితినిగదా. అతఁడో — అల్లాయుద్దీను
— అనుతురుష్కయువకుఁడు, 'బెగ్' అనుగౌరవబిరుదమును గలవాఁడు"
అని లైలావారితో చెప్పదొడంగెను. ఆసంగతివిని షైదా యమీ
నాలు సంతోషపూరిత మనస్కులైరి.

లై — కాంతలారా! అంతియేగాదు. ఆతనిగూర్చి మరికొంత
చెప్పెద వినుఁడు. అది కడురహస్యమయినది. ఆరహస్యము మీకా
శ్చర్యముకలుగఁజేయును. (అని యూరకొని) అల్లాయుద్దీన్ నాకు
చాల దగ్గరబంధువు. నాపినతండ్రి కుమారుఁడు.

షైదా యమీనా లాశ్చర్యముతో వినుచుండిరి.

లై — నిజము — ఈసంగతి మన్సూరుఁడు నాకెరింగించెను.
ఆమన్సూరుఁడు చాలగొప్పవాఁడు. గౌరవనీయుఁడు. అతఁడునావంశీ
యుల ప్రాణస్నేహితుఁడు. అల్లాయుద్దీను నాపినతండ్రి కుమారుఁ
డని మీరాశ్చర్యపడవలదు. మీరు, నాతండ్రితమ్ముఁడు పసిబాలు
నితో, క్యాటాయిను ముట్టడిసమయమున నెటకో ప్రాణముల
గాపాడుకొనబారిపోయెనని వినియున్నారుగదా. ఆపసిబాలుఁడే
యీయల్లాయుద్దీను. అతఁడు కార్సపాషాచే నేటివరకు పెంచబడెను!

అని చెప్పనామె పరిచారిక లాశ్చర్యము నొందుచుండ
నొక స్త్రీ పరిచారికవచ్చి లైలాతో "నమ్మా! మాయజమాని

మన్నారుఁడు తనుదర్శనార్థమై తనగదియందు వేచియున్నాఁ"డని చెప్పిపోయెను.

అంత శైలా లేచి మరల మన్నారుని సమీపించెను. అచట నిపుడెల్లయు నెవ్వనులేరు. మన్నారుఁడు శైలాను దగ్గరగూర్చొనబెట్టుకొని "అమ్మాయీ! నిపినతండ్రి కుమారుఁడు నావాక్యములకు సమ్మతించి క్రిష్టియను మతమునవలంబింపనెంచెను" అనెను.

శైలా—మిక్కిలి సంతసించెను.

మ—రేపుసాయంకాల మాతఁడు క్రిష్టియను దేవాలయమును ప్రవేశించి, నీతండ్రియొక్కయు తాతయొక్కయు నామధేయమగు దానియలను పేరఁ బిలువబడును.

శై—మన్నారు! అది నాకుమిక్కిలి సంతోషదాయకము. అట్లయిన నారాజ్యము నతనికొసఁగెదను.

మ—అట్లుగాదు, మీతాతమరణించునపుడు, అల్లాయుద్దీనును క్రిష్టియను మతస్థునిగ జేయుమని చెప్పెను. అదియు నాతని కాకాకసి యనుపర్వతములఁదలి రహస్యమును దెలియ జేయుటకేగాదు నీవు గూడ సుఖమొందుటకు. నీవాతని ప్రేమించితివా—నీరాజ్యము నాతనికి విడువవలసినయవసరము లేదు అది నీహక్కు.

శై—మన్నారు! నేనాతని బ్రేమించుటయేగాదు. అతని యౌదార్యధైర్యములు నాకానందముగల్గించెను.

మ—అవునాతఁడు నిన్నుపులినుండి రక్షించినపుడాతని ధైర్యమునుగాంచితివి. అపుడేగదా మీరొకరినొకరు చూచుకొనుట.

శై—అట్లు మన్నావ్యాఘ్రమునుండి రక్షించుటయేగాదు. యాక్రూరజంతువుచే గాయమందిన జార్జియనులకు ధనమొసగి తగు విధముగ బరిచారముచేయించెను. ఆదాతృత్వమాతనికి మరింత వన్నె దెచ్చుచున్నది.

మ—లైలా! యిప్పుడు నీవు నన్ను గ్రీకు మాటని ప్రార్థనము నంతుగలవాంఛ నీతో జెప్ప విడచెదను.

లై—వలదు. వలదు. అతని ప్రార్థనము గ్రహింపుచుయినవియు నాతనిసుగుణములు నేనెరింగితిని. అతనికింకా నాసంగతి తెలియదు.

మ—మహారాజ్ఞా! అతనికి నీసంగతి తెలియుటకు—యిన్ను ప్రేమించినాడు.

లై—(సిగ్గునదలవంచి) మాస్టర్! ముంచితి. నిమాటల కష్టము చెప్పుదానను గాను. నివేదాతాత్పర్యము భావించుచున్నను.

మ—అల్లాయుద్దీను క్రిష్టియను దేవాలయమునకు పోష్టు క్రిష్టియ నయినవెనుక నీకర్ణములకు బేము పాఠములు చెప్పవలసినదగును.

లైలా—అల్లాతఁడు రేపుసాయంకాలము క్రిష్టియనయిన వెనుకమీరా యిప్పుర కాకసియనుపర్వతనులందలిరహస్యమునుగూర్చి చెప్పెదను. అప్పుడు దానినిజూడ నీవున్నల్లాయుద్దీను నావెంట గాకసను పర్వత పంక్తులలోనికి రావలయును—గనుక—యిప్పుడు నీవును నల్లాయుద్దీనును గొంతవరకు మాటలాడుకొనుఁడు.

అని యాతఁడు లైలాంచేయినానుకొని సోఫానుండి లేచి మరి యొకగదిలోనికేగెను. తత్క్షణమే యల్లాయుద్దీను లైలానుసమీపించి చేయినందికొని "లైలా! నీవంటిబంధురాలిని గైకొనుటవలన నీదినమెంతయు సంతోషము చేకూర్చె" ననియెను.

లైలా సిగ్గునదలవంచికొని యూరకొనియెను.

అల్లా—లైలా! మనమనేకసంగతులను మాటలాడుకొన వలసియున్నది. నామాతృభూమియగు మింగ్రేలియావృత్తాంతము నాకెరింగించవలయును. ఆదేశమునకు దగ్గరగల నట్టోమను దేశము నందెన్నియోసారులు సంచరించితినిగాని మింగ్రేలియావృత్తాంతము బాగుగ దెలియలేదు గనుక నీవద్దానిగూర్చి వచింపవలయును. కాని

నిన్నటిసాయంకాలమాస్థలమునకు నీవురాగతంబేమి?— నిన్నటగాంచి నంత నేనాయాశ్చర్యమింతింతనరానిదాయెను.

శై—నేగూడ నిన్నచటగాంచి యాశ్చర్యమందితిని గాని నేచెప్పుసంగతు లితరులకు దెలియరాదు. ఒకసమయమున నేనా కాంతతో స్నేహముచేసితిని—

అ—ఆస్త్రీ శైలికరమనునిభార్యయగు మీరాయని వింటిని, నీవామె నెరిగియుందువు గాబోలు—.

శై—ఔను ఆమెమీరా. శైలికరమనునిభార్య. ఆమె సర్పదష్టయై మరణించునపుడు నేనుంటిని. నాచేతులయందే యామె ప్రాణముల వీడెను అప్పుడే యామె గుసగుసలా— మంచులిచ్చుటయందు నేర్పుగలది—యటకే వచ్చెను.

అ—ఆమె నేగతసాయంకాలము మీరామృతకళేబరమువద్దకు నన్నుగొనిపోయెను.

శై—ఆమెతో నేనుగూడ నచటికి వచ్చితిని.

అ—నేగతసాయంకాలము పట్టణమంతయు జూడవలయునని నిర్బంధింపబడి పోవుచుండగ నాకాంతయొకెమరై తనవెంటనొక చోటికిరమ్మని కోరెను. అందులకేను సమ్మతింప తాను నన్నొక పవిత్రకార్యము జరుగబోవుస్థలమునకు గొనిపోయెద. నిదా, నన్ను మోసముమీరు చేయకుము సత్యముచెప్పి, యాచోటున జరుగు సమాచారమితరులకు తెలియజేయనని నాచేత ప్రమాణమునుగొని యటకుగొంపోయెను. అచ్చటిసంగతులు నీవుకూడ నెరుగుదువు.— తరువాతనేను టిప్లిసునకు వచ్చుదారియందలి యాటంకములదెలియ జేసెద వినుము,

అని యల్లాయుద్దీను దొంగలతో పోట్లాట; నిర్మలవారిలోయ యందు మీరాను గలిసికొనుట మొదలగునవన్నియును జెప్పి "శైలా!

తరువాత నీవును నేనునుగలసి బయలుదేరినపుడు వైరికవమనుని
వృత్తాంతము వచ్చెనుగాని, నీవేమిభయపడుదువోయని చెప్పలేదు.
నిన్నునియమితస్థలమునకు దిగబెట్టువరకు కతిజాగహాకతగ నీవెంట
నాయనుచరులతో రానిశ్చయించుకుంటిని. పిదపసంగతులొక్క
పెట్టిన మారిపోయెను. అవన్నియు నీవును నెరుగుదువు—అవియిప్పు
డేల? మీరా కళేబరమువద్దకు నన్ను గొంపోయిన యానన్ను సమీ
పించి యాతావునకు రమ్మనికోర నేనించుక యనుమానించి యూర
కొన నామె నన్ను నమ్మింపనాడిన వాక్యములివి—"నిర్మలవారి
లోయుండు నిన్ను మోసగింపనెంచిన యాస్త్రీ విహారగదష్టయై
మరణించినది. ఆమె మృతకళేబర మాకానవచ్చెడి గృహమునబడి
యున్నది. ఆమె నిన్ను మోసగింపనెంచిన పాపము, నీవామెమృత
కళేబరమువద్ద ప్రార్థింపని దెబోదు. ఈనమ్మకము సాధారణముగ నీ
ప్రాంతకాకసియనులకు గలదు గాన, నామాట నిరసింపక నీవు నా
వెంటవచ్చి యామె మృతకళేబరమువద్ద నాస్త్రీబ్రతికియుండునపుడు
నీయెడనెంచిన యపకృతులకు క్షమించితినని ప్రార్థించితివా యామె
జీవమునకు ముక్తి కలుగును.—అల్లాయద్దిన్ బేగ్! నీవెవరో నాకు
తెలియును. నీకెట్టిహానియు నేజేయజాలనుగానని యొట్టుపెట్టుకొని
యెదను! నీవు కార్సప్రభువగు మహమ్మదుపాషా పెంపుడు కుమారుం
డవుగాదా!" యని యనేకనిదర్శనములు చూపుటవలన—లైలా!—
యామెమాటత్రోసివేయజాలకుంటిని" అనెను.

లై—నీకామె (మీరా) గావింపనెంచిన హానియు—తరు
వాత నకస్మాత్తుగ నాచేతియందామె మరణించుటయు—పిదప నామె
ప్రాణికి పరలోకసౌఖ్యము కొరకు నీవామెకళేబరమువద్ద ప్రార్థిం
చుటం జెప్పంగగుననన్నియు నేనెరిగితిని, ఆమె నాయెడగూడ

[illegible] బుద్ధిగల [illegible] [illegible] — [illegible] మన్నించినది.

[illegible] మాటలాడుకొనుచుండ మన్నారుడు నగరిమందు ప్రవేశించి భోజనమునకు రమ్మనియెను.

హాస్టియును వర్తకుడగు మన్నారుడు విధవ. ఆతనిభార్య మరణించి కొన్నిసంవత్సరములాయెను. అతనికాభార్య యందు కొందఱుకొమారులును, కొమార్తెలును జన్మించిరి. కుమార్తెలు వివాహితలై యత్తవారిండ్లనున్నారు. కుమారులు వర్తకముపై బోయి తూర్పుదేశములయందు పెద్దపెద్దపట్టణములయందు ధనికులై వాసము చేయుచుండిరి.

పదునేనవ ప్రకరణము

ట్యానారు క్షైరికరమనులు.

త్రైలానువదలి ట్యానారుడు టిఫిలిస్ నగరవీధులంబడిపోయి పోయి యొకబీదగృహమును సమీపించి తలుపుతట్టెను. తత్క్షణమే యొక చీపురుకండ్లముసలి తలుపుతెరచెను. ట్యానారుఁడు లోన ప్రవేశించెను. ఆముసలి ట్యానారు నెఱిఁగినదగుట నేమియు ప్రశ్నింపక జాగ్రత్తగా తలుపుగడియవేసి, యాతని గృహాంతర్భాగమున నొకయాసనమున దీర్ఘాలోచనా నిమగ్నుఁడయియున్న యొక పురుషునిసన్నిధికిఁ గొంపోయెను. ఆపురుషుండు దీర్ఘాలోచనా పరాయత్తమానసుఁడై యుండెను. ఆతనివస్త్రములు మాసియుండెను. నిడుపైశిరోజములు చెల్లాచెదరై యాతనిముఖము నలమికొనియెను. ఆతఁడు ట్యానారుఁడు తనయెదుట నిలచినంతనే, తటాలునతలనెత్తి

కన్నులెఱ్ఱజేసి "ఓరీ! దుర్మార్గా! నీవలననే నిట్టిదరిద్రము ననుభవించుచున్నాను" అని యఱచెను.

ట్యూ—నాకిఁక జీవింపను కంపించి "నన్ను ఖండించుట ధర్మము గాదు. దీనికంతకును భీరువునై యుద్ధకోటిని పాఱిపోయిన మీయయ్య చర్యలే—కారణమని యీ సతీమణి యొక్క మరణమును" అనియెను.

కైరి—ఆనీచురాలి నామము నాయెదుట నెత్తకుము! ఎంత మోసకత్తెవలె నే గొనివచ్చిన యుంగరమది యూరకే త్రైలాకొసంగినది. బ్రతికియున్నంతకాలము నాయాజ్ఞానువర్తియై చరించెను. మరణకాలమున నాకుద్రోహము గావించి మానుష్యురాలిని నాయెదుటఁ బేర్కొనకుము.

ట్యూ—ఆర్యా! ఆమెను నిందించకుడు. అకాలమరణమాసన్నముగా నామె యేమిచేయఁగలదు? ప్రాణములు పోవుచుండ యుంగరమును దాచి మీకెట్లొసఁగును? అందువలన దగ్గరనున్న త్రైలాకే దాని నొసంగివేసెనా?

కై—(ఆలోచించి) ఛీ! నేనెంతపాతకిని. నన్నే దైవముగ భావించి, యెడఁబోకినఁగందు నాకుసుమగాత్రి నాతో సమానముగ గడగండ్లకోర్చిన యామెనునిందింపఁజూచితినే! —ట్యూనార్! నీవు చెప్పిన మాటలు సత్యము. — నా మతితప్పి కోపవశమున నట్లామెను దూరితిని. అయ్యో! మీరా! హా మీరా! నాయర్ధాంగలక్ష్మి! క్షమింపుము!! — ట్యూనార్! ఆమె గొప్ప తెలివియయినది. మరణసమయమున శత్రులతో గూడ సఖ్యతగనడచి యిహపరములయందు పొగడ్తగనినది. అయ్యో! ఆమె మృతకళేబరము కడఁబ్రార్థింపబోవునపుడు "ఆహా! నేనేనాయుత్తమసతీరత్నమును గోలిపోయిన నిర్భాగ్యుఁడ" ననుకొంటిని — మీరా! మీరా! నన్ను విడచిపోతివా! — ఇకనాబ్రతుకేల! — (అసదుఃఖించి, ధైర్య

చేతస్పృష్టై) "ఛీ! పురుషసింహమనయ్యే యేలయింతలో విచార గ్రస్తుడ"వగుచుంటివి.........

ట్స్యా—నేనునందుకే యాశ్చర్యపడుచుంటిని.

"పతి యాశ్చర్యము నొందుచు గూర్చొనిన నేమిలాభము" అని యాగొల్లనాయకురాలు ముఖచంద్రమండలము నలమికొనియున్న కురులబ్బుపొలు శిరోజముల వెనుకకు నడుముకొనుచు "ఇక చేయ వలసిన పనియేమి? నీయుడుగమారిని నిన్ను నమ్ముచుండెనా—" అని యడిగెను.

"నాయుడుగారికి నుమ తెయు నాయెడ ననుమానము లేదు. మింగ్రేలియాసుందరి త్రైలాముగలిసికొని యామెయెదుటగూడ నెంతయో నెమ్మదిగా బ్రవర్తించితిని. ఆమెమాత్రమించుక యను మానించినట్లామె మాటలలో గుర్తించితిని — గాని"

"ఆమె నీపై ననుమానపడగారణమేమైయుండును? మన్నా రుడొసగిన యుంగరముల నుత్తరములతోసహా యామెకు నల్లా యుద్దీనుకు నొసగితివే? అట్లు చేయుట నామాటనుల్లంఘించుట గాదా. ఆయుంగరముల నుత్తరములతోబాటు మాకొసగితివా నేనును నాభార్యమీరాయు మారువేషములఁబోయి యల్లాయుద్దీను త్రైలాలము మేమేయని యాతని రహస్యము నీపాటికి తెలిసికొనియే యుందుముగదా? చెప్పుము"

"నాయకా! అదివాస్తవమే గడచినయపరాధమునకు క్షమింపుము. ఇప్పుడు చేయవలసినదియు, నికముందు చేయఁదలచికొన్న దియు నాలోచింపుము—"

"అవునవును. నీయిష్టము నీవుగావించితివి—!"

"అట్లనకుము. నే మొదట గాద్యనర్యాటాయనులకు బయల దేరునపుడు "నేనుత్తరముల నుంగరములనుగొనిపోయి యిచ్చెదను.

నీవును, నీభార్యయు ననుచరులతో వేర్వేరుత్రోవలయందు కాసి యల్లాయుద్దీను శైలాలనుబంధించియుంచి, యాయుంగరముల నుత్త రములనులాగికొని, మీరిద్దరకునుపోయి మన్సూరునివలన నా రహస్య మెరుఁగుడు” అని చెప్పితినే ! ఏమి?”

“అవునవునదంతయు నాకుజ్ఞాపకమున్నది—”

“అట్లు మీరు మారురూపముల మన్సూరునివలన నా కాకసి యను పర్వతారణ్యస్థితమగు రహస్యస్థలము నెఱిగివచ్చి శైలాయల్లా యుద్దీనులను వదలినయెడల వారుమన్సూరుని సమీపింతురు. అప్పు డాతఁడు వీరుమోసగాండ్రని తొలగనంపును. నేనుకూడ వారు నాకు తెలియదందును—”

“అవును. నీవు తెలివయినయువకుఁడవు. నిన్ను క్షమించితి”

“ఇట్లు నీవుకరుణించుట నాయదృష్టము. ఈసంగతులన్నియు మొదటనే యాలోచించుకొనియే యట్లుచేసితిని. ఏలనన, ననవసర ముగా మనలోమనకు విరోధమురాకుండుటకు. తరువాత మరియొక సంగతినిన్నడుగవలసియున్నది. మీ రామృతకళేబరమును ఖననము చేసిరా?

“నీకాసంగతియేల?”

“ఊరకనే. నీహృదయము సంసారికదుఃఖములతో కలత చెందియున్నదో, లేక సంతోషముగ నున్న యెడల గొన్ని విషయముల మాటలాడవీలగునా? యని”

శైరికరమనుఁడు కండ్లనీరునించుకొనుచు “నా ప్రియభార్య మరణించిన పిదప నామె కళేబరము రహస్యముగ టిప్లిసునందామె బంధువులింటికి గొనిపోబడెను. కొన్నినిముషములే నేనామె శవముకడ నుంటిని! చంద్రకాంతశిలనుబోలునామె ముఖముపై ముఖముంచికొంత నడి విచారించితిని!—నా యెడగల ప్రేమచేతనే యామె పశ్చిమ

బాజ్జియా యుండలి చక్కనిగృహమును, బంధువులను విడచివచ్చి నది. ఆ శోకవిధములంగ నామెను తలచికొని దుఃఖించుచుండ నట నున్న వారు నేనాలస్యముగ నటనుండినచో నేమి విపత్తు మూడునో యని భయపడినారి. నే మరలి మా గృహమును చేరనియెడ వైదికకరమనునిభార్యమృతినొందెననుసంగతిరాజభటులకు దెలియకుండ నుండునని యాయింట యజమానురాలు నాతో బలికెను. ఈసంగతి నా భార్య కళేబరమువద్ద దుఃఖించుచు నే నుండినయెడ—యెక్కడ బయటపడునో, రాజభటులవలన నాకును నేమియాపద సంభవించునో యని యా యింటి యజమానురాలు భయపడెను. అందు వలన నాలస్యముచేయక యీ పాపిష్టినయనములతో నా భార్య నొక్కపరి యాఖరుచూపు చూచి వచ్చితిని—ఈ దినమున మీరా శవము ఖననముచేయంబడును. నే మరినా భార్యముఖమును చూడ జాలను! ఇదంతయు నా దురదృష్టము!—ఆమె గతించినది! —అయ్యో!

మీరా—నాచిలుకా యెగిరిపోతివా! బ్రతికియుండునన్నాళ్ళును నిన్నుతలచికొని యేడువమంటివా? "హా! ప్రియసీ!! వేయి జన్మము లెత్తినను మహాలక్ష్మి కాటపట్టగు నీముఖ కమలము జూచుభాగ్య మికనాకెక్కడిది! అయ్యో! మీరా! మీరా!— యెందుంటివి! నీపతియవస్థజూడవా"— అనివిలపించ మొదలిడెను.

"నాయకా! నీవేయింతగావిలపించుట న్యాయమా. మను ష్యులమై జన్మించిన వెనుక నాపదలురావా! ఈతనువులు శాశ్వతములా! మరణమలంఘ్యము!.. అయ్యయ్యో! నీబలము, ధైర్యము, సాహసము, స్వాతంత్రేచ్ఛ యెటకేగినవి! మీరాతోనే సర్వము పోయినవా! ధైర్యమవలంబింపుము"

టూర్యాగర్! "నన్నెట్టి కష్టములానుభవించినదో సాహసము!— ఇవన్నియు నీవలననే గాదు సంభవించెను!—విశ్వాసఘాతకుడ వైతివి— సతీవియోగావస్థం గూర్చుకొంటిని. ఇప్పటికైన నీవు రాయుము! అని నన్ను పిలుచుట పరిహాసకముగానే గానవచ్చెను. పదునాకు రక్షకుడ నగుచేను నాయకుండ నెట్లగుదును?"

"ఏమి!— నీమాటలు నాకర్థముగాకున్నవి?"

"అట్లయిన త్వరగా నర్థమగునట్లు చెప్పెద నర్థమగునట్లు వినుము— నాయనుచరులందరు — ఒక్కరుతప్ప — నను విడచిరి. ఆదుర్మార్గుడు ఖాజీగారిపై దిరుగబడి నేను స్త్రీలోలుడనని, చేత కానివాడనని యు నిందించి నాయనుచరులను నాయకుండై పోయెను. ధైర్యశాలియగు జమ్మజెట్టి మాత్రము నన్ను నమ్మియున్నాడు. అతడు గతసాయంకాలము నన్ను రహస్యముగ జేరి వృత్తాంతము తయు నెరింగించెను. నేనిప్పుడొక్కడనే. నాయకుడ నెట్లగుదును?" అని కైరికరమును జారవిడిచి టూర్యాగాని ముఖము తీక్ష్ణముగ జూచి తలవంచికొనియెను.

"ఖాజీ యుల్లనీపై తిరుగుబాటుచేసి పోయినప్పుడు ఈ వాస్య స్థలమునుండి నివాసము మార్చలేదేమి? ఆతడు నీ రహస్యస్థల మితరులకు దెలియ జేయునేమో."

"అట్లుచేయడని నాయభిప్రాయము. మహాబలులగు వారిని వెనుకగొనిపోయి యుల్లాయుద్దీనును పట్టుకొనలేక పోయినందుల కాతనికి జీవాట్లుపెట్టితిని. ఆకోపమువలన నాపై తిరుగబడి, చాల ధనముతో, నాయనుచరులను దనవైపు ద్రిప్పుకొని, నేలేనితఱి బలాయనమాయెను. మొదటినుండియు వాడు నాదురవస్థకు జింతిల్లు చునే యుండెను గాన నిప్పుడు ననువిడచిపోయినను నారహస్యావాస మితరుల కెరింగింపడని నాదృఢాభిప్రాయము.

తిన్న మోసగించిపోయినది ... కొకర మనున కెంతి నమ్మకము నుట ట్ర్యాసారున కాశ్చర్యమనిపించెను. మరలక్కొరికర మనుడు "... గ్నారా! ము జేయవలసిన పనియేమి? ఏదయిన నుపాయ మాలోచించితివా?" యనిపశ్నించెను.

"ఇదివరకు మనపన్నుగడలన్నియు వృథాయయి పోయినవి. ఇకముందు......"

"డార్నేనాక్! ఇదివరకు నాకొకపర్యాయము చెప్పితివే, యారహస్యస్థలమును గూర్చి నీవెల్ల తెలిసినదు"

"నాచిన్నతనమునుండియు మన్నాసుడు నన్ను పెంచెను. నాకంత జ్ఞానమువచ్చి నప్పటినుండియు, మన్నాసుడు ... తెలియకుండ నారహస్యస్థలమున కిప్పుడెప్పుడుబోవు చు వచ్చుచుండెడి వాడు అట్లుపోవుచు కొన్నివారముల వరకు వచ్చెడివాడు గాడు. అతిజాగ్రత్తయున కేగి చాలదనమీలవరకు రానప్పుడు పోయి లాతడు వర్తకపు పనిపై బోవుచుండెడి వాడనుకొనుచుండిరి. నేను కూడ నట్లే యనుకొనుచుండెడి వాడను కానియొకనాడాతని గదియందేది యోవస్తువు మరచి దానిని తెచ్చుకొనబోయి యాతిజారరహస్యమును పఠించుట వింటిని. అప్పటినుండియు మన్నాసుడు బోవుచుండిన రహస్యస్థల వృత్తాంతము నెరుగవలయునను కుతూహలము నాకుపొడమెను. తరువాతి కొన్ని నెలలకు మరల మన్నాసుడు జాప్రయాణ సన్నాహము చేయుచుండగని యాతనికి దెలియకుండ వెనుకనేగి యారహస్యస్థలమును జేరనెంచితిని గాని విఫల మనోరథుడనై బయటబడనుండి దప్పుకొంటిని. అపుడాతడు తిరిగి టెఫలిస్ వచ్చుట యొకపక్షము యినది. వచ్చి కొన్ని దినములవరకు దనప్రాణ స్నేహితుడెవడో మరణించెనని ఖిన్నుడై యుండెను.

మన్సూరుని దుఃఖకారణము దాంయలుప్రభు మరణమని తెలియును.

ట్యూ—"పిదప మన్సూరుండు తనగదిలోనుండియే యేదియో వ్రాయుచు గూర్చొనియెను. ఆవ్రాయుచున్న దేమో తెలిసికొన వలయునని నాప్రయత్నముపై నేనుంటిని. ఒకదినమున నా కొంత ప్రణము లభించినది. అతండు వ్రాసినదేమన కాకసియను పర్వత పంక్తులయందుగల రహస్యలోయవర్ణన. అదియే సులిస్తానులోయ, అందెప్పుడును తీక్షణమగు సూర్యకాంతియు, గాలివానలు లేక సౌఖ్య కరముగనుండునట. అంతియేగాక యాలోయ యమూల్యమగు వజ్రపు గనులతోడను, రత్నాదులతోడను గూడియున్నదట. ఇంకేమియో వింతలున్నవని వ్రాయఁబడి యుండెనుగాని నన్నిటిని జదువుచు గూర్చొనినయెడల మన్సూరుండు మేల్కొని యేమికోపగించునోయని తిరుగవేసి యీవలకువస్తిని, తరువాత—"

లై—చాలు!—మన కా కాకసియను స్వర్గభూములగాంచు నదృష్టము లేదు! దానిసంగతి యింతకయిన నీవెఱుగుదువో లేదో యని ప్రశ్నించితిని. మరిదానిగురించి సంభాషించవలదు. ట్యూవార్! ఇక నేమిచేయుదమో యాలోచించితివా? నీ యుద్దేశమేమి?—నీ వింకేమియో మాటలాడవచ్చితివనంటివి వనియేమో చెప్పుము—నా హృదయమున రెండుద్దేశములు గలవు.

ట్యూ—అవి యేమి?

లై—మొదట నా ప్రియభార్య మరణమువలన గలిగినదుఃఖ మును మాటుపరచి మరల సాహసకృత్యములలో దిగుట. రెండవది మరికొంత నమ్మకమగు పరివారమును సేకరించి స్వామిద్రోహియగు ఖాజీని శిక్షించుట.

"వీటిని నెరవేర్చ నీకు ధన ముండవలదా?"

"[illegible]యును—ధనము—[illegible]—అత్యవసరము.
కనుక [illegible]గు చేయవలయును. వానికి కాయుధములు సంపాదింప
వలయును. [illegible] కావలసిన ధనము నీకెట్లు వచ్చును?—
అందుకు [illegible] అనవసర ప్రసంగ మేల?"

"సరి. బంగారము ధనమే యత్యవసరమైనచో నొక యుపా
యము చెప్పెదను చేయగలవా?"

"అట్లు చేసితివా నీ యుపకారబద్ధుడను"

"అయ్యది సాధింపవలయునని యున్నదేని నీధైర్యస్థైర్య
ముల పట్టుదలయే చాలును." కాని నాకేమియు నాపదగలగనీయ
రాదు.

"అట్లే చేసెదను. ఒకవేళ యీ యుద్యమమునందు నేనే
యాపద నొందితినా నీ వోడుపుమీద నీవుందువు."

"మంచిది. నీవు జమ్ము కెట్టికేమయినా నాజ్ఞాపింపగలవా"

"ఆహా! అతడు సాయంకాల మింటకు వచ్చును."

"అయినచో నీ వాతని వెంట నిడుకొని యర్ధరాత్రమగుసరికి
మన్నారుని యింటి వెనుకప్రక్కనున్న పూదోట ద్వారముకడకు
రావలయును. అపుడు నేనట గాపుందును. నీవాతనితో వచ్చి సమ
ముగా మూడు పర్యాయములు తలుపుతట్టితివా నే వచ్చితీయుదును.
తరువాత సాకర్యమంతయు నేజేయుదును."

"అట్లేవచ్చెదనుగాని యిట్లు చేయుమనుటకునీయుద్దేశ మేమి?"

"చెప్పెదను వినుము:—లైలా కిదివరకు నాయెడ నించుక
యనుమానముండెడిది. ఇపుడు లేదు. రేపుదయము మన్నారుడు
లైలాకు ముందారహస్యలోయు గురించి చెప్పును. ఈలోపున మన
కార్యము జరిపితిమా సర్వము మనయధీనము. లైలాకుమాత్రము
నాపై యనుమానము గలగకుండ నేచెప్పినపని నెరవేర్పవలయును"

అని ట్యూనాడుఁ జేమి యూతనికి రహస్యముగఁ జెప్పి యాతనితల వంపుకొని తనయజమానియగు మస్యూరునింటికి బయలుదేరెను.

అతఁడు గృహముఁ జేరఁ బయలుదేరుసరికి సాయంకాలమైదు గంటలాయెను. అప్పుడు వెల్వెలి తిన్నగ నా యజమాని గృహముఁ జేరక తూరుపలనుండి యొక కట్టడమును జేరుకొనెను. ఆ కట్టడము ముందొక విశాలమగు తలవాకిలి యు వెనుకనొక పూదోట యును గలది. దానిని సమీపించినంతనే ద్వారపాలు డొకఁడు సలాముగావించి ట్యూనారుని లోఁ బ్రవేశపెట్టెను. అతఁడు లోన బ్రవేశింపఁబడినంతనే కవాటబంధనము గావింపఁబడెను. ఆకట్టడము నందు గొందరతిలోకసుందరులు గలరు. వారియందము గాంచిన నెట్టివానికైయున హృదయము చలింపకపోదు.

పదునెనిమిదవ ప్రకరణము

సుందరాంగులసమూహము

మన ట్యూనారుఁడట్లు ప్రవేశించిన కట్టడఁపు తలవాకిలి యందు కొంతభాగము చిమ్మనగుంత్రములతోడను, నారింజ మొద లగు ఫలవృక్షములతోఁగూడి మిగిలినది చలువరాతిపలకలతో నమ ర్చఁబడి యుండెను. మరియు నాభవనమునందున్న యువతీ స్త్రీయు లా దేవకన్నెలనైన నిరసించునట్లొప్పుచుండిరి. బంగారుతీగలఁబోలు కేశపాశములు గలవారు నల్లనివియు నిడుదలునై, నారింజాది ఫల వృక్షములపైనుండి వచ్చు చల్లగాలులకు చెదరి, తెల్లని ముఖములపై మంచుకొండలపై దిగుగాడు కారుమబ్బుల ననుసరింపు శిరోజములు

గలవారును, విశాలనేత్రములును, సౌందర్యగాత్రలును, కాకసియను, మంగోలియను, ఎస్కిమోలును, సర్కాసియను, జార్జియను జాతులకు చెందిన యువతీసమూహాభవనమున గలరు; మరియుఁ గొందరు స్త్రీలగదికి [illegible] కిటికీ గుండ చేసియున్నయుండెను. ఆస్త్రీసమూహమునందుండి దివ్యపురుషమాత్రము నిద్దఱు పుచెక్కులఁ గన్నీరు కాల్పైపారగ [illegible] చుండిరి. మరికొందఱు కళ్యాణానందమును నాటల నాడికొనుచు, పాటలఁ బాడికొనుచు, పలువిధపరిహాసము లాడికొని యొకరిపై నొకరుపడి కిలకిల నవ్వుచు కరంగల నారింజవృక్షములపై గూయుచున్న పక్షుల కిలకిలారావముల ననుకరించుచుండిరి.

ట్యూ్యానాదుఁ డట్లాభవనములోనికిఁ బ్రవేశించి, కన్నుల మిరుమిట్లుగొల్పునాయందకత్తెలవీక్షించు చించుకసేపు నిలచిపోయెను. ఆ సౌందర్యరాసులఁ జూచుటయే తడవుగ నాతని హృదయము చలించెను. ఆసుందరు లాతఁడట్లు లోనికివచ్చునపు డించుక గనులెత్తి చూచి యథాప్రకారము నాతనపురుషుఁ డెవఁడో వచ్చెనని యించుకయును దలంపక స్వేచ్ఛగ దిరుగుచుండిరి.

ట్యూ్యానాదు డించుకసేపా కాంతలను జూచి, గోడ చేర్పున నచ్చటకు దూరముగనున్న వేపవిగ్రహము నొకదానిఁజేరుకొనియెను. ఆగృహమునఁ నొక దున్నతాసనము నధిష్ఠించి, హుక్కా పీల్చికొనుచు, దానివలనఁగలిగిన యానందమునఁ గనులుమూసుకొని యుండెను. అతని యాకారమాత్రఁ డొకతురుష్కుఁడని తెలియఁజేయును. ట్యూ్యానాదుని చడియయినంతనే యాతురుష్కుఁడు న్యావహారికునివలె నించుక గనురెప్పలెత్తి, చేరఁబడియున్న తలగడనుండి లేచి కూర్చొనియెను. అతఁ పాలభాగము ముడుతలుబడి యుండెను. అధరోష్ఠములుగూడ దగ్గరగముడుచఁబడి కఠినహృదయుఁడని తెలియఁబరచుచుండెను.

తదుపరి ట్యూనాడు డాతనికివంగి సలాముగావించి "ముస్తఫా యాకూబ్ ! దేవుఁడు నిన్నురక్షించుగాక" యనియెను.

"అల్లానిన్నురక్షించుగాక !" యని యాయువృద్ధుఁడు ట్యూనాడునుదీవించి మామూలుగ హుక్కాబీల్చి పొగగోళముల వినోదించుచుండెను.

ట్యూనాడుఁడు ముసల్మానాచార వ్యవహారములందు మెలఁగిన వాఁడగుటచే, యాతనికించుకదూరముననూర్చొనియుండెను.

అప్పుడు ముస్తఫాయాకూబ్ "ఇచ్చటి కేలవచ్చితివి?" అని ప్రశ్నించెను.

"ఏమియునులేదు. నీదర్శనార్థమైవచ్చితిని"

"క్షేమమా. ఏమిచేయుచున్నావు"

"క్షేమము. నేనుమన్సూరుఁడను నొకవర్తకునింట సేవకుడుగ నుంటిని"

"మన్సూరుఁడా ! ఆతనినాకెఱుక. గొప్పవర్తకుఁడు. ఆతని కుమారులు లక్షాధికారులై పూర్వదేశములందున్నారు. మన్సూరుఁడు మహావైభవముగఁ దనకుమార్తెలకువివాహములుగావించెను. వారు వత్తవారిండ్ల సౌఖ్యముగనున్నారు. ఆతఁడు క్రైస్తవుని మతస్థుఁడయిన నల్లారక్షించుగాక!" అని యాకూబ్ ట్యూనాడునాపాద మస్తకముఁబరిశీలించి "నీవిచ్చటకువచ్చినకార్యము త్వరలో నెరవేరుఁగాక" యనియెను.

"మనమిపుడనుకొనిన మన్సూరునింటఁ బదునేడుసంవత్సరముల నొక సౌందర్యరాశిగలదు. ఆమెయందము వర్ణనాతీతము"

"సాటిలేని సుందరులు నాయొద్దగలరు" అని యాకూబ్ తనచేతి నాతలవాకిలియందున్న సుందరులవైపుఁద్రిప్పెను.

"అవును గాని నేను మన్సూరునింటఁగల సుందరినిజూడనిచో నీ వీభూలోకసుందరులఁగోరుము. నిజమారయ, వీరలా సౌందర్యవతియెదుట, పరాజయమునొందినటీలవలెనుందురు. వజ్రమును గాజు ముక్కలతోనా సరిపోల్చుట?"

"ట్యారాక్! ఒక్కపర్యాయమా సుందరాంగులఁగాంచి నీవు చెప్పుచుండిన కాంత నుత్ప్రేక్షించుట మానుము"

"యాకూబ్! నేనా సుందరుల జూచుచునే యున్నాను. వేయేల! మన్సూరునింటఁగల యామందయానకును వీరికిని సహస్రాంత భేదమున్నది"

"మంచిది. నిజమయియుండునేమో! మరియొకపర్యాయమా సుందరులఁజూడుము. చూడు మావికసిత వదనయధరము కుంకుమ రాగము నెగ్గులుగేలిసేయుచున్నదో!—ముత్యములబోలుపల్వరుస — దంతపుఘాలభాగమునఁ జిరుగాలులకు జెదరి వ్యాపించిన శిరోజములఁ నాబిసహస్తి యెట్లుసవరించుకొనుచున్నదో! — తన యాసనమునుండి లేచి చిమ్మనయంత్రమును సమీపించుచున్న నామదవతిఁ దిలకింపుము— ఆమె చక్కని భుజములగాంచి యానందించుము—ఆనడకయొయ్యారమును వీక్షింపుము.—అటుచూడు మాకంబుకంఠయెట్లున్నదో!— ఆమెకు సాటిలేనేలేదు!"

"యాకూబ్! వాస్తవము. నీవు చూపినసుందరులం గండ్లార గాంచితిని వారతిచక్కనివారు. గాని ముత్యములలో మూఁడువందల రకములున్నవి. ఆ నవ్వుచుండిన నారీమణి పల్వరుస ముత్యముల మీరుచున్నది. నేచెప్పు కాంత పల్వరుసంతకు వేయిమడుంగుల యందముగ నుండునని దృఢముగ జెప్పగలను. ఈ నారీమణుల సమూహమునుండి లేచి చిమ్మనయంత్రముఁ జేరఁబోవుచున్న కాంత నే చెప్పు కాంతకు సాటిరాదు. ఇన్నివిధములుగ జెప్పనేల? వీరు మానవులు. ఆమె గంధర్వస్త్రీ!!"

"అల్లా గొప్పవాడు, ఆతని ప్రేమము ఉత్తమము. ఇంకనా స్త్రీని గురించేమి చెప్పగలవు?"

"ఆమె భూలోకసుందరీరత్నమే యైన నొకలోపముగలదు, అది యేమన—" అని ట్యూనాడు తన వ్రేలితో నుదిటిని జూపెను.

"ఆ! ఆమె కింకను వివాహము లేదా?"

"లేదు—ఆమె మిక్కిలి చదువుకొన్నది. పలుభాషలయం దసమాన పాండిత్యముగలది. కిన్నెరమీటునప్పు డామె పాడునప్పుడు కిన్నరలామె కాలిగోరునకయినను బనికిరారనిపించును. చిత్రరేఖ నటునిం దారితేరినది ఆమె కాకసిదును చరిత్రకంటె నామూలాగ్రముగ బఠించెను. కవితానిపుణ—

"అల్లా! అల్లా!! ఏమి నా స్త్రీ గుణగణములు! నా ప్రవిజయముగ నామె గంధర్వకన్నియై యుండనోపు"

"ఆమె క్రిస్టియను. నాయుద్దేశము లైలా. గొప్ప కుటుంబ కర్త యగుటవలన మింగ్రేలియాసుందరి యను బిరుదముగలది"

"ఆమె కెద్దానిపైన నయిన నిష్టముగలదా?"

"గలదు. ఆ యిష్టమును గన్గొన సుల్తానుడు అనేకవిధముల బ్రయత్నించెను గాని లాభము లేకపోయెను. ఆమె మింగ్రేలియా రాణి, తెలిసినవారు తప్ప యితరులామె రాణి యనుకొనజాలరు"

"మింగ్రేలియారాణి యెన్నో - ల్లు మన సుల్తానుని భవనమునం దుండదని నా యభిప్రాయము.

"అవును"—

"నాకన్నిసంగతులు తెలియును. (ఆలోచించి) యిక మన వ్యవహారమునకు వత్తము" అని యాకూబనెను.

ట్యూనారుడు యాకూబునకు దగ్గరగబోయి కూర్చొని యేమో మాటలాడదొడగెను. అట్లు వారిసంభాషణ రసాకరమి

యొక యరగంటయయిన పిదప వారేమో నిశ్చయించుకొనిరి. పిదప ట్యూనార్ యాకూబులు శలవుగైకొని వీధిగుమ్మమువద్ద కేగి తలుపు దట్టినంతనే మొదటఁ దన్నందు బ్రవేశపెట్టిన వ్యక్తి తలుపు తెరువఁ గొన్ని కాసులం గానుకగొసగి యున్నారు ఇంటికిఁబోవుచుఁ దనలో "యిపుడు నా పన్నుగడ ఫలించెనా నే నదృష్టవంతుఁడను లేనా న్యాయస్థానమున శిక్షింపబడుదు" ననుకొనుచుండెను.

అర్ధరాత్రమయ్యెను. ట్యూనారుఁడు మెల్లగమన్సూరు నింటి వెనుక ద్వారముగుండ దోటలో బ్రవేశించెను. ఆకాశమున జంద్రుండు సంపూర్ణకళలతో వెలుగొందుచుండెను. అపుడు ట్యూనారుఁడు తనలో "నియ్యది చీకటిరాత్రియయిన నెంత బాగుండును! కానిమ్ము! భయమేల కరమనుఁడు జాగ్రత్తగానేయుండును" యుండు ననుకొని యటఁగాపుండెను.

మరికొంత కాలమునకు తలుపు తట్టబడెను. ఆధ్వని వినవచ్చి నంతనే ట్యూనారుఁడు తటాలున దెరచెను. ఖైరికరమను జెమ్మ జెట్టులు లోనఁ బ్రవేశించిరి.

వారు లోనికిరాగనే, కవాటబంధనము గావించి ట్యూనారుఁడు, మెట్లపైనుండి ఖైలాసన్నసమాధు గదివరకుఁ గొంపోయి "ఇదియేదారి. మీ రేల వచ్చిరో దానిని వేగము నెరవేర్పుడు" అనియెను.

అప్పుడు జెమ్మజెట్టి తనవద్దనున్న పనిముట్లతో నాగదితలుపోకనంక నూడగొట్ట మొదలిడెను. ఖైరికరమనుఁడు రెండవప్రక్క మెల్లగ నూడదీయుచుండెను. అచిరకాలములో నిశ్శబ్దముగ దలుపూడిపోయెను. అదిచూచి కరమనునితో ట్యూనారుఁడు "నేబోవుచున్నాను. మీపని ద్వరలో నెరవేర్చుకొనిపొండు. ముస్తఫాయూ

[illegible]తో [illegible] నిద్రించి [illegible] మంచిలి పొదలలో దాగొనియుండెను.

కైరికరదమను [illegible], చప్పర్కెట్టులు [illegible] ప్రవేశించిన గదితోనే కలిసియున్న గదియందే కైలాసనాథునితో గాఢనిద్రావశులై యున్నది. కైలా[illegible] [illegible]పై సుఖసుప్తిచెంది యుండెను. [illegible] తలవైపు కొకతెయు పాదాలపై నిద్రించుచుండిరి. వారు పండుకొనియున్న గదియందొక దీపము వెలుగుచుండెను. కైరికరదనుడు మెల్లగ నాగది తలుపుతెరచి లోపలికి దిగెను. ఎవరయిన మేల్కొనియుండిన కేకలు వేయుదురేమోయని చప్పర్కెట్టు [illegible] వెనుకం బోయెను. పిదప కైరికరదుడు చప్పర్కెట్టులు మెల్లగ నాపండుకొని యున్న స్త్రీలను సమీపించి [illegible] నాసన జూపరి. నిద్రలోనే మత్తుమందిచ్చిన కైలాసను [illegible] సూతుకులును [illegible] [illegible] [illegible]యుండిరి.

అట్లు వారినుండి దాగొనియున్న కైలాసనాథుని జూతము. కైలాసనాథుడు తప్పలమాగు దాగొనియున్న కొంతకాలమున కెవరో తన్ను సమీపించుచున్నట్లడుగుల చప్పుడు విని భయమంద సాగెను. క్రమముగ నావచ్చుచున్న వ్యక్తి [illegible] మనుష్యుడుగా నెరిగెను. "ఆహా! నాకీదినమున నింత రాత్రియయి నను నిద్రరాకుండుటకు కారణమేమయియుండునో. నామనసున కేదియో బాధించుచున్నది. ఏమికీడు మూడునోగదా! వ్యవహారాయాసమునం గలిగిన చీకాకువలన నిద్రరాకుండునా? ఇదువరకెన్నడు నిట్లు నిద్రలేక నేవిచారించలేదు. నా[illegible] [illegible] యుండును? ఏమి యాపద రానున్నదో యెవ్వడెరుంగు? కానిమ్మిం చుకసే పీవనమునదిరిగిన నిద్రరాగలదు" అని మనస్సారుం దను కొనుచు వచ్చుచుండెను.

[illegible] లను ఒహించి వేయుచుండెను. తైలాక్తశస్త్ర [illegible] మన్నారుఁడు పడిన గాయమ్ము [illegible] బ్రతుకనిచ్చు నా? యని [illegible] చుండెను. ఇకనట్టి సమయమున [illegible] కరవాలము పిండనెత్తిపై బడు నని కదలక [illegible] చుండెను.

ఈవిధముగ [illegible] మన్నారుఁడు తోటయందు దిరుగాడుచుండగా నాతని కర్ణపుటములం దెవరో గబగబ వచ్చుచున్నట్లు వినబడెను. అయ్యలుకుడువిని యింతరాత్రమపు డెవరికు వచ్చుచున్నారని మన్నారుఁడు దనకొనుమం జెట్టునీడను నిలచి యాయలుకుడు వినవచ్చినదిక్కు జూచుచుండెను. అపుడాతని కిరువురు బలిష్ఠులేదో మోసికొని వచ్చినట్లు గానవచ్చెను. మన్నారుఁడు భయమందెనుగాని ధైర్యమే పురుషలక్షణమని నిలచి యుండెను.

ఇంతలో నొకబలిష్ఠుఁడు బెబ్బులివలె జెమ్మజెట్టి ముసలి పత్తరనిపైనురికెను. సర్వమును చెప్పవలుకాలముతోఁజరిగెను! మన్నారుఁడాఘాతుని కరవాలమునకెరయై పెద్దకేక వేసి నేలఁబడి మరణించెను.

అదిచూచి టూక్యానాయఁడు రివ్వున దనముఖమూని శవమును సమీపించెను. అపుడాతని కింతింతనరాని యాందోళనముగలిగెను. మన్నారునికి జెమ్మజెట్టివలనఁగలిగిన గాయమునుండి రక్తముగారుచుండెను. కైరికరమను జెమ్మజెట్లు వైలానుమోసికొని తోట ద్వారమును దాటిపోవుచుండిరి.

కైరికరమను జెమ్మజెట్లు వచ్చినకార్యము జయప్రదముగ నెరవేరినందుకు టూక్యానాయఁడు సంతసించెనుగాని నిపుడాతనినొక

గొప్పవిచారము వశము జేసికొనినది. హత్యగావింపబడి యజమాని కళేబరమెదుట "నోరీమూర్ఖా! యీదుర్మార్గమునకు గారణమీవే" యనుచున్నట్లున్నది. ట్యూనారుని కండ్లయెదుటా మునలివర్తకుఁడు తనకుఁగావించిన యుపకారపతంగము లెగురుచుండెను. — తల్లి దండ్రిలులేని తన్నురక్షించిన మన్నారుఁడు — కుమారునికన్న పెద్దవానిఁజేసిన మన్నారుఁడు — తనయెదుట — తనదుర్మార్గంపు పన్నుగడవలన హతుఁడయ్యెనని ట్యూనారుని హృదయముచలించి యశ్రుధారాప్రవాహములు కారెను. సముద్రతరంగములవలె వచ్చుచున్నదుఃఖము నాపుకొన నశక్తుఁడై ట్యూనారుఁడు, యజమాని శవముపైబడి బోరునఁనేడ్చెను !!

కొన్నినిముసములు గడచెను. ఇకనచ్చట తానేడ్చుచు గూర్చుండియున్నయెడల, నింటిలోనివారువచ్చి తానేయీహత్యము జేసినాఁడని, రాజభటులకప్పగింతురని, వేటకుక్కలకుజడిసి పారు లేడివలె దివ్వున దనగదిలోనికేగి యొకసోఫాపైగూర్చొని చేతులతో తలబట్టుకొని కన్నీరుమున్నీరుగా నేడ్చుచుండెను.

ట్యూనారుఁడు చాలసేపట్లు దుఃఖించిన వెనుకాతనిహృదయమునకించుక శాంతిగల్గినది. "తైలా యెత్తుకొనిపోఁబడెను. మన్నారుఁడాహతుడాయెను. ఇక నేస్వతంత్రుఁడను ! ఆహా నాభాగ్యమేమి! మంచిరోజులువచ్చినవి. ఇంక నే నొరులకుభయపడవలసినదేమున్నది? మన్నారుఁడపుడుపోవుచుండినకాకసియను పర్వతములందలి గులిస్తానులోయఁ జేరనుపాయముజూచెద!!" నని యాతఁడాలోచించుకొని యొప్పొంగెను. అయ్యో! ట్యూనార్! నీకెంతదుర్మార్గపు నాలోచనగల్గినది!

మరికొంతకాలమయినది. ట్యూనారుని యాలోచనలన్నియు సాగెను. అవుడు మెల్లగ ట్యూనారుఁడు మరల బూనోటలోనికేగి

మనస్సారుని మృతకళేబరవసనములలో హస్తమునుంచి యాతని
తాళపుగుత్తి సంగ్రహించుచుండెను. అప్పుడే మబ్బులనుండివిడిన
చంద్రకాంతి యాకళేబరముఖముపై బడెను. తెరువఁబడియున్న
మనస్సారునికన్నులు "ఓరీ! నీకృత్రిమము జూచుచుంటినిలే" యను
చున్నట్లు ట్యూనారునకు గానవచ్చెను. ట్యూనారుఁడు భయమంది
తెల్లబోయెను. నఖశిఖపర్యంతమున్న రోమరాజి కుదుళ్ళపై నిలచెను.
భయమగ్గలమాయెను. యజమాని బ్రతికివచ్చియుండెనని తాళపు
గుత్తి సంగ్రహింపకమూని ట్యూనారుఁడు పారిపోలేచి; చచిపోయెనని
మరల దృఢనిశ్చితుఁడై తాళముల సంగ్రహింపఁ గూర్చొని ప్రయ
త్నించుచుండెను.

మరియొకనిమిషములో తాళములుసంగ్రహించి ట్యూనా
రుఁడు మన్సూరునిగదిలో ప్రవేశించి, యొకబీరువా తెరచి, గుప్త
స్థానములోనఁ జేరుమార్గము వ్రాయఁబడియుండిన కాగితముల వెదకి
తీసెను. ఆకాగితములు లక్కతోనంటింపఁబడి పైన "ఈకాగితము
లను, మన్సూరునిసంతకము జెక్కబడియున్న వజ్రపుటుంగరము
లనుదెచ్చిన మహమ్మదీయునకును, మింగ్రేలియాసుందరికి" నొసంగ
వలయునని వ్రాయఁబడియుండెను.

ట్యూనారుఁడు సంతోషితస్వాంతుఁడై వానినిజేబునందుంచు
కొని తోటలోనికరిగి తాళములను మన్సూరుని కళేబరమునందుంచి
వేసి, యొక పారతో దుప్పలలో గోయిదీసి యందు తనజేబులోని
కాగితములఁ బదిలముగదాచి మగిడి గృహములోనికేగుచుండ
ముగ్గురుపురుషులాతనికిఁ గోచరించిరి, వారిఁజూచి ట్యూనారుఁడు
దాఁగొనఁబోవుచుండ వెంటబడిపట్టుకొనిరి.

పట్టుకొని "ట్యూనార్! ఈయర్ధరాత్రిమున నీవిటనేమి
చేయుచున్నావు?— మమ్మెగాంచి పరుగెత్తఁ గారణమేమి! ఒకయర

గంట పూర్వము వినవచ్చిన యార్తనాద మెవరిది” యని వార
లలో నొకడగు నల్లాయుద్దీనుఁడు ప్రశ్నించెను.

“అల్లా! అల్లా!! రక్తము, రక్తము” అని ట్యూనారుని
హస్తములపై మరకలను జూచి యిబ్రహీ మరచెను.

“రక్తమా!” అని యల్లాయుద్దీన్ “ట్యూనార్! ఏమిజరి
గెను? త్వరలో జెప్పుము? అనియడిగెను.

ట్యూనారుఁడు నిశ్చేష్టుఁడై భయము ముప్పిఁగొన నిలచి వారి
ముఖముల జూడసాగెను. అపుడిబ్రహీమ్ “అల్లాయుద్దీన్!
హత్యజరిగినట్లు బొడకట్టుచున్నది. తక్షణమే వెదుకవలయు” నని
హెచ్చరించెను. అట్టియెడ నలుకెలంకులఁ బరిశీలించుచున్న హాఫీజు
మన్సూరుని శవమును గాంచి గట్టిగనరచెను. వెంటనే యిబ్రహీ
మల్లాయుద్దీనులు ట్యూనారు నీడ్చుకొను చటకుఁబోయిరి. అల్లా
యుద్దీను కలయఁజెరిఁగి విషణ్ణహృదయుఁడై ట్యూనారుని దీవ్ర
ముగ జూచెను.

ట్యూనారుఁ డల్లాయుద్దీను పాదములఁ బడి తానిరపరాధుఁడ
నని వేడుకొన మొదలిడెను. తానింటిలో నుండగ నేదియో యార్త
రావమువినరాగా దోటలోనికి వచ్చితిననియు, వచ్చులోపల నీఘోర
కార్యము జరిగినదనియు, అయ్యది గాంచలేక భయమొంది యిత
రులఁ బిలువఁబోవుచుండ మీరుబట్టుకొంటిరనియు జెప్పెను

ట్యూనారుఁడు చెప్పినదంతయు మోసమని తక్షణమే వానిని
న్యాయస్థానమునకు గొనిపొండని యనుచరుల కాజ్ఞాపించెను. ఆ
యాజ్ఞనాలించి ట్యూనారుఁడు భయ మినుమడింప మొదలునరికిన
మ్రానువలె నేలఁగూలి మూర్ఛనొందెను. అట్లు తెలివిదప్పిన
ట్యూనారుని లోనికిఁగొనిపోయి యిబ్రహీము హాఫీజు లింటిలోని
వారి కీసంగతి నెఱింగించిరి. ఇదివరకు నిశ్శబ్దముగనున్న యాభవన

మిపు డేమ్ఫులతో మాఁడుమోగిరెను. మఱియొక యఱగంటలో రక్షక భటులువచ్చి గృహముం దెయుఁ బరిశోధించు మండిరి. మత్తుమందు నుండపుదేవిము క్తులై సైదాయమీరాలు శైలాను గానక గొల్లు మనిరి.

శైలా కొఱకు మన్సూరుని భవనమంతయు వెదుకఁబడెను. ఆమె యెచ్చటనులేదు. స్నాన పు గది తలుపూడఁగొట్టి మరలయతు కఁబడిబట్లుండుటను దుర్మార్గులెవరో శైలానెత్తుక పోయిరని తెల్ల మాయెను.

ఇపుడల్లాయుద్దీను హృదయము కుంగిపోయెను. తనస్నేహి తుఁడగు మన్సూరుఁడా చంపబడెను. ప్రాణప్రియ, శైలా దొంగి లింపబడెను— కొంతసేపాలోచించి యనుచరులవెంట నిడికొని హయారూఢుఁడై యల్లాయుద్దీను శైలాను దుర్మార్గులనుండి కాపా డఁ బయలుదేరెను.......

సుల్యానాదుఁడు తెలివొంది రక్షకభటులఁ జూచి. మన్సూ రుని మరణమునుగురించి తనకేమియుఁ దెలియదనియు, తానునిరప రాధిననియు మొంపెట్టుకొన మొదలిడెను.

పం దొ మ్మి ద వ ప్ర క ర ణ ము.

ము స్త ఫా య ా కూ బ్

శైలా తెలివివచ్చిన వెనుక దానొక బండియందున్నట్లు తెలుసుకొనియెను. ఆబండివాయువేగ మనోవేగముగ శైలాను గొని పోవుచుండెను. శైలాకు తానుమన్సూరుని ంట బందుకొనుట తప్ప

తరువాతిసంగతి యేమియుఁ దెలియదు. మస్తమందునుండి విముక్త రాలయిన వెనుక తాను బండియందుండుటకు గారణమేమని విచారింప మొదలిడెను.

ఆబండియందు శైలా యొక్క తెరువె యున్నది. చుట్టును గుడ్డలు కట్టఁబడియున్నవి. శైలాకు నమ్మకము దోఁపక చుట్టునున్న గుడ్డలనొక వంకను దొలగించిచూచెను. వెన్నెల పిండియారబోసి నట్లున్నది. తానుండిన బండియొక మహారణ్యముగుండ బోవుచుండెను. శైలా కదియంతయు నాశ్చర్యము గలిగించెను. ఆవెంటనే భయమునొంది "హా! దైవమా! ఇది కలయా నేను రాత్ముల వలన నెటకైన గొంపోబడుచుంటినా!" యనియరచెను,

"లేదు! ఇదికలయెట్లగును? నిజము. ఉరమని పిడుగై యీ చొప్పమజరుగ గారణమేమయి యుండును! నేమన్నారు నింటబందుకొంటినే! ఇపుడీ బండిలోని కెట్లువచ్చితిని? ఏదుర్మార్గులు నన్నిట్లు మోసగించి తీసుకొనిపోవుచున్నారు?——" అని శైలా యాలోచించ మొదలిడెను. అపుడామెకు ట్యూనారు, కైరికరమనులు జ్ఞాపకము వచ్చిరి.——పిమ్మటమన్నారుఁడు జ్ఞప్తికివచ్చెను. అంతనామె మన్నారుఁడేతన్నట్లు కాకసియను పర్వతములందలి రహస్య స్థలమునకు గొనిపోవుచున్నాడని యనుకొని మరల నొకపర్యాయము బండి చుట్టునున్న గుడ్డలను తొలగించిచూచెను. అట్లామెజూచుచుండ నొక యశ్వారూఢుఁడు సమీపించి "కాంతా! ఏమికావలయు?" నని ప్రశ్నించెను.

నిర్మలమగు చంద్రికాంతియందామె యాతని యాకృతి నిమిషములో గాంచెను. ఆతనికి రమారమి ముప్పది సంవత్సరము లుండెను. ఆతఁడాయుధపాణియైయుండెను. వాని యాకృతియందు మోటుదనముగాంచి శైలా భయమందెను. అట్టివానిని దనకు సహా

యముగ మన్నారు డ్రపురాయని యామె యనుకొనియెను. లైలా కాతని వెనుక నొక మహమ్మదీయుఁడు హయారూఢుడై వచ్చు చున్నట్లు గానవచ్చెను.

ఆ తురుష్కుడు లైలాబండిని సమీపించిన వాని "నా కాంత యేమికోరుచున్న"దని యడిగెను.

"ఆమె రెండు పర్యాయములీవలకు జూచుటవలన నేమి గావలయునో యని సమీపించితినిగా నా మేమియు నన్నడుగ లేదు" అని లైలాను సమీపించినహయారూఢుఁ డాతురుష్కున కుత్తరు వొసగెను.

"నీవిటురమ్ము. నేనామెను సమీపించి మాటలాడవలయును" అని యాతురుష్కుఁ డనియెను.

ఆ మాటలవిని లైలా "అయ్యా! నన్నీ బండియెందెటకు గొనిపోవుచున్నార"ని యాతని నడిగెను.

"ఎటకా?—నేను సంపాదించిన పంద్రెండుగురు సుందరాంగులలో నొకదానిగా జేయ గొనపోవుచున్నా"నని యాతఁడనెను.

ఆతనివాక్కుల విని యామె భయకంపితగాత్రయై మారు మాటలేక వానిని జూచుచు గూర్చొనియెను.

"అల్లా సాక్షిగ! నే సంపాదించిన స్త్రీబానిస లందరికంటె నిన్నెక్కువగౌరవముగ దీసికొని వెళ్ళుచున్నానని యెరుగు"మని యాతురుష్కుడు మరల ననియెను.

లై—అల్లెన్నడును గానేరదు—ఏమీయద్భుతము!—నేను కలగనుచుండియుందును! నేనెవరో నీవెరుఁగుదువా?

"నీవెవరా?—భూలోకసుందరివి. కురానువలె నబద్ధమాడక సత్యము చెప్పుచున్నాను వినుము. నీ యందచందములజూచి నన్ను

గొనిపోయి యమ్ముటకు సిద్ధముగనున్నాను" అని ముస్తాఫాయాతూ బనెను.

"ఓరీ! ఇక నీ యసందర్భప్రలాపములఁ గట్టిపెట్టుము. నీవెవరితో మాటలాడుచుంటివో యించుక తెలిసికొనుము. నే నెవ్వతెననుకొంటివి? నీవు నా కాళ్ళంబడి క్షమింప వేడుకొనవలసినవాడవే!! జాగ్రత్త" యని మేఘ గంభీరముగ బలికెను.

"హా! హాహా!! అల్లా! అల్లా!!"

"వినుము! కారణాంతరములవలన జార్జియను వర్తకుఁడగు మన్సూరునింట నుండినంతమాత్రముననే సామాన్యురాల ననుకొను చుంటివా యేమి?—నేను మింగ్రేలియామహారాణిని. ఆమాట జ్ఞప్తి యందుంచుకొని యనవసరముగ వదరకుము"

"నీమాటలకు నేభయపడువాడను గాను సుమా! నీ వంటి వారి ననేకులఁ జూచితిని! ముస్తాఫాయాకూబింత మాత్రమునకు భయపడు ననుకొనకుము"

"నేన బద్ధమాడుట లేదు నిన్ను జడిపించుటకుగాను నేమింగ్రేలియా మహారాణినని బొంకుచున్నా ననుకొనకుము. క్రీస్తుసాక్షిగ నే మింగ్రేలియామహారాజ్ఞ నగు శైలాను. ఇకనయిన నన్నువిడువ వేని నీవు కష్టముల పాలగుదువు"

"అల్లా! అల్లా!!—అయ్యో వెఱ్ఱిపిల్లా!!—"

"ఓరీ దుష్టా! నోరుమూయుము!—నన్నమ్ముటకా గొనిపోవు చున్నావు? ఏమిసాహసము? నన్నమ్మువాఁడెవఁడు?"

"నిన్నిపుడు గొనిపోవుచున్నవాఁడే యమ్మును. నే నిన్ను దొంగిలించుకొని రాలేదు—మన్సూరుని సేవకుఁడొకఁడు—"

"ఏమి—ఆ పొడుగైనవాఁడు — పదునెనిమిది వత్సరముల వాఁడు—వాఁడేనా?—"

"ఆః—అతఁడే—అతనివలన ......"

"ట్యూనార్!!—అయ్యో!—వానిని నమ్మరాదని వినియు, నమ్ముటవలననేగదా యిట్టియిక్కట్టుల పాలయితి"

"నిన్ను గొనవలసిన వ్యాపారము ట్యూనారునకును నాకును నీయన్నదమ్ముల నిమిత్తమై జరిగెను"

"హా!—అన్నదమ్ములా!!" అని లైలా సాశ్చర్యముగఁ జెప్పెను.

"అల్లాసాక్షి! ట్యూనారుడు నిన్నిద్దరన్నదమ్ములు గొనివచ్చి నాకీయఁగొనుచున్నను. నావర్తక మిదియగుటజేసి, నీ యన్నదమ్ముల వద్ద నిన్ను గొంటిని—మరియొక నిమిషములో మే మట్టోమను దేశము జేరగలము. ఇక మా కెవ్విధమయిన భయమును లేదు."

"అయ్యా! నీవు నన్నెంత ధనమిచ్చికొంటివో యంతకు మూడురెట్లు నేనిచ్చెదను. నన్ను విడిచి వేయుము, మఱి దేధనము కావలయునంటివా నేనొకయుత్తరమిచ్చెదను; దానిని మన్సూరునకు కడకంపితివా యాతఁడు నేనన్నంతయు చెల్లించును"

"ఆతనికడ కేగువాఁడెవఁడు?"

"నీ ప్రియసేవకునొకనినంపి యాధనమందుకొనినన్ను విడువుము. నేవ్రాసినయుత్తరము నీవుగూడజూడుము"

"అమ్మాయీ! చాలు. నాగడ్డముచూసితివా, ఎట్లు పండినదో. నేనిట్టిమోసకత్తెలనెందరినో చూచితిని. — మూడురెట్లు కాదు పదిరెట్లిచ్చినను నిన్ను నేవిడుతునా!"

"అయ్యో! దైవమా! నాకేల యిట్టియా తివి!" అని దుఃఖించి ముస్తఫాతో "అయ్యా! నావ పదిరెట్లుగాదు యిరువదిరెట్లుగావలయునా యిచ్చెదను. ణములు మన్సూరునింటనున్నవి లేకపోయినవనవిరియొకరా నుండివిడిపింపదగినంతవిలువయినవి అవినీకిచ్చి వేసియు

"అల్లా! అల్లా!! వేవేల! ఆయువకునకును నాకునుజరిగిన బేరముప్రకారము నిన్నమ్మకదప్పదు."

"అయిన నామాటల నరకుగొనవా? నిజమే!ఇంత కాఠిన్యమా? నన్ను బానిసగనమ్ముటతప్పదా?" యని లైలా కన్నీరుగార్చుచు నడిగెను.

"అమ్మాయీ! నవేమియుభయమునందకుము. ఈ దేశపు పొలిమేరదాటితిమా నాయొద్దనున్న సుందరాంగులలో నిన్నొక తెగా జేయుదు. వారును జక్కనిచక్కలు. వారును నీవలె నికముందు బేరమునందొక మహారాజునింటఁ బడుదురు"

ఆవాక్యముల నాలకించి లైలా దుఃఖము నాపుకొనజాలక బండిలోని తలగడపై గూలబడి విలపింపసాగెను. జార్జియనువితంతు కుమార్తె యీదుష్టునివలననే దొంగిలింపఁబడి రమ్‌జానుత్సవసమయమున సుల్తానునకమ్మఁబడినసంగతి యామెకు జ్ఞాపకమువచ్చెను. తక్షణమే లైలాధైర్యము తెచ్చికొని బండినుండిదుమికి పారిపోవలయు ననుకొనెనుగాని మరియొకభయమామెనుబంధించి దెలివిదప్పునట్లు చేసెను.

బండి యతి త్వరితగతి నేగుచున్నది. లైలా తెల్వితప్పియుండి నిద్రావశయయ్యెను. ఇంతలో తెల్లవారెను. సూర్యుడుదయశిఖర మధిష్ఠించెను. లైలా మేల్కాంచెను. లైలాను గొనిపోవుచున్న బండి యొకచోట నాగెను. అచ్చట నామెకు నదుపాయములు జేయు గొందరు పూనుకొనిరి. లైలా దాహపీడితయయ్యు నచ్చటివారొసగిన నేమియు స్వీకరింపకూరకుండెను. మరల శకటము ప్రయాణమై తురుష్కరాజ్యము ప్రవేశించి కొన్నిమైళ్ళదూరమున గల నొక పట్టణము జేరుకొనెను. ముస్తఫాయాకూబు హృదయమునకు శాంతించెను. పలనన నింతవరకును, లైలా గానరాలేదని బయలుదేరి

కావలయిన వచ్చి తనతో బోరాడి శైలాను విడిపించుకొని బోవుమనను భయమా తని కింతవరకు బీడించెను, ఇక నే భయమును లేదు.

అట్లు పట్టణము జేరి ముస్తాఫా యాకూబు బండి నాపించెను. ఇంతలో నాతడు కొనివచ్చిన యితర స్త్రీలు వచ్చిరి. వారును శైలా వలె బానిసలుగ నమ్మంబడుదురు. ఆ స్త్రీలు దారిమధ్యమున దప్పించుకొని పారిపోకుండ యాకూబు బంట్లాయుధహస్తులై యిటు నటు హయములపై నుండిరి. వారికేమయిన వలసినచో నొసంగుటకు ముగ్గురు స్త్రీసేవకులు గలరు. వారిలో నెవరయిన రమ్జా నుత్సవసమయమున దన కుమారునకు భార్యగా సుల్తానమ్మగారు కొనినయెడల దన కతీతమగు ధనలాభము గలుగునని ముస్తాఫా యాకూబ్ వారి కేవిధమగు గొఱతయు లేకుండ జూచి యారోగ్యవంతులుగ గాపాడుచుండెను.

అట్లు తనవర్తకపురకు వచ్చినంతనే యాకూబు శైలాను సమీపించి "అమ్మాయీ! నీవిట్లుబండిలోనే ప్రయాణము చేయుదువా లేక వారివలె యశ్వముపైనెక్కుదువా" యని యితర బానిసలం జూపుచు నడిగెను. అతనిప్రశ్నము నాలించిన శైలాహయముపై బ్రయాణమయినయెడల వీలయిన దప్పించుకొని పారిపోవచ్చుకొని యాతనితో "యశ్వారూఢురాలనై వచ్చెద" ననియెను.

తక్షణమే యొకచక్కని గుఱ్ఱము మెకొర కాయత్తపరుపబడెను. శైలా యద్దాని నధిరోహించి, తక్కిన స్త్రీబానిసలలో గలసి, యువబాయుధపాణులురా బయల్వెడలెను. ఈబానిస పరివారమంతయు నల్లసముద్రతీర పట్టణమగు బాటూమ్ వంకకుబోవుచుండిరి. అచ్చటి కాపట్టణము రమారమి డెబ్బది యయిదుమైళ్ళ దూరమున గలదు. ఆపట్టనము జేరుటకు మహమ్మదీయ రాజ్యముగుండ బోవలసియుండుటవలన నాదేశాచార ప్రకారము బానిస పరివారము మేలిముసుగులను దగ్గరగ లాగికొనిరి.

లైలా తనకిట్టియాపద కాన్యానాయుని మూలమున జరుగుట వాస్తవమని యెంచెను. ఆదుష్టుఁడు "నేను మింగ్రేలియారాజ్ఞనను భయము ముస్తఫాయాకూబునకు గలుగకుండజేసె" నని యామె నమ్మెను. ఒక్కొకప్పుడామె యాకూబును సమీపించి "ఓరీ, నేను మింగ్రేలియా మహారాజ్ఞినిక్కము. జాగ్రత్త నన్ను విడిచిపెట్టుము. లేదా శిక్షాపాత్రుఁడవయ్యెద" వని బోవుచుండెడిదిగాని, నలుగురి బానిసలలో దనవాక్యములు హాస్యాస్పదములై నగుబాట్లపాలుగా వలసి వచ్చునేమోయని వెనుదీయుచుండెడిది. తనతో వచ్చుచున్న బానిససమూహములో మూఁడువంతులమంది సంతోషముగ ముందు గలుగనుండిన వైశ్వర్యముల, దలచికొని యుప్పొంగుచుండిరి. తక్కి-నవారు బానిసలుగ నమ్మఁబడి యికేమిదుస్థితుల పాలుగావలసి యుండునోయని వాపోవుచుండిరి. ఇక మిగిలిన స్త్రీలిర్వురో మువ్వురో కంటికి మంటికి నేకధారగ నేడ్చుచుండిరి. ఆదృశ్యము గన్గొని లైలా తానుగూడ ధైర్యము విడనాడి వారివలె గన్నీరు మున్నీరుగా నేడ్చినను, బ్రతిమాలుకొనినను, ధైర్యముగనే మింగ్రేలియా మహారాణిని సుమాయని జడిపించినను ముస్తఫాయాకూబు విడచుట కలలోనివార్తయని యూహించి, సమయము జూచియాకూబు నాతని పరిచారకులను వంచించి పారిపోవలయునని యుండెను. అట్లునిబ్బరము చేసికొని లైలా సమయము నిరీక్షించుచు, తక్కి-న స్త్రీలతో లేని సంతోషము తెచ్చుకొని మాటలాడుచుండ యాకూబు సమీపించి "అమ్మాయీ! లైలా! నీవిచారముపోయి సంతోషము వచ్చెనే!!" యని హెచ్చరించుచువచ్చెను.

అయ్యో ! లైలాబయటికి సంతోషముగ మాటలాడుచుండెనేగాని యామెహృదయమెట్లు దుఃఖముచే దగ్ధమగుచున్నదో బానిస వర్తకుఁడగు నాకఱకు తుఱకకేమెఱుక? అట్టిసమయమునజార్జియను

వర్తకుని ఘోరమరణమామెకు తెలిసినచో నామెదుఃఖము వర్ణింప గల సమర్థుఁడెవఁడు? లైలా, తనప్రియుఁడల్లాయుద్దీనును, బరిచారి కలు జైదాయమీనాలును, మన్సూరుఁడును దన్నుగురించి యెంత దుఃఖితులగుచున్నారో యనుకొనుచుండెను.

యాకూబు బానిసపరివారముతో చాలదూరమేగెను. దారి మధ్య లైలాహాయమును పొలములోనికి బరుగెత్తించుచు బారిపో నుద్యమించుచుండెను. ఆయుధపాణులగు యాకూబు సేవకులు వెంట నంటివచ్చుచుండిరి. లైలా వారినిమోసగించి పోవలయునని యెన్ని యో ప్రయత్నములుచేసెను గాని విఫలమాయెను. క్రమముగ వారు జేరబోవుచుండిన బాటూమునగరము దగ్గరబడుచుండెను. లైలా యాతనినుండి తప్పించుకొనలేక గుందుచుండెను.

అట్లు మూడుదినములుప్రయాణమై నాల్గవదినపు సాయం కాలమగుసరికి యాకూబు తనపరివారముతో బాటూముజేరి మామూలుగ నాగుస్థలముఁజేరెను. అనురునాడే యాకూబు బాని సలతో గవిస్టాంటునోపిలునగరమున కొకతురుష్కనావపై నెక్కెను.

లైలా విచారభరితహృదయయైయున్నది. యాకూబు నాతని బానిససమూహమేగాక నాపడవయందు మరికొందరు ప్రయాణికు లునుగలరు. ఎవ్వఁడయిన నోడయజమాని గానవచ్చినచో నీ యాకూబు దుర్మార్గమునుజెప్పి తప్పించుకొనవలయునని లైలా మేలి ముసుగునెత్తి చూచుచుండెను గానేరును గానరాదాయె. — కానామెకు దెలిసిన నొకయాడుదిమాత్రము గోచరించెను. ఆమె తెక్లా!

తెక్లాను చూచినంతనే లైలాయానందమున నుప్పొంగి యామెనుపిలువనుంకించెను గానొకసేవకుని కంఠమునకుపై చేయుండుట వలన నూరకొనెను.

తెక్లాతో మరియొకస్త్రీని లైలాజూచెను. ఆమె తెక్లాకేమగునో యామెకు తెలియదు. ఆమె జవ్వనియో ముసలియో యెఱుంగుటకూడ దళముగు మేలిముసుఁగుండుటవలన గాంచ లేకుండెను. కాని యామె పాదములబట్టి యాస్త్రీ నల్లనిదని యెఱింగెను.

అట్లు నావ నెక్కి లైలా ముస్తఫా యాకూబు బానిసలతో నొకగదిలో నుండెను. తెక్లాయు నామెతో వచ్చిన స్త్రీయును వేఱొక గదిలో నుండిరి. పడవపయనమై సినోపు జేరి వర్తకపురుషులగొంపోవనాగి, మరలప్రయాణమై భోస్ఫరసునదిగుండ బ వెళ్లించి, యేడవదినపు మధ్యాహ్నము కనిష్టాంటునోపిలునగరమును జేరెను. అంతవరకును పడవయందే యుండిన తెక్లాతో మాటలాడుటకు లైలాకు తరుణము లభింపలేదు. ఎట్లయినను తెక్లామాత్రము తన్నురక్షింపగలదని యుండెను.

యాకూబు బానిసలు దిగుగుటకుగాను చిన్న చిన్న పడవలు సిద్ధము చేయఁబడెను. ఆపడవలలోనికి దిగుగుటకు వేయఁబడిన నిచ్చెన ద్వారా నావనుండి దిగుచు లైలా తెక్లావెహాకసారి జూచెను. తన యవస్థ దెక్లాగుర్తించినదనియు నామె తన్ను దుష్టునినుండి తప్పించునని లైలాధైర్యముగ నుండెను.

అట్లు బానిసలందరితోడను యాకూబాపట్టణమునదిగి, యీ వ్యాపారమున వచ్చిన లాభముతో నిర్మించిన నొకపెద్దభవనమును జేరుకొనియెను. అట్లు చేరుకొని తనరాక సుల్తానుతల్లి కెఱింగింపుమని యొక సేవకునంపి, బానిసలను స్నానమూనుటకంపి, వారువచ్చినంతనే ధవళవసనములను నాభరణములనంపెను. బానిసలందరు ధవళవస్త్రాభరణాలంకృతులగుచుండ ముస్తఫా యాకూబంపిన సేవకుఁడు రాజనగరునుండివచ్చి "సుల్తానమ్మగారీదినముననే బానిసల వగరు నకుగొని రావలయునని" యని నుడివెను.

ఇరువదియవ ప్రకరణము

సుల్తానమ్మగారి యెన్నిక

ముసల్మానుల యుత్సవమగు రమ్‌జానొక నెలదినములు జరుగును. ఆనెలదినములను బ్రతిమహమ్మదీయుఁడు సుదయమునుంచి సాయంకాలము వరకు నుపవాసముండును. అట్లుపవాసముండినంత సేపును, ముదుసలులు, పిల్లలు, ప్రయాణీకులుదప్పఁ దక్కినవారు పొగజుట్టనయినఁ గాల్చరాదు. ఎంత యాకలికలిగినను దాహము వేసినను నట్లుండవలసినదే. ఆయుపవాస దినములందవుడవుడు షహరావారు మొగముదిరిగి పడిపోవుచుందురు. కూలివారలు బరువుల తోడనే గూలుచుందురు; నదిపై బడవనడుపువాఁ డాగడిక ట్టపట్టి కొనియే మూర్ఛపోవుచుండును, ఆకలిదప్పుల బాధభరింపఁజాలక వర్తకులు దుకాణములపైనే మూర్ఛనొందుచుందురు. మఱికొందరు సూర్యాస్తమయ మెపుడగునాయని, స్వాతివానకు ముత్యపుచిప్పల వలె నెదురుజూచుచుందురు.

సూర్యాస్తమయమును సూచించు తుపాకిధ్వనివినవచ్చినంతనే రాజమందిరమున షడ్రసపానీయములతో భోజనము లమరుపఁ బ్రయత్నములగును. చిన్నగుడిశెలనుండి పెద్దయిండ్లవరకు నాహారపచన ప్రయత్నములు జరుఁగును. పట్టణమునందలి ప్రతికాఫీదుకాణమును దెఱువఁబడును. ఉపవాసాంతమున వచ్చువారలతోడను బోవువారలతోడ నాదుకాణములు పెండ్లివారలయిండ్లవలెనుండును. భోజనాదులయిన పిదప గనిష్టాంటునోపిలు వాసులందఱును నొకస్థలమునఁజేరి, హుక్కాఁబీల్చుచు, నిషాపదార్థముల సేవించుచు, పాడుచు బాడుచు హాయిగ నడురేయివరకు గడపి నిదురింతురు.

రమ్జా నుత్సవములంతమగు దినములు సమీపించెను. ఆ దినములలో నట్టోమను దేశసుల్తానునకొక జవ్వనిభార్యగ నెంతురు. సుల్తానుకొరకా స్త్రీ నాతల్లియెంచును. అందునిమిత్తమై రాజమాత యనేక దేశముల దిరుగవలసియుండును. కానకష్టమామెకు గలుగకుండఁ గాకసియనువాసులు తమకుమార్తలనే బంపుచుందురు.

ఇట్లు రాజసదనమున సుల్తానుగారికొరకై స్త్రీలనెన్నుచున్న వార్తవిని బానిసవర్తకులు రమ్జానుత్సవపు గడపటి దినములలో గొందరిస్త్రీలను గొనివచ్చి సుల్తానమ్మగారి యెదుట నుంచుట యనాదిగ నాచారమయిపోయినది. అట్లు బానిసవర్తకులు, మొదలయినవారలు దెచ్చినస్త్రీలను బాగుగ బరిశీలించి యందొకసుందరిని దనకోడలిగ జేసికొనుట రాజమాత కలవాటు. సుల్తానమ్మ, యతిసుందరమయిన దానిని దనవాక్యానువర్తియునయిన దానినే కోడలిగ స్వీకరించును.

సుల్తానమ్మ, కుమారునకు రమ్జానుత్సవానంతర మొకయువతిని భార్యగ నెన్నునని యంటిమి. నిజమారయ, సుల్తానునకు భార్యలుండరు. ఏలనన నట్టోమను రాజునకు వివాహము జరుగదు. రాజాంతఃపురకాంతలుంపుడుగత్తెలవంటివారు. అట్లనివారుంపుడుకత్తెలని పిలువఁబడరు. వారలుగూడ రాణులుఁబలె గౌరవింపబడుదురు, గాని వారు "సుల్తానా" లనిపించుకొనరు. ఈసుల్తానాయనుబిరుదు, రాజాంతఃపురకాంతలలో నెవతె సుల్తానువలన బిడ్డలుగనునో యామెకే వాడబడును. అట్లు "సుల్తానా" యనిపించుకొనవలయునని, రమ్జానుత్సవదినములలో గొనిరాబడిన స్త్రీలలో నొకతె, యనుకొనుచుండును. మరియొకతె సుల్తానాయయిన నేమి, గాకపోయిన నేమి రాజాంతఃపురమున బడినజాలునని యనుకొనుచుండును.

నాఁడు సూర్యాస్తమయమును సూచించు తుపాకిధ్వనుల గుండ్లను బోరసునదిలోఁ గాచుచున్న యోడలనుండి వినవచ్చెను. ఆధ్వనివిని జట్టును గావలియున్న యోధులుస్తురుపుగ మరికొన్ని తుపాకుల గాల్చిరి. ఆధ్వనులన్నియు గలసి యాంటోలియా కొండలలో మాఱు మ్రోగినవి. అప్పుడు ఖానిసుందరుల నలంకరించిచి, బండ్లపై యాకూబు రాజగృహమునకు గొనిపోవుచుండెను. పట్టణమునందలి కాఫీగృహములన్నియు నెరువఁబడెను. మసీదులన్నిటినుండియు "నల్లాహో అక్బర్!" అనువాక్యము వినవచ్చుచున్నవి. ధనికులిండ్ల యందలి నృత్తగీతవాద్య విశేషంబు లుపహాస బడలిక బాపుచున్నవి. రాజాంతఃపుర నారీమణులు గవాక్షముల దెరచి పూలవనములలోనికి జూచుచుండిరి. పురవీధులన్నియు మసీదులకు బోవువారలతోడను, సంతోషముగ దిరుగువారలతోడను, కాఫీదుకాణములకు వచ్చిపోవు వారలతోడను గిటకిటలాడుచుండెను.

ఈ విధముగనున్న కనిస్టాంటునోపిలు నగర వీధుల బడి ముస్తాఫాయాకూబు ఖానిసలబండ్లు పోవుచున్నవి. అందున్న కాంతలలో గొందఱు తమ కనుపమగు సిరి సిద్ధింపబోవు చున్నదని సంతసింపసాగిరి. లైలా హృదయముమాత్ర మల్లడతల్లడ పడుచుండెను. ఆమె, తన్ను సుల్తానునకు భార్యగ నెంచుకొందురో మో యని భయపడుచుండెను. పలనన నామె యందచందములఁగని యొకపర్యాయము యాకూబు "తప్పక నీవు సుల్తానునకు భార్యగ నెన్నుకొనఁబడియెద"వనియెను. అప్పుడిట్టి యాపద సంభవించుటకు ముఖ్యకారణము తన సౌందర్యమే యని విలపించెను. తానధివసించిన శకటము రాజసదనమును సమీపించుచున్నకొలఁది లైలాకు హృదయవేదన మినుమడించెను. తాను సుల్తానునకు భార్యగ నెంచుకొనులోపునఁ బెక్లా వచ్చి రక్షింపగలుగునేమోయను నాశ

గర్జించుచుండెను. అట్లు నెవ్వరు వచ్చి రక్షించుట దుర్లభమయినచో, సుల్తానమ్మ పాదములఁ బడి; తన్ను విడిపింప వేడుకొన నెంచెను. కాని యొక సమయమున సుల్తానుదగ్గరనుండు రహస్యపు రాయబారి తన సంగతి నెరిగి జారుతో జెప్పి రాజ్యమునుండి తొలగించునేమో యని యనుకొనుచుండెను. ఇక నామె తప్పించుకొనుటకే యాలోచనయుం దోఁచక యూరకొనియుండెను.

పిదప నా బండ్లన్నియు నంతఃపురముఁ జేరి యాగెను. అందలి స్త్రీలను నల్లని బానిసలు వచ్చి లోనికి గొనిపోవుచుండిరి. ఆస్థలమునకు ముస్తాఫాయాకూబుగాని, నాతని సేవకులుగాని ప్రవేశించుట కనుజ్ఞలేదు. అంతఃపురపరిచారికలగు నా నల్లని స్త్రీలా బానిసలను సుల్తానమ్మగదితో జేరిన యొక గదిగుండా గొంపోవుచుండిరి. అచ్చట రాజాంతఃపురసేవకాధికారి యగు కిల్సర్ ఆగా వచ్చి వారిని జేరెను. కిల్సర్ ఆగా వికృతరూపుడు. మాటలయందు మృదుత్వమును, గౌరవమర్యాదలు తెలిసినవాడు. వా డాబానిసలం గలసికొని, యచ్చట గదియొక్క విశాలకవాటముం దెరచి వారినందు ప్రవేశింపు డని పలికెను.

ఇపుడు కనిస్టాంటు నోపిలును బాలించుచుండిన అబ్దుల్ హమీద్ తల్లికి నలుబదియైదేండ్లుండును. ఆమె తెల్లగ, సన్నముగ, పొడవయిన స్త్రీ. ఆమె, విలువయగు దుస్తుల ధరించి, సింహాసనము బోలియున్న నొక యాసనమునం దధివసించి యున్నది. ఆమె కిరువంకల నిరువురు నల్లని బానిసలు విగ్రహములవలె నిలచియుండిరి. ఆ గది పైభాగమునగల గాజుపాత్రములందలి దీపపు కాంతులు సుల్తానమ్మగారి యమూల్య వస్త్రములఁపై బడి ప్రకాశింపజేయుచుండెను.

అట్లామె తనగదియందుండగా, కిల్సర్ ఆగా, ముస్తఫా యాకూబు గొనివచ్చిన బానిసలతో నందు ప్రవేశించెను. అందు

ప్రవేశించినంతనే లైలా రివ్వున సుల్తానమ్మ పాదములఁబడి తన్ను విడిపింప ప్రార్థింప నుంకించెనుగాని, యామె ముఖముజూచి భయ మంది యూరకొనియెను.

అట్లు తనగదిలోనికి వచ్చిన స్త్రీలను, సుల్తానమ్మచూచుచు నూర్చొనియెను. అపుడు కిల్సర్ ఆగా వారితో నేమియో యనెను. తత్క్షణమే బానిసస్త్రీలందరు వదనముఖములపై మేలిముసుఁగులఁ దొలఁగించి నిలచిరి. లైలాయు నట్లే గావించి సుల్తానమ్మను తదేక దీక్షగ జూచుచుండెను.

పిమ్మట కిల్సర్ ఆగా యొకరితరువాత నొకతెను సుల్తానమ్మ గారి యెన్నికకొరకై యెదుట కంపుచుండెను. ఆమె మాటలాడక ఆగా యెదుట నుంచుచుండిన స్త్రీల నాపాదమస్తకము బరీక్షించి ముఖమునందయిష్టత జూపుచుండెను. అట్లామెచే నెంచుకొనబడని స్త్రీలందరును విచారభావమునూనినను ముస్తఫాయాకూబు చెప్పి నట్లు తమరల నామె పరీక్షించునేమోయని యుండిరి. తుదకు సుల్తా నమ్మ యెన్నికకు లైలావంతు వచ్చెను. కిల్సర్ ఆగా సుల్తా నమ్మ యెదుటకు లైలాను సమీపింపఁజేయుచుండెను, అపుడు లైలా విచారపూరితహృదయ యాయెను. ఆలోచనా పరంపగలతో నామె నెద డవియుచుండెను. అచ్చటిసంగతివంతయు నింగ్లీలియాసుందరి స్వప్నదృశ్యమువలె భావించెను. యింగ్రేలియా మహారాణినగు నే నిపుడు బానిసగ నమ్మంబడునట్టి దుస్థితి సంభవించెనని దుఃఖంప సాగెను. వీరాధివీరవంశోద్భవ యగుటచే నామెను శౌర్యము గలిగెను. రోషారుణనేత్రియాయెను. ఏమయిననేమి! పంజరస్థిత కీరమువలె రాజాంతఃపురస్థితయగు దానేమిచేయఁగలను! దానియులు వంటి మహారాజు మనమరాల నయిననేమి! ఎవరయిననేమి! శాఖా

తప్పక సుల్తానునకు భార్య గావలసినదే! ఏకాలమున కేమి సంభవించునో యెరికెరుక.

మరికొంతసమయమునకు శైలామహారాజ్ఞి, సుల్తానమ్మ యెదుటనుంచఁబడెను. ఆమెయెదుట శైలాకదునిబ్బరముగనిలచి సగౌరవముగ సలాముచేసెను. ఇదివరకు స్త్రీలవలెగాక సుల్తానమ్మ శైలానాపాదమస్తక మతిజాగరూకతగ బరిశీలించి సంతృప్తినొందెను. పూలతోటయందు, మిగిలినపూవులన్నిటికంటె మనకిష్టము గల పుష్పమునెంతయిష్టముగ బరిశీలింతుమో యట్లు సుల్తానమ్మ శైలాపుష్పమును, తదితర బానిసపుష్పములకంటె నెక్కుడుగ దిలకించుచుండెను.

పిమ్మటసుల్తానమ్మ, యాసనమునుండిడిగ్గి శైలాను గౌరవింప వచ్చెను. అట్లామె శైలానుసమీపించినంతనే ఆగా, రాజమాత భావమునెఱిఁగి చేతులుకట్టుకొని యోరసిలినిలచి, ప్రక్కకుదిరిగి తక్కిన బానిసల నావలకుఁబొమ్మని సౌంజ్ఞ గావించెను.

శైలాను, సుల్తానునకు భార్యగనెన్నుకొనుటచే మిగిలిన బారందరాశాభంగులై నడచిరి.

ఇరువదియొకటవ ప్రకరణము

రాజమందిరమున శైలా

అట్లు రాజమాత సింహాసనమునుఁబోలిన యుచ్చాసనము నుండిదిగి శైలాకరకమలముల నిజహస్తములంబట్టి "అమ్మాయీ! నాగౌరవములనందుము. నేడు రమ్జానుత్సవ సందర్భమున నిన్ను నాకుమారుఁడగు సుల్తానునకు భార్యగనెన్నుకొంటి" నని నుడివెను.

అపుడు శైలా, తానును, రాజమాతయు నామెకిరు కెలంకులఁ బోతబోసిన విగ్రహముల తెఱఁగుననిలచియుండిన బానిసలునుదప్ప నాగదియందితరులు లేనట్లుగుర్తించి "అమ్మా! నేనొక మహారాజ్ఞి నగుటఁజేసినీపాదములకు సలాముజేయునందుకు క్షమింప వేడుచున్నాను, అయినను భవదీయ హస్తగతురాలనగుటచే, నీదయాపాత్రురాల నగుటకై వేడుచుంటి" నని మోకాళ్ళంబడి నేత్రబాష్పములం చెక్కుటద్దములపై ముత్యములఁబలె రాల "నమ్మా! నమ్ముము. నేబానిసనుగాను. నేను మింగ్రేలియాపట్టభద్రురాలను. దుర్మార్గులచే మోసగింపఁబడి యిట్టిదుస్థితికిఁ బాలయితి" ననెను.

ఆమాటలవిని రాజమాత యాశ్చర్యమునొంది "ఆఁ—నీవు మింగ్రేలియామహారాణివా? — "మింగ్రేలియాసుందరి" యని జగద్విఖ్యాత కీర్తిగల్గిన శైలావా నీవు?—అవునట్లే అయియుండవచ్చును! నిజము. నీవు "భూలోకసుందరివగు శైలావే!!" అనెను.

రాజమాతయట్లనినంతనే శైలాయామె హస్తములఁ దనయధరబింబములముద్దాడి "రాజ్ఞి! నావాక్యములనమ్మి ననుపోల్చినందులకు నావందనశతంబులర్పించుచున్నా" నని పాదములఁబడ నుంకించుచుండ నామెనివారించి "మహారాజ్ఞీ! వలదు, వలదు. నీయుదంతము నమ్మితిని. నీవబద్ధమాడుదానవుగావు. రమ్ము! ఈయాసనమునలంకరించి యిట్లుబానిసవయి యున్నదువడఁ గారణమేమో తెలియఁజేయు" మనెను.

అంత శైలామహారాజ్ఞి రాజమాతప్రక్క నొకయాసనము నందాసీనురాలై "అమ్మా! నావృత్తాంతమెరింగించెద నాలకింపుము. ఒకతొందరపనియుండుటవలన నారాజధానియగు క్యూటాయిసునువిడచి రహస్యముగ స్వల్పపరివారముతో జార్జియాముఖ్యపట్టణమగు టిఫిలిసు బోవలసివచ్చినది. — అచ్చటనొకమహాత్ము

యూరోపాయముచే ముస్తఫాయాకూబను నీబానిసవర్తకునకు బానిసగనమ్మబడి యిటకుఁగొనిరాబడితిని" అనెను.

ఆవాక్యములవిని రాజమాత కోపారుణనేత్రయై "అల్లా! ముస్తఫాయాకూబు శిక్షార్హుఁడు! గస్తగోపురదుర్గమాతని కైదీగాఁ జేకొనసిద్ధముగనున్నది." యనుచుండ కిల్సర్ ఆగా యటకువచ్చి వినయవినమితోత్తమాంగుఁడై మోరసిలినిలచి "రాజ్ఞీ! మీసేవకు, డొక ముఖ్యవిషయము దెలియబఱపవచ్చి నాడిదిసమయమా?" యని యెను.

అంతరాజమాత శైలానుచూసి "మహారాజ్ఞి! తక్షణమే వత్తునిటనుండు"మని ప్రక్కగదిలోనికి కేగెను.

పైవిధముగ మింగ్రేలియాసుందరిని రమ్జానుబహుమతిగ నెన్నుకొనినపిదప, కిల్సర్ ఆగా ముస్తఫాయాకూబునకామె విలువ నిచ్చివేయుబోగా నాతఁడు, శైలామింగ్రేలియాప్రభ్వీణియనియు, ట్యూనాదుఁడనువాని మాయోపాయమువలన నామె తనచేఁజిక్కెన నియు నాగాకుఁజెప్పెను. పిమ్మట కిల్సర్ ఆగా సుల్తానమ్మనుసమీపించి నామెను వేఱొకగదిలోనికిగొంపోయి శైలావృత్తాంతమంతయు (యాకూబుచెప్పినది) నామెకెరింగింప నామెయుగ్రురాలై తక్షణమే శైలాను కోటనుండి పంపించివేయ నిశ్చయించెను. గాని ఆగా యామెను శాంతింపఁజేసి "రాజమాతా! ఆయువు సౌందర్యఖని, మనవద్దనుండినంతమాత్రమున నేమియునాపదసంభవించదు! — మీకుమారరత్న మాయువ్నుమిన్నఁప్రేమించును. —— ఆమెయు నాతనిగూడి సౌఖ్యముగనుండును. ముస్తఫాయాకూబుకూడ నామె హృదయమున్యథా లేదనిచెప్పినాడు. అంతియేగాక యిట్టి భూలోక సుందరిని రమ్జానుత్సవఫలముగ బడసినందులకు మీకుమారుఁ డమందానందమునొందును"అనియామె హృదయము మరల్చివైచెను.

కిల్నర్ ఆగా యుపదేశమునకు సమ్మతించి సుల్తానమ్మ "అవును, నీవు చెప్పినది సమ్మతించితిని. అట్లు చేయుటయే మంచిదిగాన యిపుడు నేతురలనామె యుండిన గదిలోనికిబోను. కావున నీవు తక్షణ మరిగి, సుల్తానుకొఱకై యిచటకు సుందరుల నిమిత్తమై యుంచబడిన గదిలోని కాసుందరాంగిని ప్రవేశపెట్టి మామూలు ప్రకారము సమస్తమును గావింపుము" అని యాజ్ఞాపించి వానిని పంపెను.

ఈలోపున లైలా, తన వాక్యములయెడ సుల్తానమ్మకు నమ్మిక గల్గెననియు, నామెతన్ను తప్పక విముక్తురాలుగ జేయు ననియు ననుకొనుచుండెను.— మరియు యంకుంబు కడ కేగిన కిల్నర్ ఆగా యందుస్తుని వాక్యములునమ్మి రాజమాతకు నివేదించు నేమో యనుకొనుచుండెను. ఎట్లయినను రాజమాత మాత్రము తన్ను తప్పక పంపివేయునని దృఢముగ నమ్మియుండెను.

అపుడు ఆగా యామెగదియందు ప్రవేశించి "అమ్మా! నీకొఱ కేర్పడుపబడిన గదిలోనికి నావెంటర" మ్మనెను.

లైలా బాష్పాకులిత నేత్రియై "అయ్యా! నాకు మరల సుల్తానమ్మదర్శన భాగ్యము లభించునా?" యనియడిగెను.

"అమ్మగారు కారణాంతరముల వలన నీకు దర్శన మిచ్చుట కష్టము" అని యాగా నుడివెను.

లైలా వెలవెలబోపుచు "అయ్యో! ఆమర్కాగ్గుడు—ముస్తఫా యాకూబీతనికి దుర్మంత్రి ముపదేశించెగాబోలు" నని మనసులో ననుకొనెను.

ఆగా "అమ్మా! ఆలసించక నా ననుకర" మ్మనితొందర చేసెను.

త్రైలా యించుకసేపు దుఃఖించి, ధైర్యమూని "నీవీయుత్తర క్షణమే పోయి మింగ్రెలియా మహారాజ్ఞి తమదర్శనముకై వేచి యున్నదని రాజమాత కెఱింగించు" మని యాగాకాజ్ఞాపించెను.

ఆగా యామెయాజ్ఞను లెక్కచేయక "అమ్మా! నీయాజ్ఞ నేనెరవేర్పజాలను. నేనిపుడు చేయవలసిన కార్యమొక్కటియే— అదియేమన మా రాజమాత యాజ్ఞానుసారము నిన్ను వేరొకగది లోనికి గొంపోవు"టనెను.

"ఓరీ! నీవుచాల మంచివాడవనియు, పరోపకారబుద్ధి గల వాడవనియు నీమాటలవలన దెలియుచున్నది—గాన నీదయ నాకు ముఖ్యావసరము! ఇప్పుడు నీవే యిట్లాడినచో నాకేమిదిక్కు. కని కరమూనుము!" అని త్రైలా మహారాణి యాగాను బ్రతిమాలెను.

"సుందరీ! ఈ రాజసదనమున నీవాక్యముల నాదరించువా రెవరు? రమ్ము. జాలము సేయఁజనదు" అని యాగా కఠినముగ జవా బొసఁగెను.

"ఇక నాకు దైవమే శరణు" అని త్రైలా కన్నీరు నించుకొ నుచు ఆగా వెనుక సుల్తానుకై నియమింపఁబడిన గదిలో ప్రవే శించెను. ఆగదియందు సౌదర్యవతులకు వలయు సామగ్రులన్నియు సమకూర్పఁబడియుండెను. అందందు పూలగుత్తులు గల గాజుకూజా లుండెను. సువాసనద్రవ్యములతో నాగది నిండియుండెను. అంచొక మేజాబల్లపై రుచ్యములగు భక్ష్యములు, పక్వఫలములు, పానీయ ములతో నిండిన పాత్రిలమర్చబడి యున్నవి. క్రిందదిక్కని మెత్తని తివాసీలు, వాటిపై జత్రిరచనకు గావలయు సామానులును గలవు. ద్వారముకడ రంగురంగుల పరదాలు వ్రేలగట్టఁబడెను. ముఖమలు తలగడాలు, పరవులు నందుండు కాంతలకై యుంచబడెను. చేయి కందునట్టుగ గోడలకు నెమిలి కన్నుల పీవనలున్నవి. మరియు నా

గది యందుంచఁబడు కాంతలు పదునైదుగురున్నట్లు [illegible]
గ్రంథములు బీరువాలలో గలవు. అందిరువురు స్త్రీబానిసలుగలరు.
వారిని శైలాను జూపి మరికొందరు కావలయునా యనియడిగి యామె
తలనూప సలాము గావించి బానిసలనంపం బోయెను.

ఇపుడు శైలాయు నిరువురు స్త్రీబానిసలు దప్ప నాగది యం
దెవరును లేరు. గదిపై భాగమునకు వ్రేలఁగట్టఁబడిన గాజుపాత్రల
యందు కొవ్వొత్తులు ప్రకాశమానముగ వెల్గుచున్నవి. శైలా
మెల్లగ నొకపరుపుపై గూర్చొని యించుక విచారించి రాతి ప్రతిమల
వలె దరినిలిచియున్న యిరువురు స్త్రీ బానిసలను దగ్గరకు రమ్మని
సౌంజ్ఞ చేసెను.

వారామె సౌంజ్ఞకు సలాముగావించి సమీపించి యామె
ప్రశ్నల కుచితమగు జవాబులనిడి నిలచిరి. పిదప శైలా:—

“కాంతలారా! ఇదివరకు రమ్జా నుత్సవమున సుల్తానునకు
భార్యగ నెన్నుకొనఁబడిన స్త్రీలలో నెవరినయిన మీకు తెలియునా”
యని ప్రశ్నించెను.

“తెలియకేమి, మేమెన్నుకొనిరాఁబడి రాజాస్థానమున నమ్ము
డువడినది మొదలు అంతఃపుర స్త్రీలవద్దనే యూడిగము చేయుచుం
టి” మని యాయిద్దరిలో నొకతెయగు గ్రీకుకాంత చెప్పెను.

“ఆ!—అట్లయిన నిరుడు సుల్తానునకు భార్యగ నెన్నఁబడిన
కాంత మీకు తెలియుననుకొందును” అని శైలాయడిగెను.

“బాగుగా దెలియును. ఆమె యొక జార్జియను కాంత—
మిక్కిలి యందమైనది. ఆమె నామధేయ మయేషా” అని యాగ్రీకు
బాలిక యుత్తరమిడెను.

“అట్లనా. అయిన నామెను గూర్చి మీకింకేమయిన దెలి
యునా? తెలిసిన నో—”

"ఇప్పుడామె తార్ఖానాయని పిలువంబడుచున్నది. ఆమెయొక స్త్రీశిశువునుగని "సుల్తానా"అని పిలువంబడుచున్నది" అని అచ్చటి బానిసలలో నొకతె చెప్పెను.

"అయ్యో! మగల నాజ్ఞయను వితంతు తనముద్దుకుమారుని, చూడలేదుగదా! తార్ఖానాకుండ మరల తనతల్లిని జూచుట లభించుట దుర్లభమని మనసులో గుందుకొని, తల్లిమాటయే మరచెనేగాని, ఆహా! అవితంతువున కెట్టియాపద సంభవించునో" అని లైలా తనలో చింతించి, "ఆమె యిప్పుడు సుఖముగనున్నదా?" యని యించుక యనుమానముతో నా బానిసల నడిగెను.

"అమ్మా! నీవు వెఱ్ఱిదానివలె నుంటివే, రాజాంతఃపుర కాంతలకు సౌఖ్యమే యబ్బురమా!" అని గ్రీకు పరిచారిక నుడివెను.

"అమ్మాయీ! మరియొకమాట — ఇప్పుడు "సుల్తానా" యగు తార్ఖానాను నేజూడగలనా?" అని లైలా యడిగెను.

గ్రీ. బా—"రాజాజ్ఞపై —నీకంతగ నామెను జూడవలయునని యున్నచో నేపటిదినము సుల్తానుగారితో జెప్పెదను."

లైలా—అమ్మాయీ! తార్ఖానాదర్శనభాగ్యము నాకుగలుగ జేసినయెడ నేను ధన్యురాలను. ఈదినము—.

గ్రీ. బా—అమ్మా! ఈదినము వీలుపడదు. రేపుసాయంకాలము సుల్తాను బోస్పరసునదిపై విహారమునకై పోవుసమయమున నిన్ను గొంపోయి సుల్తానా యెదుట నుంచగల్గుదుము.

లైలా—అట్లయిన నేడునీవు తార్ఖానానుచేరి తనతల్లిని చెల్లెంద్రను చూచివచ్చితిననియు వారిని గురించి తనకు గొంచము చెప్పెదననియు జెప్పుము.

"అట్లే చేయుదు" మని యా బానిసలు వంగిసలాముగావించి పోయిరి.

వెంటనే కొందరుస్త్రీబానిస లాహారపదార్థముల గొనివచ్చి యామె ముందిడీయరిగిరి. ఆపదార్థముల భుజించి, మరునాడు తార్ఖానాను గాంచుభాగ్యము లభించునను నాశతో నిద్రించెను.

మరునాటి సాయంకాలము శైలాతార్ఖానాను కలసికొనుట కడనుకై నిరీక్షించుచుండెను. ఇంతలో సూర్యాస్తమయమును సూచించు తుపాకిశబ్దము వినవచ్చెను. పిదప రాజనగరునందుండి "అల్లాహో అక్బర్" అను ప్రార్థనావాక్యము లామెకర్ణములఁబడెను. అపుడు శైలా కిటికీనుండి బోస్ఫరస్ నదీస్రవంతిపై దృష్టిసారించి, సుల్తానొక యందమగు నావపై నిటునటు రాజకీయవేత్తలు, పరదేశరాయబారులు, యుద్యోగస్థులు మొదలగువారు పరివేష్ఠించి యుండ విహారార్థము బయలుదేరుట గనెను.

మరికొన్ని నిముషములయిన పిదప నిదివరకు శైలాతో మాటలాడిన గ్రీకుస్త్రీబానిస యొకస్త్రీకి దారిజూపుచు నందు ప్రవేశించెను. శైలా వెనుదిరిగిచూచి ఆమెయే "సుల్తానా" యనంబరగుచు తార్ఖానాయని పిలువబడుచున్న జార్జియను వితంతుకుమారియగు నయేషాయని యూహించెను.

ఇరువదిరెండవ ప్రకరణము

తార్ఖానా

"అయేషా" యను పేరు కాకసియనుప్రాంత మహమ్మదీయ నామమయినను; నాప్రాంతములందలి క్రిష్టియను లానామము నుపయోగించుచుండుటచే మహమ్మదీయు లద్దానిని తమపిల్లకేగాక నేఁ

కయిన "నసేషా" యను పదము పలుకుటకు వీలుకాదని తిరస్కరిం చిరి. అందువలన జార్జియను వితంతుకుమార్తెయగు నయేషా తురుష్కరాజాంతఃపురమునకు గొనిరాబడిన వెనుక తార్ఖానా యను నామమున బరగుచున్నది. 'లైలా' యను పేరునకు మహమ్మదీయ స్త్రీలు పిలువబడుచున్నను వారికి పరిసరప్రాంతవాసులగు క్రిష్టియనులు గూడ నానామమును తమజాతి స్త్రీలకు వాడుచుండిరి.

తార్ఖానా సౌందర్యనిధి. గుణములపోగు. సరళహృదయ. తార్ఖానా లైలాయుండిన గదిలో ప్రవేశించి యామెను గాంచి ప్రముదితహృదయయై యాలింగనము గావించి "సుందరీ! లైలా! నీవు నాతల్లిని చెల్లెండ్రను గాంచి వారివద్దనుండి వార్తలగొనివచ్చితి వని విని యెంతయో సంతసించితిని" అనెను.

లైలా యామె మృదు మధుర వాక్యము లాలించి, తన దురదృష్టపుగాథ నీమెకు నివేదించిన దన్ను మరల దన దేశంబున కరుగునట్లు చేయగలదని యోచించి "సఖియా! నీతల్లియు చెల్లెండ్రును సుఖంబున్నా"రనుచు నొక యాసనమును జూపి తానొక దానిపై నధివసించెను.

"అల్లా రక్షించుగాక! యని తార్ఖానా లైలా చూపిన యాసనముపై నధివసించి బానిసలగాంచి "బానిసలారా! మీరిట నుండి పోయి నే పిలచువరకు రావల"దని యాజ్ఞాపించి లైలాతో మెల్లగ "లైలా! నా వియోగమునకై నాతల్లి ముద్దులైన వారెంత దుఃఖించుచున్నారోగదా?" యని పెద్ద నిట్టూర్పు విడచెను.

అమ్మా! వారు కడుంగడు దుఃఖితులగుచున్నారు. ఒక పని మీద నే బోవుచు మార్గమధ్యమున నీతల్లియింట నొకరేయి విడిసితిని. ఆ రాత్రి నిన్ను క్రూరముగ బానిసవర్తకుడు గొనిపోయిన కథ నంతయు నాకెఱింగించి నీతల్లి కన్నీరు కాల్వలైపార విలపిం

చెను. ఇవుడే పుణ్యాత్ములయిన నీవిట సుఖముండినట్లు మెకు దెలియ జేయనిచో దుఃఖాతిరేకమున నామె మరణించును. నీ సంగతి నేమియు దెలియదు. నీ చెల్లెండ్రు నవయవ్వనోద్భాసితలై యుండుటచే వారికి నిన్నుగూర్చిన విచారవార్త నెటింగించిన దుఃఖితులగుదురని నీతల్లి చెప్పక తనలో తాను దుఃఖించుచున్నది.

"శైలా! ఇంకమరియొకని సంగతి నాకు తెలియకుండెను—నీవాతని నెఱుంగుదువా?" యని తాష్కానా ప్రశ్నించెను.

శైలా యాప్రశ్నయందలి భావమామె ప్రియుని గురించియని తెలిసికొని "అతఁడుగూడ నీకై దుఃఖించుచున్నాడు!" అనెను.

తాష్కానా కండ్లవెంబడి నీరుగార్చుచు "నాగురించిదుఃఖముచే కృశించిపోవుచున్న వారలకు నేఁట బ్రతికినే యుంటినను వార్త నయిన జెప్పువారు లేరుగదా! అయ్యో!—సమస్త భూమండలాధినాథుఁడు నే... ...గింగిని. ...యిన లాభమేమి? భూమండలమునఁ గల యమూల్యరత్నముల నలంకరించుకొనం గొనిరా నియోగించిన దేగలుగు సేవకులు వేలకువేలుగలరు. కలిగిన నేమిలాభము? దూరదేశమున నావియోగదుఃఖమున నల్లాడుచున్న నావారలకు ననుగూర్చి వార్త గొనిపొమ్మనిన వినువారు లేరుగదా!" యని విలపింపసాగెను.

శైలా సమయముచిక్కెనని యామె నోదార్చుచు "రాజ్ఞీమణీ! దుఃఖమువలదు. నన్ని పాటున దప్పించితివా నీవాక్యములుగా నేఁబోయి నీవారల శాంతింపజేయుదును" అనెను.

తా—శైలా! నీకును నాగతియేపట్టెనా?

శై—ఏమందును? నిన్నెత్తుకవచ్చిన దుర్మార్గుడే ముస్తఫా యాకూబ్—నన్నుగూడ మాయోపాయమున గొనివచ్చి రాజ

మందిరమున నమ్మెను. నేను సుల్తానమ్మగారివద్ద మొఱపెట్టితినిగాని లాభము లేదాయెను.

తా—ఇట నీమొఱాలించువారెవరు? నీవు మిక్కిలి సుందరమైనదానవు. నిన్ను సుల్తానునకొసంగక విడుచునా?

లై—రాజ్ఞీ! సుల్తానమ్మ మొదట నాకథవిని విచారించెను గాని పిదప నా దుర్మార్గులు (యూకుంబ్–ఆగాలు) నాకు పిచ్చి యెత్తినదనియు, నా భ్రమవలననే మింగ్రేలియామహారాజ్ఞనని పిలుచుంటిననియు నామెతో కల్లలాడి నాకామె దర్శనమైన లభింపకుండ జేసిరి. నాకు వెఱ్ఱిలేదు. మతి చలించలేదు—నేనిక్కముగ మింగ్రేలియా మహారాజ్ఞని.

"అల్లా! ఎంతకష్టము సంభవించెను? నీవాక్కులయందసత్యమేమియులేదు. నిజము. సుందరీ! నీవాబానిసవర్తకునిచేత నెట్లు చిక్కితివి? — అయ్యో! నిన్ను నేనెట్లురక్షింపఁగలుగుదును?" అని తార్ఖానాయామెను జాలితో నాలింగనము గావించుకొనెను.

అపుడు లైలా తనకథనంతయు సవిస్తరముగ నామెకెఱింగించెను.

తా—(ఆలోచించి) అమ్మాయీ! లైలా! నీవృత్తాంతము నాకెంతయు సంతాపకరమైయున్నది. కాని నేనేమిచేయఁగలను! సుల్తానుతో చెప్పి రక్షించుటకష్టము. అతఁడు మంచివాఁడేగాని యేమియుఁ జేయఁజాలఁడు. తానుగూడ నస్వతంత్రుఁడే. అతఁడు తల్లిమాటతోసిపుచ్చి వర్తింపఁజాలఁడు. ఇక నేనా? నీరక్షణార్థమై ప్రయత్నించితినా శిక్షింపఁబడుదును. — పోని యేదియెట్లయినను సరేయని నిన్నింటనుండి రహస్యముగ బంపితినా, మార్గమధ్యమున బట్టుపడిన [illegible]

అనవిని లైలా తారక్షింపఁబడుటకు వేఱొకతెన్నుగానక యేడ్చుచుండ తాష్కెనా యామెనోదార్చుచు "లైలా ఏడువకుము. ధైర్యమువలంబించుము. నే రాజపత్నినయ్యు నెంతటియనర్థములనో చెప్పితినిగదా! వీలయినచో — తప్పక — "అనుచుండ నాగది తలుపుతెఱువఁబడి గ్రీకు పరిచారిక తాష్కెనా యెదుటవినయముగ వంగిసలాముచేసి "రాజ్ఞీ! కిల్సర్ ఆగా తమ దర్శనార్థమై వేచియున్నాఁ"డని నుడివెను.

"పోనీకంపు"మని తాష్కెనా యామెకు ధైర్యమిడి లైలాతో "స్నేహితురాలా! ఇపుడీబానిసయిటకరుదెంచిన కారణమెఱుఁగుద"మనెను.

మఱియొకనిముసమునకు కిల్సర్ ఆగా లోనఁ బ్రవేశించి లైలా తాష్కెనాలకు సలాముఁజేసి యొకదరికి నిలువ తాష్కెనా "ఇక్కేల వచ్చితి"వని యాతని నడిగెను.

ఆగా లైలావంక దిరిగి "సుందరీ! నీ బానిసయొకర్తె వచ్చియున్న"దనెను.

లైలా, తన పరిచారికలగు జైదాయుమీనాలలో నొకతె వచ్చెఁగాబోలని యూహించి "ఆమె పేరేమి?—పోనిమ్ము—ఇట కంపుము. నేనే కనుగొందును"అనెను.

అంతఁదాష్కెనా "లైలా, నీవు పంపమనిన నామె నిటకాఁగా పంపఁజాలము. నాకింకను రాజాంతఃపురమర్యాదలు తెలియవు" అనెను.

ఆమాటలవిని ఆగా "అమ్మా! నేఁజెప్పినస్త్రీ బానిస నిన్ను జూడ మిక్కిలి యాతురతపడుచున్నదిగాని సుల్తానమ్మగారి యనుమతి బొందినచో నిటకామె రాఁగల"దనెను.

ఆర్గ్రూనా "ఓరీ! నీవుపోయి యాస్త్రీని గొనిరా సిద్ధముగ నుంచుము. నేనిదేపోయి సుల్తానమ్మగారినడిగి యాజ్ఞ నంపుదునని వానినంపి "శైలాం త్వరలో వత్తు"నని పోయెను. శైలా యావచ్చిన స్త్రీ జైదా యమీనాలలో నొక్కతె యయినచో తనకు సాయముగ నుండుననియు ననుకొనుచుండెను.

మరియొక పావుగంట గడచిన వెనుక ఆర్గ్రూనా మరల శైలాను సమీపించి "అమ్మాయీ! శైలా వెళ్ళినకార్యము ఫలించెను కాని నిన్ను జూడవచ్చినకొంత యింజన్మాంతము నీతోడ నుండ దలంచినచో లోన బ్రవేశించ వీలుపడును" అనెను.

"ఏమో—" అని శైలా యనెను.

ఇంతలో ఆగా యటకు వచ్చి "అమ్మా సుల్తానమ్మగారి యాజ్ఞ ప్రకారము మా భానిస యిటనుండిపోవుట కిష్టపడుచున్నది" అనెను.

ఆర్గ్రూనా "ఓరీ! నీవేగి యుండుము నిటుల దొరసాని గమ్ము. (అని వానినంపి) శైలా! యవచ్చిన బానిసతో మాటలాడుము, నేనిపుడుపోయి సుల్తానుబోస్పొనునకు ప్రవంతిస్సి పహరించుటకై పోయి యపుడు వత్తు" నని తన మహాలు చేరెను.

మరికొన్ని నిముషములయ్యెను. శైలా గదియందొక నల్లని ముసుగుధరించిన స్త్రీయొకతె ప్రవేశించి యలుపులు వేసెను. ఆమె యెవరో శైలా గురుతింప జాలకుండెను. ఆనూతనవ్యక్తి పలుచని విలువయగుదుస్తుల ధరించెను. ఆసన్నని మేలిముసుగునుండి కండ్లు శైలాను జూచుచున్నవి. సౌందర్యవతివలెనున్నది గానామె యెవరో శైలాపోల్చలేకుండెను. ఆమె నల్లనిస్త్రీయగుటవలనను తనపరిచారికలెరుగు నల్లవారు లేకుండుటచేతను శైలా యామెను గుర్తింపలేక తదేకదృష్టి నామెను జూచుచుండెను. అంతనాస్త్రీ శైలాను సమీపించి కాళ్ళకుబడి హృదయమున చేతులుజోడించి యుండ శైలా మహాశ్చర్య భరితస్వాంతయై "లెమ్ము! నీవెవరవు!" అని యడిగెను.

ఆనూతనవ్యక్తి "రాజ్ఞీ! నా నామధేయము క్లోడిస్సా" యనియుత్తరమొసంగెను.

"క్లోడిస్సా! క్లోడిస్సా!!—నాకొరకు— సర్వమును త్యజించి యీయంతఃపురమున నుండ రానేల?" యని యాశ్చర్యపూరితయై లైలా యడిగెను.

క్లోడిస్సా "రాజ్ఞీ! తెక్లాచే నిటకంపఁబడితి" ననెను.

లైలా—ఆఁ—తెక్లాదూతవా? ఆహా! నేను ధన్యురాలను. నేడు నాహృదయము శాంతినొందినది. కాంతా! కాంతా! నేనిటనుండి రక్షింపబడుదునా!

క్లో—తప్పక—

లైలా మహానంద తుందిలహృదయయై తన్ను తురుష్క-రాజాంతఃపురమను చెరనుండిరక్షింప దైవము పూనుకొనెనని యామె మోకాళ్ళబడి భగవంతుని ధ్యానమునకుఁగడంగెను.

ఇరువదిమూడవ ప్రకరణము

క్లోడిస్సా

భగవద్ధ్యానానంతరములైలా క్లోడిస్సాను తనప్రక్కనే యుంచనముపైఁ గూర్చొనుమన, నామె "అమ్మా! క్షమింపుము. మహారాజ్ఞివగు నీదరి నున్నతాసనముపై నుపవిష్టింప నాకర్హతచాలదు. నేను నీచరణదాసి" ననెను.

"క్లోడిస్సా! మంచి. అట్లే కానిమ్ము. కాని నన్నీతురుష్క-రాజాంతఃపురమునుండి తప్పింప నేసయిన నుపాయమున్నదా" అని లైలాయడిగెను.

క్లో—ఉన్నది. శైలానాశోక యుపాయ మెఱింగించినది. అయ్యది నీవామోదింతువో లేదో యని సంకోచించుచున్నదానను.

శైలా—ఆహా! నన్నురక్షింపనెంచిన యుపాయమున కామోదింపకుందునా? ఏవిధముననుగూడ నీదుష్ట రాజాంతఃపురము నుండి తప్పింపబడనిచో నేనిక ప్రాణత్యాగముచేయ నిశ్చయించి యుంటినే.

క్లో—అట్లయిన నాయుపాయమేదియో తరువాత జెప్పెదను. —ప్రస్తుతము నీకొక సంతాపకరమగువార్త నెఱింగింపవలసి యున్నది.

శైలా—(అదరిపడి) ఏమది? సంతాపకరమగునది! ఆఁ—చెప్పు.

క్లో—(విచారముతో) మన్నారుఁడు, జార్జియను వర్తకుఁడు.

శై—ఏమి? (ఆత్రముతో) ఆతఁడేమాయెను? ఆయుదార మనస్కున కేదయిన నాపద సంభవించెనా?

క్లో—ఆధర్మాత్ముఁడు—ఈ—ఈలోకమును వి—డ—చె—ను. దుర్మార్గులచే హత్యగావింపఁబడె.

శైలా—భయాశ్చర్య కంపితగాత్రయై క్లోడిస్సానురెప్పవేయక జూచుచుండెను.

క్లో—నిజము—మన్నారుఁడు చంపఁబడెను. ఆతనిప్రియసేవకుఁడుగనున్న ట్యూనారుఁడను దుష్టుఁడాతని హత్యాకారకుఁడని పట్టి బంధింపఁబడినాఁడు.

శైలాదుఃఖము నాపుకొనఁజాలక శిరము కరములందుంచుకొని "ఆహా! ఎంతదారుణము జరిగెను. మన్నార్—పోయితివా— అయ్యో!—దుర్మార్గులు— స్వామిద్రోహి— ట్యూనారుని నేమొదటి నుండియు ననుమానించుచునే యుంటిని. మన్నార్" అని విలపింపఁదొడఁగెను.

క్లో—మహారాజ్ఞీ! ట్యూనాఁడే మన్నూరుని మృత్యుదేవత యయ్యెను. వాఁడల్లాయుద్దీనుచేఁ బట్టుపడినాఁడు—వాని ప్రేరణవలనఁ గొందరు దుష్టులు మన్నూరుని హత్యగావించి నిన్నెత్తుకొనిపోయి ముస్తఫాయాకూబను జానిసవర్తకున కమ్మిరి. ఆవార్తయెట్లులో తెల్లాయెఱిఁగి ఆలసించిన నాపద వాటిల్లునని నన్ను సాయముతీసుకొని ఆజానిస వర్తకుని వెనుకనే కనిష్టాంటునోపిలు వచ్చెను. తాను నిన్ను రక్షింపఁబడులుదేరు చున్నట్లొక యుత్తర మల్లాయుద్దీనునకు గూడ బంపెను. కాని యాసమయమునం దాతఁడూర లేనందున తెల్లాచేఁబంపబడిన వార్తావహుఁ డాయుత్తరమును మన్నూరునింట నుంచి వచ్చెను. అల్లాయుద్దీనుగూడ నాయుత్తరమును గాంచి యిటకు వచ్చునేమో! ఆయుత్తరమందు కనిష్టాంటునోపిలునగరమున తెల్లా యెచ్చట బసచేయునో యదియు నుదాహరింపఁబడెను.

లై—క్లోడిస్సా! ఎంతమాటవింటిని. దుఃఖసాగరోర్మిపంక్తులు నాహృదయమును వ్రయ్యలుగా జేయుచున్నవి గాని ట్యూనాఁడుఁడు—

క్లో—ఆస్వామిద్రోహి చెఱయందున్నాఁడు. నిన్ను త్వరలో విడిపింపఁ బయనమై వచ్చుటఁజేసి నాకును తెల్లాకును దరువాత వృత్తాంతమేమియుఁ దెలియదు.

లై—క్లోడిస్సా! ఇక నేనీ యంతఃపురమునుండి యెట్లుతప్పింపఁ బడుదును?

అని లైలా క్లోడిస్సా నడుగుచుండ నిరువురు స్త్రీబానిస లుప వాసకాలముదాటుటచే నాహారపదార్థములఁ బళ్లెరములతోఁ గొనివచ్చి లైలాక్లోడిస్సాల యెదుటనుంచి యించుక యెడమున నిలచిరి.

లైలాయపదార్థముల క్లోడిస్సాతోఁ గూడి యారగించెను. పిదప నాపళ్ళెరములఁగొని యాబానిసాంగనలరిగిరి. అప్పుడు

త్రైలా "క్లోడిస్సా! ఇక నెన్నిదినములు నేనీతురుష్క రాజాంతఃపుర మున ప్రవాసమనుభవింపవలె" ననెను.

క్లో—మహారాజ్ఞీ! గతిదినములు రాజాంతఃపురమునుండి తప్పింప బడిపోవుటయైనం గావలయును. లేనిచో ప్రాణములనైన వీడ వలయునని యంటివిగదా.

త్రై—తప్పక. నామనఃపయత్నము లెవ్వియు సఫలీకృతములు గానిచో ప్రాణత్యాగమే చేసి తీరుదును గాని సుల్తానుభార్యనగుదునా! ఇదినాదృఢనిశ్చయము.

క్లో—బహుప్రయత్నములుగావించి యిందుండి తప్పింప బడుటయో లేక నీవు మరణించుటయో యుక్తమనియే నాయుద్దే శముకూడను.

త్రై—క్లోడిస్సా! నామరణమే కోరుచుంటివా! అయ్యో!!!

క్లో—మహారాజ్ఞీ! భయమందక నాచెప్పనుపదేశము నాల కించుము. నమ్ముము. నీకు త్రెక్లాయెడ నమ్మకమున్నదిగదా? త్రెక్లా మోసకత్తెకాదని నీవెఱుంగుదువుగద! — నేనును త్రెక్లాయును నీవీతరుణమున మరణించనిచో నీకు తురుష్కరాజాంతఃపురమునుండి విముక్తి కల్గదని యంటిమి.

త్రై—క్లోడిస్సా! దైవసాక్షిగ జెప్పుచున్నానువినుము. —త్రెక్లా వంటి మంచిస్త్రీ యీలోకమునలేదు. అమెను నమ్మితిని. గాని నీమాటలయందున్న భావము నన్నుభయపెట్టుచున్నది. — నేను మరణించినవెనుక యిటనున్న నేమి, యెటనున్న నేమి?

క్లో—అదికాదు. నీవు మరణింపవలెను. — అదియొక పన్నుగడ.

త్రై—క్లోడిస్సా! నేనెట్లు మరణింపగలను? అపన్నుగడయేమి? నన్నురక్షించుటకే యయినం జెప్పుము —

క్లో—శైలా! తెక్లాకు వనమూలికా పరిచయముగలదనియు, నామె వాటితో నద్భుతములు చేయఁగలదనియు నీకు తెలిసియే యున్నదిగదా! ఆమె యావనమూలికా సహాయమున నొకజీవిని చచ్చునట్లుచేయఁగలదు. మరలబ్రతికింపఁగలదు. (అని మొలనుండొక చిన్నపొట్లమునుదీసివిప్పి) ఇదిగో. ఈగుండకొంచము నీటియందు కలిపి యెవరికయిన కడుపులోనికిచ్చినచో వారు చచ్చినట్లు పడి యుందురు. ఎట్టివైద్యుఁడయిన నామనుజుఁడు బ్రతికియుండెనని పోల్చుకొనఁజాలఁడు. ఈగుండ మనుష్యుని తెలివిలేకుండఁజేసి చచ్చినట్లితరులకు దోఁపించునుగాని ప్రాణహానికాదు. ఏమి? ఇప్పటికయిన తెక్లాపన్నుగడ తెలసెనా? తెలిసినచో నీవందులకు సమ్మతింతువా?

శైలా యేమియుమాటలాడక యూరకొని యాలోచనసేయఁ గడంగెను.

క్లో—మహారాజ్ఞీ—నేను నిన్ను మోసగింపవచ్చుటలేదు. రక్షణార్థమె యరుదెంచితి. వేరుగ నభిప్రాయపడకుము.

శైలా యనిష్టమునుసూచించుచు "చాలు—చాలు నీయుద్దేశమిదియా" యనెను.

క్లో—మహారాజ్ఞీ! మదుద్దేశమునువినుము. నీవీ తురుష్కరాజాంతఃపురమునుండి విముక్తురాలవుగావలయుఁగదా — అట్లయిన నాపై యాగ్రహింపకవినుము. — ఈగుండను నీటిలోఁ గలిపి యిచ్చెద నది నీవుపద్దనక పుచ్చుకొనుము. తత్క్షణమే నీవుమరణించినట్లు తెల్విదప్పిపడెదవు. వెంటనే నేను నీవుమరణించితివని పెద్దరోదనము కోట పిక్కటిల్లునట్లుచేసి యాసంగతి సుల్తానునకును; అతనితల్లికిని తెలియఁజేయుదును. వెంటనేవారువిచారించి నీకుత్తరక్రియలుచేయఁబూన నేను నీవుక్రిష్టియనువుగాబట్టి మహమ్మదీయులుతాకరాదని నాకనుజ్ఞ యిచ్చిన గొంపోయి క్రిష్టియనుశ్మశానమున ఖననము గావించెదనని

నిన్ను రాజనగరు దాటించి (అనియొకనీసాను జూపి) యీసీసాయందలి యౌషధమును నోటబోసితివా నీవు మరల తెలివినొందగలవు. అప్పుడు మారు వేషములతో మనమీపట్టణము బాసిపోగలము.

అని క్లోడిస్సా కొంచమామత్తుమందొక గాజుపాత్రిలోని నీటిలో కలుపుచుండెను. అదిచూచి త్రైలాభయమందుచు "క్లోడిస్సా! అట్లయిన నేను నిదవ్వు. అదియేమి?" అనెను.

క్లో—చెప్పెదను.

త్రై—క్లోడిస్సా! ఇప్పుడే వలదు. నీవును త్రెక్లాయును నా ప్రాణస్నేహితులు. సాయంకాలము నీవీకుండ నీటగలిపి యిచ్చితివా త్రాగెదను. తరువాత భారము నీయది.

అని యామె తటాలున లేచి క్లోడిస్సా కలుపుచున్న యా గాజుపాత్ర నందుకొని యందలి నీరు దగ్గరనే గోలెములోనున్న పూలమొక్క మొదలున పోసి ప్రక్కగదిలో విశ్రాంతి దీసికొన నరిగెను.

సాయంకాల మారన్నమాయెను. సుల్తాను బోస్పరసు నదీ స్రవంతిపై విహారమునకై యరిగెను. త్రెక్లానా త్రైలానుజూడ బయలుదేరివచ్చెను. ఆమె వచ్చినంతనే త్రైలా లేచినిలచి సలాము గావించి యొక యాసనమునందధివసింపఁజేసి యా ప్రక్కనే తాఁగూడ కూర్చొని తన విముక్తికై క్లోడిస్సా పన్నిన పన్నుగడ నామెకుఁ దెలియజేసెను. త్రైలామాటలవలన త్రెక్లాయందామెకు మిక్కిలి నమ్మకముప్పతిల్లెంగి మరేమియుఁ బ్రశ్నింపకపోయెను. పిదప త్రెక్లానా తాను మరల త్రైలాను కలసికొనుట జరుగదని యప్పుడే తనతల్లికిందక్కంగల వారలకు జెప్పవలసినమాటలు చెప్పి యామె నొకపర్యాయము మనస్ఫూర్తిగ కౌగలించుకొని తన మహలునకు పోయెను.

చీకటి పడుచుండెను. తాత్కాలనాను విడచి లైలా సురల క్లోడిస్సాను సమీపించి "ప్రాణస్నేహితురాలా! క్లోడిస్సా!! మధ్యాహ్నము చూపితివే యీ మందు నీటంగలిపియిమ్ము! ఆలస్యము చేయకుము. మన ప్రయత్నము మనమాచరించినయెడల తరువాతి సంగతికి సుల్తానాకూడ సహాయముచేయుదునని నాకు వాగ్దానమొసంగినది" అని తొందరబెట్టుచుండ నిరువురు స్త్రీ బానిసలాహార పదార్థము గొనివచ్చిరి. లైలా యీ పదార్థములు పడకగదియందుంచి పొమ్మని సెలవిచ్చెను.

అట్లా బానిసలు పోయినపిదప, క్లోడిస్సా యీ మత్తుమందు నొక గ్లాసునందుంచి కొంచము షర్బత్తుతోగలిపి లైలాచేతి కందించెను. లైలా యయ్యది భక్తిపూర్వకముగ నందికొని పెదవులకు చేర్చి దైవము నొకపర్యాయము ప్రార్థించి, గుటగుట త్రాగివైచి గ్లాసు క్లోడిస్సాకిచ్చి వేయుచు మధ్యాహ్నము లావాగుండ కలిపిన నీరు పోసిన గోలెమువంకఁ జూడ నందలి మొక్క వాడిపోయి యుండెను. తక్షణమే యామె ధైర్యము వదలి "అహా దైవమా! మతి చలించుచున్నది! ఈగదియంతయు గిఱ్ఱున తిరుగుచున్నది. అయ్యో! చచ్చితి చచ్చితి"యని కెలిని గోలుపోయి పడెను.

క్లోడిస్సా నిజముగ లైలా మరణించెనని గోలుమనెను. మరియొక నిమిషమున కీవార్త కార్చిచ్చువలె రాజసదన మంతటను వ్యాపించెను.

ఇరువదినాల్గవ ప్రకరణము

బానిసవర్తకుడు

శైల మరణించెనను వార్త వ్యాపించినంతనే రాజసదనము నందంతటం జెప్పనరాని యలజడి కలిగెను. స్మృతితప్పి పడిన శైలాప్రక్క నేడ్చుచున్న క్లోడిస్సా కంఠనాదము ప్రక్కగదులలోనున్న పరిచారికలకు వినవచ్చి యటకు పారివచ్చి యాదృశ్యముం గాంచి నిశ్చేష్టిత లైరి. వారిని జూచి క్లోడిస్సా దుఃఖము నాపికొని అమ్మలారా! శైలా చనిపోయినట్లున్నది. త్వరగ నావృత్తాంతము రాజమాత కెరింగించి వైద్యుల గొనిరండనెను.

తత్క్షణమే ఆవచ్చిన యిరువురు బానిసల యందొకతె యగు గ్రీకు కాంత యీయుదంతము నెరింగింప కిల్సర్ ఆగా తార్ఖానాల కడకును రెండవదగు పలాచియను బానిస రాజమాత కడకును బోయిరి.

మరికొన్ని నిముసములకు రాజమాత వైద్యులతో శైలాగది ప్రవేశించెను. అపుడే ఆగా తార్ఖానా కూడ వచ్చిరి. శైలా యాకస్మిక మరణమున కచ్చెరువందుచుండిరి. తార్ఖానా కిందలి రహస్యము తెలియును. రాజమాతతో వచ్చిన వైద్యులనేక విధములుగా శైలాను పరీక్షించిరి. నాడిం జూచిరి. ఊపిరి ఉన్నదో లేదో పోల్చుకొన నొకయద్దము నామె పెదవులకడనుంచి చూచిరి. ఇది యది యననేల చేయవలసిన ప్రయత్నములన్నియుం జేసి యిక శైలాను బ్రతికింపజాలమని వచించిరి.

వారు వైద్యమునం దతినిపుణులు. అయిననేమి? వారి నేర్పంతయు నిచట వృథాయయ్యెను. ఇంచుక సేపాలోచించి విషము పెట్టబడి మరణించెనేమో యని పరిశీలించిరి గాని లక్షణము లేవియు గానరావయ్యెను.

అట్టితరి క్లోడిస్సా యేడుచుచుండెను. అదివిని యంతఃపురస్త్రీ లలో పెద్దవాండ్రామెను సమీపించి "అమ్మాయీ! దుఃఖింపకుము. లెమ్ము. ఇపుడు నీవేమంటివో యథార్థముగఁ జెప్పు"మనెను.

"నేననినమాటలా!" యని క్లోడిస్సా యారకొనెను.

"అవును. ముస్తఫాయాకుతోఁ గుంతకాఁ నీవన్నమాటలను వినవచ్చెను. యథార్థము నల్లాసాక్షిగఁ జెప్పుము"

"ఆఁ—ఏమి ముస్తఫాయాకూబా! వానిని నాకు బాగుగ దెలి యును. వానివద్దనుండే లైలాను నాకుమారుఁడగు రమ్జాను బహు మతిగఁ గొంటి"వని సుల్తానమ్మ అనెను.

క్లోడిస్సా కన్నీరు చేలాంచలమున నొత్తుకొనుచు; "మహా రాజ్ఞీ! ఈబానిసమాటల నాలింపుము! నాయజమానురాలి దుర్మ రణకారకుఁ డాదుష్టుఁడగు ముస్తఫాయాకూబే, ఆమెను మత్తు మందు చేమతిపోవునట్లుచేసి యెత్తుకొని వచ్చి తమకమ్మివైచెను. ఆమందామెరక్తనాళముల కెక్కెను. దానివలన గలిగిన దేమి?"అని లైలా కళేబరమును జూపి "ఇదంతయు నాదుర్మార్గుని పరితాపము! అదృష్టనీతుఁ డామే శిక్షింపనుని యాదీనురాలి ప్రార్థన" యను యేడువదొరకొనెను.

సుల్తానమ్మ క్లోడిస్సా నూరడించుచు "కాంతా! లెమ్ము. విచారింపకుము. ఈరహస్యమును గుర్తించి యాదుర్మార్గుని శిక్షింప బంచెద"ననెను.

అప్పుడు ఆగా లైలాను కనిపెట్టుకొనియుండెడు స్త్రీబానిసల నొక పరిక్షకుబిలచి "ఈక్లోడిస్సా మరణించిన స్త్రీకిబంధువా? యని యడుగఁగాదని యెఱిగి యాసంగతి రాజమాతకు జెప్పెను.

అదివిని రాజమాత వైద్యులఁజూచి "వైద్యులారా! ఈమె చెప్పినటుల లైలా యాదుష్టుఁడగు ముస్తఫాయాకూబు విషప్రి

రోగమువలన మరణించియుండునేమో పరిశీలింపుడు" అని యాజ్ఞాపించెను,

వైద్యులు మరల శైలాను పరీక్షించి "మహారాజ్ఞీ! ఇందు దాపరిక మేమియును లేదు. నిజమే. ఆయాకూబు తాసీమె నెత్తుక వచ్చినప్పుడు ప్రయోగించిన విషమే యామె నంహరించినదని నేను దలంచెదను" అని మనవిచేసిరి.

అప్పుడు తార్ఖానా ముందునకు వచ్చి "మహారాజ్ఞీ! ఈ స్త్రీ చెప్పినది వాస్తవమేయని నాయూహ. ఏట్లన — గడచినదినము శైలా యున్నగదిలోనికివచ్చితిని. అప్పుడుశైలా తనకు ముస్తఫా యాకూబిడిన విషము బాధించుచున్నదనియు, బ్రతుకజాలననియు నాతో జెప్పిన"దనెను.

రాజమాత కోడలి వాక్యములువిని కోపారుణనేత్రయై "అరెరే! దుష్టుడెంత పనిచేసినాడు.—" అని కిల్వార్ ఆగాను జూచి "ఓరీ నీవీ యుత్తరక్షణమునకే యాముస్తఫాయాకూబును బంధించి యిట కీడ్చుకొనిర"మ్మని యాజ్ఞాపించెను.

ఆగా రాజమాత యాజ్ఞపై బోయెను.

తార్ఖానా, రాజమాతను సమీపించి "మహారాజ్ఞీ! నాదొక మనవి యున్నది. దానికై మిమ్ములనడుగ వెఱచుచుంటిని." అనెను.

"ఏమది?" అని రాజమాతప్రశ్నించెను,

"ఈమరణించిన కాంత బ్రతికియున్నపుడు రెండు మూడు పర్యాయములామెను నేజూడబోయితిని. —ఆమెబ్రతుకుట కష్టమని నాతో జెప్పినట్లిదివరకే మనవిజేసితినిగదా— అట్లునేనామెను జూడ బోయినపు డొకపరి తాను ముసల్మాను చక్రవర్తిభార్య గాకమునుపు మరణించినచో తనయుత్తరక్రియలు క్రిష్టియను మత ప్రకారము జరిపింపుమని చెప్పెను, కావుననామె కిపుడుత్తర క్రియలు క్రిష్టియను మతప్రకారము జరిపింపుడని నాప్రార్థన."

"తార్ఖానా! అట్లేగానిమ్ము" అని రాజమాత క్లోడిస్సావంక జూచి "అమ్మాయీ! నీయజమానురాలియెడ నీకుఁగల విశ్వాసమెంతయు బ్రశంసనీయము.— ఆమె మరణించెను. మరేమి చేయఁగలము? భూలోకసుందరి నాకోడలగు నని యుప్పొంగితిని. నాయాసలన్నియు నిర్మూలమాయెను! బాలికా! దుఃఖించకుము. నీయజమానురాలికి విషప్రయోగము గావించిన ముస్తఫాయాకూబును శిక్షించెద" ననక్లోడిస్సా మోకాళ్ళఁబడి సలాముగావించెను. పిదప రాజమాతయును గుగోడలగు తార్ఖానా శిరమువూర్కొని మృతినొందిన శైలాను నింకక వీక్షించిపోయెను.

అట్లామె పోయిన వెనుక తార్ఖానాపడియున్న శైలాపక్కనొక సోఫాపైఁ గూర్చొని "క్లోడిస్సా! ఈమె మరణ కారకుఁడు ముస్తఫాయాకూబని వానిని శిక్షింపఁజేయుట కాయంటివి!" అనెను.

క్లోడిస్సా—అవును. ఉదార హృదయయగు శైలానెత్తుకొనివచ్చి కష్టముల పాల్జేసిన యీదుర్మార్గుని శిక్షించి తీరవలయును. ఆతనిఁ జంపినను పాపములేదు. తార్ఖానా—నిజము.

చదువరులారా! వీరినిట్లు వదలి మనమారాజాంతఃపురమునందలి వేరొకగదియందు జరుగుచుండిన సంగతుల దిలకింతము.

ఆగదియందొక యున్నతాసనమున రాజమాతకూర్చొనియుండెను. ఆమెపాదమూలమున నొక ముసలివాఁడు కుర్చీపై గూర్చొని యుండెను. అతడు కనిస్టాంటునోపిలు, న్యాయాధిపతి కాడియాస్కర్. ఇటునటు బానిసలు విచ్చుకత్తులతో బారులుతీర్చినిలచియుండిరి. కొన్ని నిముసము లయిన వెనుక నాగదితలుపు తెరచుకొని ఆగా మరికొందరు బానిసలును ముస్తఫాయాకూబును బంధించికొనివచ్చి రాజమాత, న్యాయాధిపతుల ముందుంచి దూరముగ నిలచిరి. యాకూబు భయముచే గడగడ వడఁకుచు నిలచియుండెను. అప్పుడు న్యాయాధిపతి కాడియాస్కర్:—

"యాకుబ్! నిన్నొక ప్రశ్న వేసెదను. అబద్ధమాడక సదుత్తరమిమ్మ" నెను.

యా—చిత్తము.

కా—నీవు రమ్‌జాన్ బహుమతిగ టిఫ్లిస్‌నుండొక సుందరి నెత్తుకొనివచ్చి యిమ్మితివి నిజమేనా?

యా—నిజము. అది నావర్తకము.

కా—దుర్మార్గా! అధికప్రసంగము జేయక సదుత్తరము నొసంగుము. నీవాస్త్రీ నెత్తుకొనివచ్చినపుడువిషప్రయోగముగాని చేసితివా?

యా—అల్లాసాక్షిగ నిజము పల్కుచున్నాను వినుడు. ఆమె సహోదరు లిద్దరామె తెల్విదప్పియుండఁ గొనివచ్చి నాకమ్మిరి. నేనొక బండియందుంచి యిటుతీసుకవచ్చితిని.

కా—ఓరీ! దుష్టా! నీవుగావించిన యపరాధము తెల్లమయ్యెను. విషప్రయోగము చేయఁబడిన స్త్రీలను రాజాంతఃపురమునకమ్ము నెట్లు సాహసించితివిరా? విషప్రయోగముచే నెత్తుకరాఁబడినవారిని దుర్బలులగువారిని గొనివచ్చి రాజసదనమున కమ్మువారలకు కఠిన శిక్ష విధింపబడునని యెఱుఁగవో! అట్లు నీచే విషప్రయోగము చేయబడి—రాజమాతచే గొనఁబడిన లైలా నిన్నటిదినమున మరణించినది. జాగ్రత్త. నీవుశిక్షాపాత్రుఁడవు. వినుము, మూర్ఖా! ఇపుడెన్ని విధముల బ్రార్థించినను లాభములేదు. నీవు ద్రోహివని తెల్లమయ్యెను గాన నీయాస్తినంతయు నీరాజ్యమునఁగల ధర్మవైద్యశాలలకును, తలిదండ్రులులేని బాలబాలికల పోషణార్థమై వినియోగింపఁజేకొన బడును. ప్రస్తుతము నీకడనున్న బానిససముదాయమును కూడవిక్రయించి యుద్దానిపై వచ్చు విరాళము ధర్మసత్రములక్రిందఁ నుపయోగింపఁబడును. పిదప నీవు కొరడాతో నేబది దెబ్బలు తినవలసి యున్నది. అట్లు శిక్షింపఁబడినపిదప సూర్యోదయము కాకపూర్వము

నీ వీ కనిస్టాంటునోపిలు నగరమువిడచి పోవలయును. లేదేని మరణ దండనకు బాత్రుఁడవయ్యెదవు. పో. పాపిష్ఠీ! ఇదినీకుఁ దగినశిక్ష.

అట్లు న్యాయమూర్తి యాకూబునకు శిక్షవిధించినంతనే కిల్పర్ ఆగా మరికొందరు బానిసలచే నాతనిబంధింపించి యూరావలకీడ్చుకొనిపోయి, యేబది కొరడాదెబ్బలచే నొప్పించి, అప్పటికి రేవుస్థలమునందు స్కుటారియను పట్టణమునందొక పడవయం దతని పడవైచి మరికనిస్టాంటునోపిలు రావలదని యాజ్ఞాపించి వదలెను.

ఆరాత్రంతయు తాక్షానాక్లోడిస్సాలు తెలివిదప్పియున్నలైలా మంచముకడనే యుండిరి.

సుల్తానమ్మచే నధికారముఁబొందిన దగుటచే తాక్షానాతక్షణమే యానగరమున క్రిష్టియనుల కుత్తరక్రియలు జరుపువానికై కబురంపెను. తెక్లా యిదివరకే యాక్రిష్టియనింట వసించియుండి వానితోఁ బరిచయముగావించుకొని, లైలా మరణవార్తయందలి రహస్యమాతనికిం దెలియఁబరచి, అయ్యదిబయలుపెట్టకుండుటకుఁగా నాతనికి గొంత ధనమిత్తుమని బాసఁజేసి యుండుటవలనఁ దాక్షానా వద్దనుండి లైలా మృతకళేబర ఖననాదులఁ జరుపఁ గ్రిష్టియనుల రమ్మని కబురు వచ్చినంతనే తానా క్రిష్టియను మాటపై గొందరి స్త్రీల వెంటనిడికొని రాజనగరు సూర్యోదయము కాకమునుపే ప్రవేశించి లైలా మృతకళేబరమున కుత్తరక్రియలఁ జరుపఁగొంపోవుదు మనెను. తెక్లా వచ్చినంతనే క్లోడిస్సా యమందానంద మొంది తమపన్నుగడ ఫలించెనని యాపెకుదృష్టులయందే తెలియఁబరచెను.

తక్షణమే యొకపెట్టెఁగొనివచ్చి యాక్రిష్టియనుస్త్రీలు లైలా కళేబరమునందుంచ నుద్యుక్తులగుచుండ తాక్షానావంగి లైలా చెక్కులఁ బ్రేమపూర్వకముగ ముద్దాడెను. అట్లే ప్రక్కనబానిసలు కూడ ముద్దాడిరి. కాని లైలాకొసంగఁబడిన మందుప్రభావమున

నామె శరీరము చచ్చినవారి శరీరములవలె చల్లగనుండుటఁజేసి యందలి మర్మము నెరుఁగజాలరైరి. పిదప తెక్లా తదితర స్త్రీలును త్రైలానుపెట్టెయందుంచి మోసికొనిపోనుండ కిల్పర్ ఆగా యటకరు దెంచి తాక్షానారు సలాముఁజేసి క్లోడిస్సాతో "సమ్మాయీ! మా యజమానురాలగు సుల్తానమ్మగారు నీతో నొకమాట జెప్పుమనిరి. అదియేమన: రాజునకు భార్యగనెన్నుకొనఁబడిన స్త్రీమరణించినది. ఆమెకొరకేగదా నీవీయంతఃపురమున నుండవచ్చితివి. ఇపుడు నీ యజమానురాలు స్వర్గస్థురాలాయెనుగనుక నీకిష్టమయినచో తాక్షా నానుల్తానాగారి వద్దనుండినను సరియే, లేదా మా రాజమాతిగారొసంగిన యీబహుమానమునందికొని నీ దేశమేగినను సరియే. ఇదియే యామె శల" వనుచు నొక పెట్టెను చూపెను.

క్లోడిస్సా రాజమాతపంపిన యాబహుమానము వంగియందు కొని "అయ్యా! నేనీనగరమునువీడి నాజన్మస్థానముపోయి నాయజ మానురాలి మరణవార్త యెల్లరకుఁ దెలియఁబరచవలెను, గాన సెలవుదీసికొందునని రాజమాతతో జెప్పుము" అనెను.

"మంచిది" అనికిల్పర్ ఆగా తాక్షానాకుసలాముచేసియచ్చోటు వాసిపోయెను.

తెక్లా మొదలయిన యితర స్త్రీలు త్రైలానుంచఁబడినపెట్టెను భుజములపైనిడికొని నడువసాగిరి. తాక్షానా క్లోడిస్సానాలింగనము చేసికొని యామెకు తనచేతియుంగరమును బహుమతిగ నొసంగెను. క్లోడిస్సాదానినందికొనుచు "యమ్మా! ఈబహుమానమేల? నీవు మాకుగావించిన యుపకారమే వేయిబహుమానములు" అని సలాముచేసి పెట్టెనుమోసికొని రాజాంతఃపురమునుండి నడచుచున్న తెక్లామొదలగు వారివెనుకఁబడెను. అంతఃపురము దాటినంతనే వారందరును తురుష్కదేశ నడవడిపరికారము మేలిముసుగుల నుపరించుకొనిరి.

క్రమముగ వారు సింహద్వారమును సమీపించుచుండిరి. అట గొందరు పహరావారిట్లు మాటలాడుకొనసాగిరి.

ఒకడు—రమ్భానుత్పన బహుసుతిగ సుప్రసిద్ధనై వెలిచిన సౌందర్యఖని మరణింప నాపెట్టె ముందుంచి యుత్క్రిష్టయశులు ఘన నాదులం జరుపుకొనిపోవుచున్నారు.

రెండవవాడు—అరెరే, ఆమె భూలోకసుందరియని వింటిని, మరణించినదిగదా! ఇప్పుడయిన నన్ను మెముఖమును చూడనిచ్చు వారికి నాయురబ్బిగుట్టమునిచ్చెద.

మూడవవాడు—శవము నీలపంచరాదా? మన శాస్త్రములు బ్రతికియుండిన స్త్రీలగు తల్లి, తోబుట్టు, కుమార్తెలనయినను చూడరాదని చెప్పుచున్నవిగాని మరణించిన వెనుక జూడరాదని నహా?

నాల్గవవాడు—ఓరీ! మరేమియుం జనకక తమణమే యామృత కాంతముఖము నొకపరి చూడముంరదు.

అని వారల మెచ్చరించి వాడు శైలాను గొనిపోవుచున్న తేజ్జానుసమీపించుచుండెను. తేజ్జా శైలానుంచినపెట్టె సింహద్వారమును దాటించి యటనొక బండియందుంపించుచు కృతనిశ్చయుడై శైలాముఖముఁజూడవచ్చిన పహరావారివంకఁదిరిగి "అయ్యలారా! అట్టిదౌష్ట్యముఁజేయవచ్చునా?" యనెను.

"తప్పము, మేమా మరణించిన సుందరి ముఖమును చూచెద" మనుమండ కోటనుండొక పురుషుఁడు "ఓరీ! ఆగు" డని యరచుచు వచ్చి తేజ్జానొద్దనిన్నలతో "మీరు ద్వారకగొంపు"దనియెను. అతనిఁ జూచి పహరావారు భయకంపితగాత్రులై సలాములుచేసి మూగ మరిగిరి.

మరియొకనిమిషములో గ్లాంక్లోడిస్సాలు శైలాశరీరమును బట్టికొని బండిమీఁదనుంచి రాజనగరు దాటిపోవుచు బండివానినడిగి శైలాముఖముఁజూడవచ్చిన మహారాణిని వారించినవాఁడు డాన్యూబు సేనానాయకుఁడగు "ఓమర్‌పాషా" యని తెలిసికొనిరి.

ఇరువదియైదవ ప్రకరణము

స్కుటారి

శైలకింకను తెలివివచ్చి తాను తురుష్కరాజాంతఃపురము నందేయుంటి ననుకొనుచుండెను. గ్లాంక్లోడిస్సాలు మంచమువద్ద గూర్చుండియుండిరి.

శైలాశుభ్రముగ మత్తునుండి విముక్తురాలై కన్నులు విప్పి తెల్లాక్లోడిస్సాలగుర్తించి నలువంకలఁబరిశీలించి తాను తురుష్కరాజాంతఃపురమునుండి తప్పింపఁబడితినని యూహించెను. పిదప లేచి కూర్చొని క్లోడిస్సానుకౌగలించుకొని "క్లోడిస్సా! క్షమియింపుము. నీయెడదురభిప్రాయపడితిని" అని కంట్లనీరునించెను.

"మహారాజ్ఞీ! దుఃఖింపకుము. తెలియక నేనిన్ను విషప్రయోగము జేసి చంపెదననుకొంటివి. దానికేమి?—నే నీకిచ్చినది విషము కాదు. వనమూలికాదులతో జేయఁబడిన మత్తుమందు. ఇక నీకు దైవ మారోగ్యము నిచ్చుగాక" యని క్లోడిస్సా యామెను ముద్దుపెట్టెను.

తెల్లా—మహారాజా! మేము నీ సేవకురాండ్రము. నీ కాపత్కాలమున సహాయముచేయుట మాకువిధి. దానికేమి? నీవిప్పు డాతురుష్కరాజాంతఃపురము నుండి విడిపింపఁబడితివి—

లైలా— తెల్లా! నేను రాజాంతఃపురమునందున్నపుడు క్లోడిస్సా యొక్క దుఃఖవార్త నెఱిఁగించెను. అది నిజమా?

తెల్లా—(ఆలోచించి) మనస్సులో— అయ్యో!.. ......

లై—ఆ మనుష్యుఁడు—పదునెనిమిది నెలలక్రితము నీవాతనితోఁగూడి...లోయకు పోతివిగదా! (అని యందలి రహస్యము క్లోడిస్సాకు తెలియకుండదని) పోనిమ్మామాట లిప్పుడేల? నాకానందము కలుగఁజేయువార్త లేమయిన నున్నవా?

తె—ఆ తురుష్కయువకుఁ డల్లాయుద్దీన్ బెగ్ నిన్నటిదినమున నీకనిష్టాంటునోపిలు నగరము వచ్చెను. ప్రస్తుతమాతఁ డీయింటనే దిగియుండి నిన్ను చూడఁగుతూహలుఁడై యున్నాఁడు.

లైలా—ఆఁ! నాబందుగు డిచ్చటనే యుండెనా? కాదు-కాదు— ఆమందుశక్తివలన నాకు బుద్ధిభ్రమ కనుపడగించియున్నది. నన్నాతఁడున్నగదిలోనికి గొనిపొండు. చింతలేమయిన నున్న దెలిసికొందును.

క్లోడిస్సా తెల్లాలామె నల్లాయుద్దీనున్న గదిలోనికిఁ గొని పోయి విడచి వారుపనులఁ జూచుకొనఁ జేగిరి. అతని జూచినంతనే లైలా యొక్కపర్యాయము మాతని గాఢాలింగనము చేసికొని తన దురదృష్టమును గూర్చి యాతని విశాలవక్షముపై తలనుంచి యేడ్చెను. ప్రియుఁడల్లాయుద్దీ నామెను కౌఁగలించుకొని యోదార్చి బహుకాలసంయోగముచే గలిగిన యానందము నామెకు తనివిదీర ముద్దాడెను. అట్లు కొంతకాలమా ప్రియాప్రియులొండొరుల గౌగలించుకొనుచు, ముద్దాడుకొనుచు పవిత్రమగు ప్రేమసామ్రాజ్యమున మైమరచిరి.

తరువాత వారిద్దరును సావకాశముగ గూర్చొని గడచిన వృత్తాంతమంతయు మాటలాడుకొనిరి. మన్సూరుని యకాలమరణమును గురించి కొంచెము సేపు విచారించి వారిరువురకును కాకసి యను పర్వతములందలి భూలోకస్వర్గము జేరు మార్గము వ్రాయంబడిన కాగితము లేమయ్యెనా ? యను సందేహము పుట్టెను. అయ్యది మన్సూరునితోనే నశించెనా? యింకనున్నదా? యని విచారించి మన్సూరు డెటులో జాగరూకతగ దాంచియుండుననియుం గానిచో నాతని మరణానంతరము న్యాయాధికారులాతని మందిరమును పరిశీలించు నపుడు వాటిని గాంచి దాచి యుండవచ్చుననుకొనిరి. అల్లాయుద్దీను తాను మింగ్రేలియా రాజకుమారుడనని సంతసించుటకంటె త్వరలో క్రిష్టియను మతము స్వీకరించుట ముఖ్యమని యెంచెను.

పిదప త్రైలా తన పరిచారికలగు జైదా యమీనా లెక్కడ నుండిరని యల్లాయుద్దీనునడుగ నాతండు తావచ్చువరకు వారిని మన్సూరునింటనే యుండుమన్నట్లు తెలిపెను. త్రైలా జెక్లా కనిష్టాంటునోపిలు విడచి పోవుట కెపుడు నిశ్చయించెనని యడుగగా నల్లాయుద్దీ నామె రాత్రి బయలుదేరనుండెనని చెప్పి యటనుండి వేరొక పనిపై నరిగెను. అప్పుడు జెక్లా త్రైలావద్దకు వచ్చి "అమ్మా! నిన్ను టిప్లిస్ పంపివేయుటకు ప్రయత్నములు చేసియుంటి. నేనింక గొన్ని దినము లీనగరమునందుండవలసిన పని గలదు. నీకు సహాయము క్లోడిస్సా వచ్చు"ననెను.

త్రై—మంచిది. అట్లే కానిమ్మా గాని క్లోడిస్సా యెవరు? నీ పరిచారికా?

జె—కాదు. నావంటి దేశద్రిమ్మరికి పరిచారిక లేల? ఆమె నా ప్రాణస్నేహితురాలు. చాల నమ్మకమైనది. అందువల్లనే నీ

రక్షణార్థమై యామెను నియోగించితి. ఆమె టిప్లిసునందే వసియించు
చుండును.

తైలా—నామాట విని యింక నీవీ దేశద్రిమ్మరి జీవితము
మాని నా రాజ్యమునకు రమ్ము. నిన్ను నాతల్లివలె జూచుకొందును.

తెక్లా—మహారాజ్ఞీ! క్షమింపుము. నాకిట్లు దేశాటనజేయుచు
పరులకష్టముల బాపుచుండుటయే యిష్టము.

తైలా-అట్లయిన నీబహుమానము నందికొనుమని తనశరీ
రముపై యాభరణములు కొన్నిట నీయబోగా తెక్లా చేకొన కామె
చేతిరుమాలు తీసికొనెను.

తైలా—తెక్లా! నేను ముస్తఫాయాకూబుచే నెత్తుకొని
పోబడుచుంటినని నీ వెట్లెరిగితివి?

తెక్లా—ఆ దుర్మార్గుడు జార్జియను ముఖ్యపట్టణమున దిగి
నప్పుడే వానిపై దృష్టియుంచితిని. తరువాత నీవు గానరాలేదను
వదంతి వ్యాపించినంతనే యాదుర్మార్గము వాని వలననే జరిగెనని
తక్షణమే యాకూబు బసకరిగి యటం గావలియుండు ముసలిసేవకు
రాలికి లంచమిచ్చి, యిందలి రహస్యముం దెలియ బ్రియత్నించితి
గాని లాభము లేకపోయెను. అందుచే నిక నచ్చట కాలహరణము
చేసిన లాభములేదని క్లోడిస్సాను వెంటనిడుకొని వాని వెనుకనే
యిటకు వచ్చి క్లోడిస్సాను రాజాంతఃపురమునకంపి నే నీక్రిష్టియనింట
నుంటిని. తరువాతసంగతి నీకు తెలియును. ఇక సెలవుతీసికొందును.
(అని పోయెను)

ఆ వెంటనే యల్లాయుద్దీనామెను సమీపించి "తైలా సాయం
కాలము మనమీనగరము విడిచిపోవలెను. తెక్లా తగుసన్నాహము
గావించిన"దని నెరిగించెను.

సూర్యాస్తసమయమాయెను. వీధిలో నొక బండి వచ్చి నిలచెను. త్రైలా క్లోడిస్సాలు మేలిముసుగులు సవరించుకొని యందధివసించిరి. బండికదలెను. ఆవెనుకనే అల్లాయుక్తీనను చరులతో గాలూహాఘుపై పయనమయ్యెను. — కొంతకాలముగడచెను. మనప్రయాణీకులు బోస్ఫరసు నదినిసమీపించి యట నిదివరకే తెక్లాంచే నాటలాడబడియుండినపడవపై నధివసించి యచిరకాలములో స్కూటారిలో దిగిరి. ఇట్లు వీరిని స్కూటారియందుంచి మనము ముస్తఫా యాకూబుసంగతి కొంచము తెలుసుకుందము.

ముస్తఫాయాకూబు శిక్షింపఁబడి మరి ఆసియాఖండమునందు గానబడరాదని యాజ్ఞనొంది గడచినరాత్రియే స్కూటారిలో దిగెను. దిగెనేగాని యటనుండి పోవుటకు చేతచిల్లిగవ్వయు లేకుంటచేఁ గాలి నడకను బోఁజాలక, రాజోద్యోగులకు భయమందుచుండెను. కొరడా దెబ్బల నొప్పులాతని కధికమాయెను. కొంతసేపయినవెనుక తన స్నేహితుఁడొకఁడు ఆయూరనుండినట్లు జ్ఞప్తికివచ్చి తక్షణమాతని గృహమునకేగి దురవస్థనున్న తన్ను రక్షింపుమని ప్రార్థించెను. అతఁడును దయామయుఁడగుటఁజేసి స్నేహితుఁడగు యాకూబుదుర వస్థకు దురపిల్లి తనయింటనుండుమనెను. అతఁడు కనిస్టాంటునోపిలు నందొక యుద్యోగియగుటచే ముస్తఫాయాకూబాతనిఁ బ్రతిమాలి, తనధనము మరలవచ్చునట్లు ప్రధానామాత్యునితో మాటలాడి రమ్మని యాతని నాదినము కనిస్టాంటునోపిలుపంపెను. సాయంకాల మగుచుండెను. కాసింకను తనస్నేహితుఁడు రాకుండుటచే యాతని కేమరేగి తనసంగతి యేమాయెనో కనుగొనవలెనని కనిస్టాంటు నోపిలునుండి వచ్చుపడవకై యేరుసమీపించి (యాకూబు) వేచి యుండెను.

ఇంతలో చంద్రోదయమాయెను. ఎట్టి సూక్ష్మదేహినయిన గుర్తింపఁగలిగినట్లు చంద్రకాంతి యొప్పారుచుండెను. ముస్తఫాయాకూబు నదీతీరమున తనస్నేహితుని గొనివచ్చు పడవకై నిరీక్షించుచుండెను. అతనికి సమీపముననే యొకగుఱ్ఱపుబండి యేరికొఱకో సిద్ధముగనుంచఁబడెను. ఇంతలో నదీప్రవంతిపై ప్రయాణికులను మూఁడుగుఱ్ఱములను మోసికొని యొక విశాలమగు పడవవచ్చి తీరముననాగెను. యాకూబుకనిష్టాంటునోపిలు ప్రాంతభూములఁగాన వచ్చినచో మరణశిక్ష ననుభవింపవలసియుండునని కనిష్టాంటునోపిలు న్యాయమూర్తివలన శిక్షింపఁబడుటచే పడవనుండిదిగు రాజోద్యోగుల కగపడిన నపాయము వాటిల్లునని దగ్గరగల పణుగులలో దాఁగొని పడవనుండిదిగువారిలో తనస్నేహితుఁడెవఁడుండెనో యని పరికించుచుండ నిరువురుస్త్రీలు మేలిముసుగులతోడను, మరిముగ్గురు యువకులు నాతనికండ్లఁబడిరి. మఱియొకనిముసమున కాయిద్దరు స్త్రీలు నిదివరకే సిద్ధముగనున్న బండిలోనెక్కిరి. బండికదలెను. ఆబండివెనుకావచ్చిన ముగ్గురుయువకులు హయారూఢులై బయలుదేరిరి. బండితీరమునువిడచి నాలుగుగజములునడచెను. అప్పుడు లైలా రాజాంతఃపురముదాటివచ్చినందువలన గలిగినయానందమును మడింప బండిచుట్టునుండిన పరదాతొలగించి ముఖమునీవలకుంచి దగ్గరగ నయారూఢుడై వచ్చుచుండిన తనమానసచోరుఁడగు నల్లాయుద్దీనుఁజూచెను. ఆమె యట్లుచూచినంతనే యిదివరకునుండి వారెవరా? యని సంకోచించుచుండిన ముస్తఫాయాకూబాశ్చర్యపూరితహృదయుఁడై తటాలున తానున్నస్థలమునుండి లేచినిలచెను.

ఇంతలో నాస్త్రీలున్నబండి పరుగెత్తెను. వెనుక యజమానుల మోసికొని గుఱ్ఱములు పరుగెత్తినవి. మరియొకనిమిషమున కనిపోయినమార్గమున దుమ్ముతప్ప మరేమియు యాకూబునకు

గానరాలేదు. యీకూబాశ్చర్యమున కంతరాయముగల్గి గుండె కొట్టుకొనుచు "హా! దైవమా! మోసపోతిని!! చెడితిని!!! — దరిద్రుఁడనైతి!!" యని కేకలువేయుచు పిచ్చివానివలె నాబండి దారిఁ బరిగెత్తసాగెను.

మొదటిభాగము సమాప్తము.

బాక్సు ప్రెస్, రాజమండ్రి—1950.

మొదటి పుస్తకము:-

కాలచక్రము

కీ॥ శే॥ కవిశేఖర భోగరాజు నారాయణమూర్తిగారు.

ఇందు కాలపరిభ్రమణమువల్ల ఓడలు బండ్లగుచున్నవి. బండ్లు ఓడలగుచున్నవి. నేడు దరిద్రులుగా నున్నవారు దైవవశమున అతి సంపన్నులగుట, లక్షాధికారులు, జమీందారులు కన్నుమిన్ను గానక దుర్వ్యయము, అతిపోకడలకు పోవుటవల్ల భిక్షాధికారులగుట— సంఘీయులలో అనేక పరివర్తనలు శాఖాంతర వివాహములు, వితంతూద్వాహములును తేటతెల్లముగ వర్ణింపబడినవి.

వెల **2-8-0**

అభిప్రాయములు:

గ్రంథకర్త ఖద్దరుఅభిమానము, దేశభక్తి సర్వత్రగోచరించుచున్నది – ఖద్దరునే వీరు భార్యాభర్తలకు సంధానసాధనముగావించియున్నారు. మానవుల చిత్తవృత్తులను మార్పుమహిమ ఖద్దరులో నుండనోపు. వీరి యభిప్రాయము నాతితీవ్రమగుటచే అందరికి సమ్మతముగానే యుండవచ్చును – గ్రంథకర్త కథను గ్రాంధికభాషలోను సంభాషణలను విశాఖపట్నం 'యాస'లోను నడిపియున్నారు. పాత్రలన్నియు సజీవమైనవిగాను, వ్యక్తిత్వముకలవిగాను ఉన్నవి. అత్యంత పాఠ్యయోగ్యముగా నున్నది— భారతి.

ఇందులో కామదూషితులైన విద్యార్థుల దుశ్చర్యలు, ధనమదాంధులఅధికారవ్యామోహం, వారిదుష్టచర్యలు, తార్పుడుగాండ్ర నయవంచకాలు, దరిద్రుల ఇక్కట్లు, కాసుకుగతిలేనిబారసుల దురాశవగైరా వర్తమానాంధ్రసమాజంలో ఎల్లెడల కానవచ్చు అనేకసంగతులు వర్ణింపబడ్డాయి. శైలి గ్రాంధికమయినా సరళంగా వున్నది— ఆంధ్రప్రభ.